సంయుక్తంగా నిర్వహించిన సైన్స్ క్విజ్



బహుమతి ప్రదానోత్సవం

విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ జన్నత్ హుస్సేన్. మధ్యన ఉన్నవారు రవి కళాశాల డైరెక్టర్ శ్రీ సి. వి. ఎన్. ధన్

సుమతి, తల్లిదండ్రులు శ్రీమతి శారద, శ్రీ కృష్ణయ్యగార్ల ప్రోత్సాహమేనని తెలిపింది. కంప్యూటర్ ట్రైనింగ్ పొంది భవిష్యత్తులో ఉన్నత స్థానాన్ని అందుకోవాలనుకుంటున్నట్లు తెలియ చేసింది.

క్విజ్‌లో రెండవ బహుమతి రు. 500/=లు పొందిన శ్రీ నవర బ్రహ్మాజీకి 25కి 22 మార్కులు వచ్చాయి. విశాఖజిల్లా కొత్తకోటకి చెందిన ఈయన 10వ తరగతి, ఇంటర్ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడై బి. ఎస్. సి. మొదటి సంవత్సరంతో ఆపి ప్రస్తుతం ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణా సంస్థలో ఉపాధ్యాయుడిగా శిక్షణ పొందుతున్నారు. ఇంజనీరింగ్ చదవాలన్నది తమ తీరని కోరికగా మిగిలి పోయిందని చెప్తున్నారు. పుస్తక పఠనం, క్రికెట్ కామెంటరీ వినటం, చదరంగం ఆడటం, కొత్త విషయాల అన్వేషణ, కలం స్నేహం హాబీలు.

మూడవ బహుమతి రు. 300/=లు గెలుచుకున్న కుమారి చింతలపాటి అపర్ణకి 25కి 20న్నర మార్కులు వచ్చాయి. పుట్టిందీ, ప్రస్తుతం ఉంటున్నదీ తెనాలిలో. అక్కడ తాలూకా జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ (ఎం. పి. సి.) మొదటి సంవత్సరం చదువుతున్నది. ఈ అమ్మాయి తండ్రి శ్రీ చంద్రశేఖర్ భట్టిప్రోలు ఎ. వి. ఎస్. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు. పుస్తక పఠనం, సంగీతం, క్విజ్, వ్యాస రచన ఈమెకి ఔత్సాహిక విషయాలు.

ఒక్కొక్కరు రు. 200/= చొప్పున నాలుగవ బహుమతి పొందిన ఇద్దరిలో శ్రీ కె. శ్రీనివాసప్రసాద్ క్విజ్‌లో 25కి 20 మార్కులు సంపాదించారు. పూర్తిపేరు కొరరపర్తి శ్రీనివాసప్రసాద్ ఊరు ప్రకాశంజిల్లాలో ఉన్న వేటపాలెం. బి. కాం మొదటి సంవత్సరంలో ఉన్న ఇతను స్కూలు, కాలేజీ, ఇతర సంస్థలు నిర్వహించిన అనేక క్విజ్‌లలో బహుమతులందుకున్నాడు.

మరొక విజేత అయిన షేక్ కరీముల్లాకి 25కి 19న్నర మార్కులు వచ్చాయి: గుంటూరు జిల్లా పెదనందిపాడు వాస్తవ్యుడైన ఇతను పుట్టింది గురజాలలో, ఏడవ తరగతిలో స్కూల్‌ఫస్ట్, పదవ తరగతి, ఇంటర్‌లలో ఫస్ట్‌క్లాస్ సాధించిన ఇతను ప్రస్తుతం పెదనందిపాడులో బి. ఎస్. సి. మొదటి సంవత్సరం చదువుతున్నాడు.

మూడు అయిదవ బహుమతులు ఒక్కొక్కరూ రు. 100/= చొప్పున అందుకున్న ముగ్గురిలో విశాఖజిల్లా ఏ పూడుగులకి చెందిన షేక్‌ఖాదర్‌భాషాకి 25కి 19 మార్కులు వచ్చాయి. ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు.

సైన్స్ పైనా, తెలుగు సాహిత్యం మీదా మక్కువ ఎక్కువని, పాఠశాల, కళాశాలలలో తప్ప ఇతరంగా బహుమతిని అందుకోవటం ఇదే మొదటిసారని అన్నాడు. అయిదవ బహుమతి పొందిన ముగ్గురిలో

(౩౬ వ పేజీ చూడండి)


హా!!

ప్రతి శ్వాసలోనూ తాజాదనం
ప్రతి శ్వాసలోనూ ఆత్మవిశ్వాసం



సిబాకా టాప్‌లోని చెదిరి వ్యాప్తిచెందే ప్రత్యేకమైన పదార్థం, నోటిలో నలుమూలలా యిట్టే వ్యాపించి దంతక్షయాన్ని కలిగించే సూక్ష్మజీవులను నిర్మూలించి నోటి నుంచి దుర్వాసన రాకుండా కాపాడుతుంది. మీ నోటిని మరింతగా శుభ్రం చేస్తూ మీ నోటి శ్వాసను పూర్తిగా తాజాగా వుంచుతుంది.

అంతే, సిబాకా టాప్‌తో ప్రతి శ్వాసలోనూ తాజాదనం. ప్రతి శ్వాసలోనూ ఆత్మవిశ్వాసం. అలా.... హా....



సిబాకా టాప్
టూత్‌పేస్ట్

హిందూస్థాన్ సిబా-గాయగీ వారి నాణ్యతగల ఉత్పాదన.

RCA/CT/143/88-TL-C

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు .

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం · 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : (1938-1972)

12.2.88; 19.2.88

శ్రీ ప్రభవ నామ సం. మాఘ బ నవమి;

ఫాల్గుణ శు. విదియ

సంపుటము 80 : సంచికలు 25; 26

ముఖ్య సంపాదకుడు ·

శివలెంక రాధాకృష్ణ

కార్యవాహక (యాక్టింగ్) సంపాదకుడు :

ముతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు. 3.00
పోస్టులో 6నెలల చందా	రు. 87.10
పోస్టులో 12నెలల చందా	రు. 174.20

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :

''సోగ్గాడి కాపురం''లో రాధ

ఉత్తరాలు

సీరియల్స్

ప్రముఖ రచయిత శ్రీ హరికిషన్‌గారి క్రొత్త సీరియల్ 'ఆడ పిల్లలు - అనుభవాలు' మొదట్లోనే బాగుందనిపించింది. ఆడ పిల్లల లక్షణాలను, గుణగణాలు, చేష్టలు, అనుభవాల్ని చక్కగా వ్రాస్తున్నారు. ఈ సబ్జెక్టు తీసుకుని మంచి రచన చేయగల్గుతున్న రచయితగార్కి ధన్యవాదములు.

-పోలోజు వెంకటాచారి, హెచ్. సి. ఎల్. టౌన్‌షిప్

★ ★ ★

"ఆడపిల్లలు అనుభవాలు" సీరియల్ చాల చిత్రంగా వుంది. ఓ అందమైన ఆడపిల్లల కోసం అభిలాష్, జగదీష్‌లు పోట్లాడుకోవడం, వాళ్ళ హృదయాలలో రేగే జ్వాల... ఏం చేస్తుందో అన్న ఆసక్తిగా వుంది. యిలా వ్రాయడంలో హరికిషన్ గార్కి ఆయనే సాటి...!

-ఎ. సురేష్‌కుమార్, హైదరాబాద్

★ ★ ★

సీరియల్స్ మంజీరనాదం చాల ఇంటరెస్టింగ్ గాను, సస్పెన్సుగాను సాగుతున్నది.

-ఎల్. వి. సుబ్బయ్య, విజేత, గూడూరు

★ ★ ★

'పత్రికలో' వస్తున్న 'మంజీరనాదం' సీరియల్ మమ్మల్ని ఎంతగానో ఆకట్టుకుంది. రావినూతల సువర్ణా కన్నన్‌గారి సమాధానాలు బాగుంటున్నాయి.

-సి. హెచ్. కృష్ణమోహన్, కొత్తగూడెం

★ ★ ★

వర్ధమన్నాటి కుటుంబరావుగారి సీరియల్ "ఈతరం యువతి" చదువుతున్నకొద్దీ ఆసక్తి కల్గిస్తూంది. సీరియల్‌కు తగ్గట్టుగానే వేస్తూన్న 'రావు గారి బొమ్మలను కూడ అభినందించవలసిందే.

-బోనేపల్లి మురళి, తెనాలి

కథలు

నటి కల్పన ముఖ చిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వార పత్రిక సర్వాంగ సుందరంగా ఉంది. 'మరి వీళ్ళ (సం) గతేమిటి?' కథ తల్లి-తండ్రుల మూర్ఖత్వానికి బలి అవుతున్న పసి పిల్లల జీవితాలను విప్పి చెబుతోంది. రచయితకు అభినందనలు.

-మంతెన విజయలక్ష్మి, విజయవాడ

★ ★ ★

"ధర్మం" కథలో ఒకచోట యాత్రికులు 'గోవిందా... గోవిందా' అనటం వేరొకచోట అదే ఆలయంలో దేవుణ్ని వర్ణిస్తూ, చందనం మధ్య ఊరుకుపోయిన సింహాద్రప్పన్న' అని వ్రాయటం అసంబద్ధం.

-రాయఘడ ఆదినారాయణరావు, పార్వతీపురం

★ ★ ★

ధర్మం' కథ మనసు కరిగేలా ఉంది.

-జె. సుబ్రహ్మణ్యశాస్త్రి, జక్కరసకుప్పం

శీర్షికలు

నటి "కల్పన" ముఖ చిత్రంతో వెలువడిన 'ఆంధ్ర సచిత్ర వార పత్రిక' అత్యంత రమణీయంగా వుంది. "క్రిస్‌మస్ 'పండుగ పరమార్థం" "అమెరికా నుంచి రష్యాకు నడచిన ఏకైక వ్యక్తి" వ్యాసాలు అద్భుతంగా వున్నాయి. అలాగే, "పారిశ్రామిక ప్రగతి సాధనలో గోదావరి ఫెర్టిలైజర్స్ పాత్ర" వ్యాసంలో ఆ పరిశ్రమ గురించిన అనేక విషయాలు తెలియచేసినందుకు కృతజ్ఞతలు

-మోడేకుర్తి సత్యనారాయణ, అన్నవరం

★ ★ ★

"న్యాయపీఠం" శీర్షిక చాలా విజ్ఞానదాయకంగా వుంటున్నది. బి. బి. రావుగారు చక్కని విషయాలు తెలియజేస్తున్నారు. "ఈకాలం పెళ్ళిళ్ళు" మహిళా పాఠకుల శీర్షిక కూడ చాలా బాగుంది

-బి. సుదర్శన్, భీమవరం

★ ★ ★

కల్పన ముఖ చిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వార పత్రికలో - ఉజ్వల ప్రసాద్‌గారి చిన్నారి బాలల దీన గాథలు చదివిన తరువాత నా కళ్ళు చెమర్చాయి.

-నివాస్, కొత్తగూడెం □

న్యూఢిల్లీ లేఖ

డా. జయ్ దుబాషి



సోవియట్ నాయకుడితో నంబూద్రిపాద్ సమావేశం!!

సి. పి. ఐ. (ఎం) రకానికి చెందిన ముగ్గురు కమ్యూనిస్టులు గత మాసం మాస్కో నుంచి తిరిగి వచ్చారు. వాళ్ళు అక్కడ క్రెమ్లిన్ పక్కన ఏ ఇరుకు సందులోనో గోర్బచేవ్ కింద వాళ్ళతో "అంతర్జాతీయ పరిస్థితి" అని వాళ్ళు పిలిచేదాని గురించి చర్చించారు. మాస్కోనుంచి తిరిగి వచ్చిన అందరు కమ్యూనిస్టుల లాగానే వీళ్ళు కూడా తిరిగి వచ్చేసరికి మందకొడిగా ఉన్నారు. కాని నంబూద్రిపాద్ మాత్రం ఎప్పటిలాగే చురుకుగా ఉన్నారు. తాము రష్యన్ రాజధానిలో అత్యున్నత స్థాయిలో సంభాషణలు జరిపారని ఆయన చెప్పారు. అత్యున్నత స్థాయిలో సంభాషణలు అంటే మామూలుగా నేల మాళిగలో కాక మూడో అంతస్తులో జరిగాయని అర్థం. అక్కడి కాపలాదార్లకు అరటి పళ్ళు కొన్ని లంచంగా పెట్టి మన విలేఖరి ఈ సంభాషణలపై నిఘా వేశాడు. ఆయన పంపిన నివేదికను మాటకు మాటగా ఇక్కడ ఇస్తున్నాను:

నంబూద్రిపాద్: ప్రభూ, తమరికి జయమగుగాక!

సోవియట్ నాయకుడు: షేక్స్ పియర్ భాష మాట్లాడకండి, విషయానికి రండి.

మన మిత్రులు రాజీవ్‌గాంధీ ఎలా ఉన్నారు?

నం: ప్రభూ, కామ్రేడ్ గాంధీ కుశలంగానే ఉన్నారు.

సో. నా: కామ్రేడ్ గాంధీ! అంటే ఏమిటి? ఆయన మన పార్టీలో చేరారా?

నం: లేదు ప్రభూ, మేమే ఆయన పార్టీలో చేరాం. పోయినసారి ఆయనతో సవ్యంగా ప్రవర్తించమని మీరు మాకు సలహా ఇచ్చారు. కనుక మేం పొలిట్ బ్యూరో సమావేశం ఏర్పాటు చేసుకుని, తట్టా బుట్టా, ఎర్రజెండా సర్దుకుని రాజీవ్‌గాంధీగారి పార్టీలో చేరిపోవాలని నిర్ణయించుకున్నాం.

సో. నా: కాని ఆయన వేరే రకంగా చెవుతున్నారు. మొన్న ఒక రోజున బిగ్ బాస్‌కు ఢిల్లీ నుంచి ఒక సందేశం వచ్చింది. అటువైపు మనిషి చాలా ఆందోళన పడుతున్నట్టు కనబడింది. మీరు రాజధానిని ముట్టడించి, బోట్ క్లబ్ మైదానాన్ని గందరగోళం చెయ్యడానికి పథకాలు వేస్తున్నారని ఆయన అన్నారు. వాళ్ళందరినీ ఎక్కడి నుంచి తీసుకొచ్చారో చెప్పండి.

నం: ప్రభూ, భారతదేశంలో జనాన్ని పోగు చెయ్యడం సులభం. సరిగ్గా మీరు మాస్కోలో ఎట్లా చేస్తారో మేం కూడా అట్లాగే చేస్తాం. ఐతే మన రేట్లలో తేడాలు ఉండవచ్చు ననుకోండి.

సో. నా: మరి మీకు డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి?

నం: అది సులభమే. ప్రభూ. మీ రాయబార కార్యాలయంలో మేం రూబుళ్ళను రూపాయలలోకి మార్చుకుంటాం. అరుణా అసఫాలీగారు కూడా సాయ పడుతుంటారు.

సో. నా: అసఫాలీనా? ఆవిడ కేమిటి సంబంధం?

నం: ఆవిడ పేట్రియాట్ అని ఎవరూ చదవని పత్రికను ఒకదాన్ని నడుపుతారు. మేం దాన్ని తూకానికి అమ్ముకుని రోజూ ఓ కుప్ప డబ్బులు పోగేసుకుంటాం. మీరు నా సలహా వింటామనే ధైర్యం ఇస్తే, మీరు ప్రావ్దాతో కూడా ఇట్లాగే చేస్తే....

సో. నా: ఒళ్ళు దగ్గర పెట్టుకోండి. మాకు అవసరమైనప్పుడు నీ సలహా అడుగుతాములే. కేరళలో పరిస్థితి ఏమిటి చెప్పండి?

నం: బావుంది ప్రభూ, అక్కడ స్కోరు 15కు 120.

సో. నా: అంటే ఏమిటి? స్పష్టంగా మాట్లాడండి. పొడుపు కథలు చెప్పొద్దు. మీరిక్కడ పొలిట్ బ్యూరో సమావేశంలో ఉపన్యాసం ఇవ్వడంలేదు.


నం: మేం వాళ్ళను 120 మందిని చంపేశాం. వాళ్ళు మా వాళ్ళని 15 మందిని చంపారు, గాయపరిచారు.


సో. నా: మంచి పని చేశారు. ముందుకే సాగండి. రక్తపాతం లేకుండా విప్లవం రాదు.

నం: కాని ప్రభూ, మాకు ఆందోళనగా ఉంది. ఈ హత్యలతో మాకు చెడ్డ పేరు వస్తోంది. రాజీవ్ గాంధీతో మెత్తగా వ్యవహరించమని మీరు అన్నారు గదా అని జైల్‌సింగ్ ఎన్నికను మేము భగ్నం చేశాము. దానితో కూడా మాకు చెడ్డ పేరే వచ్చింది. రాజీవ్ గాంధీతో సహా ప్రతి ఒక్కరూ మమ్మల్ని అపనమ్మకంగానే చూస్తారు.

సో. నా: రాజీవ్‌గాంధీ కూడా ఎందుకు? ఆయన పార్టీలో మీరు చేరామన్నారు కదా!

నం: ప్రభూ, సరిగ్గా అదే సమస్య. ఆయన మమ్మల్ని పూర్తి సభ్యులుగా తీసుకోవడానికి నిరాకరించారు. కేవలం సహాయ సభ్యులుగానే తీసుకున్నారు. మేం ఆయనను చూడదలచుకున్నప్పుడల్లా, మాస్కోలోని మీ అధిపతుల నుంచి అనుమతి పత్రాలు తెచ్చుకోండి అని ఆయన అంటారు. మమ్మల్ని ఆయన ధూళిలా పరిగణిస్తున్నారు. అందుకే మేము అంత డబ్బు ఖర్చు పెట్టి, ఢిల్లీకి మా జనాన్ని తీసుకెళ్ళి ప్రదర్శన నిర్వహించాల్సి వచ్చింది. కాంగ్రెస్ వాళ్ళు మమ్మల్ని చూసి నవ్వారు. ఇంకా తక్కువ డబ్బుతో తాము




మీ పాపాయికి ఇవ్వండి కూరగాయలలోని మంచి పుష్టి
ముందుగానే వండిన
ఫారెక్స్® - వెజ్
6 నెలల నుంచి
క్రొత్త ఫారెక్స్-వెజ్ విటమిన్లు సమృద్ధిగా గల కాయగూరలు- క్యారట్లు, టమాటాలలోని మరియు పెసరపప్పులోని సహజమైన పోషణ గుణములతో కూడినది.
ముందుగానే వండినది, కనుక మీ పాపాయి యొక్క సున్నితమైన జీర్ణశక్తికి అనుకూలమైనది.
ఫారెక్స్-పెరుగుదల కోసం రుచికరమైన విధానం.
Nutritious
farex-veg
CEREAL, VEGETABLES, DAL AND MILK
ఫారెక్స్ పోషకాహారాల శ్రేణిలో ఇప్పుడు కలవు: 1. పాలతో కూడిన ఫారెక్స్-సిరియల్ 2. ఫారెక్స్-వెజ్ 3. ఫారెక్స్-ఎగ్

GX/31/244 TEL

ఇంకా ఎక్కువగా చేసి ఉండేవాళ్ళమని అన్నారు.

సో. నా: కామ్రేడ్ రాజీవ్‌తో మమ్మల్ని మాట్లాడ మంటారా? స్పష్టంగా మాట్లాడాలంటారా?

నం: ప్రభూ, భారతదేశంలో ఇవాళ్టి రోజుల్లో డబ్బు మాత్రమే మాట్లాడుతుంది. స్వీడన్‌వాళ్ళు అన్ని వ్యవహారాలనూ గందరగోళం చేశారు. రాజీవ్ గాంధీ వేసవిలో స్టాక్‌హోంకు వెళ్తున్నారు. ఐనా మీరు ఆయనను జెనీవాలో కలుసుకోవచ్చు. సరిగ్గా బ్యాంకు మూసి వెయ్యడానికి ముందు ఆయన ప్రతి వేసవిలోనూ జెనీవాకు వెళుతుంటారు.

సో. నా: అది సరే, మన సహజ మిత్రులు ఏ. ఎ. సింగ్ ఎలా ఉన్నారు?

నం: కామ్రేడ్ విశ్వనాథ్ బావున్నారు ప్రభూ. కానీ ఆయన క్రికెట్ ఆడడంలేదు.

సో. నా: మీ ఉద్దేశ్యం ఏమిటి? ఆయన ఫుట్‌బాల్‌ను కోరుకుంటున్నారా?

నం: ఆయన చాలా చపలచిత్తుడు. ఉదయం పూట మనతో ఉంటారు. మధ్యాహ్నం శరద్‌జోషీతో ఉంటారు. సాయంత్రం పూట ఉన్ని కృష్ణన్‌తో ఉంటారు. ఒక సలహాచెప్పమంటారా ప్రభూ ఆయనను మీరు మాస్కోకు ప్రత్యేక అతిథిగా ఆహ్వానించి కామ్రేడ్ గోర్బచేవ్‌తో హితబోధ ఎందుకు చేయించగూడదు? హిత బోధలు చెయ్యడంలో కామ్రేడ్ గోర్బచేవ్ ప్రవీణుడని మాకు తెలుసు. ఆ బోధనుంచి అధ్యక్షుడు రీగన్ ఇంకా తేరుకోలేదు.

సో. నా: కామ్రేడ్స్– మీరు విషయాల్ని ఇంకా క్లిష్టంగా మారుస్తున్నారు.

ఒక సహజ మిత్రుడు మీతో ఇటువంటి పద్ధతిలో ప్రవర్తిస్తుంటే, ఇక ఆయన సహజ శత్రువుగా మారినప్పుడు, మీరు ఆయనతో ఎట్లా వ్యవహరించ గలుగుతారు?

నం: మీరు హిట్లర్‌తో వ్యవహరించినట్టుగానే ప్రభూ. ఆయన కూడా మీ సహజ మిత్రుడే. రెండు సంవత్సరాల తర్వాత ఆయన మీ సహజ శత్రువుగా మారాడు.

సో. నా: ఇంక చాలు. మీరు ఇంకా ప్రయత్నించి కామ్రేడ్ విశ్వనాథ్‌కు కుడిపక్కన ఉండాలి. మేం కెరెన్‌స్కీకి ఇచ్చినట్టుగా మీరు కూడా ఆయనకు వీలయినంత అవకాశం ఇవ్వాలి. అవకాశాలు దొరికితే చాలా పనులు చేయవచ్చు తెలుసా?


నం: ప్రభూ, పరిస్థితులు అవకాశాల్ని దాటి పోయాయి. రాజీవ్ అండ్ కంపెనీ అవకాశాల్నికాదు, తుపాకుల్ని కొనుక్కుంటున్నది. లంచాలు లేకుండానే ఒక్కొక్కటి పదిలక్షల డాలర్లకన్నా ఎక్కువ ఖర్చయ్యే సరికొత్త తుపాకులు కొంటున్నది. వాళ్ళకేమో ఆ ముడుపులు, మాకేమో తన్నులు దక్కుతున్నాయి.


సో. నా: ఇటువంటి చిన్న విషయాల గురించి అంత ఎక్కువ ఆలోచించవద్దు. ప్రధానమైన విషయమేమంటే కమ్యూనిజం జైత్రయాత్ర చేస్తున్నది. పెట్టుబడిదారీ అమెరికాలో కూడా కామ్రేడ్ గోర్బచేవ్‌ను నాయకుడుగా కీర్తిస్తున్నారు. వైట్ హౌస్ పైన ఎర్ర జెండా ఎగరడానికి ఇంకా కొద్ది కాలమే ఉంది.

నం: ప్రభూ, మమ్మల్ని త్రివేండ్రం సచివాలయంపై ఎర్రజెండా ఎగరవేసుకోవడానికి కూడా అనుమతించడంలేదు. మేం మరొక జెండాకు, మువ్వన్నె జెండాకు మారిపోవడం మంచిదంటారా? అందువల్ల మా ప్రతిష్ఠ పెరగవచ్చు. వాళ్ళు మమ్మల్ని మహా ద్రోహులమని పిలుస్తున్నారు. మేం బ్రిటిష్ వాళ్ళకు ఎందుకు సహాయం చేశామంటే వాళ్ళు హిట్లర్‌పై పోరాడుతున్నారు గనుక. మేం శ్రీమతి ఇందిరాగాంధీకి ఎందుకు సహాయం చేశామంటే ఆమె జయప్రకాశ్ వంటి అభివృద్ధి నిరోధకునితో పోరాడింది గనుక. మేం ఇప్పుడు కామ్రేడ్ రాజీవ్‌కు ఎందుకు సహాయ పడుతున్నామంటే ఆయన మతతత్వ వాదులతో తలపడుతున్నాడు గనుక ప్రభూ, ఇదంతా ఎప్పుడు ముగుస్తుంది.

సో. నా: మీరు మీ సహజ మిత్రులకు సహాయం చేశారు. ఇప్పుడు భగవంతుడే మీకు సహాయం చెయ్యాలి. వీడ్కోలు కామ్రేడ్స్. అవకాశాల్ని మాత్రం మరిచిపోకండి.

నం: చిత్తం ప్రభూ. □





(గత సంచిక తరువాయి)

ఆ రోజు వుదయం ఎల్. ఐ. సి. ఆఫీస్‌కి వెళ్ళి తన సీట్లో కూర్చున్నాడు వినాయకరావు. ఉదయం పోస్ట్‌లో ఓ ఉత్తరం వచ్చింది అది ఆదిలక్ష్మి రాసిన వుత్తరం అని క్షణ కాలం ఆశపడ్డాడు కాని కాదు. తండ్రి నించి వచ్చింది పోస్ట్ కార్డ్ గొలుసుకట్టు తెలుగు కాబట్టి తొందరగా అర్థం చేసుకోలేక పోయాడు

నర్సాపురం

భారత్– వెస్టిండీస్ జట్ల పోటీ రోజు

క్షేమం. శ్రీరామ

సుపుత్రా,

సుబ్బలక్ష్మిని నీకిచ్చి వివాహం చేయడానికి మీ రైలు మామయ్య తొందర పడుతున్నాడు. తాంబూలాలు పుచ్చుకుని సంబంధం ఖాయం అనిపించాలనుకుంటున్నాడు నువ్వు వెంటనే బయలు దేరిరా. వచ్చేపుడు పుల్లారెడ్డి స్వీట్స్ ఓ కిలో తీసుకురావడం మర్చిపోకు. అలాగే ఓ డబ్బా బాబా జర్దా కూడా. అయిపో వచ్చింది. ఇక్కడంతా క్షేమం. నీవు కులాసా అని తలుస్తాను. హైద్రాబాద్‌లో చలి ఎక్కువ. అర్ధ రాత్రిళ్ళు వీధుల వెంట తిరగక. ఏ ఆస్త్మానో పట్టుకుందంటే నయం అయి చావదు. రిలయన్స్ కప్ భారత దేశానికే వచ్చుగాక!

నీ తండ్రి

డాంబికేశ్వరరావు

వెనక పక్క చాముండేశ్వరి కొడుకుని అనేక విధాలుగాను, దీర్ఘాయువుగాను దీవిస్తూ రెండు ముక్కలు రాసింది. తండ్రి మాట ఖాతరు చేసి వెంటనే రమ్మని, చిలుకాకు పచ్చ బ్లౌజ్ పీస్‌ని మేచింగ్ సెంటర్‌లో కొని, వస్తూ తీసుకు రమ్మనమని.

దాన్ని డ్రాయరులో పడేసాడు. కుమారి శృతి నించి వుత్తరం రానందుకు అశాంతిగా వుంది. లంచ్ అవర్‌లో ఆఫీసర్ దగ్గరక వెళ్ళి పర్మిషన్ తీసుకున్నాడు. ఆలిండియా రేడియోకి సైకి లేసుకుని బయల్దేరాడు. సైకిల్ రోడ్డు మీదకి వస్తూంటే పోస్ట్‌మేన్ సైకిల్ ఎదురయింది.

"ఉత్తరా లేమయినా వున్నాయా?" అడిగాడు వినాయకరావు, సైకి లాపి కాలు నేలమిదకి ఆనించి

పోస్ట్‌మేన్ కూడా అలాగే చేసి చెప్పాడు.

"ఉన్నాయి."

అతను ఒకటి తర్వాత మరొకటిగా మూడు వుత్తరాలు అందించాడు. సైకిల్ స్టాండ్‌లో పెట్టి వాటి మిది చేతి వ్రాతలని పరిశీలించాడు.


ఒకటి రైలుమామయ్య నించి. మిగతా రెండు ఎవరివో కొత్త చేతి వ్రాతలు. గబగబ ఓ కవరు చింపాడు అది బరువుగా వుంది. అందులోంచి ఓ వుత్తరం తీసి పది మడతలు విప్పాడు. చాలా పెద్ద కాగితం అది

డార్లింగ్ బావకి,

సుబ్బలక్ష్మి వినమ్రముగా నమస్కరించి వ్రాయుట...

డార్లింగ్ బావ, మా నాన్న నీకు, నాకు కలిపి పెళ్ళి చేయడానికి ఓ వుత్తరం రాసాడు. అది వెంటనే పోస్ట్ చేయకుండా ఆపి, తిథి, వారం, వర్జ్యం చూసుకుని దీంతో పాటు పోస్ట్ చేస్తున్నాను. చదివి సంగతులన్ని గ్రహించ గలవాడవు. నాన్నకి వెంటనే జవాబు వ్రాయ గలవాడవు. నాకునూ ఈ వుత్తరానికి జవాబు

జరిగిన కథ – 3 : అభిమాన గాయని శృతికి ఉత్తరాలు రాస్తుంటాడు వినాయకరావు. కూతురు ఆదిలక్ష్మి రేడియోలో పాడుతుందని తండ్రి రమణమూర్తికి తెలియదు. వినాయకరావు, శాస్త్రి ఇంటి ఓనర్ రమణమూర్తిని ఎక్కువ వసతుల కోసం ఒత్తిడి చేస ఒప్పిస్తుంటారు.



వ్రాయగలవాడవు.

వినుగ్గా మిగతా భాగం అక్కడక్కడ చదివాడు గబగబ.

.... పెళ్ళయ్యాక గేస్ స్టవ్, మిక్సర్, (తినేది కాదు, పప్పు రుబ్బు కునేది) భోజనాల బల్ల (ఇంగ్లీష్‌లో దాన్నేదో అంటారు, ఆరు ఛెయిర్స్‌తో కూడా) కుక్కర్, ఫ్రిజ్ (నీలం రంగు) టి. వి. (అన్ని రంగులది) సోఫా సెట్టు కొనగలవాడవు....

ఇంకో పేరాలో చదివాడు–

.... నాలుగు గదుల్లో ఒకటి ఎవరయినా వస్తే కూర్చుని మాట్లాడేది, ఒకటి వంట కోసం, ఒకటి మీ నాన్న, మా నాన్న వస్తే పడుకోవడానికి, ఒకటి మనం పడుకోవడానికి. పోట్లాడే పొరుగు లేని ఇల్లు చూడగల వాడవు. కర్టెన్స్ వేసుకునేందుకు కిటికీలు అధికముగా గల ఇల్లు చూడగల వాడవు....

మరో పేరాలో ....

.... నానని దబాయించి నాకు రెండు కంచి పట్టు చీరలు (ఒకటి బంగారం రంగుది, ఒకటి వెండి రంగుది) మేచింగ్ జాకెట్లతో కొనిపించగల వాడవు. ఇంకా నీకు సూటు, బూటు, హేటు, పెళ్ళిలో అలక పానుపు మీద పట్టించుకో గలవాడవు.

ఇక చదివే ఓపికలేక ఆఖరి వాక్యాలు చూసాడు.

.... మన పెళ్ళి త్వరగా జరిపించగల వాడవు. ఇందులోని విషయము లన్నీ గ్రహించ గలవాడవు. నా ముద్దులు కూడా గ్రహించ గలవాడవు. తిరుగు టపాలో జాబు వ్రాయించ గలవాడవు.

నీ మేనకోడలు,
సుబ్బలక్ష్మి వ్రాలు

గలగలలాడే ఆ ఉత్తరాన్ని పరపర చింపి దాన్ని - అది వచ్చిన కవర్లో వుంచి, వుండచుట్టి సైకిల్ షెడ్ మీదకి విసిరేసాడు.

రెండోది ఇన్‌లాండ్ కవరు. చేతివ్రాతని బట్టి అది ఆడవాళ్ళది అని గ్రహించి చింపి చదివాడు. ఉత్తరం కింద "ఫ్రెండ్లీ, శృతి" అన్న మాటలని చదవగానే అతని మనసు ఆనందంతో గెంతులు వేయసాగింది. ఆ వుత్తరాన్ని నలభై ఆరుసార్లు చదువుకుని, అది నోటికి వచ్చాక దాన్ని భక్తిగా మడిచి జేబులో వుంచుకున్నాడు.

"మా ఇంటి చిరునామా ఇచ్చే పరిస్థితిలో లేను. మా నాన్నగారికి ఇలాంటివి నచ్చవు." అన్న వాక్యాలని బట్టి వినాయకరావు శృతికి వివాహం అయివుండదని వూహించాడు.

సరాసరి శాస్త్రి దగ్గరకి వెళ్ళాడు.

"ఎ. ఐ. ఆర్. కెళ్ళి శృతి అడ్రసు సంపాదించావా?" అడిగాడు శాస్త్రి, అతని మొహంలోని ఆనందాన్ని గమనించి.

"లేదురా. శృతే నాకు సమాధానం రాసింది."

"వెరీగుడ్. ఏమని రాసింది?"

గబగబ ఆ వుత్తరాన్ని అప్ప చెప్పాడు వినాయకరావు.

"ఫ్రెండ్లీ, శృతి" అని సంతకం చేసిందిరా. శృతి ఈజ్ మై ఫ్రెండ్ " చెప్పాడు వినాయకరావు గర్వంగా.

"సమాధానం రాసావా?"

"రాయాలి. ఇంకా లేదు. హాఫ్ డే శెలవు పెడుతున్నాను."

"సమాధానం రాయడానికా?"

"అవును."

"ఏడ్చినట్లే వుంది. నే చెప్తా రాసుకో.

"నాకు తెలుసు ఏం రాయాలో."

"అయితే శెలవ దేనికి?"

"వంద పేజీల పుస్తకం నిండటానికి మరో గంటయినా పడుతుంది. ఆఫీసులో రాయ నివ్వరుగా" చెప్పాడు వినాయకరావు.

"ఓరి మితిమీరిన వెధవ. అంత రాస్తే ఆ అమ్మాయి చదువుతుందనే? సింపుల్‌గా ఓ అరఠావులో సహం రాయి."

"అంతే నంటావా?"

"మళ్ళీ సమాధానం రావాలంటే అంతే."

"సరే."

"ఇంకో సంగతి."

"ఏమిటి?"

"సాయంత్రం నాకు బీరు కొట్టించాలి "

"దేనికి?"

"నీ ఉత్తరానికి సమాధానం వస్తే బీరు ఇప్పిస్తానన్నావు.

"గుర్తు లేదురా"

"సరే పి. ఎం. బి. ఎక్స్ లోవుండేది నేనేగా. ఆ అమ్మాయినించి ఫోన్ వస్తే నీ సెక్షన్ ఎక్కడో నేను మర్చిపోతాను. చెల్లుకు చెల్లు."

"ఒక్క బీరేనబ్బాయ్" చెప్పాడు వినాయకరావు.

ఆ నా బొంద రెండు బీర్లమించి ఎన్నడూ తాగలేదురా రెండేసుకో లేదా మరొకటి అది నా లిమిట్."



వినాయకరావు పెళ్ళి

ఆఫీసునించే వినాయకరావు శృతికి ఓ ఉత్తరం రాసి కేరాఫ్ స్టేషన్ డైరెక్టర్, ఆలిండియా రేడియోకి పోస్ట్ చేసాడు. ఆ తర్వాత నింపాదిగా కవర్లో రాసిన ఇన్‌లాండ్ కవరు విప్పాడు.

ముహూర్తం నిశ్చయించుకోడానికి నర్సాపురానికి ఎప్పుడు వస్తావని, సౌకర్యం చూసుకుని తేదీ రాస్తే తనూ ఆ రోజుకి నర్సాపురం చేరుకుంటానని వార్త.

ఆ వుత్తరం చింపి డస్ట్‌బిన్‌లో పడేసాడు. వెంటనే సమాధానం రాయాల్సినంత ముఖ్యమయిన ఉత్తరంగా భావించక పోవడంతో.

రాత్రి బీర్ తాగుతుంటే ఆదిలక్ష్మి, సంభాషణలోకి వచ్చింది.

"గోత్రం ఒకటి కాకపోతే ఆ అమ్మాయిని ఆఫర్ చేస్తే నీవు చేసుకొని వుండేవాడివా?" అడిగాడు వినాయకరావు.

"అబ్బే. ఆ పిల్ల మన టైపుకాదు. నీవు? అడిగాడు శాస్త్రి.

"టైపేంటి టెలిప్రింటర్‌లా" "నా స్టయిలే ఆ అమ్మాయి వప్పుకున్నాదు వినాయకరావు.

* * * * *

బుధవారం వుదయం చెప్పింది ఆదిలక్ష్మి తల్లితో.

"అమ్మా ఇవాళే నా పాట రేడియోలో వచ్చేది"

"అవును. రికార్డ్ చేసుకోడానికి అంతా సిద్ధం చేసివుంచి" చెప్పింది కనకమహాలక్ష్మి.

సాయంత్రం ఆ కార్యక్రమానికి పావుగంట ముందు అనౌన్సర్ చావుకబురు చల్లగా చెప్పాడు.

"ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డువారు ఇలా తెలియ చేస్తున్నారు.

విద్యుత్ సరఫరాలోని లోటువల్ల ఈ రోజు నించి నగరమంతటా విద్యుత్ కోతని వివిధ సమయాల్లో కాక, సాయంత్రం అయిదున్నరనించి ఒకేసారి విధించబడుతుంది."

"అంటే నా పాట వచ్చేప్పుడు ఎలక్ట్రిసిటీ వుండదన్నమాట" విచారంగా చెప్పింది ఆదిలక్ష్మి.

"ఎలా మరి? బేటరీలు కొనడానికి సమయానికి నా దగ్గర కూడా డబ్బు లేదే" చెప్పింది కనకమహాలక్ష్మి.

"నా ఫ్రెండ్ మేరీకి ఫోన్ చేసివస్తాను. దాన్ని రికార్డ్ చేయమంటాను. వాళ్ళింట్లో బేటరీలున్న టు–ఇన్– వన్ వుంది" చెప్పింది ఆదిలక్ష్మి.

చెప్పులు తొడుక్కుని బయటకు వచ్చింది. అప్పుడే వినాయకరావు, శాస్త్రి తమ పోర్షన్ తలుపు తాళం తీసి లోపలికి వెళుతున్నారు. వాళ్ళగదిలో బేటరీలున్న టు– ఇన్– వన్ వుండటం గుర్తొచ్చింది. కాసేపు సందేహిస్తూ నిల్చుంది.

"ఏం కావాలండి?" అడిగాడు శాస్త్రి అది గమనించి.

"అబ్బే! ఏం లేదండి."

"దేనికి మొహమాటం. అడగండి."

"ఓసారి మీ టు–ఇన్–ఒన్ ఇస్తారా? ఓ గంటాగి తిరిగి ఇచ్చేస్తాను."

"లేటెస్ట్ స్కోర్....."

"అబ్బే! క్రికెట్ స్కోర్ గురించి కాదండి..."

"దాందేముంది. తీస్కెళ్ళండి" చెప్పాడు శాస్త్రి.

"నేనివ్వనండి. అది నాది" చెప్పాడు వినాయకరావు.

"అరిగిపోదు లేరా, ఎప్పుడూ అడగ లేదుగా" చెప్పాడు శాస్త్రి.

"ఉహుఁ. పాడయి పోతుంది. ఈ వూరుకి రైలెక్కబోయే ముందు మా నాన్న చెప్పాడు ఎవరికన్న ఏదయిన వస్తువులు ఇవ్వద్దని."

ఆదిలక్ష్మికి అతనంత నిర్మొహమాటంగా చెప్పడంతో చిర్రెత్తుకు వచ్చింది."

"అక్కర్లేదు లెండి." చెప్పి, విసవిస బయటికి వెళ్ళి పోయింది.

"కుమారి శృతి పాట వస్తుందిప్పుడు. ఇస్తానని ఎలా అనుకున్నావ్? పెద్ద గొప్పగా "దాందేముంది, తీస్కెళ్ళండి" అంటావ్, అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు" కోప్పడ్డాడు వినాయకరావు.

"సాయంత్రం లలిత సంగీత కార్యక్రమంలో వచ్చె కుమారి శృతి పాటని రికార్డ్ చేయడానికి సన్నాహాలు చేసాడు.

"కేసెట్ తీసుకుని నువు రావే. రికార్డ్ చేసుకో వచ్చు, ఇద్దరం కలసి వినచ్చు. మా జాన్ కూడా నిన్ను చూడాలను కుంటున్నాడు" ఫోన్‌లో మేరి ఆదిలక్ష్మితో చెప్పింది.

"సరే. వస్తున్నాను."

తల్లితో చెప్పి ఆదిలక్ష్మి కేసెట్ తీసుకుని ఆటో లో మేరీ ఇంటికి బయల్దేరింది.

"అమ్మా యేదె?" అడిగాడు పది నిమిషాల తర్వాత వచ్చిన రమణమూర్తి.

"సూపర్‌బజార్‌కి పంపించానండి" అబద్ధం చెప్పింది కనక మహాలక్ష్మి.

వినాయకరావు లలిత సంగీతం మొదలవ డానికి అయిదు నిమిషాల ముందు రేడియో ఆన్ చేసాడు.కరెంట్ లేక పక్కింట్లోను రేడియో మోగక పోవడంతో శతభిషం భార్య కోరిక మీద తన రేడియోని పెద్దగాపెట్టాడు.

కుమారి శృతి పాటని కనక మహాలక్ష్మి, ఆఖరికి రమణమూర్తితో సహ ఆ కాంపౌండ్‌లో అంతా విన్నారు.

"కనకలక్ష్మి, ఇలారా" పిలిచాడు రమణమూర్తి ఆ పాట మొదలవగానే.

ఆవిడ భయపడుతూ బయటకి వచ్చింది. తమ రహస్యం బయటపడితే ఇక ఆదిలక్ష్మిని బయటికి పంపడాయన.

"ఆ గొంతు విను. అమ్మాయి గొంతుకి దగ్గరగా వుంది. ఇంత కమ్మగా అమ్మాయి ఎప్పుడయినా పాడగా విన్నావా?" మెచ్చుకున్నా డాయన.

"నిజమే నండి." చెప్పిం దావిడ.

లలిత సంగీతం అయాక రేడియో కట్టేసి వినాయకరావు, శాస్త్రి కాఫీ టిఫిన్‌ల కోసం బయటకి బయల్దేరారు. గుమ్మంలో ఎదు రయింది వాళ్ళకి ఆదిలక్ష్మి. వాళ్ళని చూసి మొహం తిప్పుకుని లోపలకి వెళ్ళి పోయింది.

"వాళ్ళింటి పేరు కోపం అయితే కరెక్ట్‌గా వుండేది" చెప్పాడు వినాయకరావు ఆ అమ్మాయి వినేలా.

విననట్లే వెళ్ళి పోయింది ఆదిలక్ష్మి.


కనక మహలక్ష్మి కళ్ళతో నే ప్రశ్నించింది కూతుర్ని పనయిందా అని. ఆదిలక్ష్మి కూడా కళ్ళతో నే సమాధానం చెప్పింది. వంట గదిలో కి వెళ్ళా రిద్దరూ.

"బాగా రికార్డయిందమ్మా. ఓసారి వినవచ్చును. రాత్రికి విందువు గాని."

"నేను, మీ నాన్న గారు కూడా విన్నాం."

"ఎక్కడ?"

"ఆ శతమర్కటం గట్టిగా పెట్టాడు. అస లతన్ని అడిగితే రికార్డ్ చేసి ఇచ్చి



కొత్త శీర్షిక

నాటి పెళ్ళి ముచ్చట్లు

మీ పెళ్ళి అయి చాలా కాలం అయినా ఇంకా ఆనాటి తమాషా సంఘటనో, సరదావిషయమో, నవ్వొచ్చే జోకో గుర్తుందా? అయితే మీరు దానిని 250 అక్షరాలకి మించకుండా క్లుప్తంగా రాసి పంపండి. రచనతో పాటు మీ పాస్ పోర్ట్ ఫొటో కూడా పంపవచ్చు. ప్రచురణకి ఆమోదయోగ్యమైన వాటిని ఈ 'వినాయకరావు పెళ్ళి' సీరియల్ పేజీలలో ప్రచురిస్తాము.

రచనలని, ఫొటోలని 'నాటి పెళ్ళి ముచ్చట్లు' శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ–520003 అనే చిరునామాకి పంపాలి.



వుండేవాడు."

"తో చలేదు. టూ–ఇన్–వన్ ఇవ్వమంటే చెడిపోతుం దన్నాడా రాస్కెల్. ఈసారి రికార్డ్ చేసి ఇమ్మని కేసెట్ ఇస్తాను."

"నాన్నగా రేమన్నారో తెలుసా? నీ కంఠానికి దగ్గరగా వుందన్నారు ఆ పాట పాడిన అమ్మాయి కంఠం" చిన్నగా నవ్వి చెప్పింది కనక మహాలక్ష్మి.

ఆదిలక్ష్మి కూడా చిన్నగా నవ్వి చెప్పింది.

"నా పాట విన్న వాళ్ళు అది నా పాటే అని గ్రహించలేరు. నేను పాడేప్పుడు గొంతుక మారుస్తాను. అప్పుడే బాగా వస్తుంది పాట. పైగా గాయకుల పాటలు విన్నవాళ్ళు కూడా వాళ్ళు మాట్లాడితే ఆ కంఠాన్ని గుర్తు పట్టలేరు. ఎన్ని సినిమాల్లో ఎస్. పి. బాలసుబ్రమణ్యం డబ్బింగ్ చెప్పాడు. ఆ కంఠాన్ని పాటలు పాడే బాలు కంఠంగా చాలా మంది పోల్చుకో లేరు. ఘంటసాల రేడియో ఇంటర్వ్యూలో మాట్లాడితే, అది ఆయనతో ఇంటర్వ్యూ అని చెప్తేకాని తెలియ లేదు. ఆయన మాటకి, పాటకి కంఠంలో తేడా వుంది. అలాగే ఎస్. జానకి, సుశీల."

"అదీ మన మంచికే" చెప్పింది ఆదిలక్ష్మి తల్లి.

ఆ తర్వాత ఆ ముగ్గురు కుటుంబ సభ్యులు నాలుగు రోజుల తర్వాత జరిగే స్వరాజ్యలక్ష్మి పెళ్ళి ఏర్పాట్ల గురించి మాట్లాడుకో సాగారు. ధనలక్ష్మి వాళ్ళ బట్టల దుకాణంలో అప్పుమీద, నెల నెలా అద్దెలో బాకీ చెల్లు పెట్టుకునేలాగా మాట్లాడు కున్నారు. బట్టలు కొనడానికి ఆ దుకాణానికి మర్నాడు వెళ్ళాలను కున్నారు.

"పెళ్ళికి ఇల్లు కావాలని, పెళ్ళయ్యాక ఇస్తామని ఆ వినాయకరావు, శాస్త్రులని ఖాళీ చేయించాల్సింది నాన్నగారు" చెప్పింది ఆదిలక్ష్మి.

"నాకూ ఆ ఆలోచన వచ్చింది. కాని వాళ్ళిక్కడ అందరికీ లీడర్స్. ఓ పట్టాన కదలరని వూరుకున్నాను" చెప్పాడు రమణమూర్తి చిన్నగా నిట్టూర్చి.

తనకు తమ పెళ్ళికి వచ్చిన బంధువుల ముందు అద్దెకున్న వాళ్ళంతా తాము పెంచే కుక్కలని 'రమణమూర్తి' అని పిలుస్తుండే దృశ్యం వూహించుకుంటేనే ఆయనకి వళ్ళంతా కంపరంగావుంది.

* * *

ఒంగోలు లోని గుర్రంవారి వీధి వాస్తవ్యులయిన రమణమూర్తి ప్రథమ పుత్రిక చి. సౌ. స్వరాజ్యలక్ష్మికిన్నీ, విజయనగరంలోని ఎలుగుబంటి స్ట్రీట్ వాస్తవ్యులయిన చి. వేంకటేశ్వర్లుకిన్నీ ఆ రోజు మధ్యాహ్నం మూడు ఇరవై అయిదుకి వైభవంగా వివాహం జరిగింది.

శుభలేఖలు అచ్చువేసేవాళ్ళు చెప్పారు. రిలయెన్స్ కప్ క్రికెట్ మేచెస్ వల్ల పెళ్ళిళ్ళకి అతిథులు రావడం నలభైశాతం తగ్గిందని. వాళ్ళ సలహామీద, శుభలేఖకు చివర వాక్యంలో బహుమతులు మామూలే. రిలయెన్స్ వరల్డ్ కప్ క్రికెట్ మేచ్ ప్రత్యక్ష ప్రసారాల నిమిత్తం రెండు కలర్ టి. వి. లు ఏర్పాటు చేయబడ్డాయని గ్రహించ ప్రార్థన' అని అచ్చు వేసారు ఆ ప్రకారమే రెండు కలర్ టి. వి. లని అద్దెకి తీసుకువచ్చాడు. ఆ రోజు చాలా పెళ్ళిళ్ళు జరుగుతున్నాయి కాబట్టి కలర్ టి. వి. లకి డిమాండ్ అధికంగా వుండటంతో వాటి అద్దె ఆ ఒక్క రోజుకి పెరిగింది. అయినా రమణమూర్తి వెనుకాడలేదు.

"బాబూ. కాసేపు పెళ్ళి చూడండి. అమ్మాదంపతులమీద అక్షింతలు వేయండి" అంటూ పెళ్ళిపందిరిలోని అతిథులు రెండుజట్లుగా విడిపోయి రెండు టి. వి.ల ముందు కూర్చోవడంతో రమణమూర్తి తమ్ముడు వాళ్ళని బ్రతిమాలాడు.

ఆయన మాటలని ఎవరు వినిపించుకోవడంలేదు.

"సిక్సర్!"

"అబ్బా! కొద్దిలో మిస్ అయింది."

"కొట్టు."

"ఈసారి రాబర్ట్స్ అవుట్!"

"కపిల్‌దేవ్ వూరికే రన్స్ ఇచ్చేస్తుంటాడు.

"కేచ్..... అవుట్."

"క్లీన్ బౌల్డ్."

"ఓవర్స్ తక్కువ."

అంతా క్రికెట్ జ్వరంతో టి. వి.లో ప్రసారం అయే క్రికెట్‌ని వుద్వేగంగా చూస్తూ అరుస్తున్నారు.

"అమ్మ. అక్కయ్య చూడవే గిచ్చింది" అని పెళ్ళిపీటలమీద వున్న స్వరాజ్యలక్ష్మి దగ్గరకి ఫిర్యాదుచేయడానికి వచ్చాడు అయిదేళ్ళ కొడుకు. ఆమె భుజంమీద ఎక్కి మెడచుట్టూ చేతులువేసాడు.

"ష్. తప్పు. దూరంగా వెళ్ళి ఆడుకోండి" కోప్పడ్డాడు పురోహితుడు.

"అమ్మా! నేనూ, తమ్ముడు కూడా పెళ్ళిచేసుకోమా?" స్వరాజ్యలక్ష్మి ప్రథమ సంతానం వుత్సాహంగా అడిగింది.

సంచిలోంచి కొబ్బరికాయ తీసి పురోహితుడు అటు ఇటు చూసాడు. అంతా జంపఖానా పరిచిన నేలవడంతో దాన్ని తన తలమీద లాఘవంగా పగలగొట్టాడు.

"దేనికి? పెళ్ళిలో కొబ్బరికాయలు అవసరమా?" అడిగాడు రమణమూర్తి ఆశ్చర్యంగా.

"మొక్కుకున్నాను. గవాస్కర్ ఇప్పుడే సెంచరి కొట్టాడు. రిలయన్స్ సిరీస్‌లో భారతీయ ఆటగాడు కొట్టిన మొదటి సెంచరీ అది" చెప్పాడు పురోహితుడు ఆనందంగా.

వినాయకరావు పెళ్ళి

"ఒరి నీ క్రికెట్ మొక్కుకూల పెళ్ళి సరిగ్గా జరిపించవయ్యా" కోప్పడ్డాడు పెళ్ళికొడుకు వెంకటేశ్వర్లు.

"ముహూర్త బలం సరిగ్గా వర్షం పోయింది. సెంచురీ అయింది. అహ ఎన్ని సిక్సర్లు. ఓహో ఎన్ని ఫోర్లు. జ్వరంతో వుండి కూడా వీరావేశంతో ఆడాడంటే ముహూర్త బలం అది" చెప్పాడు పురోహితుడు.

సంగతి తెలీని కొందరు పెళ్ళి కొడుకును పిల్లలు నాన్నా అని పిలవడంతో 'రెండో పెళ్ళి సంబంధమా?' అని కూడా అడిగారు.

పెళ్ళి పందిట్లో ఓ పక్క బాజాల మోత, మరో పక్క టి.వి.లో వెస్ట్ ఇండీస్ క్రికెట్ పడగానే లేదా సిక్సరో, ఫోరో కొట్టగానే విజిల్సు, చప్పట్లు, పిల్లల ఏడుపు. పట్టు చీరల రెప రెపలు. చాలా కాలం తర్వాత కలుసుకుంటున్న బంధువుల పరామర్శలు. హడావిడిగా తిరిగే పెళ్ళి పెద్దలు. మంచినీళ్ళ దగ్గర వాటిని ఇష్టం వచ్చినట్లు వంట వాళ్ళు వాడేసి వృధా చేయకుండా కాపలావున్న ఆరుగురు ముసలమ్మలు..'అక్కడి వాతావరణం అంతా పరమ విచిత్రంగా వుంది.

సరిగ్గా మంగళసూత్రధారణ సమయానికి ఇండియా గెలిచింది.

'సన్నీ గవాస్కర్ జిందాబాద్

కపిల్‌దేవ్ జిందాబాద్.

రవిశాస్త్రి జిందాబాద్' అంటూ పేరు పేరునా భారతీయ క్రికెట్ ఆటగాళ్ళకి జయ జయధ్వానాలు పలికి వధూవరుల మీద అక్షింతలు చల్లారు అతిథులు.

"ముహూర్త బలం అని చెప్పలా?" చెప్పాడు బ్రాహ్మడు మళ్ళీ సంచిలోంచి కొబ్బరికాయ తీసి, తల మీద ఇందాకటిలా పగలకొట్టుకుని భారత జట్టు గెలిచిన మొక్కు తీర్చుకుంటూ.

"పిల్లల్లారా తినండి తీసికెళ్ళి" ఆ కొబ్బరి చిప్పలని పిల్లలకిచ్చాడు ఆనందంగా.

ఆ హైందవ సాంప్రదాయ వివాహాన్ని రమణమూర్తి, కనక మహాలక్ష్మి, చెమ్మగిల్లిన కళ్ళతో చూసారు. స్వరాజ్యలక్ష్మి, నిజంగా సిగ్గు పడింది, వెంకటేశ్వర్లు దొంగ చూపులు చూస్తుంటే.

ఆదిలక్ష్మి గంధం గిన్నెతో హడావిడిగా వెళ్తుంటే అడిగాడు వినాయకరావు.

"ఇందాక కాఫీ తాగలేదు నేను. కాస్తంత ఇస్తారా?"

"మీరు కూడా అతిథుల్లా ఏమిటండీ? వెళ్ళి వంటావిడని అడిగి తీసుకుని త్రాగండి" చెప్పింది విసురుగా.

రెండడుగులు వేసి ఆగి చెప్పింది.

"సారీ. ఉండండి తెస్తాను".

ఆదిలక్ష్మి అందించిన చిన్న ఇత్తడి గ్లాసు అందుకుంటూంటే ఆమె చేతివేళ్ళు వినాయకరావుకి తగిలాయి. ఆ అమ్మాయి సిగ్గు పడటం స్పష్టంగా గమనించాడు. అతనూ అదే క్షణంలో చెయ్యి వెనక్కి లాక్కున్నాడు కరెంటు తీగమీద పొరబాటున చెయ్యి వేసిన వాడిలా. ఆదిలక్ష్మి వంక చూశాడు. ఆమె తల దించుకుని వుంది.

"ఈ ఎర్ర పట్టు చీరలో మీరు ఎప్పటి ఆదిలక్ష్మిలా లేరు" చెప్పాడు వినాయకరావు.

ఆ అమ్మాయి వెంటనే వేగంగా వెళ్ళిపోయింది. ఆ తర్వాత నాలుగైదుసార్లు ఆదిలక్ష్మి కళ్ళు పందిట్లోని వినాయకరావు కళ్ళతో కలుసుకున్నాయి. తనకి కొత్త వినాయకరావుని చూస్తున్న భావన కలుగుతోంది అనుకుంది. వినాయకరావుకి కొత్త ఆదిలక్ష్మిని చూస్తున్న భావన కలిగి చాలా సేపయింది.

"ఒరేయ్. నీకో గుడ్ న్యూస్ చెప్తే బీర్ కొట్టిస్తావా?" అడిగాడు శాస్త్రి వినాయకరావు చెవిలో.

"ఏవిటి?"

"ముందు నేనడిగింది చెప్పు".

"అది నిజంగా గుడ్ న్యూస్ అవుతే సరే."

"అయితే విను. కుమారి శృతి ఈ పెళ్ళికి వచ్చింది."

"ఆ???"

"అవును."

"నీకెలా తెలుసు!"

"వాళ్ళు ఆలిండియా రేడియో నుంచి వచ్చిన వాళ్ళలా వున్నారు. మాట్లాడుకుంటున్నారు" చెప్పాడు శాస్త్రి

"ఎవరి తరఫో?"

"ఏమో? పెళ్ళి కొడుకు తరఫు అయి వుండాలి. ఘంటసాలది కూడా విజయనగరమేటగా?"

"కాదు. కాని అక్కడ పాట నేర్చుకున్నాడు."


ఇద్దరూ వాళ్ళ దగ్గరకి వెళ్లారు.


"కుమారి శృతి ఎవరో చూపిస్తారా?" అడిగాడు వినాయకరావు.

"నేనావిడ అభిమానిని" చెప్పాడు– వాళ్ళు అనుమానంగా చూడటంతో.

"అలాగా. అదిగో ఆ ఎర్ర చీరలో వున్న అమ్మాయే" చెప్పారు వాళ్ళు చేత్తో చూపిస్తూ.

ఇద్దరి దృష్టి అటు వైపు మళ్ళింది. (ఇంకా వుంది)







ఇంటింటా ఈ సంతోషాలకు కారణం టి.జి.యల్. వంటనూనెల వాడకం!

టి జి యల్ వంట నూనెలు –
మైక్రోరిఫైన్డ్ గ్రౌండ్ నట్ ఆయిల్,
మైక్రోరిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ –
స్వచ్ఛమైనవి; రుచికరమైనవి – వంట
చేస్తున్న ప్రతిసారి మీకు సంబరం! ఆ
వంటలు ప్రతివారికి రుచికరం!



మైక్రోరిఫైన్డ్

గ్రౌండ్‌నట్ ఆయిల్

మైక్రోరిఫైన్డ్

సన్‌ఫ్లవర్ ఆయిల్



గత డెబ్బయి సంవత్సరాలుగా మీ అభిరుచులకు
తగిన రుచులు అందిస్తున్న నూనె ఉత్పత్తిదారులు.

ఉత్పాదకులు:
టి జి యల్ గ్రౌండ్ నట్ కార్పోరేషన్
ఆదోని-518 301, ఆంధ్రప్రదేశ్.

TGL

Naag

మనసుల లోతులు

సూర్యదేవర రవికుమార్

మార్గశిర మాసం తొలి పక్షం. వెన్నెలతో ప్రారంభమై చీకటితో తెల్లవారుతున్నాయి రాత్రులు. దీపావళికి ముందే ద్వీపాంతరాలు దాటిన వర్షాల్తు డెల్టా రైతుల కోతల కుప్పల కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నాయి. ఆరుగాలం పడ్డ పాటుకు ఫలితాన్ని అంచనా వేసుకొంటోంది రైతాంగం. నాగుల చవితినాడు పుట్టి పెరుగుతున్న చలిబిడ్డ ఇంకా నవయౌవనుడు కాలేదు. ధాన్యలక్ష్మిని ఆహ్వానించటానికి పల్లె పడుచులు పోటీ పడుతుంటే సంక్రాంతి సంబరాలకు సమాయత్తమౌతోంది పల్లెటూరి యువత.

బస్తీకి కొద్ది దూరంలోనే ఉన్న ఆ పల్లెటూరిలో పల్లెటూరి సంస్కృతీ సంప్రదాయాలు క్రమంగా కనుమరుగౌతూ బస్తీ జీవన విధానం చోటు చేసుకుంటున్నది. ఇదివరలో ఉదయము, సాయంత్రము మాత్రమే వచ్చి వెళ్ళే బస్సు ఇప్పుడు రోజుకు ఎనిమిది సార్లు వచ్చి వెళుతోంది. పిల్లల చదువుల వంకనో, వ్యాపారమనో, ఉద్యోగమనో ఆ ఊరిలోని ఎన్నో కుటుంబాలు మకాము బస్తీకి మార్చేశాయి. మిగిలిన కుటుంబాలు తరతరాలుగా చేసుకుంటున్న కులవృత్తుల్ని వదులుకొని క్రొత్త బ్రతుకు బాటలో నడిచే దానికి మన సొప్పక, కుల వృత్తులు పెరిగే అవసరాలను తీర్చలేక పోయినా గత్యంతరం లేక వాటినే అంటి పెట్టుకొని అసంతృప్తి జీవితాలను వెళ్ళబుచ్చుతున్నాయి. ఇటువంటి అనేక కుటుంబాలలో కోటయ్య గారిది ఒకటి.

కోటయ్య గారికి పదెకరాల మాగాణీ భూమి ఉంది. ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్ల ఆయన సంతానం, పెద్దవాడు గుంటూరులో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. చిన్నవాడు ఊరికి రెండు మైళ్ళ దూరంలో ఉన్న హైస్కూల్లో పదో తరగతి చదువుతున్నాడు. ఆడపిల్ల కూడా అదే హైస్కూల్లో ఆరో తరగతిలో ఉంది.

కోటయ్య గారు ఆ రోజుల్లో స్కూల్ ఫైనల్ తప్పి తండ్రి చేతి కిందపడి వ్యవసాయానికి అంకితమైనాడు. అప్పటికి అతని అన్న రామారావు బి. ఏ. చదువుతున్నాడు. తమ్ముడు మురళి తొమ్మిదో తరగతిలో ఉన్నాడు. అందరి కన్నా పెద్దదైన అక్క పెళ్ళయి కాపురానికి వెళ్ళింది. అప్పటి దాకా ఆ వ్యవసాయాన్ని ఒంటరిగా ఈడ్చుకు వస్తున్న కోటయ్య గారి తండ్రి రామయ్య తన ముగ్గురు కొడుకులలో ఒకడినైనా వ్యవసాయంలో తన చేతి కింద ఉంచుకొంటేనే గాని ఇక బండి సాగదని నిశ్చయించుకొని స్కూల్ ఫైనల్ తప్పాడనే వంకతో కోటయ్యను వ్యవసాయంలోకి లాక్కున్నాడు.

రామయ్య గారికి మొత్తం పాతిక ఎకరాల ఆస్తి. అందులో అయిదెకరాలు కూతురికి కట్నంగా ఇచ్చాడు. కొడుకుల పెళ్ళిళ్ళయిన కొంత కాలం దాకా మిగిలిన పొలంలో బొర్రె పడలేదు. తను ఉద్యోగం చేసుకుంటున్న గుంటూరులో స్థలం కొని ఇల్లు కట్టుకోవాలనే నెపంతో ఆస్తి పంపకాలను, చేయించి తన వాటా ఆస్తిని క్రమంగా అమ్మేశాడు రామారావు. అందులో కొంత కోటయ్య తీసుకున్నాడు. మురళి పశువుల డాక్టరుగా ఉద్యోగం చేస్తూ తన వాటాలో కొంత అమ్మి మిగిలిన దాన్ని అన్న కోటయ్యకే కౌలు కిచ్చాడు. రామయ్య గారు చనిపోతూ తను ఉంచుకొన్న రెండెకరాలు కోటయ్యకే ఇచ్చి వెళ్ళాడు. అన్నదమ్ములిద్దరూ చక్కగా చదువుకొని ఒళ్ళలయకుండా ఉద్యోగాలు చేసుకుంటుంటే తను ఈ మట్టిలో కొట్టు కోవటం తలుచుకొంటే ఎంతో బాధగా అసంతృప్తిగా ఉంటున్నది కోటయ్యగారికి. కనీసం తన పిల్లలనైనా బాగా చదివించి వాళ్ళనైనా ఉద్యోగస్థుల్ని చేయాలని గట్టిగా అనుకొన్నాడు

ఆ మాటే ఒకసారి భార్యతో అంటే 'ఈ పల్లెటూళ్ళో ఉండి చదివితే పిల్లలు ఏం పైకొస్తారు? మీరీ పొలం పని వదిలించుకోండి. మనం కూడా ఏ గుంటూరులోనో ఉండి పిల్లలను చదివించుకో వచ్చు" అన్నది.

గుంటూరులోనో మరొక బస్తీలోనో ఉండి పిల్లల్ని చదివించుకొంటే బాగానే ఉంటుంది. కాని ఈ గొడ్డూ గోడా పొలం పుట్రా వదిలించుకోవట మెలా? స్థిరాస్తిని పూర్తిగా అమ్మి వేయటం తన కిష్టం లేదు. అదీకాక ఇక్కడ చెప్పు చేతల్లో ఉన్నట్లు బస్తీలలో ఈ పిల్లలు ఉంటారని నమ్మకం లేదు. బస్తీ కాపురం పెడితే సినిమాలు షికార్లు మరిగి వీళ్ళు చదువుకు మంగళం పాడుతారేమో! వ్యవసాయం మానేసి తనక్కడ చేసే పాటే ముంటుంది? గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోవటం తన వల్ల కానిపని. ఎన్నివిధాల ఆలోచించినా వ్యవసాయం మానేసి బస్తీకి వెళ్ళటం బాగనిపించ లేదు కోటయ్య గారికి.

అయితే వ్యవసాయం చేయటం, చేయించటం కూడా తలనొప్పిగానే ఉంటోంది. కొన్నాళ్ళ నుండి కోటయ్య గారికి. ఇదివరలో మసక ఉండగానే లేచి వచ్చి ఒళ్ళు దాచుకోకుండా పని చేసే పనివాళ్ళు ఈ నాడు పొద్దు బారెడెక్కిన తర్వాత గాని పనిలోకి రావటం లేదు. ఆ చేసే పని కూడా ఒళ్ళు వంచి చేయటం లేదు. గదమాయించి చేయించుకొనే రోజులు పోయి బ్రతిమిలాడి చేయించుకోవలసిన కాలం వచ్చింది. పని వాళ్ళ కిచ్చే జీతాలతో, కూలితో పాటు వాళ్ళ జీవితాలు కూడా మెరుగైనాయి. అయితే, ఇదివరలో ఉన్న రైతు – కూలి అనుబంధం ఆప్యాయత మాత్రం క్రమంగ తగ్గిపోతున్నాయి. ఎవరికి వారే యమునాతీరేలా అయిపోతున్నారు. పల్లెటూరి జనం కూడా. పనివాళ్ళ కష్టసుఖాలతో రైతుకు, రైతు లాభనష్టాలతో పనివాళ్ళకు నిమిత్తం లేకుండా పోతోంది. సెంటో కుంటో పొలం సంపాదించుకొని ఒకటో రెండో పశువులను మేపుకుంటూ స్వతంత్ర జీవన సోపానాల నెక్కుతూ వ్యవసాయదారులౌతున్నారు వ్యవసాయ కార్మికులు. పాలేర్లు దొరకక, ఉన్న పశువులను సంబాళించలేక క్రమంగా తగ్గించుకొంటూ, కన్న ఒకరిద్దరు పిల్లల్ని బాగా చదివించి ఉద్యోగస్థుల్ని చేయాలనే కోరికతో కులవృత్తియైన వ్యవసాయాన్ని నేర్వక పోవటంతో చేతి కింద మనిషి కరువై సతమత మౌతూ, పెరిగిన వ్యసాయపు ఖర్చులకు తగ్గట్టుగా ఉత్పత్తులు అమ్మక, లాభసాటి కాని వ్యవసాయంతో విసుగు చెందుతూ నానాటికి తీసికట్టుగా తయారైంది సాధారణ రైతు పరిస్థితి. ఇంత హంగామాతో పని లేకుండా, కుటుంబాన్ని ఇంతకన్నా బాగా పోషించుకోగలిగే వృత్తి కోసం ఆలోచిస్తూ అర్రులు చాస్తున్నారు. క్రమంగా పట్టణాలకు ఎగబ్రాకుతున్నారు.

కుప్పలు వేసి 20 రోజులు కావస్తోంది. కల్లాలు ఆరి, బళ్ళదారులు సాగి నూర్పిళ్ళు బాగానే సాగుతున్నాయి. తన కుప్పలు కూడా నూర్చాలని వారం రోజుల నుండి ప్రయత్నిస్తున్నాడు కోటయ్య గారు. 'మా స్వంతం చేసుకుంటున్నా'మని, 'బదులు కెల్తున్నా'మని, 'ఫలానా వారి పనిలో ఇరుక్కుపోయాం రెండు రోజులాగండి' అని రకరకాలుగా చెప్తున్నారు పనివాళ్ళు. చివరకు నలుగురు మనుషులతో నిన్ననే ప్రారంభించాడు నూర్పిడి. ఇవాళ ఇంకో ఇద్దరు రావటంతో పని చురుగ్గా సాగుతోంది.

కోటయ్యగారు భోజనం చేసి పైపంచ తలకు చుట్టి భుజాన ఉతికిన దుప్పటి వేసుకొని పొలం బయలు దేరేసరికి చంద్రుడు పడమటి దిక్కుకు

చెదరినట్లు కన్పించలేదు.

రోజులు మారిపోయి ఈ నాడు పల్లెటూళ్ళలో కట్టుబాట్లు లేక దొంగతనాలు ఎక్కువై పొలాన కాపలాలు పెరిగిపోయాయి గాని, తన చిన్నప్పుడు తాతగారు చెప్పేవారు – ఆయన వ్యవసాయం చేసినన్నాళ్ళు ఏ నాడూ పొలాన వడ్లరాశి దగ్గర కాపలా పడుకోలేదని. ఏ రోజు కారోజు కొట్టిన వడ్లు రాశి చేసి దాని మీద అక్కడక్కడ పేడ ముద్దలు పెట్టి వాటి మీద చెక్క అచ్చులో చెక్కి ఉన్న 'శ్రీరామ' అనే అక్షరాలు ముద్రించి గడ్డి కప్పించి వెళ్ళేవారట మళ్ళీ తెల్లవారు ఝామున రావటమే. రాత్రి కాపలాకు ఎవరో ఒక జీతగాడు వచ్చి ఉండేవాడట. ఆ రోజుల లాంటివి. తన తండ్రి హయాములో ఆయన జాము ప్రొద్దు పోయే దాక కుప్ప దగ్గరే ఉండి అప్పుడు ఇంటికి వచ్చి భోంచేసి ఒక కునుకు తీసి మళ్ళీ ఏ అర్ధరాత్రి దాటాకో కుప్ప దగ్గరకు వెళ్ళేవాడు.

ఈ రోజున వెయి కళ్ళతో కాపలా కాస్తుంటేనే ఏదో ఒక వేళన కన్ను గప్పి దొంగతనాలు చేస్తున్నారు. ఇక కాపలాగా పూర్తిగా జీతగాళ్ళను పడుకో బెడితే తెల్లవారేసరికి రాశి సగమై పోతుంది. అందులో అనుమానమే లేదు. అసలు సంజ కాపలాగా





జారాడు. వెన్నెల పల్చగా ఉంది. ఆకాశం నిర్మలంగా ఉంది. ఊరు దాటి డొంక చేరేసరికి చలి అనిపించి దుప్పటి తీసి భుజాల నిండా కప్పుకొని చకచక నడిచి కుప్ప దగ్గరకు చేరాడు.

కోటయ్య గారు రావటాన్ని గమనిస్తున్న వీరయ్య ఆయన కల్లాంలోకి రాగానే 'నే వెళ్తున్నానండి' అంటూ బయలుదేరాడు. 'సరే పద! బాగా మసకుండగానే లేచి రండి' అని అతడ్ని హెచ్చరించారు కోటయ్యగారు. 'అట్టాగే' అంటూ వెళ్ళిపోయాడు వీరయ్య.

కొట్టిన వడ్ల రాశి చుట్టూ ఒకసారి తిరిగి చూచారు కోటయ్య గారు. రాశి మీద కప్పిన గడ్డి

వీరయ్యను ఉంచి వస్తేనే తన మనసులో పీకుతుంటుంది. ఆఘమేఘాల మీద ఇంటికి వెళ్ళి స్నానం, భోజనం పూర్తి చేసుకొని తిరిగి కుప్ప దగ్గరకు వచ్చే దాకా మనసుకు కుదురుబాటు ఉండదు. వీరయ్య తన చిన్ననాటి నుంచి తన ఇంట్లో పని చేస్తున్న వాడే. తన ఇంట్లో మనిషిగా తిరుగుతున్న వాడే. అయినా సరే! రోజులు గడుస్తున్న కొద్దీ అతని మీద కూడా ఇది వరకటి నమ్మకం, భర్వాసా తనకీ నాడు లేవు. అయితే అది తన మనసులోని విషయమే. తన ఒక్కడి అంచనాయే.

కోటయ్యగారి ఆలోచనల్ని ఒక ఆవలింత వచ్చి ఆపేసింది. దాంతో ఆయన బండి క్రింద పక్కగా అమర్చిన గడ్డిని సరి చేసుకొని చేతికర్రను, టార్చిలైటును అందుబాటులో ఉంచుకొని, గుడారంగా ఏర్పాటు చేసుకున్న బండి క్రింద అమర్చిన వరిగడ్డి పానుపు మీద దుప్పటి వేసుకొని వడ్ల దాని వైపుకు తలపెట్టుకొని పడుకున్నాడు.

చాల సేపటి వరకు ఆయన మెలకువగానే ఉన్నాడు. పడమటి చేలో తాటి చెట్ల వెనక్కి చంద్రుడు జారుకుంటున్నప్పుడు, వాతావరణంలో చలిగాలి ముదురుతున్నప్పుడు, మెడ దాకా దుప్పటి కప్పుకున్నాక ఆయనకు కునుకు పట్టింది. ప్రొద్దు పొడవక ముందు నుంచి నిశిరేత్రి దాకా మేల్కొన్న మనసుకు, పాటుపడిన శరీరానికి విశ్రాంతి దొరికింది.

ఉన్నట్టుండి మెలకువ వచ్చింది కోటయ్యగారికి. అది పూర్తి నిద్రా కాదు పూర్తి మెలకువా కాదు అరనిద్ర. అరమెలకువ మనసుకు ఏవో కొన్ని మాటలు వినిపిస్తున్నాయి.

"ఒరేయ్! యీరాయ్. మీ దొర లేత్తాడేమోరోయ్ మన పని అయిపో వచ్చింది. నాయాల్ది కదిలేత్తే ఆ చాకలి బండ నెత్తినెయ్' ఎవరిదిదో గుసగుస.

కోటయ్యగారి అరనిద్ర కరెంటు పోయినట్టు పోయింది. ఆలోచనలకు కరెంటు వచ్చింది. తను కదిలేత్తే తన నెత్తిన చాకలిబండ వేసి తల చితగ్గొట్టే దానికి తయారుగా వీరయ్య ఉన్నాడని, వాళ్ళు ముఠా తన వడ్ల రాశిని దోచుకుంటున్నారని ఆయన కర్థమైంది. తను లేస్తే వీరయ్య పంటి వాళ్ళకు నలుగురికి సమాధానం చెప్పగలడు. ఆ దమ్ము తనకుంది. కాని లేచేదెలా? బండి క్రింద పడుకోవటంతో బందీ అయినట్లే అయింది. అదే బయట అయితే మెరుపు తీగలా జారిపోయి వాళ్ళకు పిడుగు పాటై ఉండేవాడు. ఆయన కేం చేయటానికి తోచటం లేదు. తొందరపాటు పనికి రాదని మాత్రం గ్రహించాడు. రాశిలోని వడ్లు గోతాలలోకి ఎత్తే మోత, మధ్య మధ్యలో వాళ్ళ గుసగుసలు వినిపిస్తున్నాయి.

'కానీండహె. యీ బండ నింత సేపెత్తి పట్టుకోవాలంటే చేతులు పోతున్నయ్' అంటున్నాడు వీరయ్య మెల్లిగా.

'అయిపోయింది లేరా యీరాయ్ నేనీగడ్డి సరిచేసి యీ మూటిత్తు కొత్త గాని ఓరి సత్తిగా నువ్వా మూటెత్తుకొని నాంచారి వాళ్ళినకాల పోరా!' అంటున్నాడు రత్తం.

రెండు నిమిషాలు రెండు యుగాలుగా గడిచాయి కోటయ్యగారికి. అంతా అయిపోయింది కాబోలు 'రారా ఎల్దాం' అంటున్నాడు రత్తం. వీరయ్య తన దగ్గర నుండి వెళ్ళిన అలికిడి అయింది. ఇంకొక్క నిమిషం అలాగే పడుకొన్నాడు.

కోటయ్య గారికి ఎంతో సిగ్గుగా ఉంది. అవమానంగా ఉంది. తన మీద తనకే అసహ్యం వేస్తోంది. 'ఈ బ్రతుకు బ్రతికెందుకు' అని అనుకొన్నాడు. తన పని పాటలలో తిరిగే వాళ్ళే తనంటే ఎంతో అభిమానంగా ఉండేవాళ్ళే ఈ రోజున తన వడ్ల రాశిని అవసరమైతే తన ప్రాణాన్ని కూడా తీసే దానికి సిద్ధపడివచ్చి, దోచుకు వెళ్తున్నారంటే రోజు లిలా మారిపోతున్నాయో ఊహించుకోటానికే భయంగా ఉంది. ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో అర్థం కావటం లేదు. అన్నిటికీ మించి ఏ వడ్ల రాశి కోసం తను కాపలాగా వచ్చి పడుకొన్నాడో దానినే దోచుకు వెళ్తుంటే ఏమీ చేయలేని తన నిస్సహాయ స్థితిని తలుచుకొంటే ఆ అవమానాన్ని చేతకాని తనాన్ని భరించటం కన్న ప్రాణాన్ని వదలటం సుఖమనిపిస్తోంది. కష్టపడి సంపాదించుకోవటం సమస్య కానేకాదు. సంపాదించుకొన్న దాన్ని దోపిడీకి గురి కాకుండా కాపాడుకోవటమే సమస్య అయిందీ నాడు. దోచుకు పోయింది ఎవడో బయటి వాడైనా అదొకరకం. వాళ్ళు నిన్న తన సూర్పిడిలోకి వచ్చిన వాళ్ళే తెల్లవారి మళ్ళీ వచ్చే వాళ్ళే చిన్నతనం నుంచి తనకు పరిచయమైన వాళ్ళే.

ఇది వరలో దొంగలుగా ముద్రపడని వీళ్ళు ఈ నాడు బరి తెగించి దొంగలయ్యారు. ఇది వరలో పూట గడవటానికి ఎన్నో బాధలు పడిన రోజుల్లో ఎంతో నిజాయతీగా నిప్పుగా బ్రతికారు ఉన్న నాడు తిని లేనినాడు పస్తులున్నారు. కాని దొంగలనిపించుకోలేదు. వాళ్ళ జీవితాలు చెప్పుకోదగినంతగా మెరుగైన ఈనాడు వాళ్ళ బుద్ధులు వక్రిస్తున్నాయి. ఆలోచనలు పెడదారిన నడుస్తున్నాయి. ముందు ముందు ఎలా ఉంటుందో.

చేసినంత సేపు వ్యాపారం చేసుకొని తర్వాత భద్రంగా తాళం వేసుకొని వచ్చే దుకాణం కాదు వ్యవసాయం. పండిన పంట, కాసిన కాయ ఇంటికి చేర్చుకొని భద్రపరచుకొనే దాకా ఎన్నో రాత్రింబగళ్ళు అవి చేల మీద అందరికీ అందుబాటులోనే ఉంటాయి. ఊరు కట్టుబాట్లు, వ్యక్తుల్లో నిజాయితీనే వాటిని కాపాడుతుంటాయి. అవి మంట గలిసిపోతే వ్యవసాయం బజారు పాలయినట్లే. వ్యవసాయం చేసే రోజులు, చేయించే రోజులు పోయినట్లే.

దీర్ఘంగా ఒక్క నిట్టూర్పు విడిచి లేచారు కోటయ్యగారు. ఆకాశంలో చుక్కలు నిక్కినిక్కి చూస్తూ తనను వెక్కిరిస్తున్నాయి. వీరయ్య వాళ్ళిపాటికి ముఠుగు కాల్వ వెంబడి ఇళ్ళకు చేరుతూ ఉంటారు అనుకొంటూ టార్చిలైటు తీసుకొని రాశి వైపు చూచారు. ఒక పక్కన చిక్కిరి బిక్కిరిగా పడేసి ఉంది గడ్డి. దాన్ని తీసి చూచాడు. నాలుగు బస్తాల వరకు రాశి బొర్రె పడి ఉంది.

నాలుగు బస్తాల ధాన్యం నష్టపోయిన దానికి కోటయ్య గారికి బాధగాలేదు కాని అవి నష్టపడిన తీరుకు ఆయనకు బాధగానే కాదు అవమానంగా

శ్రీరాముని ధర్మ పరాయణత



తండ్రి ఆజ్ఞను అనుసరించి వనవాసానికి బయలుదేరిన శ్రీరాముడు సతీసోదరులతో గంగా తీరాన్ని చేరాడు. అక్కడ గుహుడు సంగతి నంతా గ్రహించి, తమ పల్లెలోనే ఉండవలెనని శ్రీరాముని ప్రార్థింపగా "వనవాసం చెయ్యడమే నా ధర్మం. పట్నంలో గాని, పల్లెలో · గాని నివసించరాదు. అడవిలోనూ, పర్వత గుహల్లోనూ మాత్రం నివసించాలి" అని చెప్తూ చిత్రకూట పర్వతానికి వెళ్ళిపోయాడు.

భరతుడక్కడికి తన బలగంతో వచ్చి "సోదరా! నాకు తండ్రి గారిచ్చిన రాజ్యం నీకు నేను సమర్పిస్తున్నాను. నీవు స్వీకరించాలి" అని మరీ మరీ ప్రార్థించాడు. "పధ్నాలుగేళ్ల వనవాసం ముగిస్తే తప్ప రాజ్య స్వీకరణ ప్రసక్తి లే"దని గట్టిగా చెప్పాడు. తుదకు భరతుని ప్రార్థనపై తన పాదుకల నిచ్చాడు. అలా యిస్తూ "తమ్ముడూ! అపరాధులనూ, చోరులనూ కనిపెట్టి పట్టుకొనుటయే రాజభటులవిధి. శిక్షించే అధికారము ప్రభువునకూ, ఆయనచే నియమించబడ్డ రాజ పురుషులకూ మాత్రమే ఉంటుంది.నేను వనవాసం చేస్తున్నప్పుడు తపోనిధులైన మునులను బాధించే దుష్టులనూ, అపరాధులనూ శిక్షించవలసి ఉన్నది. నన్నొక రాజపురుషునిగా భావించి, ఆ శిక్షించే అధికారం నాకిస్తే చాలు" అని అన్నాడు. భరతుడు పరమానందంతో ఆ అధికారాన్ని ఇచ్చాడు. అందువల్లనే శ్రీరాముడు దుష్టరాక్షసులను సంహరించడం జరిగింది.

వానరరాజైన వాలి నిష్కారణంగా తమ్ముడు సుగ్రీవుణ్ణి చంపదలచాడు. అతని భార్యను అపహరించాడు. సుగ్రీవుడి తన ఆప్తులతో కూడా వాలి చేరరాని ఋశ్యమూక పర్వతానికి పారిపోయాడు. సుగ్రీవునితో మైత్రి నెరపిన శ్రీరాముడు – అపరాధి అయిన వారిని చంపినప్పుడు వాలి "అపరాధినని నన్ను నీవు చంపుతున్నావు. రాజుకూ, రాజపురుషునికీ మాత్రమే శిక్షించే అధికారం ఉన్నది. నీకు లేదు" అన్నాడు. శ్రీరాముడు "ఈ ప్రాంతం భరతుని రాజ్యంలోనిది. నేనాతనిచే నియమించబడిన రాజపురుషడను. నాకు అపరాధులను శిక్షించే అధికారం ఉన్నది." అని సమాధానం చెప్పి నిరుత్తరుణ్ణి చేశాడు.

ఇతరుల వల్ల అపవాదు రాకుండా ఉండడానికే దివ్య నామంతో విధించబడిన కఠిన పరీక్షల్లో ఒకటైన అగ్ని దివ్యం వల్ల – జానకి పరిశుద్ధురాలని వెల్లడించడం కూడా అతని ధర్మ పరాయణతకు ఉదాహరణం!

– బులుసు వేంకటరమణయ్య

లజ్జగా ఉంది. దోపిడీ చేసిన వాళ్ళు కొత్త వాళ్ళయ్యుంటే ఈ పాటికి తను వాళ్ళను వెంటాడి గొడవ చేసేవాడే. కాని, వాళ్ళు తెల్లవారి లేస్తే తన పనిలో తన ఇంట్లో తిరిగే వాళ్ళవటం ఆయనను కట్టి పడేసినట్లు చేస్తోంది. ఇన్ని సంవత్సరాలు తమ మధ్య ఉన్న అనుబంధాన్ని ఈ చిన్న పని చేసే సమయంలో వాళ్ళు ఆలోచించ లేకపోవచ్చు. కాని తనకై తాను ఆ అనుబంధానికి ఇనుప తెర వేయలేదు.

జరిగిన సంఘటన ఊళ్ళో చెప్పకూడదనుకొని బొర్రెపడిన వడ్లరాశిని సరిదిద్ది మళ్ళీ గడ్డిని సరిగాకప్పాడు ఆయన మనసులో ఆలోచనలు సముద్ర తరంగాల్లా ఎడ తెరపి లేకుండా సాగుతూనే ఉన్నాయి. కుప్ప మీద కూర్చుని ఆకాశం వైపు చూచాడు. అది వేల కళ్ళతో తనను వెక్కిరిస్తుంటే అటు చూడలేక మళ్ళీ బండి క్రిందకు చేరి పడుకున్నాడు. ఆలోచనలతో అలసిపోయిన మనసు అతనికి తెలియకుండానే నిద్రలో పడింది.

'కోటయ్యగారూ!' అన్న పిలుపుతో ఉలికి పడి లేచారు కోటయ్యగారు 'ఆ' అంటూ.

'లెగండి! తెల్లారి పోతోంది' గోసెబిగిస్తూ అంటున్నాడు వీరయ్య.

కోటయ్య గారు లేచి కూర్చున్నాడు. ఆయనకు వీరయ్య మాటలలో కాని, ప్రవర్తనలో కాని క్రొత్తదనం కన్పించలేదు. ఏ మాత్రం బెరుకు లేక కుప్ప దగ్గరకు వెళ్ళి మోపులు తెస్తూ మిగిలిన వాళ్ళను కూడా పిలుస్తున్నాడు వీరయ్య. వాళ్ళూ రోజూటి లాగానే ఉన్నారు. రోజు మాట్లాడినట్లే మాట్లాడుతున్నారు. రాత్రి జరిగింది నిజమా కలా అని అనిపించింది కోటయ్య గారికి.

'చూస్తారేం! కానియ్యండి. రాశి మీద గడ్డి లాగు రత్తం!' లేస్తూ పని పురమాయించారు కోటయ్య గారు. రాశి మీద గడ్డి లాగి కుప్ప దగ్గరకు వెళ్ళాడు రత్తం.

కోటయ్య గారు రాశి చుట్టూ కలయ చూచారు. నిండుగా కాక బహుళ తదియ నాటి చందమామలా ఉంది రాశి.

దాన్ని గమనించి కూడా ఆ విషయమే ప్రస్తావించని వీరయ్య వాళ్ళ మనసుల లోతుల్ని కోటయ్యగారి ఆలోచనలు అంచనా వేయలేక పోయాయి. □

ప్రచారంవల్ల ప్రయోజనం ఎవరికి?

ఒక రాష్ట్రం లేదా దేశం సర్వతోముఖంగా అభివృద్ధి సాధించటానికి ఆ యా ప్రభుత్వాలు సమగ్రమైన ప్రణాళికల ద్వారా సవ్యమైన పథకాలని రూపొందించి, వాటిని పటిష్ఠంగా అమలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అలా జరిగినప్పుడే అన్ని రంగాలలోనూ గణనీయమైన అభివృద్ధి సాధింపబడి ఉత్పత్తి అధికం కావటం ద్వారా ప్రజల తలసరి ఆదాయం పెరగటం, నిరుద్యోగం, పేదరికం తగ్గటం సాధ్యమవుతుంది.

అధికారం ఉన్నవారు తమ స్వప్రయోజనాల కోసం అభివృద్ధి పథకాలని. ఉత్పత్తిని పెంచే ప్రణాళికలని పక్కకి నెట్టి ప్రజా ధనాన్ని తమ చిత్తం వచ్చిన రీతిలో ప్రచారానికీ, సబ్సిడీలకీ, ఉత్సవాలకీ, ఊరేగింపులకీ విచక్షణా రహితంగా ఖర్చు పెడితే ప్రభుత్వ ఖజానా ఖాళీ అవటం, ప్రజలంతా నానా విధాలుగా ఇబ్బందులకి గురి కావటం తప్ప మరే ప్రయోజనమూ ఉండదు. నిధుల కొరతవల్ల అన్ని రంగాలలో అభివృద్ధి కుంటుపడి ఉత్పత్తి క్షీణించటంవల్ల అన్ని రకాల కొరతలూ ఏర్పడి ధరలు పెరగటం, తలసరి ఆదాయం తగ్గిపోయి పేదవారు మరింత పేదవారు కావటం జరుగుతుంది. కానీ అధికారంలో ఉన్నవారికి మాత్రం ఇటువంటివాటివల్ల మంచి ప్రచారం, ఎక్కువ వోట్లు లభిస్తాయి. అందుకే ఇప్పుడు ఎంతోమంది రాజకీయ నాయకులకి వాటిపై మోజు ఎక్కువ అవుతున్నది.


దారిద్ర్యరేఖకి దిగువనఉన్న 50 శాతం ప్రజలని పైకి తీసుకువస్తామని, పేదరికాన్ని నిర్మూలిస్తామని కంకణం కట్టుకున్నట్లు చెబుతున్నవారు ప్రచారం కోసం, వోట్ల కోసం విచక్షణా రహితంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయటంవల్ల అన్ని రంగాలు అస్తవ్యస్తం అయి ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుంది సామాన్యుని పరిస్థితి మరింత దిగజారుతుంది ఇప్పటివరకూ దారిద్ర్యరేఖకి కొంచెం ఎగువన ఉన్న వారు కూడా కిందికి దిగిపోవటంవల్ల పేదరికం మరింత పెరుగుతుంది. దేశం పురోగమించటానికి బదులు తిరోగమన మార్గంలో పడే ప్రమాదం ఏర్పడుతుంది.

ప్రజలందరికీ కావలసిన నిత్యావసర వస్తువులు, నీరు, విద్యుచ్ఛక్తి మొదలైన వాటికి కొరతలు ఏర్పడకుండా దూర దృష్టితో వ్యవహరించి భవిష్యత్ అవసరాలకి తగినట్లుగా పథకాలని రూపొందించటం అవసరం. వాటిని సరిగా అమలు జరపటంవల్లనే ప్రజలందరికీ నిజంగా మేలు కలుగుతుంది. ప్రజా క్షేమాన్ని కోరే ఏ ప్రభుత్వమైనా వాటిని గురించి శ్రద్ధ తీసుకుని, తగినన్ని నిధులని కేటాయించి, అవి సక్రమంగా, సత్వరం అమలు జరిగేందుకు కృషి చేయాల్సి ఉంటుంది. ప్రచారం కోసం చేసే దుబారా ఖర్చులు మితిమీరటంవల్ల ఉత్పత్తి పథకాలు దెబ్బతినిపోయి ప్రజల ఆదాయంతో పాటు ప్రభుత్వ ఆదాయం కూడా తగ్గిపోతుంది. చివరికి ఉద్యోగుల జీతబత్తాలకు కూడా నిధులకోసం వెతుక్కోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది.

ఆహారోత్పత్తిని పెంచే నీటి పారుదల పథకాలు విద్యుదుత్పత్తిని పెంచే ప్రాజెక్టులు భవిష్యత్ అవసరాలని దృష్టిలో ఉంచుకుని రూపొందించవలసి ఉంటుంది. లేకపోతే దాహం అయినప్పుడు బావి తవ్వుకుందామనుకున్నట్లే ఉంటుంది. నీటి పారుదల. విద్యుదుత్పత్తి పథకాలవల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తి, పారిశ్రామిక ఉత్పత్తులు పెరిగి తద్వారా అందరికీ మేలు జరుగుతుంది. వాటిని నిర్లక్ష్యం చేయటంవల్ల అన్నిటికీ కొరతలు ఏర్పడి ప్రజా జీవితం మరింత దుర్భరం అవుతుంది. దుబారాలని తట్టుకోటానికి మరిన్ని కొత్త పన్నులు వేయటం తప్పనిసరి అవుతుంది. ప్రజలకి తగినంత ఆదాయం ఉన్నప్పుడే పన్నులు సక్రమంగా చెల్లించగలుగుతారు. అన్ని రంగాలలోనూ ఉత్పత్తి క్షీణించిపోయినప్పుడు ప్రస్తుతం ఉన్న పన్నులనే సరిగా చెల్లించలేని పరిస్థితిలో ఉన్న ప్రజలు కొత్తగా వేసే పన్నులని మాత్రం ఎలా కట్టగలుగుతారు? ఉత్పత్తి, ప్రజల తలసరి ఆదాయం పెరిగినప్పుడే ప్రభుత్వానికి పన్నుల ద్వారా వచ్చే ఆదాయం పెరుగుతుంది. లేకపోతే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడా క్రమంగా పడిపోయి ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కోక తప్పదు

అధికారంలో ఉన్నవారు వీటన్నిటినీ పట్టించుకోకపోవటం ఆశ్చర్యకరమైన విషయం. వారు తమ అధికారాన్ని సుస్థిరం చేసుకోటానికీ, మరింత పెంచుకోటానికి పనికివచ్చే పథకాలని గురించే ఆలోచిస్తూ, వాటికోసం అభివృద్ధిని, ప్రజా క్షేమాన్ని విస్మరించి ప్రజా ధనాన్ని విచక్షణా రహితంగా దుబారా చేయటం అన్నది విచారించదగిన విషయం.

దూరదృష్టితో సర్వతోముఖాభివృద్ధిని, ప్రజా క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని నిస్వార్థంగా పనిచేసే రాజకీయ నాయకులు అధికారంలోకి వచ్చినప్పుడే అన్ని రంగాలూ అభివృద్ధి చెంది, అన్ని వర్గాల వారికీ మేలు జరుగుతుంది. కల్లబొల్లి కబుర్లు చెప్తూ, ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ, ప్రచారానికి ఉపయోగపడే చిట్కాలని ప్రజలమీద ప్రయోగిస్తూ, అధికారాన్ని నిలుపుకోవటానికి అభివృద్ధిని, ప్రజా క్షేమాన్ని గాలికి వదలివేసి కేవలం తామూ, తమ బంధువర్గం బాగు పడటమే లక్ష్యంగా పెట్టుకుంటే రాబోయే కాలంలో ఇంకా తీవ్రమైన కొరతలని, కష్టాలని ప్రజలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికైనా పరిస్థితిని అర్థం చేసుకుని దుబారాలని తగ్గించుకుని, ఉత్పత్తిని పెంచే పథకాలకి తగిన ప్రాధాన్యతని ఇస్తే కొంతలో కొంత అయినా మేలు జరుగుతుంది. (ఒ. వి)




అందాన్ని అందించడం ప్రకృతి సహజం.
అందచందాల్ని అందించడం కేమియో లక్షణం.
కొబ్బరి నూనెలోని మృదువైన నవనీతం
మీ శరీర శోభను ఇనుమడింప చేస్తుంది.
రోజంతా మీ శరీరాన్ని పూల పరిమళంలో
తేలియాడిస్తుంది.
"న్యూ కేమియో బ్యూటీ సోప్" మీ ముందు.
అందాల సంరక్షణలో ఒక కొత్త అనుభవాన్ని
అందిస్తుంది.
Cameo
ACIL/025/86-Tel
కేమియో
బ్యూటీ సోప్
మీ శరీర సౌందర్య పరిరక్షణలో ఓ కొత్తమలుపు ఇస్తుంది కేమియో
Cameo



సీరియల్

ఈతరం యువతి

వడ్లమన్నాటి కుటుంబరావు

(గతసంచిక తరువాయి)

అది సాయం సమయం. అవతారం ఇల్లు.

ఆ అగంతుక వ్యక్తి ఈమధ్య అవతారం దగ్గర బాగా చనువు సంపాయించాడు. హోటల్‌కు తీసుకెళ్ళి పూటుగా టిఫిన్లు పెట్టించాడు. ఆరగారగా కాఫీ, టీ. బోర్నవిటాలు కొట్టించాడు ఆటోలో తీసుకెళ్ళి 'హాట్ టార్గెట్ ', 'డాన్స్ డాన్స్' లాంటి సినిమాలు చూపించాడు అవతారం పళ్ళికిలించే లోపు కిళ్ళీలు నమిలించాడు. "సిస్టర్ గారికి మీ చేత్తో ఇవ్వండి...." అంటూ పూలు.... పళ్ళు కొనిపెట్టాడు. అడక్కపోయినా... "ఖర్చు లుంటాయి గదా మీకు? ఉంచండి... ఇంద. . వంద!" అంటూ చేతిలో పెట్టాడు.

ప్రతి నిముషం.... అతి రహస్యంగా ఇతరుల మీద వచ్చిన నిందల్ని..... వాళ్ళపాలిట బాంబులుగా మార్చి ఎలా డబ్బు చేసుకోవాలో తబ్బిబ్బయ్యేట్టు చెప్పాడు ఒకటేమిటి? 'నువ్వంటే నేను ప్రాణం ఇస్తాను..... నువ్వు కావాలంటే.... ఎక్కువగా లోతులేని గోతిలో నీళ్ళలో ఉరికి చస్తాను' అన్న ఇంప్రెషన్ కలిగించాడు – అవతారానికి. దాంతో అయిసయిపోయాడు అవతారం. సరిగ్గా ఆ సమయంలో అడిగాడు ఆ వ్యక్తి..... "మీరీ విషయ సేకరణంతా ఎలా చేస్తారు? బెడిసికొడితే పరిస్థితి విషమిస్తుందిగదా!"

భోళాశంకరుడిలా జవాబిచ్చాడు అవతారం. "నే ఒక్కడినీ అయితే ఏం చేస్తాను.....? నాలుగు ఇడ్లీలు – అయిదు పెసరట్లు లాగించి మంచంమీద మూడంకె వేస్తాను. మానభంగాలు.... హత్యలు చేసే..... రౌడీలకు ఖూనీకోరులకి.... పెద్దపెద్ద వాళ్ళ అండ వున్నట్టుగా మాకూ కొండలా నిలబడి కొమ్ముకాసే బడాబాబు లున్నారు. మాకింద వున్నవాళ్ళు లౌక్యంతో, చాకచక్యంతో దూషణ భూషణ తిరస్కారాలు సహించి కష్టపడి తెచ్చిన.... ఇతరుల వ్యక్తిగత జీవితాలలోని లోటుపాట్ల సమాచారాన్ని నేను తీసుకెళ్ళి వారికి నివేదిస్తాను. వాళ్ళు దీన్ని వడబోసి...... కొన్నిటితో కలబోసి చిత్ర విచిత్రమైన అపనిందగా చిత్రీకరిస్తారు. అందుకుగాను.... మా అందరికీ.... ఆశించినదానికన్నా ఎక్కువగానే డబ్బు ముట్టజెపుతారు ఎంతో మక్కువతో. ఎందుకంటే.... ఇది ఒక సైక్లిక్ ప్రాసెస్! నా కింది వాళ్ళ సాయంతో...... నేను సేకరించాలి. వాళ్ళకి అందించాలి. వాళ్ళు దాన్ని వాళ్ళవాళ్ళ స్వార్థప్రయోజనాలకి వాడుకోవాలి! ఇలా ఇది ఒక అంతులేని తంతు! కానీ.... డబ్బుకి కక్కుర్తి పడి తప్పుడు సమాచారం ఇవ్వాము" ఇక మా సంగతి చెప్పాలంటే [illegible] చిత్రహింసలు చాలా తక్కువవస్తాయివన్నమాట అప్పుడు మమ్మల్ని పెట్టే బాధలకి పోలీసే.

అలా చెప్పుకుపోతున్న అవతారానికి అడ్డు తగిలా డా వ్యక్తి "అదేమిటి అవతారంగారూ? మీది నిందా నివారణ కార్యాలయం అన్నారుగదా...? మీరు చెపుతున్న సంగతులు వింటే.. మీరు ఎవరి చేతిలో నో కీలుబొమ్మలనీ . . . మీ రందరూ చేసేపని – అపనిందలు వెయ్యటమే తప్ప – నిందలు నివారించటం కాదనీ అర్థమవుతోంది. ఈ సందర్భంలో దయవుంచి నా సందేహాన్ని నిర్మూలించండి. మీ కార్యాలయం పేరు నిందా నివారణా కార్యాలయం అని పెట్టుకోవటం ఎంతవరకూ సబబు?"

కలవళపడ్డాడు అవతారం భయంతో పెళపెళలాడిపోయిందాతని మనస్సు.

"భలేవాడివయ్యా బాబూ! నేను చెప్పిందంతా నిజమనుకుంటున్నావా? మా తాయారు ఇవ్వాళ సాంబారులో సాంబ్రాణి పొడివేసి పెట్టింది పొరపాటున. దాంతో అగ్గిమీద గుగ్గిలం అయిపోయిన నేను అరడజనుసార్లు బుగ్గవాచ్చ్లు ఇచ్చివచ్చాను. అందుకని మూడ్ సరిలేక ఏదో బాడ్‌గా వాగినట్టున్నాను. నేను చెప్పిందంతా శుద్ధ అబద్ధం' మాది పరిశుద్ధమైన వ్యవస్థ మా కార్యాలయం పేరు నిందా నివారణా కార్యాలయమే.... నేను ఆర్ ఫ్ ఓ. అధిపతినయ్యా. అంటే రూమర్ ప్రీవెంటింగ్ ఆఫీస్ అధిపతిని.... బ్బె ..బ్బె.. మ్మ...మ్మ..."

"టేకిటీజీ.... అవతారంగారూ' మీ రిందాకటి నుంచీ అనీజీగా వుంటే ఇలాంటిదేదో అయ్యేవుంటుందనుకున్నాను" అన్నాడా వ్యక్తి.

బాప్‌రేబాప్! ఎంతగండం గడిచింది అనుకున్న అవతారం గుండెలు కుదుటపడ్డాయి. "అదిసరే ఎన్ని సార్లడిగినా మీ పేరు చెప్పరేమిటి?" అన్నాడు అవతారం విసుగ్గా.

"చెపుతాను. కానీ మీ కేమి అర్థంకాదు "

"అయినాసరే చెప్పండి."

"కొం. కూ. పా. కా. రావ్."

"అదేమిటి వింతగా వుందే!"

"అందుకే చెప్పలేదు. నాపేరు నాకే అర్థంకాదు చచ్చి!"

* * *

మర్నాడు సాయంత్రం కొంకూ.... వచ్చేసరికి.. . నెక్లెస్ కోసం మంకుపట్టుపట్టి పడుకున్న తాయారుని చేతనయినంత వరకూ సమాధాన పరుస్తున్నాడు అవతారం.

తలుపుమీద కొంకూ కొట్టిన చప్పుడు వినిపించి విసుగ్గావచ్చి తీశాడు అవతారం.... దులిపేద్దామనుకుని.

కానీ..... కొంకూ చేతిలో నివి చూడగానే థాంక్యూ అనేశాడు... అవి.....

జరిగిన కథ – 15 : మృదులకు వచ్చిన సంబంధాలన్నీ దుష్ప్రచారం వల్ల చెడిపోతుంటాయి. దుష్ప్రచారం చేసేది రవికాంతేననే అనుమానంతో మధుసూదనం, ఇద్దరు కొడుకులు కలిసి రవికాంత్‌ను చితకగొట్టి ఇంట్లో వదిలేస్తారు. రవికాంత్ మీద మృదులకు కూడ అనుమానం కలుగుతుంది. నిర్మల రవికాంత్‌కు సలహా ఇస్తుంది. నిర్మల రవికాంత్‌ను కలుస్తున్నదని మృదుల కోపం తెచ్చుకుంటుంది.

కట్టుకుని చూస్కో నీ అందం.... అన్నట్టుగా వున్న గ్లాస్కో పంచెలచాపు.... అవతారం ఆది వూహించి భల్లూకం సైజులో కుట్టించిన పట్టుపురుగు రంగు సిల్కు లాల్చీ..... తాయారుకి.... ఎర్ర అమెరికన్ జార్జెట్ చీర.... మాచింగ్ జాకెట్.

"అవతారంగారూ! మీరు త్వరగా చెయ్యండి స్నానం."

"ఎందుకూ?" అన్నాడు.... సంతోషాన్ని ఆపుకోలేక.

"మీ కీపూట సన్మానం..... మీ శ్రీమతిగారితో పాటు మా బాస్ మిమ్మల్నిద్దరినీ ఏడు గంటలకల్లా.... వెంటబెట్టుకుని ఆటో ఎక్కించుకుని తీసుకురమ్మన్నారు. తరవాత.... వర్షం వస్తుందట. 'నిందా నివారణా కార్యాలయం' అధినేతగా ఇన్నేళ్ళుగా ఇంత ఘనమైన ప్రజాసేవచేస్తున్న మహామనీషికి..... ఇంతవరకూ సన్మానం ఎవరూ చెయ్యకపోవటం మన ఆంధ్రదేశానికి పట్టిన దౌర్భాగ్యం అని.... ఎంతగానో బాధపడిపోయారు మా బాస్. ఈ కొత్త బట్టలు కట్టుకున్న తర్వాత దంపతుల నిద్దరినీ... సగౌరవంగా... సవినయంగా... తీసుకురా! అని ఆజ్ఞాపించారు ఈ బట్టలేకాక. వేదికమీద వేడుకగా మీకు. . వూహించని బహుమతి కూడా ఇస్తారట!" అన్నాడు కొంకూ.

'చిట్టంగా చప్పిస్తారేమో కొంకూ..! అలాగే పదినిముషాల్లో .. తాయారుతో సహా తయారయి వచ్చేస్తాను" అంటూ కొంకూ చేతిలోని వస్త్రరాజాల్ని పోజుగా లాక్కెళ్ళాడు లోపలికి.

ఆటో తీసుకురావటానికి జమ్మిచెట్టు దగ్గరకు వచ్చాడు కొంకూ. ..


"తాయారూ?" అన్నాడు అవతారం. తాయారుకి కూడా చాలా హుషారొచ్చేసింది..... చీరా జాకెట్టు చూసేసరికి. "ఏమిటి?" అంది గారంగా.

"నువ్వు కట్టుకున్న చీరా జాకెట్టు విప్పు.... త్వరగా."

"ఛీ! మీకు వేళాపాళా ఏమి లేనట్టుందే? అవతల సన్మానానికి వేళ మించిపోతుంటే..... కొంపలు మునిగిపోతున్నట్టు ఇప్పుడా?" గోముగా తిరస్కరించింది.

"అదికాదే తాయారూ! అందుకు కాదు. ఈ కొత్త చీర జాకెట్టు కట్టుకుంటానికి" పగలబడినవ్వాడు అవతారం తన జోక్‌కి తానే

"మీరు పంచె కట్టుకుని.... లాల్చీ తొడుక్కుని నిండుగా కండువా వేసుకున్నారుగా ఇక కాస్త అవతలికి దయచేయండి... నేను చీర



ఈతరం యమపతి

విప్పుతున్నా ... అంది తాయారు చిలిపిగా.

బుగ్గమీద చిటికెవేసి బయటికొచ్చాడు అవతారం.

"ఈ వేషంలో మీరు 'భల్లూకావతారంలా వున్నారనబోయి.... తమాయించుకుని' బ్రహ్మాండంగా వున్నారండీ ...అవతారంగారూ! మా బాస్.... మీకు ఇవ్వాళ గండపెండేరం తొడిగేంత బాగా సన్మానం చేస్తారు చూడండి" అన్నాడు కొంకూ నవ్వుతూ.

"వీడియో కూడా తీస్తారంటావా?" ఆశగా అడిగాడు అవతారం.

"అయ్యో! రేడియోలో... టి.వి.లో కూడా ప్రసారం ప్రదర్శనం చేస్తారండీ! మా బాస్ మాటంటే రేడియోవాళ్ళు .... వీడియోవాళ్ళు..... టి. వి. వాళ్ళు.... వేడివేడిగా వేయించిన వడియాలు తిన్నంతగా గౌరవం ఇస్తారు" అన్నాడు కొంకూ.

"అయ్యబాబోయ్! నా భారీ శరీరం ఇవ్వాళ జాలిగా తేలిపోతోంది గాలిలో. ఓయ్ తాయారూ! త్వరగా తయారయి రావోయ్!" అంటూ కేకపెట్టాడు అవతారం.

మరి కొద్దిక్షణాల్లో .. ముగ్గురూ పరుగెత్తుతున్న ఆటోలో అటూ యిటూ చూస్తున్నారు. ఎవరి వూహలు వారివి. ఎవరి ఆశలు వారివి.

ఆటో... రామా అపార్టుమెంట్సు దాటి పటమటలో ఒక యింటిముందాగింది. ఫేర్ పేజేసి ఆటోని పంపించేశాడు కొంకూ.

"వెళ్ళేందుకు కావద్దూ?" అని అడిగాడు అవతారం.

"బాస్ స్వయంగా కారులో తీసుకువెళ్ళి మీ యింటిదగ్గర దిగబెడతారు. డోంట్‌వర్రీ!" అన్నాడు కొంకూ.

మరికాస్త పొంగిపోయాడు అవతారం.

మురిసిపోయింది తాయారు.

"రండి" అంటూ సాదరంగా ఆహ్వానించాడు కొంకూ.


'పదండి' అంటూ అనుసరించాడు అవతారం సతీసమేతంగా.

జిలుగు వెలుగుతో జిగేలుమంటున్న ఆ యింట్లో.... అది ఒక విశాలమైన గది.

గుమ్మంలోకి అడుగుపెట్టగానే పైన వేలాడదీసిన పొట్లంలోంచి అరకిలో అక్షింతలు... అవతారం దంపతుల నెత్తిమీద పడ్డాయి..... పంపుకొట్టినట్టుగా.

ఉబ్బిపోయారా దంపతులు.

ఎదురుగా.... నాలుగు కుర్చీలు.... మధ్యలో టీపాయ్. ఆ పక్కగా ఒక సోఫా. సోఫాలో రెండు నిండైన గులాబీపూల పంతల బుట్ట! దాని వెనుకగా నిగనిగలాడే ఒక డైనింగ్ టేబుల్. దానిమీద అందంగా అమర్చబడ్డ పాత్రల్లో.... రుచులూరించేఘుమఘుమ లాడే వంటకాలు... ఆ పక్కన కంచాలు, గ్లాసులు వగైరా.



"ఊం! చూస్తారేం? ఆ దండలు మార్చుకోండి" అన్నాడు కొంకూ .... ప్రోత్సహిస్తూ.

"మరి మీ బాస్?"

"వారు సరైన సమయంలో మాత్రమే వచ్చి దండిస్తారు."

"దండిస్తారా?" కంగారుగా అంది తాయారు.

"మీరేం కంగారు పడకండమ్మా! దండిస్తారు అంటే మా బాస్‌గారి భాషలో దండవేస్తారు అని అర్థం."

"నాకు కూడా వేస్తారా?" అంది తాయారు భయం భయంగా.

"లేదమ్మా! మీ వారికి స్వయంగా వేస్తారు దండ. మీకు వెయ్యమని మీవారి చేతికిస్తారు."

"రా తాయారూ!" అంటూ అక్కడున్న దండ తీసుకుని తాయారు మెళ్ళో వేశాడు." నేను మాత్రం తక్కువ తిన్నానా? అన్నట్టుగా తాయారు కూడా అవతారం మెళ్ళోవేసింది దండ. ఇద్దరూ నవదంపతుల్లా ఫీలయ్యారు... ఆనందంగా.

"ముందు – విందు భోజనం.... తరవాత సన్మానం" అన్నాడు కొంకూ.

"మరి మీ బాస్?"

"చెప్పాగా! ఆయిన చివరలో వస్తారు."

"వడ్డించటానికి!" అంటూ అటూ యిటూ చూశాడు అవతారం.

"వాష్ బేసిన్‌తో సహా అన్నీ ఇక్కడే వున్నాయ్. తృప్తిగా భోంచెయ్యండి.... సెల్ఫ్‌సర్వింగ్‌లో నేనిప్పుడే మా బాస్ దగ్గరికెళ్ళి.... మీ సన్మాన కార్యక్రమంగురించి చర్చించి వస్తాను."

"మరి జనం గట్రా.... తరవాత వస్తారా?"

"వస్తారా ఏమిటి.... సన్మానం అయిన తరువాత మిమ్మల్ని కళ్ళింతచేసుకుని మరీ చూస్తారు అదేపనిగా. కానీండి విందు." అన్నాడు కొంకూ.

కొంకూ బయటికెళ్ళిపోయాడు.

సరసాలాడుతూ....రుచిరుచిగా వున్న పదార్థాలన్నీ కడుపారా లాగించి, కిళ్ళీ బిగించి.... సోఫాలో రిలాక్సింగ్ ఫోజులో కూర్చున్నాడు అవతారం. తాయారుకి భర్తంటే మోజు పెరుగుతోంది ఈమధ్య పెరిగిపోతున్న ఆయన స్టేటస్ చూసి.

"ఇక సన్మాన కార్యక్రమం మొదలుపెడతామని మీతో చెప్పి రమ్మన్నారు బాస్" అన్నాడు అప్పుడే లోపలికి వచ్చిన కొంకూ.

"మీదే ఆలస్యం" అన్నాడు అవతారం.

"ఇది చూశారా? త్రీ ఇన్ వన్.... మీ రేమన్నా పాటలు వింటారా? కాసెట్ పెట్టమంటారా?" అన్నాడు కొంకూ.

"సాపాటు అయ్యేప్పటికి ఆయాసం వచ్చేసింది. ఇంకా పాటలేం వింటాం?" అన్నాడు అవతారం.

"అరుగో వచ్చేస్తున్నారు బాస్" అంటూ ఎనౌన్స్ చేశాడు కొంకూ....

ఆ గదికి ఈశాన్య దిక్కుగా మూసివున్న తలుపు ధడాలున తెరుచుకుని ఒక ఆకారం లోనికి అడుగుపెట్టింది. నిండా నల్లని ముసుగు. చేతిలో తళతళలాడే కత్తి!

"బాబోయ్" అంటూ కీచుగా అరవబోయిన తాయారు నోరు బిర్రుగా మూసేశాడు కొంకూ.

"అయ్ బాబోయ్" అంటూ లేచి పారిపోబోతున్న అవతారం నెత్తిమీద కత్తి పిడితో కొట్టాడు ముసుగు వ్యక్తి. కూలబడిపోయాడు అవతారం.

"అయ్యా దొంగగారూ! మీ కాళ్ళు పట్టుకుంటాను. నన్ను మర్డరూ మా ఆవిణ్ణి రేపు చెయ్యకండి బాబూ! అసలే మా ఆవిడ మహాపతివ్రత. సన్మానం అంటే పొంగిపోయాను.... ఇదంటండీ..... ఈ అవమానమే సన్మానంటండీ?"



"నోర్ముయ్! బాస్టర్డ్. నీవల్ల.... రెండు నిండు జీవితాలు అపనిందలపాలై ఆక్రోశిస్తున్నయ్. నే నడిగిన వాటికి సరైన జవాబులు చెప్పావా? నువ్వూ మీ ఆవిడ బతికి బయటకెడతారు. లేదా.... ఇప్పుడు నువ్వు అన్నావే..... మర్డర్ ప్లస్ రేప్ ఆ రెండూ చెయ్యాల్సి వుంటుంది...... కత్తి తళతళ మెరిపించాడు ముసుగువ్యక్తి.

సడన్‌గా త్రీ ఇన్ వన్ స్విచ్చి నొక్కాడు కొంకూ. లోపల ముందే అమర్చబడ్డ ఖాళీ కాసెట్ తిరగసాగింది.

ప్రశ్నలు అడగటం మొదలుపెట్టాడు ముసుగువ్యక్తి కొంకూని శభాష్ అంటూనే.

అవతారం వణికిపోతూ బదులివ్వసాగాడు.

* * *

బాంక్‌లో తన సీటులో కూర్చుని వుంది మృదుల. కాష్ ట్రాన్సాక్షన్ టైం అయిపోయినందువల్ల అంత రష్‌గా లేదు. తన పనేమీ పెండింగు లేకపోవటంతో బుగ్గన చెయ్యిపెట్టుకుని ఆలోచనలో పడింది.

నిర్మలతో తగాదాపడి వచ్చిందగ్గరనుంచీ..... ఆమె కెంతో దిగులుగా వుంది.

తల్లిదండ్రులు.... తనకు సంబంధం కుదిర్చి త్వరలో పెళ్ళి చేస్తామన్న ఆశ తన కెటూ లేదు. ఇక పోతే.... ఈ విషయంలో నడుంకట్టి దిగింది నిర్మల ఒక్కతే. అలాంటి చిత్తశుద్ధిగల స్నేహితురాల్ని తనేం చేసింది? చెంప పగలగొట్టి తెగతెంపులు చేసుకువచ్చింది. తన కా క్షణంలో దయ్యమే..... పూనిందో..... పిశాచమే ఆవహించిందో.... ఎంత ఊహించినా అర్థంకావటం లేదు ఈ క్షణంలో.

మళ్ళీ తను ఏ మొహం పెట్టుకుని వెళ్ళగలదు దాని దగ్గరకి?

తనెంత దురదృష్టవంతురాలు?

నిర్మల.... లోతుమనిషి అనీ..... స్కీమింగ్ బ్రెయిను కలదని తెలిసుండి కూడా ఎంత ఫూలిష్‌గా ప్రవర్తించింది తను?

ఇక తనకి సాయపడేదెవరు?

కాగా.... తనెంత ఆపదలో చిక్కుకుంది?

తను మనస్ఫూర్తిగా ప్రేమించిన రవికాంత్‌ని..... నిర్మలకు అప్పజెప్పేసింది.

వాళ్ళిద్దరూ చాలా తరచుగా కలుసుకుంటున్నారట ఇంటి దగ్గర..... కాలేజీలో కూడా!

రవికాంత్ తనతో ప్రవర్తించినట్టే నిర్మలతో కూడా చేస్తున్నాడా? ఇది కూడా అతనికి సహకరించి, పులకరించిపోతోందా?

"ఛిట్" ఊహించటానికే అస హ్యంగావుంది అనుకుంది మృదుల.

ఆ రోజు శనివారం.

హాఫ్ వర్కింగ్ డే.

టైమయింది గదా వెళ్ళటానికి లేచింది మృదుల.

స్కూటరెక్కి కూర్చుంది.

"స్టాప్ మృదులా స్టాప్!" అన్న అరుపు వినిపించి వెనక్కితిరిగి చూసింది.

సుశీల.... కమలలు. లూనాలమీద.

"ఏం కొంప మునిగిందే? ఏమిటాకంగారు? అంది మృదుల.

"నిజంగానే కొంప మునిగిందే! అది నీ కొంపే!" అంది సుశీల.

"ఏమిటే అది?" గాభరాపడింది మృదుల.

"మీ స్టాఫ్ అందర్నీ వెళ్ళిపోనీ చెపుతాం. వాళ్ళు వింటే బాగుండదు" అంది కమల.

అయిదు నిముషాలలో అంతా వెళ్ళిపోయారు.

భరించరానంత టెన్షన్‌గా వుంది మృదులకి. "చెప్పండే త్వరగా?" అంది బతిమాలుతున్నట్టుగా.

"చెపితే తట్టుకోగలవా?"

"ఏం ఫరవాలేదు చెప్పండేబాబూ."

"అదికాదే మృదులా! వినగానే నీ కేమన్నా అయితే మేమేం చెయ్యాలి?" బాధగా అంది సుశీల.

విజ్ఞానం - వినోదం

బాబ్ బ్రౌన్

సమస్య


మంట.

అవసరం

వెలుగుతున్న క్రొవ్వొత్తి, ఒక భూతద్దం.

ఇలా చెయ్యాలి

బొమ్మలో చూపిన విధంగా మంటను జాగ్రత్తగా గమనించండి. మీరు మంటలో మూడు భాగాలు చూడగలరు.



ఎందుకంటే

వత్తి దగ్గర ఉష్ణం కొంత మైనాన్ని ఆవిరిగా మారుస్తుందికానీ దహనానికి దోహదం చేయదు. కొంతవరకు గాలి లేకపోవడమే ఇందుకు కారణం. ఈ భాగానికి కొంతపైన మంట ప్రారంభం అవుతుంది. ఇంకా పైభాగాన మంటలోని వేడి వాయువులు గాలితో కలసి మంట ఎక్కువ కాంతితో మండుతుంది.

హెచ్చరిక

మంట ఏదైనా ప్రమాదమే. కాబట్టి జాగ్రత్త!

"బాబోయ్ చంపకండే– చెప్పండే!" దీనంగా అరిచింది మృదుల.

"మేం కాదే నిన్ను చంపేది" అంది కమల.

"ఎవరేబాబూ? త్వరగా చెపుతారా? నన్ను ఉరి వేసుకోమంటారా?"

"ఉరి వేసుకుని 'నువ్వు హరీ' మన్నావంటే, మా ఇద్దరికీ నివాసస్థానం అవుతుందే..... శ్రీకృష్ణ జన్మస్థానం."

"ఇంతకీ అసలు విషయం చెపుతారా, చాంతాడులా ఇలా పొడిగిస్తూనే వుంటారా?"

"అదికాదే మృదులా! ఈ విషయం నీ కెలా చెప్పాలా అనేదే మాబాధ!"

"అవునే. ఎలా మొదలుపెట్టాలా అని ఈ విషాదగాథ?"

"సరే మీరు చెప్పి చావరుగానీ నేను స్కూటరు స్టార్టుచేసి వెళ్ళిపోతాను."

"ఎక్కడికి?"

"మా ఇంటికి."

"ఇప్పుడు వెడితే మీ ఇంటికి వెళ్ళుగానీ, రేపు ఉదయం పదింటికి మాత్రం లక్ష్మీపేట వెంకటేశ్వర కళ్యాణమంటపానికిరా! నీకు కడుపుమంట కలిగించే విషయాన్ని కళ్ళారా చూద్దువుగాని."

"ఏమిటది?"

"నువ్వే చూస్తావుగా?"

"చెప్పకపోతే నువ్వు ఇప్పుడే.... ఇక్కడే చస్తావ్ నా చేతిలో!"

"ఒసే సుశీ! ఇంకాదాన్ని ఏడిపించటం ఏం బాగుంటుందే? అసలు విషయం చెప్పేద్దామే" అంది కమల.

"ఆ పనేదో నువ్వే చెయ్యి" అంది సుశీల.

"అదిలేదూ....?"

"ఏది?"

"అదేనే.... మీ ఫ్రెండ్?"

'ఎవరు?"

"ఇంకెవరు ని....ర్మ.....ల!"

"ఆఁ! నిర్మల.... ఏమయింది దానికి?"

"ఇంకా ఏం కాలేదు. రేపు...."

"రేపు....!"

"పెళ్ళికాబోతోంది...."

"ముహూర్తాలు లేవుగదా ఇప్పట్లో?"

"అందుకనే చడీచప్పుడు లేకుండా రేపు పదింటికి చేసుకుంటోంది.... లక్ష్మీపేట వెంకటేశ్వర కళ్యాణమంటపంలో పూల దండల పెళ్ళి!"

"కంగ్రాట్స్! నన్ను పిలవకపోయినా వచ్చి చెపుతాను దానికి కంగ్రాట్స్!"

"నిన్ను పిలవటమేమిటే.... పిచ్చిమొద్దూ! నిలువునా అది నిన్ను ముంచేస్తుంటే!"

"అంటే?"

"అది పెళ్ళిచేసుకోబోయేది ఎవరినో తెలుసా నీకు?"

"తెలియదే....!"

"వధువు నిర్మలయితే.... వరుడు ర....వి... కాంత్!!"

"సుశీలా!" గట్టిగా అరిచింది మృదుల.

"అవునే....ఇది.... పచ్చి నిజం!" అంది కమల బాధగా.

'కమలా!" ఈసారి కూడా గట్టిగానే అరిచింది మృదుల.

"ఎందుకే అలా అరుస్తావ్? గొంతులోని స్వరపేటికలు చిటికెలో పాడయిపోగలవు."

"మీరు చెప్పేది నిజమేనా? దాదాపు ఏడుపు గొంతుతో అంది మృదుల.

"నమ్మకం లేకపోతే.... ఉదయం తొమ్మిదింటికి లక్ష్మీపేట వెంకటేశ్వర కళ్యాణమంటపానికి వెళ్ళి చూడు." కోపంగా అంది సుశీల.

"నిర్మలా! నా ప్రియుణ్ణి నువ్వు పెళ్ళిచేసుకుంటావుటే....? ఇంత ద్రోహం చేస్తావుటే నన్ను నమ్మించి. .. చూస్తాను..... ఈ పెళ్ళెలా జరుగుతుందో? యూ చీట్!" పళ్ళు పటపట నూరింది కోపంగా.

ఆమె కోపం చూసి పాపం! అని జాలిపడి.... లూనాలమీద తూలిపడి నిలదొక్కుకున్నారు సుశీల.... కమలలు.

"థాంక్స్!" అంటూ జేవురించిన ముఖంతో స్కూటర్ స్టార్ట్ చేసింది మృదుల.

'ఎందుకు? ఈ అశుభవార్త ... ఛిముకు జేరవేసినందుకా? లే! వెళ్ళు .. రేపు ఆ నిర్మలని..... ఆ మిత్రద్రోహిని ఓ పట్టుపట్టు" అంది సుశీల.

మృదుల స్కూటర్ కోపంగా ఇంటివేపు పరుగుతీసింది.

* * *

ట్రింగ్..... ట్రింగ్....ట్రింగ్...

ఆదివారం ఉదయం అవటం వల్ల ఖాళీగా కూర్చున్న మధుసూధనం గారు.... ఏమీ తోచక కాలెండరు వంక సరదాగా చూస్తున్న సమయంలో చిరాకుగా మోగింది ఫోన్.

"హలో వ్!" అన్నారాయన ఇంట్లో వండుతున్న పులావ్ వాసన ముక్కుపుటాలకు ఘుమఘులాడుతూ సోకగా.

"మీ మృదుల ఇంట్లో వుందా?" మృదువుగా పలికింది అవతలిగొంతు.

"మీ రెవరు? మా మృదులతో మీ కేంపని?" కోపంగా అడిగారు మధుసూదనంగారు.

"నే నెవరో మీ కనవసరం. నేను చెప్పేది మాత్రం మీకు చాలా అవసరం."

"ఏమిటది?"

"మీ మృదుల ఇంట్లో లేదు. కావాలంటే కన్‌ఫర్మ్ చేసుకోండి."

రిసీవర్‌ని పక్కకి తిప్పి "మృదులా బేబీ" అంటూ కేకేశారు మధుసూదనం గారు.... ఇంట్లోకి.

రుక్మిణమ్మగారొచ్చి జవాబిచ్చింది. "ఫ్రెండ్ యింటికి వెళ్ళి బైండ్ పుస్తకం యిచ్చివస్తానంటే నేనే పంపించానండీ."

ఫోనులో జవాబిచ్చారు మధుసూదనంగారు. "మీరు చెప్పిందే కరక్టు. మృదుల ఇక్కడలేదు. మీ రెవరు?"

"మధుసూదనంగారూ?"

"ఏమిటి?"

"మీరు నిద్రపోతున్నారా?"

"వాటీజిట్ యూ ఆర్ టాకింగ్ మాన్?"


"నా మాట వినండి మీరు జంటిల్‌మేన్! మీ మృదుల కేమన్నా మెంటల్ వుందా?

"ఎవరయ్యా నువ్వు. ఏమిటి నీ వాగుడు?"

"లేకపోతే.... మీ మృదుల ఇక్కడికి రావట మేమిటి.... అందులోనూ ఒంటరిగా కాకుండా..."

"ఏమిటీ! బేబీ అక్కడుందా ఎక్కడ?"

గడుసులోకం —బాబు



డాక్టర్ సలహాలు



డా. కె. వెంకటేశ్వరరావు

కె. పి. ఆర్. – కర్నూలు

నా వయస్సు 19సం. నాకు హస్తప్రయోగం చేసుకొనే అలవాటు ఉంది. దీని వలన నా అంగము చాల చిన్నదిగా అయినది. దీని వలన నా మగతనం కోల్పోతున్నానేమో అని చాల భయముగా, ఆందోళనగా మరియు మానసికంగా చాల బాధ పడుతున్నాను. దీనిని ఎలా నివారించవలెను?

హస్తప్రయోగానికి అంగం చిన్నదవటానికీ సంబంధం లేదు. ఏదో తప్పు చేశామనే మానసిక ప్రవృత్తి వల్ల అనవసరపు భయమే తప్ప మరేమీలేదు. దీనివల్ల మగతనం ఏమాత్రమూ తగ్గదు. దృష్టిని చదువుమీద ఇతర లౌకిక విషయాల మీద కేంద్రీకరించండి.

యస్. ఆర్. – పెనుగొండ

గోరింటాకుని ఎండబెట్టి పొడి చేసి సేవిస్తే నలుపుగా ఉన్నవారు ఎరుపుగా అవుతారని ఒక పత్రికలో వ్రాసారు. కొంతమంది పెద్ద వారు గోరింటాకుని సేవిస్తే మతి చెడుతుందని చెబుతున్నారు.

ఈమాటే నిజమైతే మనదేశంలో నల్లని వారెవ్వరూ ఉండేవారు కారు. ఈ వ్యర్థ ప్రయత్నాలన్నీ మానండి. చెడుపు గురించి తెలియక పోయినా– మేలు మాత్రం తప్పకుండా లేదు.

యస్ యస్. ఆర్. – జోహర్‌పురం

నా కుడి కన్ను మీద తెల్లని గట్టి పదార్థం నల్లని చూపు ఉండే భాగంపై ఏర్పడినది. ఇది ఏర్పడి నాల్గు సంవత్సరములు అయినది. దీనిని నిర్మూలించుట సాధ్యమేనా?

నేత్ర వైద్యులకు చూపించండి. శస్త్ర చికిత్సకు వీలు పడేదిగా ఉంటే అలా చేయించుకోవటం మంచిది.

యమ్. యమ్. – చీరాల

నా శరీరం, కాళ్ళు అరచేతులు ఎప్పుడు చల్లగా ఉంటాయి. వేడిగా ఉండాలంటే ఏమి చెయ్యాలి?

కొందరి శరీర తత్వం ప్రకారం ఇలా జరగటం సహజమే! కాని, థైరాయిడ్ గ్రంథి పనితనం ఎలా ఉన్నదీ గమనించటం అవశ్యం. థైరాయిడ్ పనితనం అధికంగా ఉన్నప్పుడు కూడా ఇలా జరిగే అవకాశం ఉంటుంది. ఏకారణమూ లేకుండా కూడా ఇలా వచ్చే అవకాశం ఉంటుంది. కొన్నాళ్ల తర్వాత ఈ లక్షణం ఏ చికిత్సా లేకుండా తగ్గి పోవచ్చును.

జి. యస్. – మద్రాసు

నేను ఇంటర్ మీడియట్ వరకు చదివితిని. నా వయస్సు 21 సం. నాకు జ్ఞాపకశక్తి ఉండదు. చదువు మీద శ్రద్ధలేదు.

డాక్టర్ సలహా మేరకు ఒరేప్. లేక్టోజిన్. మెమొరై ఫోర్ట్ మరి ఎన్నో మాత్రలు మింగాను, కాని ప్రయోజనం లేదు. జ్ఞాపకశక్తికి మందు ఏమి?

జ్ఞాపక శక్తిని పెంపొందించటానికి మందులు లేవు. చదివే విషయం మీద ఆసక్తి ఉండి – దానిమీద మాత్రమే దృష్టి కేంద్రీకరిస్తే తప్పకుండా జ్ఞాపకం ఉంటుంది.

మతిమరుపు– జ్ఞాపకశక్తి లోపం అధికంగా ఉన్నప్పుడు – సైకియాట్రిస్టులను. సంప్రదించి వారిచేత పరీక్షింప చేసుకోవటం మంచిది.

ఎవరో చెప్పారని మాత్రలు వాడటం వల్ల మాత్రం ప్రయోజనం ఉండదు. □

"ఇక్కడ."

"అంటే!"

"లబ్బీపేట వెంకటేశ్వర కళ్యాణమంటపంలో!"

"ఈడియట్.... ఒంటరిగా కాదు అంటున్నావు.... ఎవరున్నారు పక్కన?"

"నీ మొగుడు! సారీ.... మీ అమ్మాయి మొగుడు!"

"మా అమ్మాయి మొగుడా.... ఎవడ్రా నువ్వు? ఇందాకటి నుంచి తెగపేలుతున్నావ్..... నీ కాలు తీసేస్తాను."

"నా కాలు సంగతి తరవాత.... ముందు మీ అమ్మాయిని దక్కించుకోండి.... ఆ మొగుడు ఎలా వున్నాడో తెలుసా?"

"నాన్సెన్స్! వాడు మొగు డేమిటి? అయినా ఎలా వున్నాడు?"

"చింపిరి జుట్టు.... ముఖం మీద రూపాయంత బొట్టు.... దెయ్యపుకళ్ళు. రాక్షసుడి పళ్ళు. బోదకాలు – చేతికి ఆరో వేలు. యాక్! సర్వాంగ భయంకర సుందరాకారుడిలా వున్నాడు."

"ఛీ! దర్బ్ క్రీచరన్నమాట. వాడు మా అమ్మాయికి మొగుడేమిటి....? ఇప్పుడే వస్తున్నాను. ముక్కలు ముక్కలుగా నరికేస్తాను చెప్పు వాడిని."

"తొరగా రండి. అతనిక్కడ అరటిపళ్ళు తొక్కలు, తోళ్ళతో సహా తినేస్తున్నాడు. మనలో మనమాట! వాడు మీ అమ్మాయిని వదిలిపెట్టనంటే.... ఏం చేస్తారు?"

"కాళ్ళూ.... కీళ్ళూ విరిచేస్తాం!"

"అలాగా! అయ్యో పాపం. రండి! మీ అల్లుడు మిమ్మల్ని మట్టికరిపిస్తాడటలెండి."

"ఏడిశాడు."

"ఆపని వాడు చెయ్యటంలేదు. మీ అమ్మాయి చేస్తోంది ప్రస్తుతం."

"వాట్! మా బేబీ ఏడుస్తోందా? ఏమైంది నా చిట్టి తల్లికి?"

"మూడో నెల!" అంటూ ఫోన్ పెట్టేశాడవతలివ్యక్తి.

అంతే! కోపంతో వణికిపోతూ – రిసీవర్‌ని గట్టిగా నేలకేసి కొట్టారు మధుసూదనంగారు.

"రుక్కూ" అంటూ ఒక్క గావుకేక పెట్టారు.

"ఏమయిందండీ?" గాభరాగా మళ్ళీ లోపల్నించి పరుగెత్తుకొచ్చింది రుక్మిణమ్మ.

"మన పరువు నట్టేట కలిసిపోయింది. మనమ్మాయికి కడుపని అందరికీ తెలిసిపోయింది. బేబీ.... ఎంతపనిచేశావు బేబీ?!" తలపట్టుకొన్నారు. నుదురుకొట్టుకున్నారు మధుసూదనంగారు. విలవిలలాడిపోతున్నారు. గిలగిలలాడిపోతున్నారు.

"ఇంకా చూస్తారేం బయలుదేరండి. ఆ దరిద్రురాలు.... అక్కడ ఏడుస్తూ కూర్చుందిట!" అంటూ ఒక్క కసురు కసిరారు – ఫోనులో అజ్ఞాతవ్యక్తి చెప్పిన విషయం ఇంట్లో చెప్పి.

అయిదు నిముషాల్లో మధుసూదనంగారిల్లు అల్లకల్లోలం అయిపోయింది. మృదుల ఇంత నీచమైన పనిచేసిందా? అమ్మో! ఒక్కళ్ళ ముఖాన కూడా కత్తివాటుకి నెత్తురు చుక్క లేదు.

ఏం చెయ్యాలి? ఇప్పుడేం చెయ్యాలి? ఈ ఇంటి పరువు ఏం కాబోతోంది....?

అందరిలో నూ యిదే ఆందోళన!

మరుక్షణంలో కుటుంబ సభ్యుల నందర్నీ ఎక్కించుకుని టొయోటా.... ఎంబాసిడర్..... ఫియట్ కార్లు. రాజేంద్రని ఎక్కించుకుని బుల్లెట్ బయలుదేరాయి లబ్బీపేట వేపుగా.

(ఇంకావుంది)



ఈకాలం పిల్లలు....

కె.నాగేశ్వరి

రేడియోలు ఫుల్ వాల్యూములో పెట్టడం, టి. వీ చూస్తూ వింతగా వ్యాఖ్యానించడం పిల్లలు చేస్తున్నారా? పెద్దలు చేస్తున్నారా? పెద్దలకు టి. వీ. దగ్గర కూర్చోడానికే సమయం కుదరదు. రేడియోలో ఉదయం వార్తలు, సంగీతం, కొన్ని కొన్ని ముఖ్యమైనవి వినడానికి ముఖ్యంగా తీరికుండదు అలాగే కొన్ని కొన్ని ముఖ్య కార్యక్రమాలు చూడటానికి వీలుండదు


వెక్కిరింతలు, వేళాకోళాలు తగవు

ఏడాది దాటిన పిల్లలు చిన్న పిల్లల కార్యక్రమాల దగ్గర్నుంచీ హుషారుగా చూడొచ్చు. బాగా యవ్వనం అంకురించిన వారు చిత్రహార్‌లో వచ్చే యుగళగీతాలు చూస్తారు. అది వేరే సంగతి. కుటుంబం అంతా కూర్చుని చూస్తే ఇంటికివచ్చే పోయే వారికి ఇబ్బంది. పనులు జరుగవు.

మంచి వస్తువుల తయారీ చూసి ఓ నోట్సు రాయడం, వార్తలలో విషయాల్ని తర్జుమా చేసి పెద్దలకు చెప్పడం మంచి అలవాట్లు. అప్పుడు పెద్దవారికి కూడా పిల్లలు టి. వీ. కి అంటుకుని చదువుని నిర్లక్ష్యం చేస్తున్నారని అపోహ ఉండదు.

అంతేకాని వినేవారికి వివేకం లేక అరుపులు , కేకలు వేయడం, జోకులు వేయడం, వెక్కిరించడం కొంచెం అసభ్యతనే చెప్పాలి.

టి. వి. అనౌన్సర్లనీ వార్తలు చదివేవారికి అతిగా



వెక్కిరించడం కొన్ని పత్రికలు కూడా చేస్తున్నాయి. అతి జుగుప్సాకరం కాదా? సృష్టిలో ప్రతీవారూ అందంగా ఉండగలరా? వారు చెప్పే విషయం స్పష్టంగా దూరంగా నైనా ప్రసరిస్తుందా లేదా అని చూడొద్దా?నాటకాలు లాగా లేవు అది నిజమే! పిల్లలకు ఈ రోజు నాటకాలు వేసే నిగ్రహం లేదు. దేనికీ ఓ గంట కూర్చోలేనివారు నటనేం చేయుగలరు. అలాగే పాడటం ఆడటం కూడా చెయ్యలేరు. 'ఆడటానికి శరీరం మనది కాదు అనుకునేంతగా వంచాలి. పాడటానికి ఆహార నియమాలు అవసరం. అయిసుక్రీములు. వీధుల్లో రోజుల తరబడి ఉన్న నూనెలో వేయించిన మిరపకాయ బజ్జీలు, పునుగులు తింటూంటే ఎలా పాడతారు. సోషల్‌గా ఉండటమంటే సెక్సు సంబంధాలే అనే అపోహలు పెంచుకుని బుద్ధిని పక్కదారి పట్టించుకుంటే మన కార్యక్రమాలు ఇలానే ఉంటాయి.

వాటిని తిట్టడం వెక్కిరించడం మానేసి ఒక్కరైనా శ్రమపడితే అప్పుడు తెలుస్తుంది నిజం. మనం అక్కడ ఎంత వెనకబడి ఉన్నామో! డబ్బిచ్చి సీట్లు, ఉద్యోగాలు, మొగుడ్ని కూడా కొనుక్కోగలమన్న అహంభావం అందరికీ పాకిన జాడ్యం. ఆ జాడ్యం వదిలేసి ఉపయోగమైన వాటిని వెదుక్కోవాలి. వాటి గురించి పెద్దలతో చర్చించాలి. పెద్దవాళ్లతో మనసు విప్పి అరమరికలు లేకుండా మాట్లాడాలి. వయసు వస్తూంటే అందరికంటే మంచి స్నేహితులు, సన్నిహితులు తల్లిదండ్రులనే భావించాలి. ఎన్ని పెళ్ళిళ్ళు చేసుకున్నా పాశ్చాత్యులకి కూడా అదే ఇష్టం. అలాగే సెక్సు గురించి ఎంత తెలుసుకున్నా సంసార జీవితంలోనే బాగుంటుంది. కుటుంబంలోని పరిస్థితులను చూడకుండా, అవగాహన చేసుకోకుండా, పెద్దల మాట వినకుండా , ఏదీ చెయ్యలేరు, చూడలేరు. పెద్దవారు కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి. విన్నవీ చూసినవీ మంచనుకున్నవీ ఉత్తరాల ద్వారా ఆయా సంస్థలకి తెలియ జేయవచ్చు. అంతేగానీ వెక్కిరింతలూ, వేళాకోళాలు పిల్లలకు ఎంత మాత్రం తోడ్పడవు. జీవితపు బాటను సుగమం చెయ్యవు. □





everest/87/WIL/511-tl

నిందితుడు

దేవరకొండ వెంకటలక్ష్మి

"టంగ్..... టంగ్" అని గోడ గడియారం తొమ్మిది గంటలు కొట్టింది. కిటికీలో నుండి ఏటవాలుగా పడుతున్న సూర్యకిరణాలను తదేకంగా చూస్తూ గంభీరమయిన ఆలోచనలో వున్నాడు రవితేజ.

తండ్రి చేసిన పనికి తన మనస్సు తనను నిందిస్తుంటే భరించటం చాలా కష్టంగావుంది. అంతా చేసిన తండ్రి హాయిగానే వున్నారు. తనెందుకు యిలా క్షోభపడుతున్నాడో తనకే అర్థంకావటంలేదు.

అతని ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ రోడ్డుమీద నుండి కోలాహలం వినిపించింది. చటుక్కున కిటికీ దగ్గరకు వెళ్ళి తొంగిచూశాడు రవితేజ.

మేడమీద గది కావటంతో క్రింది రోడ్డుమీద జరిగేదంతా స్పష్టంగా కనబడుతుంది.

రోడ్డుమీద గుంపులుగా జనం, వారిని అదిలిస్తూ పోలీసులు. వారిమధ్య కరెంటు తీగలు చుట్టుకుని మాష్టారి శవం.

మాష్టారి శవం కనిపించగానే బాధగా కళ్ళు మూసుకున్నాడు రవితేజ. కళ్ళల్లో నిండిన బాధ చెంపల మీదుగా జారి షర్టుమీద పడి యింకిపోయింది.

రోడ్డుమీద ఆ హడావుడికి కారణం అతని మనస్సులో సుళ్ళు తిరిగింది.

* * *

ఆ రోజు తను కాలేజీ నుండి నడిచి వస్తున్నాడు. స్కూటర్ రిపేరింగ్ రావటంతో మెకానిక్ షాపులో ఇవ్వవలసి వచ్చింది.

తనకు అతి సమీపంగా వెనక ఎవరో నడుస్తున్నట్టనిపించి భుజాల మీదుగా వెనక్కు చూశాడు.

తన వెనక నడుస్తున్న ఆయన తనను చూసి చిన్నగా నవ్వి "నేను ఎవరో తెలుసా బాబు...!" అన్నారు తన ప్రక్కగా వస్తూ.

ఆయనను ఎక్కడో చూసిన గుర్తుంది తనకు.

"మీ మేడ ప్రక్క ఇంటిలో పది వాటల వాళ్ళు అద్దెకుంటున్నారుకదా! అందులో మేము ఒక వాటావాళ్ళం. నువ్వు నన్ను చూసి వుండకపోవచ్చు. కాని నేనుమాత్రం రోజూ నిన్ను చూస్తున్నాను.

నీ నడవడి చూస్తుంటే ఎందుకో నీతో స్నేహం చెయ్యాలనిపించింది. అందుకే పలకరించాను. నేను ఎలిమెంటరీ స్కూలు మాష్టారుగా పనిచేస్తున్నాను" ఆ మాట తీరు, ఆ ముఖంలో పోలికలు ఎక్కడో చూసినట్టుంది.

తను రెండు మూడుసార్లు ఆయనను వాళ్ళ గుమ్మంలో చూడటం జరిగింది. కాని ఎందుకో అంతగా పట్టించుకోలేదు. ఆయన విషయమే కాదు తనసలు ఏ విషయము అంతగా పట్టించుకోడు.

తనపనేదో తన లోకమేదో తనది. కాలేజీ నుండి వచ్చి నేరుగా తన గదిలోకి వెళ్ళిపోతాడు. ఒక్క భోజనానికి మాత్రమే క్రిందకు దిగుతాడు. అది.... తన అలవాటు.

కాని ఇంత సన్నిహితంగా మాష్టార్ని చూస్తుంటే ఏవేవో పాత జ్ఞాపకాలు మనస్సులో మెదులుతున్నాయి.

సడన్‌గా చిన్ననాటి సంఘటన ఒకటి గుర్తు వచ్చింది. తను ఎలిమెంటరీస్కూల్లో చదువుతున్న రోజులవి.

స్కూల్ లోపల కాంపౌండ్ వాల్‌ని అనుకుని స్కూలు చుట్టు పది వరుసల్లో అనేకరకాల పూల మొక్కలు పెంచేవారు శంకరం మాష్టారు. ఆ మొక్కలు విరబూసి రంగు రంగుల హరివిల్లులా వుండేది.

అన్ని రంగుల పూల మధ్య స్కూలు దివ్యంగా వెలిగిపోతువుండేది. అందువలనే తమ స్కూలుకి మంచిపేరువుండేది. మాష్టారు మొక్కల్ని ఎంతశ్రద్ధగా పెంచేవారో, పిల్లలకు పాఠాలు కూడా అంత శ్రద్ధగా చెప్పేవారు. అందరిలోకి మాష్టారికి తనంటే ఎంతో ఇష్టం.

తమ బడికి జిల్లా లెవెల్లో మంచి పేరు వుంది. అంత ప్రతిష్టవెనుక దాగివున్నది మాష్టారు అహర్నిశలు చేసిన శ్రమ. అందుకే శంకరం మాష్టారంటే హెడ్‌మాష్టారికి మహాయిష్టంగా వుండేది. అది మిగిలిన మాష్టార్లకి కంటక ప్రాయంగా వుండేది.

ఇలావుండగా ఒకరోజు మాష్టారు ఊరు వెళ్ళవలసి వచ్చింది. ఆ మరునాడు తను బడికి వెళ్ళేసరికి పువ్వులన్నీ నలిపివేయబడి, ఆకులన్నీ రాలిపోయి, మొక్కలన్నీ విరిచివేయబడి వున్నాయి.

మాష్టారు పెంచే ఆ తోట అంటే తన కెంతో యిష్టం. రోజు వచ్చి ఆ తోటలో కాస్సేపు కూర్చునివెళ్ళటం తనకు అలవాటయ్యింది. అలాటి తోట యిలా సర్వనాశనం అయిపోయిన దృశ్యం చూసేసరికి తను తట్టుకోలేకపోయాడు.

కళ్ళల్లో ఉబికి వచ్చే కన్నీటిని అతిప్రయత్నం మీద ఆపుకుంటు వెళ్ళి ఆ మొక్కల మధ్య నిలుచున్నాడు అయోమయంగా.

ఈలోగా శంకరం మాష్టార్ని వెంటబెట్టుకుని తను వున్నచోటుకి వచ్చారు నారాయణరావు మాష్టారు. తోటను చూసి అక్కడే బిగుసుకుపోయారు మాష్టారు.

"చూశారా మాష్టారూ! అంతా నాశనం చేసి ఏమి తెలియనివాడిలా ఎలా చూస్తున్నాడో వెధవ. నేను రోజూ చూస్తున్నాను. వీడు ఈ మొక్కల దగ్గరకు రావటం, దొంగతనంగా ఒకటి రెండు పువ్వులు కోసిపడేయ్యటం. చిన్న తనంలే అనుకుంటే ఆఖరికి వీడు యింతపని చేస్తాడనుకోలేదు." నారాయణ రావు మాష్టారు చెప్పిన మాటలకు నిర్ఘాంత పోయాడు తను.

శంకరం మాష్టారు నీరు నిండిన కళ్ళతో తనవైపు చూశారు. ఆ చూపులోని భావం తను జీవితంలో మరచిపోలేదు. ఆయన తనను కొట్టలేదు, తిట్టలేదు. అంతకన్నా పెద్ద శిక్షవేశారు.

"ఛీ.....! జీవితంలో నాకు నీ ముఖం చూపించకు." అనేసి వెళ్ళిపోయారు. అదిగో అప్పటి నుండే తను మరీ స్తబ్దంగా అయిపోయాడు.

అప్పటి నుండి తను జీవితంలో అతి ముఖ్యమయినది ఏదో పోగొట్టుకున్నట్టు బాధపడుతూనే వున్నాడు.

ఆ తరువాత శంకరం మాష్టారు నిజంగానే తనకు కనిపించలేదు. ఆయిన ఆ వూరునుండి బలవంతంగా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారని తెలిసింది. అప్పటికి ఇప్పుడిదిగో యిలా కనిపించారు.

ఆనాటి రవితేజ తనే అని తెలిస్తే, ఇప్పుడు కూడా ఇంత సన్నిహితంగా మాట్లాడే మాష్టారు ఛీదరించుకుని వెళ్ళిపోతారేమో!! అన్న భావం రాగానే ఒళ్ళు ఝల్లుమంది తనకు.

ఆనాడు ఆపని తను చెయ్యలేదని చెప్పాలన్న కోరిక అతి కష్టం మీద ఆపుకున్నాడు.

ఆనాడు మిగిలిన మాష్టార్లందరు నారాయణ రావు మాష్టారి మాట బలపరచటంతో ఆపని చేసింది తనే అని నమ్మారు శంకరం మాష్టారు. అప్పుడు అలా ఎందుకు జరిగిందో తనకే తెలియదు. శంకరం మాష్టారిమీద వున్నట్టు తనమీద కూడా అందరికీ కోపం వుండేదేమో!

"ఏమిటి బాబు! ఏదో ఆలోచిస్తున్నట్టున్నావ్?" మాష్టారు అనడంతో ఉలికిపాటుగా ఆయనవైపు చూశాడు తను.

జీవితంలో తను పోగొట్టుకున్నది తిరిగి

పొందాలంటే మాష్టారి స్నేహం తను మళ్ళీ చెయ్యగలగాలి. ఆ అదృష్టం తనకుందా! ఏమో!

"మాష్టారు....! మీతో స్నేహం చెయ్యగలిగే అంత అదృష్టం నాకు వుందా అనిపిస్తోంది సార్. అంత అర్హత నాకు ప్రసాదించినందుకు మీకు పాదాభివందనం చెయ్యాలనివుంది సార్" తన్మయంగా తను అంటుంటే మాష్టారు విస్మయంగా చూశారు

"నిజమేసార్! మీరు మరోలా అనుకోకపోతే రోజూ మీరు నేను కలసి వెడితే బాగుంటుందనిపించేది రోజూ నాకు. మీరు అభ్యంతరం చెప్పకపోతే నా స్కూటర్‌మీద రోజూ మిమ్మల్ని డ్రాప్‌చేస్తానుసార్" అభ్యర్ధనగా తను అడిగాడు.

కాని మాష్టారు ఒప్పుకోలేదు. "అంతమాటన్నావు అంతే చాలుబాబూ!" అనేశారు.

"మాష్టారు....! పోని మీకు ఎప్పుడు ఎలాటి అవసరం వచ్చినా ఈ రవి వున్నాడని మరచిపోకండి" తను దీనంగా అడుగుతుంటే ఆశ్చర్యపోయారు మాష్టారు.

ఆ తరువాత ఏవేవో మాట్లాడుకుంటూ ఇల్లు చేరారు ఇద్దరు. తమ ఇల్లు రాగానే "వెళ్ళివస్తాను బాబు" అంటు వెళ్ళిపోయారు మాష్టారు. ఆయన వెళ్ళినవైపే పదినిమిషాలు చూస్తూ వుండి పోయాడు తను. ఆ రోజు ఎంతో సుదినం తనకు.

తరువాత నెలరోజులు ఎంతో ఆనందంగా గడచిపోయాయి. మాష్టారితో మాట్లాడిన క్షణాలన్నీ మధురమైన క్షణాలే.

ఒకరోజు మాష్టారు తనకోసమే ఎదురు చూస్తున్నట్టుగా తను కాలేజీ నుండి వచ్చేసరికి ఆయన ముఖంలో రంగులు మెరిశాయి. గబగబా తనదగ్గరకు వచ్చారు.

"బాబు! నీతో అవసరం రాకూడదనే అనుకున్నాను. కాని భగవంతుని నైజం ఏమిటో తెలియదు. మనిషి ఏదయితే జరగకూడదను కుంటాడో అదే జరగాలని నిర్ణయిస్తాడు లేమితనం స్నేహాన్ని విడదీస్తుందయ్యా! అయినా తప్పనిసరి."

'ఏం కావాలో చెప్పండి మాష్టారు ఏ కెప్పుడో





చెప్పాను. మీ కోసం ఈ రవి ఏమయినా చేస్తాడని." ఆయనకు తనతో అవసరం పడినందుకు చాలా సంతోషంగావుంది తనకు.

మాష్టారు తటపటాయిస్తున్నారు.

"మాష్టారు..... ! నా దగ్గర కూడా సంశయిస్తున్నారా! నెల రోజుల నా పరిచయంలో మీరు నన్ను ఏం తెలుసుకున్నారు? ఫరవాలేదు చెప్పండి మాష్టారు" తను మళ్ళీ అన్నాక మాష్టారు ఒకసారి తన ముఖంలోకి చూశారు.

"నాకు రెండు ఒందలు అప్పుకావాలి బాబు. సాయంత్రం వరకు ఎక్కడా దొరక్కపోతే నీ అవసరం పడుతుంది. దొరికితే రాను. అవసరం వస్తే నేనే వచ్చి అడుగుతాను. నీవుమాత్రం మా ఇంటికి వచ్చి ఇవ్వకేం" అలా అడుగుతున్నప్పుడు ఆయన అభిమానంతో కుచించుకుపోయారు.

"అలాగే మాష్టారు. తప్పకుండా ఇస్తాను" అన్నాడు తను.

ఆ రోజు రాత్రి తొమ్మిది గంటల వరకు ఎదురుచూశాడు తను. కాని మాష్టారు రాలేదు. పోనీ ఇంటికే తీసుకు వెళ్ళి ఇద్దామంటే అలా వొద్దన్నారు.

పాపం డబ్బు అర్జంటు అని చెప్పారు. తెల్లవారు ఝూమునే ఊరు వెళ్ళాలన్నారు. ఒకవేళ డబ్బు సర్దుబాటు అయ్యిందేమో.

మరో పది నిమిషాలకు ఎవరో వీధి తలుపు కొట్టిన చప్పుడయింది. క్రిందకు వెళ్ళి తీసి చూద్దామను కున్నాడు. కాని ఈలోగా ఎవరో తలుపుతీసిన చప్పుడయింది.

ఎవరో తీశారు కదా అని తను బద్ధకించాడు. మరో పదినిమిషాలకు తలుపులు మూసిన చప్పుడయింది. తనగురించి మాష్టారు వస్తే తనను తనవాళ్ళు పిలుస్తారు కదా అని వూరుకున్నాడు తను.

రాత్రి పదింటింకి మొదలయ్యింది బ్రహ్మాండమయిన గాలివాన. అది మొదలయిన పావుగంటకు పోయింది కరెంటు

సీలింగ్ ఫ్యాను ఆగిపోవటంతో తను ఉక్కగా వుందని వెళ్ళి కిటికీ తలుపులు తీసాడు. బయట అంత వర్షం పడుతున్నా లోపల ఉక్కగానేవుంది.

తను కిటికీ తలుపులు తీస్తున్న సమయంలో నే ఆ చీకటిలో తనకు క్రింద రోడ్డుమీద ఏదో అస్పష్టంగా కనబడింది. కాని తను అంతగా పట్టించుకోలేదు. ఆ చీకటిలో అదేమిటో తనకు సరిగ్గా అర్ధంకాలేదు కూడాను.

నెమ్మదిగా బెడ్‌మీద వాలిపోయాడు. ఆ రోజు కాలేజీలో వర్కు ఎక్కువగా వుండటం వలన ప్రాణం అలసిపోయివుంది. అందుకేనేమో బెడ్‌మీద వాలగానే నిద్రపట్టేసింది.

గోడగడియారం మూడు గంటలు కొట్టింది. ఉలికిపాటుగా లేచాడు తను. కిటికీలో నుండి ఆకాశం కాటుక రాసుకున్నట్టు కనబడుతోంది.

అంటే రాత్రి మూడయినా యింకా కరెంట్ రాలేదన్నమాట. ఇంతలో మాష్టారి విషయం చటుక్కున గుర్తువచ్చింది.

ఇంత కటిక చీకటిలో మాష్టారు బస్‌ష్టాండుకు వెళ్ళటానికి యిబ్బందిపడతారేమో! తను ఆయనను స్కూటర్‌మీద దిగబెడితే బాగుంటుంది.

అలా అనుకోగానే వెంటనే లేచి టార్చ్‌లైటు తీసుకుని బయటకు నడచాడు.

తన గదిలో తనవాళ్ళు ఎప్పుడు వెలిగించారోకాని కిరసనాయల్ దీపం గాలికి రెపరెపలాడుతున్నా పట్టించుకోకుండా క్రిందకు వచ్చాడు తను.

వీధి గడప కాలికి గట్టిగా తగిలి ముందుకు తూలి పడబోయి నిల్రదొక్కుకున్నాడు. బొటనవ్రేలు చిట్లి రక్తం చిమ్మింది.

వీధి గేటు దగ్గరకొచ్చి నిలుచున్నాడుకాని మాష్టారి ఇంట్లో ఎవ్వరూ లేచినట్లులేదు. తను నిలబడిన చోటుకి మాష్టారు వుండేవాటా క్లియర్‌గా కనబడుతుంది.

రాత్రి గాలివానకి రోడ్డు అంతా అస్తవ్యస్తంగా వున్నట్టు కనబడుతోంది. చీకటి ఏమాత్రం తగ్గలేదు. ఎక్కడా ఏ వస్తువు క్లియర్‌గా కనబడటం లేదు.

మాష్టారు వెళ్ళిపోయి వుంటారు. అందుకే హడావుడి తగ్గినతరువాత వాళ్ళందరు పడుకునివుంటారు. అనుకుని తను మళ్ళీ లోపలకు వచ్చేశాడు.

"ఎక్కడికి వెళ్ళావురా...?" తండ్రి ప్రశ్నకు జవాబు చెప్పలేదు. నేరుగా తన గదిలోకి వచ్చేశాడు. అక్కడ దీపం ఆరిపోయివుంది. టార్చి సహాయంతో దీపం వెలిగించి మంచంమీదకు చేరాడు.

ఎందుకో మనస్సేమీ బాగోలేదు. వీధిగడప కాలికి తగలటం అపశకునంలా అనిపించింది. ఆలోచనల్లో ఎప్పటికో కునుకుపట్టింది.

మళ్ళీ మెలకువ వచ్చేరికి తెల్లగా తెల్లారింది.

"అన్నయ్యా! నీ కోసం ఎవరో వచ్చారు" తమ్ముడు పిలవటంతో క్రిందకు వెళ్ళి చూశాడు.


గుమ్మంలో మాష్టారి కొడుకు నిలబడివున్నాడు. 'అంటే మాష్టారు రాత్రి ఊరు వెళ్ళలేదన్నమాట. ఇప్పుడు వెళ్ళటానికి డబ్బుకోసం కొడుకుని పంపివుంటారు' అనుకుంటు తన గదిలోకి వచ్చి డబ్బు తీసుకువెళ్ళి అతని చేతిలో పెట్టబోయాడు.


కాని అతను తీసుకోలేదు. తన ముఖంలోకి సూటిగా చూశాడు. అతని కళ్ళ నిండుగా నీరు నిలిచివుంది. అంతకు ముందు వరకు ఎంతో ఏడ్చినట్టు కళ్ళు వాచివున్నాయి. ఎందుకో తనకు అర్ధంకాలేదు.

"ఈ సహాయం నిన్న చేసివుంటే యింత ఘోరం జరిగివుండేది కాదుసార్....!" అతి ప్రయత్నంమీద అతను అన్న ఆ మాటలకు తను కొయ్యబారి పోయాడు.

"ఏం జరిగింది?" ఎలాగో అడిగాడు.

"రండిసార్! చూద్దురుగాని" అతను ముందు నడుస్తుంటే అయోమయంగా అతనిని అనుసరించాడు తను.





రోడ్డంతా జనం, పోలీసులు. రోడ్డుమీద తెగిపోయిన కరెంట్ తీగలమధ్య మాష్టారి శవాన్ని చూసి తను షాక్ తగిలినట్టయ్యాడు.

"నిన్న సాయంత్రం నుండి నాలుగుసార్లు మీ యింటికి వచ్చారు సార్ నాన్నగారు. ఎప్పుడు వచ్చినా మీరు యింట్లో లేరని చెప్పారట మీ నాన్నగారు. రాత్రి తొమ్మిదింటికి వచ్చినపుడు యింకో గంటలో మీరు వస్తారని చెప్పారట.

నాకు ఎందుకో అనుమానంవచ్చి మీ గదివైపు చూశాను. మీ గదిలో లైటు వెలుగుతుండటంతో విషయం నాకు అర్థమయింది. ఆ మాటే నాన్నగారితో అంటే ఆయన వినిపించుకుంటేనా?"

మీరు రాగానే భోజనం చేసి పడుకుంటారు. తరువాత లేపితే బాగుండదు అని గాలి విపరీతంగా వీస్తున్నా మీ యింటికి బయలుదేరారు. ఒద్దని ఎంతచెప్పినా వినలేదు. కోపంవచ్చి నేను ఆయన వెంట రావటం మానేశాను. ఇంతలో వాన కూడా మొదలయ్యింది.

ఎంతసేపటికీ ఆయన తిరిగి రాకపోవటంతో నేను బయటకు వచ్చి చూస్తే ఇదిగో ఇలా వున్నారు. మీరు ఇస్తానన్నారు కనుక ఆశపడ్డారుసార్! కాని మీరు ఇంట్లో వుండే లేరనిపిస్తారని తెలుసుకోలేక పోయారు ఆయన. అందరినీ గుడ్డిగా నమ్మటం ఆయనకు అలవాటయిపోయింది." అతను ఎంత నెమ్మదిగా అంటున్నా, దగ్గరగా వుండి విన్న ఇద్దరు ముగ్గురు తనవంక అదోలా చూశారు.

ఎవరో గొడ్డలితో గుండెలమీద మోదుతున్నట్టుగా వుంది తనపరిస్థితి. కళ్ళు తిరిగాయి. ఇక అక్కడ నిలబడలేక తన ఇంటివైపు వచ్చేశాడు. తను ఆ పరిస్థితిలో ఏం చెప్పినా ఎవరు నమ్మరు. తను గడపలో అడుగుపెడుతుండగా హాలులో తండ్రి మాటలు వినిపించాయి.

"మనవాడిని డబ్బు అడగటం నేను విన్నాను. ప్రక్కవాళ్ళు కాస్త పచ్చగా కనబడితేచాలు అప్పులకని బయలుదేరుతుంది వెధవలోకం. ఇక ఆ అప్పులు తిరిగి ఇవ్వటం అనేది జరగదు.

రెండు వందలంటే మనవాడికి రెండు రూపాయల్లా వున్నాయి. ఎదుటి మనిషి తను ఇచ్చిన అప్పు తిరిగి ఇవ్వగలడా, లేదా అని ఆలోచించుకోడు. అడిగినవాళ్ళందరికి అప్పులిస్తే, ఈసరికి మనం పూరిపాకల పాలయ్యేవాళ్ళం. అందుకే ఆ బడిపంతులు ఎప్పుడు వచ్చినా రవి లేడని చెప్పాను" తను గుమ్మంలో నిలబడివుండటం చూసి తండ్రి మాటలు ఆగిపోయాయి.

"డాడీ! ఇదిగో మీరు కోరుకునే డబ్బు. కాని మాష్టారి ప్రాణం మాత్రం తిరిగిరాదు. ఆఖరిసారి కూడా నేను లేనని చెప్పకపోయారా...! ఇంకో గంటలో వస్తానని ఎందుకు చెప్పారు. ఆ నిండు ప్రాణం బలికాకుండావుండేది" తన చేతిలోని డబ్బు హాలు మధ్యగా విసిరేసి తన గదిలోకివచ్చి విస్సురుగా తలుపులు మూసుకున్నాడు.

అప్పటినుండి మనస్సు బాధతో నలిగిపోతోంది. తను ఎప్పటికీ నిందితుడేనేమో! తలుపు చప్పుడవ్వగానే తను వెళ్ళి చూసివుంటే యింత ఘోరం జరిగి వుండదు.

చిన్నప్పటినుండి ఎవరో చేసిన తప్పుకి తను నిందవహిస్తున్నాడు. ఎందుకీ శిక్ష తనకి? ఏం పాపం చేశాడని? చిన్నప్పుడు మాష్టారికే చెడ్డవాడు. ఇప్పుడు మాష్టారి కుటుంబానికి కూడా చెడ్డవాడయ్యాడు తను.

మరో పదిరోజులవరకు రవితేజ గది తలుపులు తెరుచుకోలేదు. తిన్నాడో, ఉన్నాడో ఎవ్వరికి తెలియదు.

పదోనాటికి మాష్టారి నిలువెత్తు ఫోటో అతని గదిలో వెలిసింది. దానికి పూలదండ అలంకరించబడింది.

రవితేజ మనస్సు అప్పటికి కాస్త కుదుటపడింది. ఆర్చులో మాష్టారు ఆనాడు నేర్పిన ఓ, న, మాలు దినదిన ప్రవర్ధమానమయి ఈనాడు యిందుకు పనికివచ్చాయి.

రవితేజ మాష్టారి పఠంముందు చేతులు కట్టుకుని నిలుచుని "మాష్టారు! నిజంగా ఆనాడు, ఈనాడు మీకు జరిగిన అన్యాయానికి నేను కారకుణ్ణి కానుసార్...!" దుఃఖంతో పూడుకుపోయే కంఠంతో విన్నవించుకున్నాడు. □

ఈ 'వేమన' పద్యాలు

కాషాయ బట్టలు




కాషాయ మమర గట్టిన
వేషములకు చిక్కు బువ్వ విడబడి తిరిగే
గోసాయి క్రియల తనువును
పోషించుట ముక్తి కాదు పూనకు వేమా.

"సరికొత్త సైన్స్ క్విజ్"లో నగదు బహుమతులు అందుకున్న విద్యార్థినీ విద్యార్థులు




మొదటి బహుమతి రు. 750
ఎస్. శశిరేఖ



2 వ బహుమతి రు. 500
ఎన్. బ్రహ్మాజీ



3 వ బహుమతి రు. 300
సి. అపర్ణ



4 వ బహుమతి రు. 200
కె. శ్రీనివాసప్రసాద్

మరో ఇద్దరైన కుమారి అల్లూరి రమణకుమారికి, కుమారి కొత్తపల్లి కనకదుర్గా భవానికి క్విజ్‌లో సరిసమానంగా 25కి 18న్నర మార్కులు వచ్చాయి. కుమారి అల్లూరి రమణకుమారి విజయనగరం మహిళా కళాశాలలో బి. ఎస్. సి. మూడవ సంవత్సరం చదువుతున్నది. ఇంత వరకూ చదువుకోవటం తమ తండ్రిగారి ప్రోద్బలమేనని అంటున్నది.

కుమారి కొత్తపల్లి కనకదుర్గాభవానిది పశ్చిమ గోదావరి జిల్లా తణుకు, బి. ఎస్. సి. చదువుతున్నది. సైన్స్‌కి సంబంధించిన విషయాలు తెలుసుకోవటం, మంచి కథలు చదవటం ఈమె హాబీలు. పత్రికలలో పడే బహుమతి ప్రకటనలపై నమ్మకంలేని ఈమెకి ఈ బహుమతి రావటంవల్ల నమ్మకం ఏర్పడిందని అంటున్నదీమె.

ఇక ప్రత్యేక బహుమతులుగా ఆంధ్రపత్రిక ప్రచురణ అయిన 'పత్రిక ఇయర్ బుక్'ని అందుకున్న పదిహేను మందిలో 25కి 18 మార్కుల నుంచి 13న్నర మార్కుల వరకు పొందినవారు ఉన్నారు. వారి పేర్లు వరుసగా ఈ దిగువ ఇస్తున్నాము.

(5 వ పేజీ తరువాయి)

(1) పి. సీతామల్లేశ్వరరావు (18 మార్కులు), విజయనగరం.

(2) ఎం. కె. చక్రవర్తి (18 మార్కులు), నరసరావుపేట.

(3)సి. హెచ్. భారతి (18 మార్కులు) కోటపోలూరు (నెల్లూరు జిల్లా)

(4) ఎం. శ్రీనివాసరావు (17 మార్కులు), శ్రీకాకుళం

(5) సి. హెచ్. ఉమాదేవి (17 మార్కులు), గుంటూరు

(6) కాకర్ల లక్ష్మి (16న్నర మార్కులు), సీతానగరం (ప. గో. జిల్లా)

(7) చల్లా వెంకటసుబ్బారావు (15న్నర మార్కులు), ఏలూరు

(8) పి. రాధారాణి (15న్నర మార్కులు) మిర్యాలగూడ

(9) వి. హరిగోపాల్ (15 మార్కులు) మచిలీపట్నం

(10) కొమ్ముల నాగఉమామహేశ్వరి (15 మార్కులు), రాజోలు

(11) మిత్తాన ఈశ్వరరావు (15 మార్కులు), గంపవానిపాలెం (నెల్లూరు జిల్లా)

(12) ఎస్. జాన్ (14న్నర మార్కులు), విజయవాడ

(13) వై. వి. డి. ఎస్. ఎన్. ప్రసాద్ (13 న్నర మార్కులు), సోంపేట

(14) నేతిపూడి సత్యనారాయణ (13న్నర మార్కులు), అంబాజీపేట

(15) కె. విమలకుమారీదేవి (13న్నర మార్కులు) ప్రొద్దుటూరు (కడప)

ఈ క్విజ్‌లో పాల్గొని దానిని విజయవంతం చేసిన విద్యార్థినీ విద్యార్థులందరికీ మా ధన్యవాదాలు తెలియ చేస్తున్నాము.

విజేతలందరికీ మా ప్రత్యేక అభినందనలు.


కారణాంతరాలవల్ల బహుమతి ప్రదానోత్సవానికి రాలేక పోయిన వారికి పోస్టుద్వారా వారికి లభించిన బహుమతులని, ప్రశంసా పత్రాలని వారి చిరునామాలకి పంపే ఏర్పాటు చేయటం జరిగింది.

సైన్స్ క్విజ్ నిర్వహణలో ఆంధ్ర సచిత్ర వారపత్రికకి తమపూర్తి సహకారాన్ని అందజేసిన రవికళాశాల డైరెక్టర్ శ్రీ సి. వి. ఎన్. ధన్‌గారికి మా కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాము. □

4 వ బహుమతి రు. 200
షేక్ కరీముల్లా



5 వ బహుమతి రు. 100
షేక్ ఖాదర్‌భాషా



5 వ బహుమతి రు. 100
ఎ. రమణకుమారి



5 వ బహుమతి రు. 100
కె. కె. డి. భవాని






అమృతాంజన్‌కే
తెలుసు
ఒంటి నొప్పులు
మరియు
బెణుకుల బాధ
మృదువైన మూలపదార్థము వల్ల
ఉపయోగించుటకు సులభము
క్రొత్త కార్కు అమరిక వల్ల
మందు శక్తికి రక్షణ
AMRUTANJAN
Pain Balm
AMRUTANJAN
PAIN BALM
అమృతాంజన్
ఏ ఇతర బాధలు కల్గించని
శీఘ్ర నివారిణిని నమ్మండి
Amrutanjan Limited
OBM 8777 TG

చిన్నారి బాలల దీన గాథలు

"మనమంతా సహృదయులం కావాలి"

"పాపం, పుణ్యం, ప్రపంచ మార్గం
కష్టం, సుఖం, శ్లేషార్థాలు
ఏమీ ఎరుగని పూవుల్లారా".అంటూ అయిదారేడుల పాపల కోసం "ఇది నా గీతం వింటారా" అని దైన్యగీతి ఆలపించారు శ్రీశ్రీ. ఆ ఏమీ ఎరుగని పూవులే కార్ఖానాల్లో, 'సర్వీసింగ్ సెంటర్స్'లో చమటలు కక్కుతుంటే చూసిన కళ్ళు, చెమ్మగిల్లక తప్పదు. ఒకసారి నా కళ్ళబడిన బాల కార్మికులను పలకరించాను. వారి మానసిక స్థితులు విభిన్నంగా, విపరీతంగా కూడా ఉన్నాయి.

రెండు చేతులూ కలిపినా 'పిడికెడు' కండలేకపోయినా, పాలుకారే మోములు చెమట పేరిట రక్తం కక్కుతూ కొండ



బండరాళ్ళను పిండిచేసే ప్రయత్నంతో శక్తికి మించిన శ్రమపడుతున్నాడో బాల కార్మికుడు.

తనకూ తన తోటి పిల్లలతో హైస్కూలుకు పోయి చదువుకోవాలని ఉన్నా తల్లిదండ్రుల కర్కశత్వానికి తలవంచి 'సైకిల్ రిపేరర్'గా ఓ బాలకార్మికుడు.... వర్క్‌షాపుకు కార్లు బాగుచేయించడానికొచ్చే వాళ్ళ పిల్లల దర్జా చూసి "తనకా నసీబ్ లేదంటూ" రాజీపడి కారుక్రింద మాసిన బట్టలతో 'విధి'నిర్వహణలో పడిన "సర్వీసింగ్ సెంటర్" బాల కార్మికుడు....

చెప్పులకు మేకులేస్తూ, మెడమీద కత్తి గాటుతో వళ్ళంతా రక్తం మరకలతో మెడలో డప్పు వాయిస్తూ..... ఆ కొట్టుకూ, ఈ కొట్టుకూ చాయిలందిస్తూ.....

వీరంతా ఏడెనిమిదేడుల పూవులే. రోజంతా యంత్రాలతో, యజమానుల కుతంత్రాలతో నలిగి పోయే వీరి మానసిక స్థితి హృదయవిదారకంగా ఉంది. అటు కుటుంబానికి, ఇటు సమాజానికి వీళ్ళు దూరమవుతున్నారు. చదువు 'కొనే' అవకాశాలు లేకపోవడంతో ఏనాటికీ వీరి 'పనిపాటల్లో' మార్పు రావడం లేదన్నది అక్షరాలా నిజం. వీరిలో పిల్లల పసితనం, మనసులోని సున్నితత్వం స్థానే మొరటుతనం, సమాజంలోని కృత్రిమ లక్షణాలు వీర విహారం చేస్తున్నాయి. ఈ విధంగా భారతదేశంలో 'బాల్యం' అనేదేమిటో తెలియకుండానే బాల్యావస్థను దాటిపోతున్న పిల్లల సంఖ్య రెండు కోట్లకు పైగా ఉందన్నది ఆశ్చర్యపరిచే విషయం కాకపోవచ్చు.

"బాలకార్మికులు విపరీతంగా దోపిడీకి గురికాకుండా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత. జీవన అవసరాలకు తగిన చదువు నేర్పించడం, కూడు గూడు కల్పించి మిగతా బాల బాలికలతో సమానంగా పెరగడానికి కొద్ది మేరకయినా అవకాశాలు కల్పించడం అవసరం కార్మికులకు గల కనీస సౌకర్యాలు కల్పించడం ద్వారా బాలకార్మికుల స్థితిగతులు కొంత మెరుగుపడతాయి. భవిష్యత్తులో బాలకార్మికుల సమస్యలను ఎలాగూ పరిష్కరించలేం కాబట్టి వారికి 'అవసరాలయినా' కల్పించి బాల్యపు మాధుర్యాన్ని గ్రోలే అవకాశం కల్పిస్తూ వారికి బాల్యాన్నయినా ప్రసాదించాలి" ఇది ఏ ఒక్కరి మాట కాదు. అందరి మాట కావాలి. ఈ సూచనలు పాటించే సహృదయాన్ని మనమంతా అలవర్చుకొనిననాడు భావి భారతావనికి ఏ కొదవా లేదు.

–కె. ఆంజనేయకుమార్,
విజయవాడ

* * *

ఎన్నో కారణాలు—ఎన్నో గాథలు

మన సమాజంలోని ఎన్నో అవలక్షణాలలో, ఎన్నో అవకతవకలలో జరుగుతున్న ఎన్నో అన్యాయాలలో ముఖ్యమైన విషయంగా చిన్నారి బాలల దీన జీవితాలు ఒకటి. పగలు, రేయీ కష్టపడినా వారికి లభించే వేతనాలు అతి స్వల్పం రోజుకి ఎనిమిది గంటలే పని చేయవలసిన చిన్న పిల్లలు పెద్దవారితో సమానంగా పన్నెండు గంటలు, ఆపైన వెట్టి చాకిరి చేస్తున్నా వారికి కడుపు నిండా కూడు, తగిన జీతభత్యాలు లభించక పోగా, యజమానుల తిట్లకీ, చిన్న చూపుకీ, అవమానాలకి, ఘరానా దోపిడికి గురౌతున్నారు. చట్టాలు నిద్రపోతూ కలిమిగల దొరబాబులకి, అధికారులకి అనుకూలంగా ఉన్నందు వల్ల, పేద, మధ్య తరగతి కుటుంబాలలోని ఆర్థిక సమస్యలు, పేదరికం వలన ఎందరో చిరు లేత వయసు బాలలు కార్ఖానాలలో, ఆఫీసులలో, హోటళ్ళలో, షాపులలో, గనులలో, భవన నిర్మాణాలలో అనేక రకాలుగా వెట్టి చాకిరి చేస్తూ సమాజంలో హీనంగా చూడబడుతూ, అన్యాయాలకి, అక్రమాలకీ, అనేక అగచాట్లకి గురవుతూ ఆటలాడే ప్రాయంలో శరీర శ్రమతో ఒళ్ళు హూనం చేసుకుంటున్నారు. ఆడుతూ, పాడుతూ, ఎగురుతూ, వికసిత మానసోల్లాసంతో, చీకు– చింతలేని ఆహార విహార వినోద సరదాలలో సదా నవ్వుతూ, త్రుళ్ళుతూ, కేరింతలు కొడుతూ ఉత్సాహంగా ఉండవలసిన లేలేత ప్రాయంలో, బాల్యావస్థలో, మంచి– చెడు తెలియని పిన్న వయసులో "తమదంటూ వేరే లోకం"లో అత్యుల్లాసంగా, ఆనందంగా వినోదంగా గడపాల్సిన లక్షలాది బాలలు మట్టి ముద్దలు పిసుకుతూ, బీడీ ఆకులు చుడుతూ, బండరాళ్ళు పగుల కొడుతూ, మట్టి తట్టలు మోస్తూ, హోటళ్ళలో, ఫలహార శాలలలో ఎంగిలి పళ్ళాలు కడుగుతూ, గ్లాసులు వగైరా తోముతూ, బరువులు మోస్తూ, టేబిళ్ళు శుభ్రం చేస్తూ, వీధుల్లో, బజార్లలో తినుబండారా లమ్ముకుంటూ, చెప్పులు కుడుతూ, కాగితాలు ఏరుకుంటూ ఎండలో ఎండి, వానకి తడిసి ఒకరిచేత పోషింపబడవలసిన వయసులో తమని తామే పోషించుకుంటూ, కొందకచో కుటుంబాన్ని సైతం పోషిస్తూ,



తల్లిదండ్రులకి ఆసరా ఇవ్వవలసి వస్తున్నందు వలన బాధ్యతలు, భారాలంటే ఏమిటో తెలుసుకుంటూ, నిర్వర్తిస్తూ సరదా, వినోదం, విశ్రాంతి మరచి పోతున్నారు లేక అతి స్వల్పంగా విశ్రాంతి పొందు తున్నారు. తమ లాంటి పిల్లలే హాయిగా ఆడుతూ, ఎగురుతూ పుస్తకాలతో, మంచి బట్టలతో విద్యాబుద్ధులు నేర్చుకుంటుంటే పేదరికం ఉట్టిపడే మొహాలతో, అశుభ్ర వస్త్రధారణతో, దీన దృక్కులతో, అపరిశుద్ధ వాతావరణంలో, గంపెడు విచారంతో, వేదనతో, కనిపించని కన్నీళ్ళతో, చెప్పుకోలేని హృదయ వ్యధతో గడుపుతున్న లక్షల బాలలకి ఈ సమాజం మంచి చేసే దెప్పుడు? అందరు పిల్లలూ సమాన స్థాయితో విద్యాబుద్ధులు నేర్చుకునే దెప్పుడు?

– ఎస్. సుశీల, హైదరాబాదు □

కూపన్


ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు : ....

పూర్తి చిరునామా : ....
....
....

పిన్‌కోడ్



రాకా-
ఆ పేరు వింటే... చాలు
"పవిత్ర పాపి"

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి


కె. ఎస్. ఆర్. -మైలవరం

★ రామలక్ష్మిగారూ, ఆడవాళ్ళంతా మంచివాళ్ళు కారు, మగవాళ్ళంతా చెడ్డవాళ్ళు కారు. అటువంటప్పుడు మీరు కేవలం మగవారినే విమర్శించడం బాగులేదు.

● నా దృష్టిలో మాన్ ఇన్క్లూడ్స్ విమెన్! చెడు ఎవరిలో వుంటే వాళ్ళకే విమర్శ అన్వయిస్తుంది. గుమ్మడికాయల దొంగ అనగానే భుజాలు తడుముకుంటే నేనేం చెయ్యను?!

ఎన్. ఆర్. బి. హైదరాబాదు

★ అక్కయ్యగారూ యీ రోజుల్లో ఎవరికీ సహాయం చేయకూడదు. సహాయం చేసి కూడా అపనిందలు భరించాలా?



● మీరు దేనికి సహాయం చేశారన్న దాన్ని పట్టి కదా మంచి పేరో- అపనిందో దక్కేది!

★ భార్య కన్నా విలువైనది ఈ ప్రపంచంలో నే లేదు. మీరేమంటారు?

● ఆమె నుండి రాబట్టకల్గే లాభాల అంచనాల ప్రకారమా? సహచరిగానా? మీరనేది?

★ నేను కూడా ఒక పార్టీ పెట్టాలనుకుంటున్నాను. అర్హతలు ఏమి వుండాలి కె. రా. గారూ!

● మందిని పోగు చేసుకోగల చేవవుంటే చాలు పెట్టేయవచ్చు- మీరూ ఓ పార్టీ.

★ కట్నం ఇవ్వడం. పుచ్చుకోవడం నేరం. మరి వ్యాపారస్తుల కుమార్తెలకి, మంత్రుల కుమార్తెలకి లక్షలకు లక్షలు కట్నాలిస్తుంటే తెలిసి కూడా ప్రభుత్వం ఏమి చేయలేక పోవడం ఏమిటి?

● ఎవరేనా కంప్లయింటు ఇవ్వాలి కదా? దానిపై చర్య తీసుకోక పోతే కదా- పేపర్లకెక్కవచ్చు!

ఆర్. హెచ్. -శ్రీకాకుళం

★ నేను ఒక అమ్మాయిని ప్రేమించాను. ఆమె నన్ను ప్రేమిస్తోందో లేదో తెలియడంలేదు.

● అడగడం ఒక పద్ధతి. మీ సంగతి గ్రహించి ఆమె తెలియజేసేదాకా- ఆగడం ఇంకో పద్ధతి!

★ మనిషి ఆశకు హద్దు వుండాలా వద్దా?

● ఆశలకెందుకు హద్దులు- తీర్చుకోడంలో వుండాలి. మనిషి- సుఖం నుంచి సుఖానికి కాదు ఆశ నుంచి ఆశకే ప్రయాణం చేస్తాడు!

బి. ఎస్. -భీమవరం

★ అవినీతి ఆరోపణలపై దర్యాప్తుపై నియమించిన త్రిసభ్య సంఘం వలన ప్రయోజనం వుంటుందా?

● ఆరోపింపబడిన వాటికే కేటాయిస్తే ఏమైనా సాధించేదేమో- నామీదే కాదు- నా తాత ముత్తాతల మీద కూడా దర్యాప్తు చెయ్యాలంటే-దాని అర్థం ఏమిటి?... ఇంకా నయం- స్వాతంత్ర్యానంతర- మంత్రి వర్గాలన్నిటి మీదా పరిశీలించమనలేదు... కాలపరిమితి - పరిశీలించవలసిన విషయ పరిమితి ముఖ్యం- నిజంగా పని జరగాలంటే.

★ ప్రజల బలహీనతలను ఆసరా చేసుకుని వారిని పక్క మార్గం పట్టిస్తున్న నేటి సినిమాలపై మీ అభిప్రాయం ఏమిటి?

● ఒక్క సినిమాలేనా పక్కదారి పట్టిస్తున్నది?!

సి. హెచ్. ఎన్. ఆర్. సత్తెనపల్లి

★ కొత్తగా మతాలు ఆవిర్భవించక పోడానికి కారణం ఏమిటి?

● రజనీష్, ఇస్కాన్, బహరియాలన్నీ ఏమిటంటారు? అయినా వున్న మతాలు చాలవా కొట్టుకు చావడానికి! మతం మనిషికి మార్గదర్శకం అవాలనుకున్న వాటి స్థాపకులీనాడు సమాధుల్లో గిలగిల్లాడుతూ వుండి వుంటారు!

★ లయన్స్ రోటరీ మొదలైన సేవా సంస్థలు కేవలం వాటిలో పదవులకే ప్రాముఖ్యం యిస్తున్నారే ఏమిటీ దారుణం?

● దేన్నయినా – స్వార్థానికి, సెల్ఫ్ ప్రొమోషన్‌కీ వినియోగించుకునే కొందరు ఎప్పుడూ వుంటూనే వుంటారు – వారిని దాటి ఆయా సంస్థల సేవలను మనం గుర్తించడం అలవాటు చేసుకోడం మంచిది.

★ మీకు నచ్చిన తెలుగు సినీ ప్రముఖులు ఎవరు?

● ఎవరని చెప్పను సోదరా?! భయంగా వుంది.

★ రామలక్ష్మిగారూ మీరెంత వరకు చదువుకున్నారు?

● కాలేజీలో అయితే డిగ్రీ. జీవితంలో అయితే – చాలా చాలా

జి. వి. కె. ఆర్. హైదరాబాదు

★ ఆరోగ్యమే మహాభాగ్యం. కామెంట్?

● మంచి ఆరోగ్యం, కాస్త బుద్ధి వుంటే – అదే మహాభాగ్యం. ఏది తగ్గినా – లేకున్నా – తమ జీవితాలే కాదు చుట్టుపక్కల వారి జీవితాలు కూడా – నరకప్రాయం చేసి వదులుతారు – సాదాసీదా మనుషులు.

★ జీవితపు ఒడిదుడుకులు తగ్గాలంటే?


● జాలి, కరుణ, ఆదరణ, అభిమానం అనే నూనె వుంటే జీవితపు ఒడిదుడుకుల రాపిడి తగ్గుతుంది. సాఫీగా సాగుతుంది.

కె. వి. ఆర్. కలిగిరి

★ స్త్రీలను సమర్థించే కె. రా. గారూ నేను చెప్పబోయే స్త్రీ గురించి మీ అభిప్రాయం చెప్పండి. ఆ స్త్రీ ఎవరో కాదు. నా భార్య. సోషల్ మువ్వింగ్ అంటూ యథేచ్ఛగా తిరిగింది...


● అదే నేనూ అనుకున్నాను. పరాయి స్త్రీలలో అన్నీ సుగుణాలే కన్పిస్తాయి – తమ భార్యలో అన్నీ దుర్గుణాలే కన్పించేట్టు! – సోషల్ మువ్వింగ్ అంటే – లూజ్ మువ్వింగ్‌గా పొరపాటు పడే వాళ్ళు చాలా మంది వుంటారు. అది వారి తప్పు కాదు – చాలా మంది మగవారు– 'తమకి' నచ్చిన వారితో సరదాగా మాట్లాడాలి, యింకెవరితోనూ కాదు అనుకునే మగవారుంటారు. అటువంటి తమ భర్తల దృక్పథం అర్థం కాక మొండిగా ప్రవర్తిస్తారు కొందరు స్త్రీలు. అయినా ఓ వయస్సు దాటేక – స్త్రీ పురుషులు – వారి వారి ప్రవర్తనకు వారే జవాబుదారీగా వుండాలి. చెప్పించుకోవడం చెప్పడంతో – హుందాతనం లేదు. □

3 రోజెస్ తృప్తి



క్రొత్త మేలైన 3 రోజెస్ టీ
అధిక తృప్తి...అదనపు ఖర్చు లేకుండానే!

ఉత్తమ రంగు.



ఎక్కువ చిక్కన.

చక్కని రుచి

క్రొత్త 3 రోజెస్ టీ
ఉత్తమ రంగు, ఎక్కువ చిక్కన, చక్కని రుచి
వీటి అపురూప మధుర సంగమం
మీకిస్తుంది 3 రోజెస్ తృప్తి.

గొప్ప టీ... అత్యధిక తృప్తి

పి. ఎల్. నారాయణ దర్శకత్వంలో "ఊరేగింపు"

"సమాజంలోని పలు సమస్యల పరిష్కారానికి సగటు మానవుడు జరిపే సమరమే ఈ చిత్ర ఇతివృత్తం. ప్రేక్షకుల హృదయాలలో చైతన్య భావాన్ని రేకెత్తించడమే మా లక్ష్యం. ఇది రాజకీయ చిత్రం మాత్రం కాదు. క్లయిమాక్స్ ఒక భారీ చిత్రానికి తీసే స్థాయిలో రూపొందించబడింది," అన్నారు పి. ఎల్. నారాయణ. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో డి.వి. ఎస్. నారాయణ విశిష్టంగా నిర్మించిన కృషి నికేతన్ వారి చిత్రంలో శివకృష్ణ, ప్రభాకరరెడ్డి, కోట శ్రీనివాసరావు, రాళ్ళపల్లి, పి. ఎల్. నారాయణ, హరిప్రసాద్, జీవా, పంకాయల, త్యాగరాజు, ఏలేశ్వరం రంగా, టెలిఫోన్ సత్యనారాయణ, ముక్కు రాజు, పూల నాగేశ్వరరావు, సూరిబాబు, దొండపాటి, వజినేపల్లి శీను, డి.వి.ఎస్., శ్రీహరి, ధర్మా, గుండా మాడుగుల, రామదాసు, కృష్ణేశ్వరరావు, మధు, కుమార్, కుటుంబరావు, పెదబాబు, భార్గవ్, నీలకంఠం, వరలక్ష్మి, నిర్మల, లక్ష్మీప్రియ, జయశీల, సుగంధి, లలిత, భవాని,



"బజారు రౌడీ"లో నదియా



తేజస్వి తాజా చిత్రంలో వ...

సినిమా

భాస్కర్ విజయకృష్ణతో పాటు ఖమ్మం ప్రాంత కళాకారులు యాభై మందికి పైగా పాల్గొన్నారు. ఆర్. రామారావు ఛాయ, సత్యం సంగీతం, రాజా నృత్యాలు, కె. వి. కృష్ణారెడ్డి కూర్పు, సాంబశివరావు సాహసాలు, ఏక్‌నాథ్ స్పెషల్ ఎఫెక్ట్స్, జాలాది-వంగపండు- పి. ఎల్. నారాయణ గీతాలు, గణేశ్ సంయుక్త దర్శకత్వం, ఎస్. వెంకటేశ్వరరావు, రాజా సహకార దర్శకత్వం, దొండపాటి శ్రీనివాస్- జి. మురళి- భాస్కర్ ప్రొడక్షన్, కుంజా వెంకటేశ్వర్లు - కె.



లక్ష్మి, భానుప్రియ, జీవిత

...షాలు

—జి.వి.జి.

కాశయ్య నిర్వహణతో ఎస్. కె. నంద. నాళ్ళ సత్యనారాయణ. మోతుకూరి శివరామయ్య ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్. దారెల్ల కృష్ణవేణి. కమతం లక్ష్మి. ఐలూరి లక్ష్మి. దాసరాజు మాలతి సహ నిర్మాతలు. ఎస్. రవి సమర్పణ.

రాఘవేంద్రరావు, నాగార్జునలతో యువచిత్ర వారి 7వ చిత్రం

"లవ్ స్టోరీ విత్ ఏక్షన్ అండ్ మెలోడియస్ మ్యూజిక్. ఫక్తు కమర్షియల్ సబ్జక్టు. తిరుపతి, రాజమండ్రిలలో ఫిబ్రవరి. మార్చి నెలల్లో 1-15 తేదీల మధ్య రెండు షెడ్యూల్స్. ఏప్రిల్ నెలలో కూడా ఆ తేదీల మధ్యే చివరి షెడ్యూల్," అన్నారు కె. మురారి.

ఈయన నిర్మిస్తున్న యువచిత్ర వారి 7వ చిత్రంలో నాగార్జున, విజయశాంతి, మోహన్‌బాబు, జీవిత, జగ్గయ్య, శుభ, వేలు, చలపతిరావు, సాక్షి రంగారావు, ప్రదీప్ శక్తి, బ్రహ్మానందం, చంద్రిక వగైరా నటవర్గం. శివశక్తి దత్త- విజయేంద్ర ప్రసాద్ కథకు సత్యానంద్ సంభాషణలకర్త, కె. వి. మహాదేవన్ స్వరకల్పనలో ఆత్రేయ, వేటూరి గీతాలు రాశారు. కె. ఎస్. ప్రకాష్ ఛాయ, రాజు శిల్పం, సాహుల్ సాహసాలు, శార్మి ప్రసాద్- శ్రీనివాసరావు- జనార్దన్ బ్రొడక్షన్. హరిబాబు- చౌదరి సహకార దర్శకత్వంతో కె. నరసింహం నాయుడు సమర్పించే ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి కె. రాఘవేంద్రరావు దర్శకుడు.



"ఊరేగింపు"లో వరలక్ష్మి


సినిమా

తారలు – తీరులు



రాధిక : ఈమె త్వరలోనే ఒక తమిళ చిత్రాన్ని డైరెక్ట్ చేయబోతోంది. "సరి కొత్త పంథాలో రూపొందించి, అపర్ణా సేన్‌లా పేరు తెచ్చుకోవాలనుంది," అందామె.

*



స్వప్న : ఈమె తన పేరున బొంబాయిలో ఒక మాడరన్ రెడీమేడ్ డ్రెస్ కొట్టును నెలకొల్పింది. మొట్టమొదట కొనుగోలు చేసింది దిలీప్‌కుమార్, సైరాబానూలట. "ప్రతి నెలా నేను మద్రాసుకు వస్తూంటాను. వచ్చినప్పుడల్లా కరుమారి అమ్మన్ గుడికి తప్పకుండా వెళ్తూంటాను," అందామె.

*




రాధ : ఈమెను చిన్నప్పుడు గాలిపటం అనిపిలిచేవారట ఇంట్లో. "ఏడేళ్ళ ప్రాయంలో మరీ సన్నగా గాలికి కొట్టుకుపోయేటట్లుండే దాన్ని. ఒక సారి పొరబాటున కాలు జారి ఓ చెరువులో పడిపోయాను. రెండు మునకలు వేసేసరికి ఇక నాగతి ఇంతే సంగతులు – అనుకున్నాను. కాని, ఇంతలో దైవవశాత్తు మా అక్క అంబిక ఒడ్డుకు వచ్చి చెయ్యి అందించింది. ఆమె చేతులు చాలా పొడుగులెండి. నా జుట్టు పట్టుకుని బయటకు లాగింది. లేకపోతే నా గతి ఏమయ్యేదో", అందామె.

*



రమ్యకృష్ణ : "నేను సొంతంగా ఒక టి. వి. సీరియల్‌ని జనవరిలో ప్రారంభించబోతున్నాను," అంది రమ్యకృష్ణ. ఈమె హాబీ పుస్తక పఠనం. అందునా చారిత్రాత్మక నవలలంటే ఎంతో ఇష్టమట.

*




అనూరాధ : "అద్దె ఇళ్ళుబట్టి కూడా అదృష్టముంటుందనుకున్నాను. చివరికి ట్రస్ట్‌పురంలోని మా సొంత గృహానికే మారాను," అంది అనూరాధ. ఈమె గత మూడేళ్ళుగా ఆరు ఇళ్ళు మార్చింది. ఎక్కువ చిత్రాలు చూసే తార ఎవరని అడిగితే, అనూరాధ అని ఇట్టే చెప్పెయ్యొచ్చు. వీడియోలో రోజుకి కనీసం రెండు సినిమాలైనా చూస్తుందట. ఈమె 'శంకు పుష్పంగళ్' అనే తమిళ చిత్రంలో తన పేరే గల ఒక సెక్సీ డాన్సర్ పాత్రనే నిర్వహిస్తోందట.

*



రాజేష్ ఖన్నా : "రకరకాల వేషాలలో రాణించిన వారికి రాజకీయరంగంలో రాణిల్లడం మంచిదనిప్రాయం." ఇలా రాజేష్ ఖన్నా అనడం చాలా మందికి విస్మయం కల్గించింది.

(జి. వి. జి.)



★ వెస్ట్‌గోదావరి - అన్నపూర్ణ సినీచిత్ర, ఏలూరు ★ ఎస్. వి. ఎమ్. కంబైన్స్, గుంతకల్



సినిమా



పార్టీ బేనర్ మీద సినిమా తీయొద్దురా అంటే విన్నావు గాదు– ఇప్పుడు చూడు, సారా పోయిస్తే గానీ, సినిమా చూడనంటున్నారు జనం!



"దొరకని దొంగ"లో రజని

శోభన్‌తో "సోగ్గాడి కాపురం"

"ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు మూడు షెడ్యూల్స్‌లో షూటింగ్ ముగుస్తుంది." అన్నారు కోడి రామకృష్ణ. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో సి. శ్రీధర్‌రెడ్డి, కె. వెంకటేశ్వర్లు నిర్మిస్తున్న ఆర్.ఆర్. ఆర్ట్స్ మూవీస్ వారి ఈ చిత్రంలో శోభన్‌బాబు, రాధ, సత్యనారాయణ, గొల్లపూడి మారుతీరావు, గిరిబాబు, వేలు, విజయ, ఆదిగా గలవారు పాల్గొంటున్నారు. సత్యమూర్తి సంభాషణలు, సి. నారాయణరెడ్డి గీతాలు, చక్రవర్తి సంగీతం, విజయ్ ఛాయ, శివశంకర్ నృత్యాలు, కమల్‌తేజ్ సంయుక్త దర్శకత్వం, వి ఆర్. ప్రతాప్ సహకార దర్శకత్వం, టి. మోహన్ ప్రొడక్షన్, తాతా సురేష్ కూర్పు నిర్వహిస్తున్నారు

(82 వ పేజీ చూడండి)

కోహినూర్



సుతిమెత్తని నీ చిరునవ్వుల వెల్గులు
సుగమం చేస్తాయి నా భవితవ్యాన్ని
జీవిత సోపానాల అధిరోహణలో
నేను ఒంటిగాదు జంటగా నీ బాహుబంధం
అనురాగం చిందే నీ హృదయం నాకు వేయి విధాల విదితం

KOHINOOR®

గులాబీరంగు
సుఖదాయకమైన ల్యూబ్రికేటెడ్
కాండొమ్స్. ఎలెక్ట్రానిక్
ఉపకరణాలతో పరీక్ష
చేయబడినవి



ఇప్పుడు
ఖర్చు ఆదా చేసే
విధంగా ఒకే
ప్యాక్‌లో పది.

ttk తయారీ

MAA (S) LRC 4 A TEL 86

సీరియల్

అమ్మాయిలు-అనుభవాలు

హరికిషన్

(గత సంచిక తరువాయి)

ఉద్యోగం వచ్చింది

యూనివర్సిటీ పరీక్షలు అయినయ్యి. అభిలాష్, జగదీష్ పరీక్షలు రాసేరు. జీవితగమనంలో చదువు అధ్యాయంలో యిద్దరికీ ముగింపు వచ్చినట్లు భావించారు. అభిలాష్‌కు ఉద్యోగం అక్కరలేదు. తండ్రి వ్యాపారం చాలు. జగదీష్‌కు వెంటనే ఉద్యోగం కావాలి. లేకపోతే ఇల్లు గడవడం కూడా కష్టమే. ఉద్యోగ ప్రయత్నం చేయసాగాడు. ఎక్కడా ఉద్యోగం యిస్తానని అన్నవాళ్ళే కనపడలేదు. ఒకరోజున తల్లి అడిగింది. "జగదీష్! బాగా ఆలోచించు. పొలం అమ్మిన డబ్బు బ్యాంకులో వేసుకుని ఆ వచ్చే వడ్డీతో కాలక్షేపం చేద్దాం అనుకున్నాం. వడ్డీ కాదుకదా అసలు హరించిపోయి యింకో రెండు వేలు మాత్రం ఉన్నయ్యి. తను బాధ్యత వేసుకుని చదువు చెప్పించే స్నేహితుడితో విరోధాన్ని పెంచుకొన్నావ్. చదువయింది. ఉద్యోగం లేదు. పిల్ల పెళ్ళి కావాలి. ఎట్లారా మనం బ్రతికేది?" అన్నది తల్లి జగదాంబ.

జగదీష్ తల వంచుకున్నాడు. జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి తల రాచుకున్నాడు. మళ్ళీ తల ఎత్తాడు. "అమ్మా! ఈతిబాధ లనేవీ, నీతి బాధలనేవీ ప్రతివారికీ వుండేవే. బీద, గొప్ప అనే తారతమ్యం మనకేకాదు అన్ని కుటుంబాల్లోనూ వున్నదే. ఇక ఉద్యోగం అంటావ్. అదీ వస్తుంది" అనునయంగానే అన్నాడు. కాని అవిడకు కొడుకు మాటలు సంతృప్తి కలిగించనేలేదు. ముందు పిల్ల పెళ్ళి కావాలి. అదే అవిడ ఆందోళన. "కబుర్లతో కడుపు నిండదురా, శ్రీవిద్య పెళ్ళి ఎట్లా చేస్తావురా?" కోపంతో కేకలేసినట్లుగా అన్నదావిడ.

"అమ్మా! ఒక్క మాట అడుగుతాను కోపం రాదుకదా?"

ఈ మాటలు వింటున్న శ్రీవిద్య తల్లి దగ్గరకు వచ్చింది. తన ప్రస్తావనతో ఈ యిద్దరూ ఘర్షణ పడతారని ఊహించింది శ్రీవిద్య.

"అన్నయ్య అనబోయే మాట నేను చెప్తాను. నేను పెళ్ళిచేస్తాననే ధీమాతోనే నాన్న ఈ ఆడపిల్లని కనిచచ్చాడా అని నిన్ను సూటిగా అడుగుదామనుకున్నాడు. అవునా అన్నయ్యా?" అన్నది శ్రీవిద్య.

అవిడ చిన్నబుచ్చుకుని మనస్సులో బాధపడి తల వంచుకున్నది. పకపక నవ్వేడు జగదీష్. అన్నయ్య ఉద్దేశ్యం అదికాదా అని ఆశ్చర్యపడ్డది శ్రీవిద్య. అందరి మధ్యా అరనిమిషం నిశ్శబ్దం.

అవిడ కళ్ళు తుడుచుకుని వెళ్ళబోయింది.

"అమ్మా! నా ఉద్దేశ్యం అది కానేకాదు. నన్ను అమ్మి ఆ డబ్బుతో అల్లుడిని కొనాలని నీ ఉద్దేశ్యం. అనాదిగా వున్న ఆచారాల్లో యిదీ ఒక్కటి. నీకు యిడ్లీ యిష్టం. నాకు అమ్లెట్ యిష్టం. శ్రీవిద్యకు పెసరట్టు ప్రాణాన్ని యిస్తుంది. అట్లాగే నాకు కట్నం యివ్వని కన్య అంటే మక్కువ ఎక్కువ. నేను కట్నం లేకుండా పెళ్ళిచేసుకుంటాను. కట్నం అడగని అల్లుణ్ణి నీకు ప్రసాదిస్తాను. సరేనా?"

"ఈ డైలాగ్స్ ఏ వారపత్రికలో నుండి కాపీకొట్టేవ్ బ్రదర్. కట్నం అనేది స్టయిల్‌నీ, స్టేటస్‌నీ పెంచుతుంది. కట్నం, కంచిపట్టుచీర లాంటిది. తాజా వంకాయలు కేజీ రూపాయి అయితే, పుచ్చువీ, చచ్చువీ కేజీ అర్ధరూపాయి. అట్లాగే ఓ పాతికవేలు పారేశాం అనుకో, డాక్టరో, ఇంజనీరో, బ్యాంక్ ఆఫీసరో వస్తాడు. వెయ్యినూట పదహార్లు యిచ్చావనుకో, పైడబ్బు దొరకని ప్రభుత్వ ఆఫీసులో బంట్రోతు వస్తాడు. కాబట్టి ఏలినవారు నా యందు దయవుంచి ఓ ఇంజనీర్‌ని కొనిపెట్టమని సవినయంగా మనవిచేసుకుంటున్నాను. దివ్యచిత్తమునకు తేవలెను. భవద్విధేయురాలు, ఎస్.శ్రీవిద్య, ఇంటర్ సీనియర్, విశాఖపట్నం" అన్నది వచ్చే నవ్వుని కోప్పడి అవతలకు పంపించి.

ఏం మాట్లాడలేక, కూతుర్ని కేకలేయ్యలేక చూస్తూ నిల్చున్నది తల్లి. తనూ సీరియస్‌గానే చూసేడు జగదీష్.

"ఈ అన్నయ్య ఐ. ఎ. ఎస్. ఆఫీసర్ని బావగారుగా తెచ్చుకొవాలను కుంటున్నాడు" అన్నాడు.

"డబుల్ ఓ. కే." అన్నది శ్రీవిద్య.

"ముందుగా అన్నయ్య పెళ్ళి కావాలి."

"త్రిబుల్ ఓ. కే."

"వదినెను గౌరవ మర్యాదలతో చూడాలి."

"ష్యూర్! ష్యూర్. నిత్య నీరాజనాలు యిస్తాను."

"ఆ వదినె చాలా చాలా కోపిష్టిది."

"ఆడపిల్లకు కోపం వుండాలి. లేకపోతే జీవితంలో ఫేడౌట్ అవుతుంది."

"శ్రీవిద్యా......" ఇక మాట్లాడలేకపోయాడు. కన్నీరుపెట్టుకుని వెళ్ళిపోయాడు జగదీష్.

తల్లి, కూతుళ్ళకు ఏమీ అర్ధంకాలేదు. దిగాలుపడి చూస్తూ నిల్చున్నారు.

వాకిట్లో రిక్షా ఆగిన చప్పుడయింది. తల్లీ, కూతురూ వీధి గుమ్మంవైపు చూస్తూ నిల్చున్నారు. ఓ బ్రీఫ్‌కేస్, ఓ వి. ఐ.పి. సూట్కేస్ వెనక రిక్షా అతను తీసుకొస్తుంటే యింట్లోకి వచ్చాడు హరిబాబు. తల్లీ, కూతురూ ఆశ్చర్య పోయారు. సంతోషంతో పలకరించారు.

"హరీ! ఎన్నాళ్ళయింది బాబూ చూసి, కులాసానా? అమధ్య పత్రికలో చూశాను నీకు దేంట్లోనో ప్రైజు వచ్చిందని. నాన్న కులాసానా? ఇప్పుడు ఉద్యోగం ఎక్కడ?" అన్నది జగదాంబ.

"అంటీ! ఈ దేశంలో వున్నవాళ్ళు క్షేమం, లేనివాళ్ళు క్షామం. ఈ యిద్దరూ అప్పచెళ్ళెళ్ళు, సంపూర్ణాయుర్దాయం కలవారు. నా ఉద్యోగం స్టేట్ బ్యాంక్‌లో ఓ జూనియర్ ఆఫీసర్. ముందుగా కాస్త కాఫీ యిస్తే బోలెడు విషయాలు, బొచ్చ బోర్లించినట్లు, అచ్చులో ప్రధమ రచన చదివినట్టు చెప్తాను." అన్నాడు హరిబాబు.

బట్టలు మార్చుకుని స్నానంచేశాడు. వేడివేడి కాఫీ తాగాడు. అయిదు నిమిషాలు శీర్షాసనం వేసి, శివస్తుతి చేసి, మళ్ళీ బట్టలు మార్చుకుని కుర్చీలో

జరిగిన కథ – 6 : అభిలాష్, జగదీష్‌ల మధ్య మనస్పర్ధ ఏర్పడుతుంది. సత్యభామ జగదీష్ పైన ఇష్టం కలిగిందని చెపుతుంది. సావిత్రి అభిలాష్‌ను నిరాకరిస్తుంది. జగదాంబ జగదీష్‌కు పెళ్ళి చేయాలని తొందర పడుతుంటి. పెళ్ళి చూపులు చూశాక తానా అమ్మాయిని చేసుకోనని చెప్తాడు జగదీష్. జగదీష్ ఫీజులు సత్యభామ కడుతుంది. సావిత్రి, సత్యభామల చదువు అయిపోతుంది.

కూర్చున్నాడు. మాట్లాడకుండా చూస్తున్నది శ్రీవిద్య.

"నువ్వు నన్ను, నిన్ను నేను యిదివరకు చూసుకోలేదు. నేను మీ అమ్మకు వేలువిడిచిన అన్న కొడుకును. వేలువిడిచిన అనేకన్న వేలు విరిగిన అంటేనే బావుంటుంది. కారణం రాకపోకలు చాలా తక్కువ. మా అమ్మ చావు, నా పెంపకం అన్నీ కూడా లక్నోలోనే గడిచినయ్యి. ఆర్థికంగా బాగానే వున్నాం. ఇక పోతే నా ఉద్యోగం యిక్కడ కావడంతో, ఎన్నడూ రాని నేను ఎట్లాగో తంటాలుపడి, పెదవులకు సంతోషాన్ని రాచుకుని, అవసరం నాదికనక, ఆప్యాయంగా పలకరిస్తూ వచ్చాను" అన్నాడు హరిబాబు.

నూనె సీసా, అద్దం, దువ్వెన తెచ్చియిచ్చింది శ్రీవిద్య. అవతలకు వెళ్ళబోయింది.

"ఒక్కక్షణం. నేను లక్నోలో వున్నా, కలకత్తాలో వున్నా నేను బాగా తెలుగు మాట్లాడతాను. నా బయోడేటా, ఎమ్మే సోషియాలజీ, వయస్సు ఇరవై ఆరు. అమ్మ పోయి అయిదేళ్ళయింది. నాన్న లక్నోలోనే వున్నారు. స్వగృహం అక్కడే వున్నది. నాపేరు హరిబాబు."

శ్రీవిద్య అవతలకు వెళ్ళిపోయింది. జగదాంబ వచ్చింది.

"ఆంటీ! మీ అమ్మాయి మూగదా?"

"మూగది కాదు. సిగ్గు. నేనే నిన్ను చూసి చాలా కాలం అయింది. కొత్తవాళ్ళతో అది మాట్లాడదు' అన్నదావిడ.

ఓ గంట గడిచాక జగదీష్ వచ్చాడు. పరస్పర పరిచయాలూ, పాత చుట్టరికాలూ, చదువుల విషయాలూ మాట్లాడుకున్నారు.

"నాకు ఈ విశాఖపట్నం కొత్త. మీకు అబ్జక్షన్ లేకపోతే మీ యింట్లో పేయింగ్ గెస్ట్‌గా వుంటాను. కాదంటే ఓ మంచి గది, రుచికరమైన భోజన హోటల్ మీరే చూడాలి. నేను చూసేది డబ్బు కాదు ఆరోగ్యం" అన్నాడు హరిబాబు.

ఆతను ఆపూట భోజనంచేసి బ్యాంకుకు వెళ్ళాక ముగ్గురూ కూర్చున్నారు. ఎవరి అభిప్రాయాలు వాళ్ళు చెప్పేక ఏకగ్రీవంగానే ఒక నిర్ణయానికి వచ్చారు.

అతను వచ్చాక చెప్పింది జగదాంబ.

"మాది బాగా చితికిపోయిన సంసారం. జగదీష్‌కు యింకా ఎక్కడా ఉద్యోగం లేదు. ఏ పచ్చడి మెతుకులో తింటాం, నీకు చాలా అసౌకర్యంగా వుంటుంది. వేరే వుంటేనే బావుంటుంది."

అతను చిన్నబుచ్చుకోలేదు. నవ్వేసి వూరుకున్నాడు. మళ్ళీ ఆలోచించమని అందామనుకున్నాడు. కాని అనలేకపోయాడు.

"మీరు చెప్పినట్లే వెళ్ళిపోతాను. కాని చుట్టంగా రోజూ కాసేపు వచ్చి మాట్లాడిపోతాను. ఎందుకంటే తెలుగు వాతావరణంకోసం తపిస్తున్నవాణ్ణి."

"సరేబాబూ" అన్నది జగదాంబ.

ఆ మర్నాడే హరిబాబు వెళ్ళిపోయాడు. చాలా ప్రయత్నంమీద గది దొరికింది. హోటల్లో భోజనం. ఓ వారం గడిచాక వచ్చాడు హరిబాబు. అయిష్టంగానే చూసింది శ్రీవిద్య.

"ఆంటీ! నా మనస్సులో ఉద్దేశ్యం చెప్తున్నాను. నాకు మీ అమ్మాయి శ్రీవిద్యను చూసినప్పట్నుంచీ సద్భావం కలిగింది. మీరు యిష్టపడితే నేను శ్రీవిద్యను పెళ్ళిచేసుకుంటాను" అన్నాడు.

అందరూ అవాక్కయినారు, విస్తుపోయినారు. ఇట్లా అన్నాడేమా అనుకున్నారు. కాసేపు మాట్లాడి వెళ్ళాడు హరిబాబు.

"అమ్మా! అసలు వాళ్ళ చరిత్ర ఏమిటో వివరంగా చెప్పాలి." అన్నాడు జగదీష్.

"చెప్పటానికి పెద్దగా ఏమీలేదు. తండ్రిపేరు నరసింహం. వ్యాపారరీత్యా లక్నో వెళ్ళాడు. నాకు వరసకు అన్నగారవుతాడు. భార్యపేరు జానకమ్మ. ఈ హరిబాబుకు అయిదేళ్ళవయస్సులోనే వాళ్ళు లక్నో వెళ్ళేరు. వ్యాపారంలో బాగా సంపాదించాడనే వినికిడి. ఇత నొక్కడే కొడుకు. ఆవిడ పోయి అయిదారేళ్ళయింది. శ్రీవిద్యా విన్నావుగా, నీకు యిష్టమైతేనే చూద్దాం. తొందర లేదు" అన్నదావిడ.

"అమ్మా! పెళ్ళిసంగతి అతనంతట అతనే ప్రస్తావించాడంటే కాస్త ఆలోచించాల్సిందే. మనిషి బాగానేవున్నా, ఆ మనిషిలోని మనిషిని చూడాలి. ఎవ్వరూ తొందరపడొద్దు" అన్నాడు జగదీష్. శ్రీవిద్య కూడా అదే అభిప్రాయానికి వచ్చింది.


జగదీష్ ఉద్యోగప్రయత్నంలో ఒక సిరమిక్స్ కంపెనీకి వెళ్ళాడు. ఆ ఇంటర్వ్యూకు సావిత్రికూడా వచ్చింది. అతన్ని చూడగానే లేచి నిల్చుని నమస్కరించింది.

"మనిద్దరిలో విజయం ఎవరికి?" ప్రశ్నించింది.

"ఎవరికి లభించినా రెండోవారు హర్షించాలి." అన్నాడు జగదీష్.

ఇంటర్వ్యూలు అయినయ్యి.

"హోటల్లో టిఫిన్‌చేసి వెళదాం" అన్నది సావిత్రి.



కాస్త యిబ్బందిగా చూసేడు.

"అవి చదువుకునే రోజులు. ఈ రోజు పరిస్థితులువేరు. ఆ డబ్బులు మిగుల్చుకుంటే ఉద్యోగాల వేటలో సర్టిఫికెట్ల ఫొటోస్టాట్ కాపీలయినా వస్తాయి. కంపెనీగా వచ్చి మంచినీళ్ళు తాగుతాను. మీరు టిఫిన్ తీసుకోండి" అన్నాడు.

"అయితే పావర్టీ మీద చాలా గౌరవాన్ని పెంచుకున్నారన్నమాట. నేనూ ఆ వాతావరణంలో పెరిగినదాన్నే. రండి కాఫీ వన్‌బైటూ తాగుదాం" అన్నది సావిత్రి.

ఇద్దరూ హెటల్లో కాఫీ తాగేరు. బిల్లు సావిత్రే చెల్లించింది. ఇద్దరూ నడిచేవెళ్తున్నారు.

"మీ స్నేహితురాలు సత్యభామ దగ్గర అయిదొందలు అప్పుచేశాను. మీకు చెప్పారా? ఉద్యోగం చేస్తూ అప్పు తీరుస్తాను" ఫీలవుతూ అన్నాడు.

"నాకు చెప్పలేదు. సత్యభామ నాకు కొన్ని వేలు సహాయం చేసింది. మీరు వందల్లోనే వున్నారు" నిర్లిప్తత చోటుచేసుకున్నది.


నడుస్తూ మాట్లాడుతూనే తన కుటుంబ పరిస్థితి చెప్పేడు జగదీష్. తమ కుటుంబ విషయాలూ చెప్పింది సావిత్రి.

"పావర్టీ అనేది మానసికంగా మనిషిని కృంగదీస్తుంది. పరువును కూడా పోగొడుతుంది. ఇంతకన్న చెప్పలేను సావిత్రి గారూ" అన్నారు జగదీష్. ఆ కంటితడిని చూసింది సావిత్రి. ఇద్దరూ నడిచివెళుతున్నారు.

దార్లో పెద్ద జనసందోహం కనబడింది. అందరూ ముందుకువచ్చి చూస్తున్నారు. జగదీష్ కూడా చూసేడు. ఆ జనం మధ్యలో హరిబాబు వున్నాడు. అచేతనంగా పడివున్నాడు. ఎవరూ అతనికి ఏమైందో తెల్సుకోలేదు. తాగి స్పృహతప్పి పడిపోయాడనే నిర్ణయానికి వచ్చారు. అందరితోపాటు తనూ చూసేడు. పెదవి కదపలేదు. ఎవరో జాలితలచి అతన్ని కె. జి. హాస్పిటల్లో చేర్పించారు. చూస్తూ వూరుకున్నాడు జగదీష్. ఇద్దరూ వెళ్ళిపోయారు. సావిత్రి యింటికి వెళ్ళేడు. ఇద్దరూ కూర్చున్నారు.

"మనిషి వృధాప్యంలో ఒంటరివాడైపోతాడు. అతని గురించి పట్టించుకునే వాళ్ళు వుండరు. వయస్సు భావ స్తబ్ధత వాళ్ళని కృంగదీస్తుంది. మానవ జీవితంలో అది సహజం. ఎందుకంటే జీవితం పడమటి దిక్కుగా ప్రయాణం చేస్తూ, అస్తమించబోతున్నది కాబట్టి. కాని తూర్పు దిక్కుగా పయనించవలసిన యువతీయువకులు కూడా కృంగిపోయి పడమటి దిక్కువైపే చూస్తున్నారు. ప్చ్" అన్నాడు మనస్సులో బాధపడుతూ.

సావిత్రి అటూ యిటూ చూసింది. తల్లి, తండ్రి అవతల వున్నారు. చెల్లెలు



అసిరమ్మ ఎక్కడికో వెళ్ళింది. "ఆర్థికంగా మీరు చాలా బాధపడుతున్నారని తెలుసు. పావర్టీ అనేది పురాకృతదుష్కృతం. ఉన్నవాడూ లేనివాడూ కూడా ఉన్నవాడినే గౌరవిస్తాడు. ఇవన్నీ కూడా అందరికీ తెలిసిన నగ్న సత్యాలు. నా మెళ్ళో రెండు కాసుల గొలుసు వున్నది. మీ ఆర్థిక అవసరాలకు ఉపయోగించుకోండి ప్లీజ్" అన్నది చెయ్యి పుచ్చుకుని సావిత్రి.

నిశ్చేష్టుడైనాడు జగదీష్. పౌరుషం, అభిమానం అతని మనస్సుమీద దాడిచేశాయి.

"సావిత్రిగారూ! మీ అభిమానానికి సర్వదా కృతజ్ఞుడిని. ఒక స్నేహితురాలి మెళ్ళో గొలుసుని అమ్ముకొని ఆర్థిక అవసరాలు తీర్చుకునేకన్న ఆత్మాహుతి చాలామంచిది. పేదరికం కూటి వరకేగాని, కాటి వరకు రాదు" అన్నాడు.

సావిత్రి చిన్నబుచ్చుకున్నది.

"జగదీష్‌గారూ! నన్ను అర్థంచేసుకోండి. అపార్థంచేసుకోవద్దు. అది మనిషిని కృంగదీస్తుంది. అది కూడా మనిషిని కాటి వరకూ సాగనంపుతుంది" అన్నది కన్నీటి మసకతో అతనివైపు చూస్తూ.

జగదీష్ మాట్లాడకుండా వెళ్ళిపోయాడు.

* * * * * * *

వారం గడిచింది. సావిత్రికి ఆ సిరమిక్స్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. సంతోషానికి అవధులులేవు. వెళ్ళి చేరింది. మనస్సులో ఒకపక్కన విచారంకూడా చోటుచేసుకున్నది. అది జగదీష్‌కు ఉద్యోగం రాలేదే అన్న బాధ.

తనకు ఎక్కడా ఉద్యోగం రాలేదే అనే మానసిక వ్యథతో కృంగి పోతున్నాడు జగదీష్. అభిలాష్ మాట్లాడటంలేదు. తండ్రితో వ్యాపారం చూస్తున్నాడు.

ఉద్యోగంలో చేరింతరవాత ఒక ఆదివారంనాడు జగదీష్ యింటికి వెళ్ళింది సావిత్రి. ఆ వాతావరణం చాలా భీభత్సంగా వున్నది. ఆ రోజున ఆసుపత్రిలో చేర్చబడ్డ హరిబాబు వారం రోజులు గడిచాక తన గదికివచ్చేసి, అయిదారు రోజులు విశ్రాంతి తీసుకున్నాక ఆ రోజునే యిక్కడికి వచ్చాడు.

"మిస్టర్ హరిబాబు. నువ్వేదో మా అమ్మవైపు బంధువు వనీ, స్టేట్ బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తున్నావనీ చెపితే గౌరవించాం. నీ నిజస్వరూపం బయటపడింది. ప్లీజ్ గెటౌట్" అన్నాడు జగదీష్.

జగదీష్ తల్లి, శ్రీవిద్య కోపంగా చూస్తూ నిల్చున్నారు. హరిబాబు ఏమాత్రం ఖొణకలేదు. చూస్తూ నిల్చున్నాడు. ముఖంమీద పడుతున్న జుట్టును సరిచేసుకున్నాడు. కళ్ళు ఎర్రబడినయ్యి. కోపానికి నొ మ్యాన్ని జతకలిపి అన్నాడు.

"జగదీష్! ఇంటికి వచ్చిన వ్యక్తిని గెటౌట్ అన్నావంటే, ఆ అనిపించుకున్న వ్యక్తిమీద, ఆ అన్నవాళ్ళకు ఎంత నిరాదరణ, అగౌరవభావం వున్నదో తెలుస్తోంది. నేను మీ బంధువు ననేది వాస్తవం. నేను బి. ఏ. పాసయింది వాస్తవం. నేను లక్నో నుంచే వచ్చాననేదీ పచ్చి నిజం. మా అమ్మ పోయిందీ యదార్థం. నేను తాగిందీ, తాగి పడిపోయిందీ, ఆస్పత్రిలో చెరిందీ, వైద్యం చేయించుకున్నదీ అన్నీ నూటికి వెయ్యిపాళ్ళు యదార్థమైన విషయాలే. ఇన్ని నిజాల మధ్య నేను చెప్పిన వాటిల్లో రెండే అబద్ధాలు వున్నాయి. ఒకటి నాకు స్టేట్ బ్యాంక్‌లో ఉద్యోగంలేదు. రెండు నేను ఎం. ఏ. సోషియాలజీ కాదు. ఇక గెట్ ఔట్ అన్నావే – ఆ మాట అనటం చాలా తేలిక. కాని పర్యవసానం బరువైనది."

అచేతనులై విన్నారు. జగదీష్ అతని మెడపుచ్చుకుని బయిటికి నెట్టబోయాడు. పట్టు విదిలించుకుని జగదీష్ దవడ వాయించాడు హరిబాబు. అంతా నిశ్చేష్టులైనారు.


"జగదీష్! ఖబడ్దార్. నా మీద నువ్వు చెయ్యి చేసుకోటంకాదు. నీ ఆయుర్దాయాన్ని కాపాడుకో. మంచిగా వుంటే ప్రాణం యిస్తాను. చెడ్డగా ప్రవర్తించావో ప్రాణం తీస్తాను. రక్తంలో గ్రూపులున్నా, రంగు ఎర్రగానే వుంటుంది" అని విసురుగా బైటికి వచ్చాడు హరిబాబు. పక్కకి తప్పుకున్నది సావిత్రి.

(ఇంకావుంది)

వ్యాక్షగతం

చదరంగంలో చివరి ఎత్తును అధిరోహించిన ఆనంద్

మెట్టు మెట్టుగా ఒక్కొక్క విజయాన్నీ సాధిస్తూ వచ్చిన విశ్వనాథన్ ఆనంద్ అత్యున్నత విజయాన్ని కూడా సాధించారు. 18 సంవత్సరాల వయసులో గ్రాండ్ మాస్టర్స్ అంతర్జాతీయ పోటీలో పాల్గొన్న ఆనంద్ గ్రాండ్ మాస్టర్ టైటిల్‌ను పొందిన మొట్టమొదటి భారతీయుడు. కోయంబత్తూరులో హంగరీ గ్రాండ్ మాస్టర్ పీటర్ లువాక్స్‌తో జరిగిన పోటీలో 12వ రౌండు డ్రా కావడంతో ఆనంద్‌కు గ్రాండ్ మాస్టర్ టైటిల్ పొందే అర్హతలన్నీ వచ్చాయి. గ్రాండ్



మాస్టర్ టైటిల్ పొందిన మొదటి భారతీయుడికి రెండు లక్షల రూపాయల ప్రత్యేక బహుమతి ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఆనంద్‌కు ఆ బహుమతి అందుతుంది....

దూరదర్శన్ సంగీత చౌర్యం?

సుప్రసిద్ధ భారతీయ సంగీతకారులందరూ దూరదర్శన్‌మీద కత్తులు



దూయాలని నిర్ణయించుకున్నట్టున్నారు. సరోద్ విద్వాంసుడు అంజాద్‌ఖాన్, సితార విద్వాంసుడు రవిశంకర్‌ల వివాదాల తర్వాత కొత్తగా ప్రముఖ సినిమా సంగీత దర్శకుడు నౌషాద్ దూరదర్శన్ తన సంగీత సమ్మేళనాల్ని . . . . తన అనుమతి లేకుండా వాడుకుంటున్నదని ఆరోపిస్తున్నారు. తాను విజయవంతమైన పాత చిత్రం 'దాస్తాన్'కు కూర్చిన బాణీల్ని దూరదర్శన్ మరునటిరోజు కార్యక్రమాల్ని ప్రకటించే సందర్భంలో నేపథ్యానికి వాడుకుంటున్నదని ఆయనన్నారు. గతంలో రేడియో సిలోన్‌వారు కూడా ఇలా దొంగిలించారని, కాపీరైట్ చట్టంలోని లొసుగులవల్ల తాను నేరస్తులను ఏమీ చేయలేకపోతున్నానని ఆయన వాపోయారు....

రాజకీయరంగం నుంచి వైవాహిక జీవితంలోకి....

పాకిస్తాన్ దేశ రాజకీయ అధికార వేదికను ఎక్కడానికి దేశాధినేత జియా ఉల్ హక్‌తో పోటీ పడుతున్న ప్రజా పార్టీ నాయకురాలు బేనజీర్ భుట్టో మొదట వివాహ వేదికను ఎక్కాలనే నిర్ణయించుకున్నది. తండ్రి జుల్ఫికర్ అలీ భుట్టోను సైనిక పాలకుడు పాకిస్తాన్ అధ్యక్షుడు జియా ఉల్ హక్ ఉరి తీయించిన తర్వాత రాజకీయాలలోకి ప్రవేశించి 'పాకిస్తాన్ అక్వినో'గా పేరు పొందిన బేనజీర్ త్వరలోనే దేశానికి అధినాయకత్వాన్ని వహిస్తుందని పరిశీలకులు అంచనాలు వేస్తున్న తరుణంలో బేగం భుట్టో కూతురి వివాహాన్ని ప్రకటించింది. బేనజీర్ ఆక్స్‌ఫర్డ్, బర్కిలీ విశ్వ విద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించింది. ఆమె వయసు 34 సంవత్సరాలు. పెద్దలు కుదిర్చిన ఈ పెళ్ళికి బేనజీర్ సిద్ధపడింది. వరుడు ఆసిఫ్ జర్దారీ సింధ్ ప్రాంతానికి చెందిన జర్దారీ తెగ యువకుడు. వ్యాపారస్తుడైన ఆయన బేనజీర్ భర్తగానే గుర్తించబడతాడా, స్వంత వ్యక్తిత్వాన్ని చూపుతాడా అని అక్కడి పత్రికలు, ప్రభుత్వం ఎగతాళి చేసినా



వేలాదిమంది పాక్ ప్రజలు వివాహ వేడుకలకు విచ్చేశారు...

టీకి పిలిచారని పరుగు!

టీకి రమ్మని పిలిచారని వేలాది కిలోమీటర్లు పరుగెత్తుకొస్తున్నాడు జామెత్ జాల్లీ. 24 సంవత్సరాల ఈ ఫ్రెంచి యువకుడిని పారిస్‌లో చదివే రోజుల్లో ఒక చైనా విద్యార్థి స్నేహితుడు షాంఘైలో తమ ఇంటికి వస్తే టీ పార్టీ ఇస్తానన్నాడు. సుదూర పరుగు పందాల్లో పాల్గొనే జాల్లీ ఈ ఆహ్వానాన్ని గుర్తుంచుకొని 1987 మే 27న పారిస్ నుంచి షాంఘైకి పరుగు మొదలుపెట్టాడు. గత సంవత్సరం పారిస్ నుంచి ఇస్తాంబుల్‌కు పరుగెత్తిన అనుభవంతో ఆయన మ్యూనిచ్, వియన్నా, బుడాపెస్ట్, బెల్‌గ్రేడ్, సోఫియా,



ఇస్తాంబుల్, బాగ్దాద్, కువైట్, సౌదీ అరేబియా, బహ్రెయిన్, కరాచీలు సందర్శించి బొంబాయికి చేరుకున్నాడు. సగటున రోజుకు 70కి.మీ., పరుగెత్తే జాల్లీ బొంబాయి నుంచి ఢిల్లీ, ఖాట్మండుల మీదుగా ఆరు నెలల్లో షాంఘై చేరగలననే ఆశిస్తున్నాడు...

రిచర్డ్స్ రికార్డు!

వెస్ట్ ఇండీస్ క్రీడాకారుడు వివియన్ రిచర్డ్స్ తన స్వాభావిక విజృంభణను రాజ్‌కోటలో జరుగుతున్న చార్మినార్ ఛాలెంజ్ ఒకరోజు ఆటలో మరొకసారి చూపించాడు. ఆయన సాధించిన సెంచరీలలో ఇది 11వ దయినప్పటికీ, ఈ సెంచరీ వెస్టిండీస్‌కు ఆధిక్యతను ఇచ్చినందువల్ల ముఖ్యమైనదిగా భావించబడుతున్నది. రిచర్డ్స్ ఈ ఆటలో మొత్తం 77 బంతులకు 110 పరుగులు చేశాడు. వీటిలో ఏడు సిక్సర్లు (ప్రపంచ రికార్డు) ఉన్నాయి.



బౌలర్‌గా మూడు వికెట్లను కూడా పడగొట్టిన రిచర్డ్స్ 'మాన్ ఆఫ్ ది మాచ్'గా గుర్తించబడ్డాడు. □

ఇంకెన్నాళ్ళీ వేదన

పొట్లప్పము కోటేశ్వరరావు

ప్రేమకు నిర్వచనం ఏమిటి?

ఇంత కాలం నా జీవితం ఆపదానికి అర్థం తెలుసుకోకుండానే గడిచిపోయింది పెళ్ళయేక – ప్రేమంటే మరేం కాదు. కేవలం రెండు శరీరాల కలయిక. అందులో అంతకన్న ఇంకేం లేదు – అన్న భావన నాకు ప్రేమ గురించి తెలీనీకుండా చేసింది.

పుట్టి ఊహలు తెలిసిన దగ్గర్నుండీ తల్లిదండ్రుల ప్రేమ కూడా తెలియకుండానే పెరిగేను. అయితే అప్పట్లో అలేమిని ప్రేమగా అనుకోలేదు.

పెళ్ళీడు వచ్చిన దగ్గర్నుండీ – పుస్తకాల్లోనూ సినిమాల్లోనూ ఉండే మధురమైన ప్రేమ నాకెన్నో అందమైన కలలు నేర్పింది. కానీ మా దారిద్ర్యం నా కలలన్నీ కల్లలు చేస్తూ, నన్నో రెండో పెళ్ళి వాడికి భార్యగా చేసింది. పెళ్ళికి ముందు రోజు రాత్రి – వెన్నెట్లో పెరట్లో నూతి గట్టు దగ్గర కూర్చుని తీయని ఊహలతో గడపవలసింది పోయి – ఎంతగానో ఏడ్చేను. నా అందమంతా అడవిగాచిన వెన్నెలవుతోందని బాధపడ్డాను. మా అమ్మ నన్ను ఓదార్చడం మినహా మరేం చేయలేకపోయింది. మా నాన్న నాకు పెళ్ళవబోతోందన్న ఆనందంలో మళ్ళీ పూర్తిగా తాగొచ్చి – నేనేడుస్తూండడం చూసి – చితకబాదేడు. జుత్తు పట్టుకుని గురగురా యీడ్చి ఇంట్లో పడేసి యీ పెళ్ళి చేసుకోకపోతే చంపేస్తానని బెదిరించేడు.

కొందరికి పెళ్ళి మధురస్వప్నమైతే – నాకు నిజమైన పీడకల.

పెళ్ళి కొందరి జీవితాలకి ఊపిరి పోస్తుందంటారు. కానీ యీ పెళ్ళితో నేను పూర్తిగా చచ్చిపోయిన దాన్నా అయేను. ఇరవయ్యేళ్ళకే నాలో ముప్పయ్యేళ్ళ స్త్రీ ఎదుగుదల వచ్చింది. ఆ విధంగా నాకూ నా భర్తకూ వయసులో రెండేళ్ళే తేడా!

పెళ్ళయిన కొత్తలో నా భర్తను చూస్తే నాకు విపరీతమైన కోపంగా ఉండేది. ఆయనతో మాట్లాడాలంటే కూడా అసహ్యంగా ఉండేది. ఆయనేదేనా అడిగినా పుల్ల విరిచినట్టు సమాధానాలు చెప్పేదాన్ని. ఆయన కూడా నా కళ్ళలోకి సూటిగా చూడలేకపోయే వారెందుకో. నా కళ్ళలో "నిజం చెప్పండి... మీరు నాకు తగిన వారేనా?" అన్న భావం కదలాడుతూ ఉండేది. నా భర్త అందం కూడా అంతంత మాత్రమే. కేవలం ఒక మామూలు మనిషి. ఎవరితోనూ సరిగ్గా మాట్లాడలేని వాడిలా ఉంటారాయన. ఆయన ఓ ప్రభుత్వ ఆఫీసులో క్లర్క్. వచ్చే బొటాబొటీ జీతంతో ఎలాగో గడిచేది. నాకిది కావాలని నేనేనాడూ అడిగేదాన్ని కాదు. ఆయన మొదటి భార్య వలన పిల్లలు లేరు కాబట్టి సరిపోయింది.

మా ఇద్దరి కలయిక కూడా చాలా తక్కువే. ఈ పెళ్ళయిన మూడు నెలల కాలంలోనూ మేం శారీరకంగా కలసింది, కేవలం వేళ్ళ మీద లెక్క పెట్ట గలిగినన్ని సార్లు మాత్రమే. ఆ సమయాల్లో కూడా నేనొక కట్టెనే అవుతాను. ఆనందించవలసిన ఈ వయసునీ, కోరికలనీ కావాలని చంపేసుకున్నాను.

ఎవరి మీదనో చెప్పలేని కసి!

ఆయనే నా బాధలన్నిటికీ పరోక్షంగా కారకుడన్న అనుభూతి. అతన్ని చూస్తుంటే ఏదో దెయ్యాన్ని చూస్తున్న ఫీలింగ్. ఇదీ అని కారణం ప్రత్యేకంగా చెప్పలేను.

ఎన్నో...

ఎన్నెన్నో కారణాలున్నాయి ఆ భావనకి.

ఒకరోజు ఆఫీసులో పని చేస్తుంటే – టేబిల్ కింద కాళ్ళు ఉండిపోయి, వేళ్ళు బాగా నలిగిపోయేయి. కట్టు కట్టుకుని ఇంటికి వచ్చేరు. నా కెందుకో భలే సంతోషం వేసిందా రోజు. మూడు రోజుల వరకూ కట్టుతోనే ఉన్నారు. రోజూ కట్టు విప్పి, మందు రాసుకుని తిరిగి డ్రస్సింగ్ చేసుకునేవారు. నేను మొహమాటానికి కూడా "ఎలా ఉంది" అనడగలేదు.

ఉంటున్నది ఇంట్లో ఇద్దరమే అయినా– మాట్లాడుకునేది చాలా తక్కువ. "స్నానానికి నీళ్ళు పెట్టేను", "వడ్డించేసేను" లాటి పొడి మాటలే ఎక్కువ. ఆయనెన్నో మాట్లాడాలని చూసేవారని పించేది అప్పుడప్పుడు. కానీ నేనే నిర్దయగా ఆ అవకాశం ఇవ్వకుండా చేసేదాన్ని.

ఆయన ఉదయం తొమ్మిదిన్నరకి భోజనం చేసి, బయల్దేరేవాడు ఆఫీసుకి. ఆయన వెళ్ళగానే నేనూ భోజనం చేసేసి పడుకునేదాన్ని. తనతో పాటు భోజనం చెయ్యమన్నారు మొదట్లో. 'అంత తొందరగా అన్నం తినే అలవాటు లేదు' అని తప్పించుకున్నాను. అతనితో కలిసి భోజనం చెయ్యడమంటే అదో అయిష్టం.

మధ్యాహ్నం నిద్ర లేచిన తర్వాత, ఏం తోచేది కాదు. పోనీ ఏదేనా పుస్తకం చదువుదామా అంటే అన్నీ నా బాధని రెట్టింపు చేసేవీ, లేదా గుర్తుకు తెచ్చేవీ. అందుకే అవి చదవ బుద్ధి కాదు.

బయట నిలబడి చూస్తే – సాయంకాలం జంటలు కలిసి వెళ్తుంటే ఎంతో అసూయగా ఉండేది. కొన్ని రోజులు ఆయన సాయంత్రం ఆఫీసు నుండి వచ్చే టైముకి – తలనిండా మల్లెపూలు పెట్టుకుని, నీట్‌గా తయారయి వీధి గుమ్మంలో నిలబడేదాన్ని.

అతని కోసం కాదు – కావాలనే!

ఆయన వచ్చి – ఎందుకలా వీధి గుమ్మంలో నిలబడతావ్, భోగందాన్లాగ – అని అంటాడేమోనని చూసేదాన్ని. అంటే గట్టిగా ఎదురు సమాధానం ఇవ్వాలని సిద్ధంగా ఉండేదాన్ని. కానీ ఆయన ఏమీ అనకుండానే లోపలికి వెళ్ళిపోయే వారు.

ఏదో వెలితిగా, అసంతృప్తిగా ఉండేది నాకు.

"సరదాగా అలా ఎక్కడికేనా వెళ్ళి రాలేక పోయేవా?" అని సున్నితంగా అడుగుతారు. నేను బదులు చెప్పలేకపోయేదాన్ని.

చుట్టుపక్కల ఇళ్ళలో ఉన్న స్త్రీలతో కూడా నా పరిచయం అంతం మాత్రమే. నా మట్టుకు నేను తలుపులు వేసుకుని ఉండడమే హాయిగా భావిస్తాను. ఎప్పుడేనా మరీ చికాకుగా ఉంటే ఒక్కర్తినీ సినిమా కెళ్తాను. ఓ రోజు మేట్నీ షో కెళ్ళేను. ఆయన ఆఫీస్ నుండి వచ్చేసరికి నేనింట్లో లేను. వీధి అరుగు మీదే కూర్చుని నేను వచ్చే వరకూ ఎదురు చూసేరు. నేను వచ్చేక ఆయన కళ్ళలో ఎందుకో చెప్పలేని ఆనందం. "హమ్మయ్య! వచ్చేసావా?" అన్నారు. "రాక ఏమవుతాను" అన్నాను చిరాగ్గా, అర్థంలేని ప్రశ్న అనుకుంటూ.

"నాకు ముందే చెప్పొచ్చుగా, నేను ఆఫీసు నుండి లేటుగానైనా వచ్చుండేవాణ్ణి" అని కసురుకుంటా రేమోననుకుంటే, అదేం లేదు.

అదేం మనిషో!

మా ఇంటి ఎదురుగ పోర్షన్లో ఉన్నాయన బాంకులో క్లర్క్‌గా పన్జేస్తున్నాడు. అతను, భార్యనీ పిల్లనీ ఎప్పుడూ ఎక్కడికో ఒక దగ్గరకి స్కూటర్ మీద తిప్పుతూనే ఉంటాడు. వాళ్ళని చూస్తే అసూయగా ఉండేది. అతని భార్య కూడా నా వయసు లేదా మరో రెండు మూడేళ్ళు ఎక్కువ ఉంటుంది. భర్త ఇంటికి రాగానే ఆమె ముఖంలో ఎంతో సంతోషం కనిపిస్తూ ఉంటుంది. వాళ్ళిద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉంటారు. నేనెప్పుడైనా సాయంత్రం వీధి అరుగు మీదకి వస్తే – నా వేపు పలకరింపుగా చూసి నవ్వుతుంటుంది. నేను కూడా ఓ చిన్న చిరునవ్వు విసుర్తాను. అంతకన్నా పరిచయం పెంచుకునే ప్రయత్నం నేను

చెయ్యలేదు.

ఎందుకో ఆవిడ పలకరింపులో "అయ్యో. పాపం" అన్న సానుభూతి కనిపిస్తూంటుంది నాకు.

* * * *

రాజుని చూడగానే నా ప్రాణం లేచి వచ్చి నట్టయింది. తలుపులు తియ్యగానే అతను చిరునవ్వు నవ్వుతూ ఎదురుగా కనిపించేడు.

నా గుండెలు ఒకసారి లయ తప్పి తిరిగి మామూలుగా కొట్టుకోసాగేయి.

రాజు మా ఊళ్లో మా ఇంటి పక్కనే ఉండేవాడు. పెళ్లయి ఈ ఊరు వచ్చేసిన మూడు నెలల తర్వాత అతన్ని చూడ్డం మళ్లీ ఇప్పుడే.

నేను కాస్త చనువుగా ఎవరితోనన్నా మాట్లాడే దాన్నంటే, అది కేవలం రాజుతోనే. నాకు యీ పెళ్లి ఇష్టం లేదన్న సంగతి రాజుకి తెలుసు.

"ఏంటిలా ఊడిపడ్డావ్?.... మా ఇల్లెలా తెలిసింది నీకు?" ఆశ్చర్యంగా అడిగేను, లోపలకి ఆహ్వానిస్తూ.

"ఈ ఊళ్లో ఆఫీసు పనొకటి తగిలింది. ఎలాగూ వెళ్తున్నాను కదాని – మీ అమ్మగారి దగ్గర్నుండి నీ అడ్రస్ అడిగి తీసుకున్నాను..." అన్నాడు కుర్చీలో కూర్చుంటూ.

రాజు అందంగా ఉంటాడు. అతన్కీ మంచి ఉద్యోగమే. ఇంకా పెళ్లి కాలేదు. నన్ను సరిగ్గా అర్థం చేసుకున్నది అతనొక్కడేననిపిస్తుంటుంది నాకు.

"భోజనం చేసావా?... లేకపోతే పది నిముషాల్లో రెడీ చేసేస్తాను." అన్నాను.

"వద్దొద్దు. వస్తూనే దార్లో భోజనం చేసేను..." ఇల్లంతా కలయజూస్తూ అన్నాడు.

"అంతేనా?... లేక మా ఇంట్లో తినడం ఇష్టం లేక అలాగంటున్నావా?" అన్నాను, నొచ్చుకుంటూ.

"నీ చేతి వంట నాకు మాత్రం తినాలని లేదూ?...



అదో అదృష్టంలా భావిస్తా_న్నేను. తెలుసా?" అన్నాడు.

"అయితే ఆ అదృష్టానికి సాయంత్రం నోచుకో కూడదూ?"

"తప్పకుండా, నువ్వు పిలవాలేగానీ నేను రానంటానా?" అన్నాడు నా కళ్లలోకి చూస్తూ_.

అతని మాటలు నాకు చాలా నచ్చేయి. ఈ మధ్య కాలంలో నేనింతగా మాట్లాడిందే లేదు. అప్పటికి టైమ్ రెండవుతోంది.

"అయితే కాఫీ పెట్టేదా?"

"ఓకె. ఎలా ఉంది జీవితం?" అదోలా అడిగేడు.

"మామూలుగానే ఉంది..." అంతకన్నా వివరంగా చెప్పడం నా వల్ల కాక వంటింటి వేపు నడిచేను. కాఫీ చేస్తు_న్నంత సేపు రాజు గురించే నా ఆలోచనలు. కాఫీ అందిస్తు_ంటే నా చేతులు తాకకూడదను కుంటూనే అతన్ని తాకేయి.

"నా ఆఫీసు పని రేపటి నుంచి ప్రారంభం.... ఈ రోజంతా ఏం చెయ్యాలో తోచడం లేదు... ఒకటే బోర్ కొడుతోంది... సినిమా కేదేనా పోతే ఎలా ఉంటుందా అని ఆలోచిస్తు_న్నాను."

"నువ్వొక్కడివేనా?... నేను కూడా వస్తా_ను."

"నువ్వా? ... మరి మీ ఆయనకు తెలిస్తే_..." అర్ధాంతరంగా ఆగిపోయేడు.

"ఏం తెలిస్తే_?.. ఏం తప్పట అందులో?" ఆవేశంగా అన్నాను.


"అబ్బే. తప్పేం లేదు... నీకేం అభ్యంతరం లేకపోతే, పద...."

మరో పది నిముషాల్లో వీధి తలుపు తాళం వేసి రోడ్ను మీద పడ్డాం. వస్తూ_ వస్తూ_ ఎదురింటి వేపు చూసేను. ఆవిడ మమ్మల్నే కిటికీలోంచి చూస్తో_ంది.

నాకెందుకో గుండె ఝల్లుమంది. అయినా "చూడ్నీ. నాకేం" అనుకుంటూ నడవసాగేను.

దార్లో ఎన్నెన్నో కబుర్లు చెప్పేడు. టికెట్స్ అతనే తీసేడు. సినిమాలో అతని పక్కనే కూర్చున్నపుడు – లోలోన ఎందుకో సంచనలం. సినిమాలో అట్టే జనం

ఆటలు – అద్భుతాలు



కూడా లేరు. ఏవేవో జోక్స్ వేస్తూ_ నన్ను చాలా నవ్వించేడు. నా మనసులో ఉన్న గుబులంతా తాత్కాలికంగా దూరమైంది. ఆ మూడు గంటలూ మూడు నిముషాల్లా గడిచిపోయేయి. సినిమా వదిలేక

"ఇందూ! నువ్వు తిన్నగా ఇంటికెళ్ళి పో. నేను ఆఫీసు కెళ్ళి రేపుదయం వస్తు_న్నట్టుగా కబురు చెప్పాలి" అన్నాడు.

"అదేం?... మా ఇంటికి రావా?... మా ఆయన్ని పరిచయం చేస్తా_ను."

ఇప్పుడొద్దులే, తర్వాత చూద్దాం. రేపు సాయంత్రం వీలైతే మళ్ళీ నిన్ను కలుస్తా_ను. వీలైతే నువ్వే నా హోటల్‌కి రాకూడదూ?"

"అలాగే. ప్రయత్నిస్తా_ను."

"ప్రయత్నించడం కాదు. తప్పకుండా రావాలి." హోటల్ అడ్రస్ చెప్పేడు.

నేను రిక్షాలో ఇంటికి వచ్చేసరికి – ఆయన అరుగు మీద కూర్చుని ఉన్నారు.

"ఎంత సేపైంది మీరొచ్చి?" అనడిగేను తాళం తీస్తూ_, ఈసారి డూప్లికేట్‌కి ఉన్న తాళం కొనాలని మనసులో అనుకున్నాను.

"ఇప్పుడే. ఓ పావుగంటై ఉంటుంది... సినిమా కెళ్ళావా?"

"ఆఁ. ఏం తోచక బోర్ కొడుతుంటే...." అంటూ వంటగది వేపు నడిచేను. రాజు వచ్చిన సంగతి చెప్దామనుకున్నదాన్నల్లా – ఏం అడ్డుపడిందో గానీ – చెప్పలేకపోయేను.


ఆయనకు ద్రోహం చేసానా? అన్న ఫీలింగ్ కొంచెం సేపు కలిగింది. ఆయన సైకిల్ లోపల పెట్టి బెడ్ రూమ్‌లోకి వెళ్ళినట్టున్నారు. మళ్ళీ నేనూ, నా వొంటరితనం మామూలే!

వంట మొదలెడుతుంటే ఆయన నా దగ్గరకు వచ్చి "మీ అమ్మ నాకుత్త_రం రాసేరు..." అని లెటర్ అందించేరు.

ఉత్త_రం చదివేను. మామూలు కబుర్లే. అక్కడంతా కులాసా. ఇక్కడ కులాసాయేనని తలుస్తు_న్నట్టూ, దసరా పండక్కి ఇద్దర్నీ తప్పకుండా రమ్మని రాసింది. చదివి పక్కనే పడేసాను.


"నీకు వెళ్ళాలనుంటే వెళ్ళు..." అని సలహా ఇచ్చేరాయన, వెళ్తూ_.

"నాకేం అవసరం లేదు..." పెడసరంగా



చిన్నారి క్రీడాకారిణి

వింబుల్డన్‌లో టెన్నిస్ క్రీడాకారిణిగా అతి చిన్న వయసులో గుర్తించ బడిన వ్యక్తి అమెరికాకు చెందిన ఆండ్రియాజేగర్. 1980 ఛాంపియన్ షిప్‌ల నాటికి ఆమె వయసు 15 సంవత్సరాల 19 రోజులు.



మంచి డిఫెన్స్

ప్రపంచ కప్ సిరీస్‌లో ఇప్పటి వరకు మంచి డిఫెన్స్‌గా నమోదయిన జట్టు 1966 లో ఆడిన ఇంగ్లండ్ జట్టు. అప్పుడు ఆ జట్టు ఆరు ఆటలలో మూడు గోల్స్‌ను మాత్రమే నష్టపోయింది.

జవాబిచ్చేను.

* * * *

ఆ మరుచటి రోజు సాయంత్రం నాలుగు గంటలకి ఇంట్లోంచి బయల్దేరేను. ఎంత తొందరగా రాజుని చూద్దామా, అతనో మాట్లాడుదామా అని ఉంది. యధాలాపంగా ఎదురింటి వేపు చూసేను. మళ్ళీ ఆవిడ కిటికీ దగ్గర ప్రత్యక్షం. మొదటిసారిగా ఆవిడ మీద చాలా కోపం వచ్చింది నాకు. "ఈవిడకి వేరే పని లేదా?" అనుకుంటూ నడవసాగేను.

హోటల్ చేరుకుని ఎంక్వైరీలో రాజు ఉంటున్న రూమ్ గురించి అడిగేను. ఫస్ట్‌ఫ్లోర్‌లో అతని రూమ్. రూమ్ దగ్గరకు వెళ్ళి తలుపు మీద శబ్దం చేసేను. అర నిముషంలో తలుపు తెరుచుకుంది.

"రా ఇందూ!" అని లోపలకి ఆహ్వానించేడు. నేను లోపలకి వచ్చాక తలుపులు దగ్గరగా వేసేడు.

"తలుపు లెందుకు వేస్తావ్?" అనడిగేను. ఏ మూలో అనుమానం.

"రూమ్ బాయ్స్ చూసారంటే బాగుండదు. అందుకని... ఏం తీసుకుంటావ్?... కాఫీ..."

"అదేం వద్దు గానీ. నీ ఆఫీస్ పని అయిందా?"

"ఈ రోజే పూర్తయింది. రాత్రికి బయల్దేరాలనుకుంటున్నాను."

'అదేం, మా ఇంటికి రావా?... మా ఇంట్లో నిన్ననే భోజనం చేయాల్సింది... అర్ధాంతరంగా వెళ్ళిపోయేవ్. ఈ రోజు నిన్ను వదిలేది లేదు..."

"వదలొద్దు... గట్టిగా పట్టుకో ఇందూ..." అన్నాడు నా చేతి మీద చెయ్యి వేస్తూ.

నా గుండె ఝల్లుమంది.

"రాజూ ! ఏమిటిది?"

"కాదనకు ఇందూ!... నీ కోసమే నేనీ ఊరొచ్చిందసలు. నిన్ను చూడాలనీ, నీ దగ్గర గడపాలనీ నిన్ను ఇలా రమ్మన్నది... నా కోరిక కాదనకు. నిన్ను నాదానిగా చేసుకుంటాను. ఎలాగూ నీకు మీ ఆయన దగ్గర సుఖం లేదు."

చెంప ఛెళ్ళుమనిపించేను. ఎదురు తిరిగి ఇలా కొడతానని రాజు ఎన్నటికీ ఊహించి ఉండడు. అందుకే అతని కళ్ళు ఆశ్చర్యంతోనూ, కోపంతోనూ నా వేపు చూస్తున్నాయి.

నేను విపరీతమైన కోపంతో తలుపులు తీసుకుని గబగబ బయటికి వచ్చేసాను. రాజు గురించి నేను అనుకున్నదంతా తప్పు. అతను కూడా నా అంచనాలకి విరుద్ధంగానే ప్రవర్తించేడు. నేను కూడా రాజుతో ఎంత పొరపాటుగా ప్రవర్తించేనో అప్పటిగ్గానీ అర్థమవలేదు.

పైగా అతనన్న ఆఖరి మాటలు నన్ను మరింతగా అగాధంలోకి తోసేయి.

ఇదంతా కలలో లాగ జరిగిపోయింది. 'జరిగింది అబద్ధమైతే ఎంత బాగుణ్ణు' అనిపిస్తోంది.

వొళ్ళంతా అదోలా అనిపిస్తోంది. నిలబడలేక పోతున్నాను కూడా. రోడ్డు మీద అందరూ నా వైపే చూస్తూ కేలి చేస్తున్నారేమోనన్న ఫీలింగ్. ఎలా ఇంటికి చేరుకున్నానో నాకే తెలీదు. బహుశా రోడ్డు మీద పరిగెత్తుతూ ఇంటికి వచ్చాననుకుంటాను.

ఇంటికి వచ్చేసరికి వీధరుగు మీద ఆయన కూర్చుని ఉన్నారు. తాళం ఆయన చేతుల్లో పెట్టి గోడకి చేరబడ్డాను.

ఆయన కళ్ళలోకి సూటిగా చూడలేక – ఆయన తాళం తీస్తుంటే దొంగతనంగా ఆయన మొహం వేపు చూసేను. ఎంతో నిర్మలంగా, అమాయకంగా కనిపించేరు నా కళ్ళకి మొదటిసారిగా.

లోపలకి వస్తూనే ఆయన గుండెల మీద పడి ఏడవాలనిపించింది, జరిగిన అవమానం తల్చుకుంటుంటే.

జరిగినదంతా ఆయనకు చెప్పెయ్యాలనీ, నా పొరపాటుకు మన్నించమని వేడుకోవాలనీ అనుకున్నాను.

కానీ నాకా అవకాశమియ్యకుండా బెడ్ రూమ్‌లో కెళ్ళిపోయేరు.

ఈ తిరస్కారం నాకు మరింత మనస్తాపం కలిగించింది. కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయి. వొంట్లో నీరసం ఆవహిస్తోంది.

"నీ ఫ్రెండ్‌ని భోజనానికి పిలవలేకపోయేవా?"

బెడ్‌రూమ్‌లోంచి ఆయనడిగిన ప్రశ్న, నిలబడలేక వంటింట్లో తలుపు పట్టుకుని జారిపోతుండగా వినిపించింది.

ఆ తర్వాతేమయిందో నాకు తెలీదు.

* * * *

కళ్ళు తెరిచి చూసేసరికి పక్కన స్టూల్ మీద కూర్చుని ఆయన కనిపించేరు. "ఎలాగుంది ఇందిరా?" అనడిగేరు నా కళ్ళలోకి చూస్తూ. ఆయన కళ్ళలో ఆందోళన స్పష్టంగా కన్పించింది. "బాగానే ఉందండీ..." నీరసంగా అన్నాను.

అప్పటికి నాకు హాస్పిటల్ వాతావరణం కొంచెం అర్థమయింది. చుట్టుపక్కల పేషెంట్స్ కూడా కొందరు మా వైపే చూస్తున్నారు.

జరిగిందంతా నాకు మళ్ళీ గుర్తుకొచ్చింది.

"నాకేమైందండీ?..." కదలడానికి ప్రయత్నిస్తూ అడిగేను.

"ఏం లేదు ఇందిరా!... మొన్న సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత – ఎందుకో వంటింట్లోంచి దబ్బున

శబ్దం వస్తే వెళ్ళి చూసేను. నువ్వు కిందపడిపోయి ఉన్నావ్.. వెంటనే నిన్ను ఇక్కడికి తీసుకు వచ్చేసేను. ఎదురింటి బ్యాంక్ ఆయన భార్య సావిత్రి నిన్నా - మొన్నా ఇక్కడే పడుకున్నాది... లేడీస్ వార్డ్ కదా... నాకు తెలిసిన వాళ్ళెవరూ లేరు, వాళ్ళు తప్ప... చాలా మంచావిడ...."

"ఎప్పుడు డిస్చార్జ్ చేస్తారు?..." అనడిగేను. నాకా వాతావరణంలో ఉండడం ఎంత మాత్రం ఇష్టం లేదు.

"ఈ రోజే డిస్చార్జ్ చేసేస్తామన్నారు... కేవలం వీక్‌నెస్ వల్ల వచ్చిందన్నారు డాక్టర్..." అని ఆయన బయటికి వెళ్ళేరు.

ఇంకా ఆయన మొహంలోకి చూడడానికి ధైర్యం చాలడం లేదు. ఆ రోజు నేను చేసిన పొరపాటు, ఇంత కాలం నేను ఆయన పట్ల ప్రవర్తించిన తీరు నాకు సిగ్గునీ, నాపై నాకే అసహ్యాన్నీ కలుగజేస్తున్నాయి.

ఆయన కాఫీ తీసుకు వచ్చేరు. కాఫీ తాగుతుండగా చెప్పేరు.

"ఆ రోజు రాత్రి నీ ఫ్రెండ్ రాజు కూడా మనింటికి వచ్చేరు..."

"దయచేసి ఆ విషయాల్ని గుర్తు చెయ్యకండి...

"సారీ ఇందిరా!... నిన్ను కష్టపెట్టాలన్న ఉద్దేశంతో చెప్పలేదు... ఆయన తన ప్రవర్తనకు సిగ్గుపడుతూ, క్షమించమని అడగడానికి వచ్చేడు..."

కానీ నేను క్షమించలేను ఎన్నటికీ.

* * * *

"రండి..." మంచం మీద నుండి లేస్తూ ఆహ్వానించేను సావిత్రిని.

"మీరు లేవకండి.." అని తను కుర్చీ దగ్గరకు లాక్కుని కూర్చుంది.

ఆవిడతో పాప కూడా వచ్చింది. ఆ పాపను మంచం మీదనే కూర్చోబెట్టింది.

"ప్రస్తుతం ఎలాగుంది?" అనడిగింది.

"మరేం చికాకు లేదు. నీరసం తప్ప..." అన్నాను పాప చేతిని చేతిలోకి తీసుకుంటూ.

ఆవిడని ఇంతకాలం దూరంగా చూడడమే. దగ్గరగా చూడడం ఇదే మొదటిసారి. ఆవిడకూడా అందంగానే ఉంది.

"నీపేరేంటమ్మా?" అనడిగేను పాపని.

"రాణి". పాపకి ఏడేళ్ళుంటాయి. కానీ వాళ్ళ నాన్నను చూస్తే కొత్తగా పెళ్ళయిన వాడిలా గుంటాడు. సావిత్రిని చూస్తే అలాగనిపించదు. ఎందుకో!

"చాలా థాంక్స్.... నేను హాస్పటల్‌లో ఉండగా చాలా ఇబ్బంది పెట్టేను మిమ్మల్ని.... " కృతజ్ఞతగా అన్నాను.

"ఇందులో శ్రమేముందండీ?.... " చిన్నగా నవ్వుతూ అంది.

మరేం మాట్లాడాలో తోచలేదునాకు. పాప ఏదో పుస్తకం చూస్తోంది. సావిత్రి ఇల్లంతా కలయ జూస్తోంది. ఇల్లంతా అపరిశుభ్రంగా ఉంది. నేనేనాడూ శ్రద్ధగా - పెళ్ళయేక - ఇల్లు సర్దిన పాపాన పోలేదు.... "ఎవరికోసం నీట్‌గా ఉంచుకోవాలి?" అన్న భావనే దానికి కారణం.

"చాలా రోజుల్ని ఇల్లు సర్దుదామనుకుంటూనే బద్ధకించేస్తున్నాను...." అని అబద్ధమాడేసేను.

"అవున్లెండి.... అయినా ఎంత సర్దినా ఏదో ఒకటి ఇంకా వెలితిగానే ఉంటుంది." అందామె.

"మీ పెళ్ళయి ఎన్నేళ్ళైంది?" అనడిగేను.

"నాలుగు..." అన్చెప్పి, తనుకూడా టేబిల్ మీదనున్న పుస్తకం ఒకటి అందుకుంది.

అలాగా అని యథాలాపంగా అనేసి ఊరుకున్నాను, ఏదో ఆలోచిస్తూ.

కొంచెం సేపటికి గానీ నాకు తట్టలేదు. పెళ్ళయి నాలుగు సంవత్సరాలే అయితే ఏడు సంవత్సరాల కూతురెలా వచ్చింది? ఏదో సందేహం నాబుర్రలో కదిలింది. ఇదెలా సాధ్యం అనుకున్నాను మనసులో.

ఈ భావాలన్నీ నా మొహంలో కనిపించేయను కుంటాను. ఆవిడే అడిగింది.

"పెళ్ళయి నాలుగేళ్ళే అయితే, ఏడేళ్ళ పాపేంటని ఆలోచిస్తున్నారు కదూ?"

నేనేం సమాధానం చెప్పలేక పోయేను. తిరిగి ఆవిడే అంది.

"మా పెళ్ళి నాటికే నాకు మూడేళ్ళ కూతురుంది.... ఆయన పూర్తి సమ్మతితో నే నన్ను పెళ్ళాడారు...

నా మొదటి భర్త రోడ్ ప్రమాదంలో మరణించారు, పెళ్ళయిన సంవత్సరమే ..." చెప్పలేక చెప్పలేక చెప్పింది.

నాకంతా అర్థమైంది. అక్షణంలో సావిత్రి భర్త ఎంతో ఉన్నతుడిగా కనిపించేడు నాకళ్ళముందు. మధురమైన కలలన్నీ చిన్న వయసులోనే నాశనమయి, మోడుగా బతకవల్సిన ఆమె జీవితానికి తిరిగి ఓ గమ్యం అంటూ కల్పించాడు. ఆమె ఆశలకు ఊపిరి పోసేడు.... దెబ్బతిన్న ఆమెకు చేయూతనిచ్చి ఆదుకున్నాడు. దేముడిలాంటి మనిషి. చేతులెత్తి నమస్కరించాలనిపించింది ఆయనకి.

"ఏమిటాలోచిస్తున్నారు?" అడిగిందామె.

"ఏంలేదు.... క్షమించండి.... మీకు పాతజ్ఞాపకాలు గుర్తుచేసి బాధ కలిగించినట్లున్నాను". బాధపడుతూ అన్నాను.

"అదేం లేదండీ.... నా జీవితంలో తీరని అన్యాయం జరిగినా, ఆలోటు నాకేనాడూ రానివ్వకుండా మా ఆయనే చూసుకుంటున్నారు... నిజంగా నేనెంతో అదృష్టవంతురాల్ని....." అందామె.

నిజమే ననిపించింది నాకు.

ఇంతలో మా ఆయన రావడంతో 'మరి వెళ్ళొస్తాను' అని లేచింది.

"అప్పుడప్పుడు వస్తూండండి." ఆప్యాయంగా అన్నాను.

"అలాగే . మీరూ రావాలి...." అంది. అలాగే నన్నట్టుగ తలూపేను.

మాఆయన సైకిల్ లోపలపెట్టి, బెడ్‌రూమ్‌లోకి వచ్చి నన్ను చూసి–

"ఎలాగుంది?" అనడిగేరు.

"మరేంలేదు.... నీరసం కూడా తగ్గిపోయింది....." అన్నాను చిన్నగా నవ్వుతూ.

"వెరీగుడ్...." అన్నారు డ్రస్ మార్చుకుంటూ.

మా ఆయన్ని చూస్తుంటే ఎందుకో ఇప్పుడు చాలా ఇష్టం కలుగుతోంది. సావిత్రితో పోల్చుకుంటే, నాకొచ్చిన కష్టం ఏపాటిది?.... రెండో పెళ్ళివాడికి భార్యనయానని. నన్ను నేను అనవసరంగా కించపరుచుకుంటూ, అతనికి కూడా తీరని ద్రోహం చేసానిన్నాళ్ళూ.

ఈ రోజునించీ ఆయనంటే నాకున్న పాత అభిప్రాయాలనన్నిటినీ దూరం చేసుకుంటున్నాను.... ఈ జీవితం ఆయనకే అంకితం.

ఆయన డ్రస్ మార్చుకుని బాత్‌రూమ్‌లో కెళ్ళేరు. నేను లేచి మంచందిగి, గూట్లో ఉన్న ఇన్‌లాండ్ లెటర్ పెన్ తెచ్చి మంచంమీద మళ్ళీ కూర్చుని వ్రాయడం మొదలు పెట్టేను. ఇంతలో ఆయన వచ్చేరు, మొహం తుడుచుకుంటూ.

"ఇప్పుడేం అర్జంట్?.... తాపీగా రాసుకోకూడదూ?...." సున్నితంగా మందలిస్తూ అన్నారు.

"ఇప్పుడే రాయాలి...." చిలిపితనం మాటల్లో జోడించేను. ఆయనకి కూడా నా మాట తీరులో తేడా అర్థమయినట్లుంది. తుడుచుకోవడం ఆపి నావేపు చూసారొకసారి.

"మా అమ్మకు రాస్తున్నాను. ఈ దసరాకి మనం వెళ్తున్నాం మాఊరు...." అన్చెప్పేను.


ఆ మాటలు చాలనుకుంటాను, ఆయనకు పూర్తిగా అర్థమవడానికి. మెల్లగా నావద్దకు వచ్చి మంచం మీద కూర్చుని, నా చేతిలో చెయ్యి వేసేరు. నేనా చెయ్యిని గట్టిగా పట్టుకున్నాను–

"ఇంకెప్పటికీ వీడను....." అనుకుంటూ. □

సత్యం

దూరాన దాగిన నక్షత్రాలు
ఎంత వెలుగు విరజిమ్మినా
కాంతి రాదు!
సమాజానికి స్ఫూర్తి యివ్వనిది
ఎంత వృద్ధివించినా
పనికి రాదు!

– అడిగోపుల వెంకటరత్నమ్


విజయ్ మిక్సీ
55 నిమిషాలు నిర్విరామంగా పనిచేయుగలదు.
ఉచితం!
"ప్రతీ విజయ్ మిక్సీతో ఒక విజయ్ స్విచ్ ఐరన్ ఉచితం."
Vijay®
— a friend of your family
JAISONS AMA 687

సీరియల్

డి.ఎస్.పి. విజయ్

ఆమూరి సావిత్రి



(గత సంచిక తరువాయి)

"దొరా! ఇంకా ఎతుకుదాం. అడివి మొత్తం గాలిద్దాం. ఎలాగయినా బాబును నీకప్పగించందే నిద్రపోం దొరా. బోనాలమ్మ తల్లి బాబుకే ఆపదా రానియ్యకుండా కాపుంటుంది." ఆర్ద్రంగా అన్నాడు గురప్ప.

"నువ్వేం తిననైనా లేదు." అన్నాడు.

"నానీ కూడా నిన్నట్నుంచీ ఏం తినిఉండడు....

నిజంగా బోనాలమ్మ నానీని కాపాడుతుందా?" అన్నాడు విజయ్ ఆశగా.

పాజిటివ్‌గా ఉన్న ఏ ఆధారాన్నయినా సరే గట్టిగా పట్టుకునేంత బేలగా మారిపోయాడతను...

"తప్పకుండా కాపాడుద్ది దొరా! ఆ తల్లి సత్తెం మాకెరికే!" విశ్వాసంగా అన్నాడు గురప్ప.

నీరసంగా లేచి, ఆశానిరాశల మధ్య కొట్టుకుంటూ మళ్ళీ నడక సాగించాడు విజయ్.....

"అంకుల్.... అం....కు" ఎక్కడనుంచో అస్పష్టంగా వినిపిస్తున్న కేకకు ఒక్క ఉదుటున ఆగిపోయాడు విజయ్. అతని చెయ్యి అప్రయత్నంగా రివాల్వర్ మీదికెళ్ళింది.

"నానీ!" అన్నాడు గట్టిగా అరుస్తూ.

"అం...కు... ల్." సర్వశక్తులూ కూడదీసుకుంటున్నట్టు అదే చోటు నుంచి మళ్ళీ అస్పష్టంగా వినిపించింది.....

"నానీ.... నానీ....." ఆవేశంగా గొంతెత్తి పిలుస్తూ గురప్పా వాళ్ళతో కలిసి పిలుపు వినిపించిన వేపు కదిలాడు విజయ్....

విజయ్ కంఠం వినిపించగానే పోయిన ప్రాణం తిరిగి వచ్చినట్లయింది నానీకి......

అలాగే కూడ గట్టుకుని "అంకుల్.... అంకుల్" అంటూ సమాధాన మిస్తున్నాడు.....

అంతా కలిసి నానీ ఉన్న చెట్టు దగ్గరకు చేరారు.... నానీని కిందికి దింపారు చెంచులు...

అలిసి పోయినట్లున్న నానీ విజయ్ చేతుల్లో స్పృహ కోల్పోయాడు....

అంత టెన్షన్ ఒక్కసారిగా రిలీజయే సరికి ఆ పసి మనసు తట్టుకోలేక పోయింది.....

ప్రథమ చికిత్స చేసి... నానీని బుజాల మీద ఎక్కించుకుని గూడానికి చేరారు గురప్ప, విజయ్, మిగిలినవాళ్ళు.

> **జరిగిన కథ –27 :** విజయ్ చెంచులతో వాళ్ళ గూడానికి వెళ్ళి రంగారావు గురించి పరిశోధన ప్రారంభిస్తాడు. చెంచీతకు మరో గూడెం యువకుడు పోతరాజుతో మనసు కలుస్తుంది. సింగారి దుర్మరణం చూసిన చెంచీత ఉరిపోసుకుని చనిపోతుంది. వాళ్ళ ఆచారాల పట్ల విజయ్‌కు కోపం కలుగుతుంది. నానీ అడవిలోపలికి వెళ్ళి దారి తప్పుతాడు. నానీ తప్పిపోయాడని తెలిసి విజయ్‌లో ఆందోళన పెరుగుతుంది.

స్పృహ వచ్చిన తరవాత నానీ [illegible] ...

వాళ్ళ మాటల ఆధారంగా వాళ్ళే రంగారావు మనుషులని, ఆ చుట్టుపట్లే రంగారావు స్థావరం ఉండి ఉంటుందనీ అనుకున్నాడు విజయ్.

తన అనుమానం గురించి గురప్పతో చెప్పాడు.

"అయితే వాళ్ళ స్థావరం కణుతుల మెట్ట దగ్గరుండొచ్చు దొరా! మేం మాటేస్తాం. ఆ ప్రాంతం చాలా ప్రమాదకర మైందని.... చిరుత పులులు కూడా అటు ఎక్కువగా ఉంటాయని ఆ పక్క కెవరూ పోరు సాధారణంగా.....

వాళ్ళ ఉనికి తెలిసి పోయినట్లే దొరా. నువ్వు నిశ్చింతగా ఉండు" అన్నాడు గురప్ప ఉత్సాహంగా.....

కణుతుల మెట్ట దగ్గర ఎత్తయిన కొండలు వరుసగా ఒకదాని వెనుక ఒకటి ఉన్నాయి. ఆ ప్రాంతంలో సంచారం తక్కువగా ఉండటానికి కారణం ఆకొండలే.

అంత ఎత్తయిన కొండ ఎక్కేటప్పుడు.... అవతలికి దిగిన తరవాత కూడా ఏ పులయినా మీదకురూకొచ్చు....

పోలీసులు ఆ కొండ నెక్కటానికి జంకుతారు.

చెంచులకు మాత్రం అలాంటి భయాల్లేవు. శరవేగంగా ఎక్కుతూ.... పాములా జరజరా పాకుతున్నట్లు క్షణంలో అవతలి వేపుకు కనుమరుగవుతారు.

ప్రత్యేక శిక్షణ పొందిన వాళ్ళయితే తప్ప... మామూలు పోలీసులా కొండల జోలికి పోలేరు....

అలాంటి క్లిష్టమైన చోట వుంది రంగారావు స్థావరం.

అక్కడ వైర్‌లెస్ సెట్లు మొదలైన ఆధునిక పరికరాలనేకం ఉన్నాయి. రంగారావు అక్కడ ఉండే బయట ప్రపంచాన్ని చిటికెన వేలు మీద ఆడిస్తున్నాడు.

అన్ని హంగులూ కలిగిన ఆ స్థావరం పేరు "గగనాంగన".

గురప్పతో వెళ్ళొచ్చి గగనాంగన ఉన్న ప్రదేశాన్ని, ఆ చుట్టు పట్ల పరిస్థితినీ మనసులో ముద్రించుకున్నాడు విజయ్.

గురప్ప నాయకత్వంలో మెరికల్లాంటి చెంచు యువకుల్ని కొందర్ని సిద్ధం చేసి ఉంచాడు.

విజయ్‌కి స్పెషలార్డర్స్ ఉన్నాయి......

అత్యవసర మైతే ఉపయోగించటానికి చెంచులదగ్గరున్న బాణాలలో కొన్నిటి మొనలకు విషం పుయ్యాలని నిర్ణయింప బడింది......

మురళీధర్రావుకు వివరాలు చెప్పి అతన్ని.... స్పెషల్ పోలీసు బలగాన్ని రప్పించి గగనాంగన చుట్టూ ఒక వ్యూహం పన్నాడు విజయ్.....

చెంచుల్ని ఎక్కడుంచాల్.... సకాలంలో ఎలా రావాలి.... సంకేతా లేమిటి..... మొదలైన బాధ్యతలు గురప్ప కప్పగించబడ్డాయి.

"పులుల గురించేం బయపడక్కర్లా దొరా. ఇట్టాంటి మనుషులకన్నా పులులే మంచివి.

వాటి ప్రాణాలకు ముప్పు లేదనే నమ్మకమున్నంత వరకూ అవి మనుషుల జోలికిరావు.

"మనిషి రక్తం రుచిమరిగిన పులి" అంటారు గానీ.... మనిషి రక్తం

రుచీకాదు పాడూ కాదు. మనిషిలో ఉండే దరిద్రపు గుణాలు.... వాటి తాలూకు విషం, అది మనిషిని తిన్నప్పుడు దాని తలకెక్కి పిచ్చిపుట్టి, ఆ పిచ్చి రేపిన కసిలో అది మనుషులకోసం వేట మొదలెడుతుంది.

మనుషుల్లాగా.... ఏకారణం లేకుండానే ఎదట్లో ణ్ణి పీక్కు తినే గుణం పులికి లేద్రా....." అన్నాడు గురప్ప.

అంత టెన్షన్‌లోనూ గురప్ప జడ్జిమెంటుకు నవ్వకుండా ఉండలేక పోయాడు విజయ్.....

★ ★ ★ ★ ★ ★ ★ ★ ★ ★

బయట గస్తీ తిరుగుతున్న నలుగురు మనుషుల్ని వెనక పాటుగా వెళ్ళి దెబ్బతీసి గగనాంగనలో ప్రవేసించాడు విజయ్.....

"మిష్టర్ విజయ్". ఖంగున వినిపించిందో స్వరం.

"నలుగురు అర్భకుల్ని నేల కూల్చగానే హీరో ననుకోకు. కదల కుండా అక్కడే నిలబడు. మా మనుషులు నీ దగ్గర కొస్తున్నారు. వాళ్ళ వెంట ఇక్కడికిరా. చీప్ ట్రిక్కులు ప్రయోగించి అనవసరంగా ఆహుతికాకు. ఇక్కడ నువ్వు చూడాల్సిన వింతలు చాలా ఉన్నాయి...." అన్నదా స్వరం.

కళ్ళకూ, మనసుకూ మాత్రమే పని చెపుతూ అక్కడే నిలబడి పోయాడు విజయ్.....

ఎక్కడ నుంచో బరువైన అడుగుల చప్పుడు...

ముగ్గురు మనుషులు విజయ్ చేతుల్ని విరిచి కట్టి ఒక విశాలమైన హాల్లోకి తీసికెళ్ళారు.....


అక్కడున్న కుర్చీల్లో కొందరు వ్యక్తులు కూర్చుని ఉన్నారు. వాళ్ళవేపు చూసిన విజయ్ నిశ్చేష్టుడయ్యాడు.

అంతటి నమ్మక ద్రోహాన్ని అతనూహించ లేదు.

అక్కడ కూర్చున్న వాళ్ళలో వింధ్య ఉన్నది.


ఆమె అక్కడుండొచ్చని అతనుముందే ఊహించాడు. కానీ....

రంగారావుకు అటూ ఇటూ కూర్చున్న వ్యక్తులే అతనికి దిగ్భ్రాంతిని కలిగిస్తున్నారు.



నాకు నచ్చిన సన్నివేశం

"గుర్తు రాగానే జుగుప్సతో ముడుచుకు పోయేలా చేసే ఆ దారుణమైన అనుభవాన్ని తన కెలా చెప్పాలి? చెప్పి, అతని మొహ మెలా చూడాలి! ఎంత ప్రయత్నించినా ఆగకుండారెండు పెద్ద పెద్ద అశ్రుకణా



లామె కళ్ళ నుంచి వేరయి కిందికి జారాయి. ఆమె భావాలన్నీ చదవ గలిగిన మురళీధర్ మనసు జాలితో నిండి పోయింది. చూపుడు వేలుతో ఆమె మొహాన్ని తన వేపు తిప్పుకుంటూ, "సౌందర్యా! ఆ బ్లూ ఫిలిం వ్యవహారం గురించి బాధపడు తున్నారా? విజయ్ నా కంతా చెప్పారు. మీరేం చెప్పక్కర్లేదు. మీ నిర్దోషిత్వం నాకు తెలుసు. నా కిదంతా చెప్పాలనే మీ నిజాయితీకి అభినందనలు. మనం నిద్దర్లో ఎన్నో పీడ కలలు కంటూ ఉంటాం. మెలుకువ వచ్చాక ఆ పీడను మర్చి పోవటానికే ప్రయత్నిస్తాం. ఇదీ. అంతే. దాని గురించి ఇంక ముందు కూడా ఎప్పుడూ తలచుకోకండి" అన్నాడు మురళీ.

ఈ సన్నివేశంలో రచయిత్రి మురళీధర్‌తో చెప్పిన మాటలు చాలా బాగా అతట్టు కున్నాయి.

— జి. శంకర్, సంత్రాగాచి, (పశ్చిమ బెంగాల్)

* * *

"డి. ఎస్. పి. విజయ్ అనసూయతో వ్యవహరించిన తీరు నా కెంతో నచ్చింది. ఆమె అతను డి. ఎస్. పి. విజయ్ అని తెలియక నిజం చెప్పటానికి పడిన ఆరాటం నాకు నచ్చింది. విషయం అంతా విన్నాక విజయ్ ఆమెకు "మీ మెసేజ్ అతనికి చేరింది" అన్నప్పుడు నా హృదయం ఆనందంతో నిండి



పోయింది. హఠాత్తుగా, అతని భుజం మీద తలానించి దుఃఖించ సాగిన అనసూయను ఓదార్చిన తీరు నన్నెంతో అలరింప జేసింది. పై సన్నివేశం నా మనస్సులో ముద్ర వేసుకొని పోయిందంటే నా కెంతో ఆనందంగా ఉంది. అలాంటి అనసూయలకు యిలాంటి డి. ఎస్. పి. విజయ్‌లు ఉన్నంత కాలం ఆడవారికి శ్రీరామ రక్షే నంటే అతిశయోక్తి కాదు.

— టి. రాణెమ్మ, యర్రగొండపాలెం (ప్రకాశం)

* * *

"అంకుల్.... నా దగ్గరుండరూ!? "నీరసంగా అడిగిన నానీతో "నీ దగ్గరే ఉన్నానమ్మా! ఏం కావాలో చెప్పు" అంటూ వాడి తల నిమురుతూ లాలనగా అన్నాడు విజయ్. ఎర్రటి కళ్ళతో నీరసంగా ఒదలినట్టున్న నానీని చూస్తుంటే మనసును ముల్లుతో గుచ్చు తున్నట్టుంది విజయ్‌కు. తల్లికి దూరమయి ఆ తల్లిని ఎంత తొందరగా చూస్తానా అనే ఆత్రుతలో నాని, నానిని తల్లి దగ్గరకు చేర్చాలని విజయ్.... కాని ఒక్కటే తేడా. నాని బాధను పైకి వ్యక్తం చేస్తున్నాడు. విజయ్‌కి ఆ అవకాశము కూడ లేకుండా మనసులోనే బాధపడుతూ పైకి ధైర్యంగా నానీని ఓదారుస్తూ వీపు మీద ఆప్యాయంగా చెయ్యి వేశాడు. ఆ స్పర్శలో ఎన్నో మూగ భాషలు అణచి పెట్టుకున్న ఆవేదనలు. ఇది చాలక తృటిలో జరగబోయే ప్రమాదం నుండి తప్పించుకొని బయట పడతారు.



విజయ్ ధైర్య సాహసాలు చూస్తుంటే నిజంగా అటువంటి వ్యక్తిని నిజ జీవితంలో చూస్తే బాగుండును అని అనిపిస్తుంది. ఈ సన్నివేశము నాకు నచ్చినది.


— పి. కనకదుర్గాదేవి, విజయవాడ

* * *

శ్రీధర్ లాంటి మోసగాడు సౌందర్యను వంచించడం కోసం తాను ప్రాణ త్యాగానికైనా సిద్ధపడ్డట్టు నటించి నమ్మిస్తాడు. నమ్మకం లేకపోతే అప్పటికప్పుడే తాళి కడతానని సౌందర్య

డి. ఎస్. పి. విజయ్

వాళ్ళు.... చంద్రరావు.... జగన్నాధానికి రక్షణ నిచ్చిన ఎస్. పి. రంగారావు యధేచ్ఛగా తన కార్యకలాపాలు కొనసాగించటానికి గల కారణాలు స్పష్టంగా గోచరిస్తున్నాయి విజయ్‌కి.



ఎస్. పి. తో పాటు కొందరు పోలీసులు కూడా రంగారావుకు అండగా ఉంటూ పోలీస్ డిపార్ట్ మెంటులో తీసుకోబడుతున్న ప్రతి చర్య గురించీ అతనికి వివరాలందిస్తున్నారు.

ఇందుకనుగుణంగా అతను తన ప్లాన్లు మార్చుకుంటూ ఉంటాడు.....

వాళ్ళ కెదురుగా ఐరన్ పిల్లర్స్‌కి ఒక ముప్ఫయ్యేళ్ళ యువకుడు, వైజయంతి బంధింప బడి ఉన్నారు.

ఆ యువకుణ్ణి అప్పటి దాకా వాళ్ళు హింసించిన తాలూకు గుర్తులన్నీ అతని శరీరం మీద స్పష్టంగా కనిపిస్తున్నాయి....

వైజయంతి పచ్చని బుగ్గల మీద సిగరెట్‌తో కాల్చిన గుర్తులు.... చేతుల మీద బ్లేడుతో కోసిన రక్తపు గాయాలు...

ఆమెనాస్థితిలో చూసిన విజయ్ గుండె బద్దలయింది...

అప్పటికప్పుడు రంగారావు మీదికి దూకి ముక్కలుముక్కలుగా నరికెయ్యాలని పిస్తోంది.

ఏ భావాన్నయినా... ఎంతటి ఆవేశాన్నీ బాధనీ అయినా గుప్తంగా దాచుకోగల నిగ్రహాన్ని ప్రత్యేక శిక్షణద్వారా పొంది.... అందుకే అలవాటు పడ్డ విజయ్ తన ఉద్రేకాన్ని బలవంతాన అణచుకుంటున్నాడు....

"చూసుకున్నావా నీ పెళ్ళాన్ని?




సెంటిమెంట్ ఆధారంగా ఆమెను లొంగదీసు కుంటాడు.

శ్రీధర్ వంటి దుర్మార్గుడిచే వంచించ బడిన సౌందర్య పిరికి దాన్లా చావును కోరుకోకుండా ధైర్యంగా నిలబడి, తన లాంటి మరో స్త్రీ శ్రీధర్ అఘాయిత్యానికి బలి కాకూడదని, అందుకే ఆ దుర్మార్గుణ్ని ఏ విధంగానైనా శిక్షించాలని నిశ్చయించు కోవడం బాగుంది. అందుకు సరైన వ్యక్తి, తనకు అండగా నిలబడగల సమర్థుడు, దుర్మార్గుల పట్ల సింహ స్వప్న మయి నటువంటి డి. ఎస్. పి. విజయ్ ఒక్కడేనని తలచి, అతన్ని ఆశ్రయించి, తన పథకాన్ని విజయవంతం చేసుకోవాలను కోవడం సౌందర్య యొక్క ఆత్మ ధైర్యానికి నిదర్శనం. సౌందర్య యొక్క పాత్ర ద్వారా ఇంత మంచి భావాల్ని పలికించిన సన్నివేశం నా కెంతగానో నచ్చింది.

– యు. రాజేశ్వరి, చారాల (చిత్తూరు)

* * *

సౌందర్య శ్రీధర్‌ని నమ్మి తన మానాన్ని అర్పించి, చివరకు శ్రీధర్ తనని మోసం చేసాడని తెలిసి, ఆడది అబల కాదు, ఆదిశక్తి అని నిరూపించేందుకు డి. ఎస్. పి. విజయ్‌ని కలసి జరిగినదంతా పూస గుచ్చినట్లు వివరంగా చెప్పి అతనితో చేతులు కలుపుతుంది. ఇక డి. ఎస్. పి. విజయ్ చిన్నతనంలో, విజయ్ తల్లి తబ్బిందన్న అహంకారంతో తన



కొడుక్కి జ్వరమని తెలిసి కూడా నేను వూర్లో వున్నా ఏం చేస్తాను అని టూర్‌కి వెళ్ళి పోయే కసాయి తల్లు లుంటారని నేనింత వరకు వూహించ లేదు.

– చలపాక ప్రకాష్, విజయవాడ



ఈ సీరియల్‌లో నాకు ఆశ్చర్యాన్ని కలిగించిన సన్నివేశం మురళి సౌందర్య గత జీవిత చరిత్రను తెలిసి కూడ ఎంతో సహృదయంతో సౌందర్యను భార్యగా స్వీకరించ డానికి ఇష్టపడటం నాకు చాలా.... ఆశ్చర్యం వేసింది. నాకే కాదు. ఈ సీరియల్ చదివిన ప్రతి వారికి ఆశ్చర్యంగానే వుంటుంది. అటువంటి మంచి మనస్సు గల వ్యక్తులు ఉంటారా! అనిపించింది నాకు. ఈ సన్నివేశం నా కెంతో నచ్చింది.

– బి. శారద; ధర్మవరం (అనంతపురం)

* * *

సౌందర్య, మురళీధర్ కలసి నరసింహస్వామి కొండ మెట్లెక్కడం ప్రారంభిస్తారు. కొంత దూరం వెళ్ళాక ఆమె అలసి పోవటం గమనించిన మురళి చేయి అందించి...." చెయ్యందుకునే ముందు జాగ్రత్తగా ఆలోచించుకో సౌందర్యా! ఓ పెళ్ళి కాని అబ్బాయి చేతిని ఓ పెళ్ళి కాని అమ్మాయి పట్టుకొని ఏడడుగులు నడిచిందంటే సాంప్రదాయ ప్రకారం వాళ్ళిద్దరికి పెళ్ళయినట్లే! జీవితాంతం ఆ చేతులు విడిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిద్దరి మీద ఉంటుంది" అనంటాడు.

ఈ సందర్భంలో ప్రేయసికి చెయ్యందించే ముందు ఆలోచనాత్మకంగా ప్రవర్తించటం మురళి సంస్కారానికి గీటురాయి! మురళి నిస్వార్థపు వ్యక్తిత్వం మిక్కిలి రాణించింది. అలాగే రచయిత్రి, తరతరాల మన వివాహ వ్యవస్థలో



ముఖ్య ఘట్టమైన ఏడడుగుల ప్రాశస్త్యాన్ని, విలువను సందర్భాను సారం వాడిన వైనం– సన్నివేశంతో బాటు నన్ను బాగా ఆకర్షించింది.

– మున్నంగి లక్ష్మి, నంది వెలుగు (గుంటూరు) □

అఫ్ట్రాల్ ఒక అర్భకు డయిన పోలీసాఫీసర్ ప్రదర్శించే చచ్చు తెలివి తేటల ముందే నేను ఓడిపోతే.... నేనీ స్టేట్‌కి మకుటం లేని మహారాజుగా ఇంతకాలం వెలిగేవాడినే కాదు. ఈ భవనం చుట్టూ నువ్వు పోలీసుల్ని కాపలా ఉంచిన సంగతి మాకు తెలియదనుకోకు....

మా ఆతిధ్యం నువ్వు కూడా స్వీకరిద్దుగాని....

నాగూ! వీడిని కూడా వీడి పెళ్ళాం పక్కన కట్టెయ్యి." హేళనగా అన్నాడు రంగారావు.

విజయ్ కళ్ళలోకి ఎగతాళిగా చూస్తూ అతన్ని బంధిస్తున్నాడు నాగూ.

వాడి పని బట్టటం విజయ్‌కి కష్టంకాదు. కానీ.... తొందరపడితే ప్లానంతా ధ్వంసమవుతుందని మౌనంగా ఉండిపోయాడు.

"థాంగ్గాడ్' మొత్తం పోలీసుల్ని, చెంచుల్నీ గగనాంగన చుట్టుపట్ల దాచలేదు తను. గురప్ప ప్లాన్ ప్రకారం వాళ్ళు ప్రత్యేక మైన స్థలాల్లో.. అతి సమీపంగా ఉన్నారు.... .


తన వెనుక చెంచులున్నట్లు వీళ్ళకి తెలీదు.....

"రంగారావు లాంటి వాళ్ళకి సంఘంలో పెద్దమనుషుల అండ ఉంది.... అతడు నీచుడని తెలిసి కూడా ఓట్లేసి గెలిపించ గల ప్రజల మూర్ఖత్వం అతనికి బాసటగా ఉంది....

పోలీసాఫీసర్ల సహాయ సహకారా లున్నాయి ...

రేపు రాబోయే ఎలక్షన్లలో అతను నిలబడు తున్నాడు...

బంపర్ మెజార్టీతో గెలిచి తీరతాడు....



డి. ఎస్. పి. విజయ్

ఇలాంటి వాళ్ళంచర్నీ సమూలంగా పెకలించి పారెయ్య గల రోజు ఎప్పటికైనా వస్తుందా?

రాదు.

చచ్చినా రాదు.

తన మాట వినని పోలీసాఫీసర్లని వీళ్ళు పెట్టే చిత్రహింసలకి అంతుండదు. వాళ్ళకి ఎటు నుంచీ రక్షణ ఉండదు....

ఇప్పుడీ అమాయకురాలు వైజయంతి వీళ్ళ చేతుల్లో.....

ఆమె వేపు చూడలేక పోతున్నాడు విజయ్.

అతని మనసు ఉడికి పోతోంది....

"విజయ్! నేను చెప్పేది జాగ్రత్తగా విను. నువ్వు నన్నెదిరిస్తే చూశావుగా నీ భార్య స్థితి? నువ్వు నాతో సహకరిస్తే.... నువ్వెన్నడూ ఊహించని బహుమతులు, రాయితీలూ పొందుతావు...."

"ఛీ! నీతో సహకరించటమా! ఆవిషయాన్ని గురించి ఎప్పుడూ కలకూడా కనకు." కఠినంగా అన్నాడు విజయ్.

"చెప్పేది సాంతం వినకుండా అలా నిర్ణయాలు చెప్పెయ్యటం నీ స్థాయికి తగదు విజయ్. నీ భార్య పక్కన బంధించబడ్డ మనిషెవరో తెలుసా?

సి. బి. ఐ ఏజంటు చందర్.

నాకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన డాక్యుమెంట్సు, వీడియో కాసెట్స్, ఫోటోలు సంపాదించి వీడెక్కడో దాచాడు. నీ పెళ్ళాం వైజయంతి కూడా వాడికి తోడ్పడింది..

అప్పుడే దీన్ని ముక్కలుగా నరకాల్సింది...

ఒక షేక్ దీని కోసం ముచ్చట పడుతున్నాడు. వాడితో నాకు చాలా డీలింగ్స్ ఉన్నాయి. అందుకే ఉంచాను. ఆ రహస్యం నువ్వు చందర్‌తో కక్కిస్తే... నీ భార్యను నీకే అప్పగిస్తాను. లేదా దీన్ని నీ ఎదురుగానే పదిమందితో రేప్ చేయిస్తాను..." రంగారావు మాటలకు విజయ్ నిగ్రహం సడలిపోతోంది. దెబ్బతిన్న బెబ్బులిలా ఉన్నాడతను.

"ఈ రహస్యం నీకు తెలిసిన మరుక్షణం ఇతన్ని నువ్వు బతకనివ్వవు. ఇతని ప్రయత్నాలు ఫలించి నీకు ఉరిశిక్ష పడ్డప్పుడే నాకు శాంతి.

ఆ సమాచారం నీకు చెప్పటం కల్ల. విజయ్ స్వయంగా అడిగినా చెప్పేది లేదు" మొండిగా అన్నది వైజయంతి. నాగూ వచ్చి వైజయంతి చెంప మీద లాగి పెట్టి ఒక్కటి కొట్టాడు.

అప్పటికే సిగరెట్ వాతలతో పచ్చిగా ఉన్న వైజయంతి చెంప మీద ఆ దెబ్బ పడగానే కెవ్వున అరిచిందామె.

హృదయ విదారకంగా ఉన్న ఆ కేక వినగానే విజయ్‌లో నిగ్రహం ఒక్క పెట్టున సడలిపోయింది...

బూటు కాలితో ఈడ్చి నాగూ మోకాళ్ళ మీద తన్నాడు విజయ్ యధాలాపంగా ఉన్న నాగూ విజయ్ కాలి దగ్గర పడ్డాడు. విజయ్ కాలు మళ్ళీ నాగూ మొహాన్ని తాకింది... నలుగురు మనుషులు ఒక్కుమ్మడిగా వెళ్ళి విజయ్ మీద పడ్డారు...

నాగూ కళ్ళు కసితో జ్వలిస్తున్నాయి...

ఏ చర్య విజయ్‌ని బాగా రెచ్చగొట్టగలదో అతనికి అర్థమయింది. విజయ్‌ని వదిలి ఆమె దగ్గరకు వెళ్ళాడు నాగూ...

ఈ సారి అరవకుండా బాధను పళ్ళ మధ్య తొక్కి పెట్టింది వైజయంతి...

"టైమయిపోతోంది. వీళ్ళ సంగతి తరవాత చూడొచ్చు. ఇక్కడ కొందర్ని కాపలా ఉంచి ముందు కాన్ఫరెన్స్ హాలు దగ్గరకు పదండి. ఇక్కడ నుంచి వీళ్ళటూ తప్పించుకోలేరు" అని తన వాళ్ళను హెచ్చరిస్తూ "మిష్టర్ విజయ్ సరిగ్గా అరగంట తరవాత తిరిగి ఇక్కడుంటాం. అవి ఎక్కడ దాచారో చెప్పించటమో... లేక వరసగా ముగ్గురూ ప్రాణాలు పోగొట్టుకోటమో .. తెల్చుకుని సిద్ధంగా ఉండండి" అన్నది వింధ్య.

ఆమె స్వరంలో కమాండింగ్‌ను బట్టి ఆమె కూడా అక్కడ ముఖ్యమయిన వ్యక్తిగానూ... రంగారావుకు సన్నిహితమైన మనిషిగానూ గుర్తించాడు విజయ్...

అక్కడ రివాల్వర్ గురి పెట్టి అయిదుగురు మనుషులు కాపలా కాస్తున్నారు.

చందర్ కళ్ళతోనే విష్ చేశాడు విజయ్‌కి...

వైజయంతి వేపు ఆర్తిగా చూశాడు విజయ్ .. ధైర్యం చెపుతున్నట్లుగా .. స్నేహంగా చిరునవ్వు నవ్విందామె. తను బాధ పడకుండా ఉండటానికి తెచ్చి పెట్టుకున్న నవ్వేనని తెలుస్తూనే ఉందతనికి...


ఎలర్ట్‌గా ఆలోచిస్తున్నాడు విజయ్.

చెంచులకు సంకేత మివ్వటానికిది సమయం కాదు.. ఇక్కడెందరున్నారో... తప్పించుకునే మార్గాలేమిటో... అడ్డగోలుగా ప్రవర్తిస్తే ముఖ్యమైన వాళ్ళు పారిపోవచ్చు... కాన్ఫరెన్స్ హాల్లో రంగారావు, వింధ్య మొదలైన సభ్యులతో పాటు కొందరు విదేశీయులు కూడా ఉన్నారు...

ఒక ప్లాన్ ప్రకారం దేశంలో ఉన్న కీలకమైన వ్యక్తుల్ని చంపి, అలజడి సృష్టించి, తద్వారా పొందబోయే లాభాల గురించి చర్చిస్తున్నారక్కడ. .


జయచంద్రుడు, గోరీ మహమ్మద్‌ల చరిత్ర తిరిగి అక్కడ పునరావృతమవుతోంది...

(ఇంకా ఉంది)



మూడునాళ్ళ ముచ్చటగా మారాయి!

పెళ్ళంటే నూరేళ్ళ పంట అని పెద్దలు అంటారు. అందుకే వధూవరులను నిశ్చయించుకొనే ముందు వారి గుణగణాలను, ఆచార సంప్రదాయాలను, పరువు ప్రతిష్ఠలను గురించి విచారించి, నిర్ణయించి వివాహాలు జరిపేవారు. కాని నేడు డబ్బున్నవారిదే పైచేయి అయింది. అంటే నా ఉద్దేశ్యంలో డబ్బున్నవారికి గుణగణాలు లేవనికాదు. ఆ డబ్బనే పదార్థము లేనివారికి ఎంత రూపవతులైనా, చక్కని గుణవంతులైనా ఆ



మూడు ముళ్ళు పడటములేదు.

బిడ్డలు కలిగినప్పటి నుండి వారి సుఖశాంతులకే తమ జీవితాన్ని ధారపోసి వాళ్ళను ఒక యింటివాళ్ళను చేసి తమ బాధ్యత తీర్చుకొన్నాము అనుకొంటారు తల్లిదండ్రులు. కాని వారికి అప్పటి నుండే అసలైన కష్టాలు మొదలవుతాయి. పెళ్ళిలో మర్యాదలు జరగలేదని, అల్లుడి అలకలు తీర్చ లేదని సాధింపులు మొదలవుతాయి. కట్నంలో పైసా తగ్గినా మీ అమ్మాయితో కాపురము చేయను అనే ప్రబుద్ధులు కూడా వున్నారు. పెళ్ళికి చేసిన ఖర్చే తడిసి మోపెడంత కాగా, ఆ తరువాత మర్యాదలు జరపలేదన్న అత్త, మామల కోర్కెలను పుట్టింటిలో తెలుపలేక వారు అనే మాటలు పడుతూ, వారు పెట్టే హింసలను మూగగా భరిస్తూ జీవించేవారు మనలో ఎందరో వున్నారు. వారి దురాగతాలు మితిమీరి కొన్నిచోట్ల హత్యలు, ఆత్మహత్యలు కూడా జరగటం కద్దు.

కొంచెము గడుసుగా జవాబులు చెప్పే అమ్మాయిలకు బరితెగించినవారు అని బిరుదులు యిచ్చి, విడాకుల వరకు సాగదీస్తున్నారు. పురుషపక్షపాతియైన ఈ సమాజము విడాకులు పొందిన స్త్రీలకు గౌరవము యిచ్చే మాట అటుంచి కనీస సానుభూతి కూడా చూపించదు.

వివాహము అయిన స్త్రీ కాళ్ళ పారాణి కూడా ఆరకముందే యిటువంటి దుస్థితికి లోనైతే తరువాత ఆమె భవిష్యత్తు ఏమికావాలి? ఆ తల్లిదండ్రులు ఎంత మనోవ్యధకు గురి అవుతారు? అని మానవత్వంతో ప్రతి ఒక్కరూ ఆలోచిస్తే అసలు యిటువంటి పరిస్థితిరాదు.

ఉద్యోగాలు చేస్తున్న స్త్రీల పరిస్థితి కూడా అంత మెరుగుగా లేదు. స్త్రీని సెక్స్ సింబల్‌గాను, ధనార్జనచేసే యంత్రంగాను భావిస్తున్నారే తప్ప ఆమె ఒక వ్యక్తి అని, ఆమెకూ కొన్ని అభిరుచులుంటాయనీ, వాటిని తీర్చడం భర్తగా తన విధి అనీ నేటి పురుషుడు అనుకోదం లేదు.

స్త్రీకి స్త్రీయే శత్రువు అన్నది అక్షరాల నేడు నిజమవుతున్నది. అత్త, ఆడబడుచుల రూపములో స్త్రీని బాధించేది స్త్రీయే. ఉమ్మడి కుటుంబాలు సుఖశాంతులతో మెలగాలంటే స్త్రీ బాధ్యత ఎంతైనా వున్నది. విడాకులుపొందిన స్త్రీలను చులకనచేసి మాట్లాడేది స్త్రీలే. కనుక ఎన్ని చట్టాలుచేసినా సమాజంలో అందే వ్యక్తుల్లో మార్పు రానిదే ఫలితము శూన్యము. నాడు స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం వల్ల పురుషుని దురాగతాలు చెల్లాయి అన్నారు.

కాని నేడు జరుగుతున్నదేమిటి? పురుషునితో సమానంగా అన్ని రంగాల్లో స్త్రీ ముందుకు పోతున్నది. కాని ఇల్లాలిగా ఆమె స్థితి? రాను రాను ఈ దురాగతాలు చూస్తున్న కన్నెపిల్లలు పెళ్ళిపట్ల విముఖతే చూపిస్తున్నారు. సంసార రథాన్ని లాగటానికి స్త్రీ, పురుషులు గుర్రాలు వంటివారు. వారిలో ఎక్కువ తక్కువలు లేవు. ఇరువురు అవసరమే. అది గుర్తెరిగి అందరూ మసలుకుంటే పెళ్ళి అనేది మూన్నాళ్ళ ముచ్చట కాకుండా నూరేళ్ళ పంట అయి వారి జీవితాలను పండించి. వారి దాంపత్యవనంలో పరిమళాలు వెదజల్లుతుంది.

జి. వల్లి దేవసేన, నెల్లూరు □

కూపన్
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ఈ కాలం పెళ్లిళ్లు

పంపిన వారి పేరు ....

పూర్తి చిరునామా ....

....

....

పిన్ కోడ్: ....

షేర్ మార్కెట్లలో పెట్టుబడులు



–యన్. రామ్‌జీ, న్యూఢిల్లీ

అనుకోకుండా మా పెద్దమ్మగారిఅబ్బాయి ఢిల్లీ వచ్చాడు ఇతను శ్రీహరికోటలో ఇంజినీర్‌గా వున్నాడు. అతను మిలాక్సీ కేబుల్స్ అనే కంపెనీ షేర్లు 500 పబ్లిక్ ఇష్యూలో తీసుకొన్నాడట అప్పట్నుంచి అతనికి కంపెనీ నుండి ఎట్టి సమాచారం లేదు ఎన్ని ఉత్తరాలు వ్రాసినా కూడా జవాబు రాలేదని చెప్తూ అతని చేదు అనుభవాలని తన జీవితంతో పోల్చాడు అతని పేరు జగన్నాద్ అనేది తన పెళ్ళి ముందు వరకేనట పెళ్ళి తరువాత తన భార్య 'నాద్' అని పిలిచేదట తర్వాత రెండేళ్ళకు ఒక అబ్బాయి పుట్టడం, దాని తర్వాత నుంచి అతను 'అనాధ్' అయిపోయాడట అలాగే ఈ కంపెనీలు పబ్లిక్ ఇష్యూల ముందు ఎంతో ప్రచారం చేసి ప్రజలు దానికి సబ్‌స్క్రయిబ్ చేసిన తరువాత 3 నెలలకు పంపాల్సిన ఎలాట్‌మెంట్ లెటర్ 5 నెలలకు పంపి, తరువాత దానిని అమ్మడానికి కొనే నాధుడే లేక తనలాటి షేర్‌హోల్డర్స్‌ని అనాద్‌లను చేసాయి అని వాపోయాడు.

నిజంగా ఇది చాలా శోచనీయమయిన విషయం ఎందుకంటే షేర్ హోల్డర్స్‌కి వారి హక్కులు తెలియక పోవడం మూలంగా ఇటువంటివి జరుగుతున్నాయి కాబట్టి ఈ వారం డిబెంచెర్స్ గూర్చి గాక, షేర్ హోల్డర్స్ హక్కులు తెలుసుకొందాము ఎందుకంటే ఎందరో జగన్నాధ్‌లు ఉన్న మన దేశంలో చెత్త కంపెనీల నుంచి రక్షించే మార్గం ఇదే కదా!

కంపెనీ యొక్క రిజిస్టర్‌లో తమ పేరు నమోదు అయిన వెంటనే షేర్ హోల్డర్‌కు చాలా హక్కులు సంక్రమిస్తాయి. వాటిలో –

1 కంపెనీ ఇచ్చే లాభ శాతం అంటే 'డివిడెండు' అన్నమాట.

2. కొన్ని డాక్యుమెంట్లు కంపెనీవారు తప్పనిసరిగా ఇవ్వవలసినవి. (ఉదా: సాంవత్సరిక రిపోర్టు). మరికొన్ని సభ్యుడు అడిగినప్పుడు ఇవ్వవలసినవి


లలిత్‌థాపర్


హెచ్ ఎస్ సింఘానియా



ఆర్. పి గోయంకా

3 తనిఖీచేయు హక్కు సందేహం వున్న పుస్తకాలను కంపెనీకి నోటీసు ఇచ్చి పరీక్షించవచ్చును. వీటి మూలంగా వాటాదారుని సొమ్ముకు రక్షణ మరియు యజమాన్యం వెధవ పనులు చేయకుండా నిరోధించే వీలు

4 ఇంతే కాకుండా వార్షిక సర్వసభ్య సమావేశానికి వెళ్ళే హక్కు. దీనిలో ప్రవేశ పెట్టిన అనేక తీర్మానాలలో తన అభీష్టాన్ని ఓటు ద్వారా తెలియపర్చే హక్కు (సెక్షన్ 181 ప్రకారం) ఈ ఓటు హక్కును కంపెనీ నిషేధించడానికి వీలు లేనిది. అంతే కాక ఒక మెంబర్ కంపెనీకి కొత్తగా చేరాడు కాబట్టి ఓటు హక్కు లేదు అనడానికి వీలులేదు. ఈ ఓటింగ్ హక్కు రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి చేతులు ఎత్తడం ద్వారా. దీనిలో హాజరయిన ప్రతి మెంబరుకి ఒక ఓటు ఉంటుంది. రెండవది పోలింగ్ ఈ పద్ధతిలో ఒక వ్యక్తికి కంపెనీలో ఉన్న మొత్తం షేరులను బట్టి ఓట్ల సంఖ్య నిర్ణయింపబడుతుంది


ఇంతేకాక వాటాదారుడు మీటింగ్‌కు వెళ్ళడానికి వీలులేకపోతే తన బదులు ఇంకొక వ్యక్తిని, కంపెనీకి ముందుగా తెలియపరచి, పంపవచ్చు ఈ విధంగా పంపిన వ్యక్తిని ప్రాక్సీ అంటారు. ఈ 'ప్రాక్సీ' వాటాదారుడు అయి ఉండనక్కరలేదు కాని ఈ ప్రాక్సీ పోలింగ్‌లో పాల్గొనవచ్చు కాని చేతులు ఎత్తే పద్ధతిలో పాల్గొనే వీలులేదు. ఈ ప్రాక్సీ మిగతా వారితో కలసి పోలింగ్ పెట్టమని అడగవచ్చు. కాని ఈప్రాక్సీ 'మినిట్స్'ను పరిశీలించ వీలులేదు.

వచ్చే వారం పాఠకుల కోరిక మేరకు "కుప్ప కూలిపోతున్న ప్రపంచ స్టాక్ మార్కెట్" గురించి వివరిస్తాను. గత అక్టోబర్‌లో మొదలయిన ఈ సంక్షోభం ఇంకా ఆరంభ స్థితిలోనే ఉన్నది. ఇంకా చెప్పాలంటే తీవ్ర సంక్షోభానికి అంతం కాదిది ఆరంభం మాత్రమే. అంతేకాక డాలర్ విలువ ఇంకా పడిపోయి, జపాన్ కరెన్సీ 'ఎన్' విలువ విపరీతంగా పెరిగే సూచనలున్నాయి. ఇదేమిటి అన్నప్రాసన రోజునే ఆవకాయా? అంటారా! మరి ప్రపంచ మార్కెట్ గురించి చాలామంది పాఠకుల కోర్కెపై వారి సందేహాలు తీర్చడానికే నా ఈ ప్రయత్నం. □



B3P 97T

నిత్య నూతన సీరియల్



(గత సంచిక తరువాయి)

తరువాత వారిద్దఱును కలసి మఱియొక యింటికి పోయిరి. అదియును పూరిపాకయే. లోనికి పోవువఱకు ఇద్దఱు పురుషులు రెండు పడక కుర్చీలమీద గూర్చుండియుండిరి. ఇద్దఱును చూచినచో క్రొత్తవారైనచో వారిద్దరు బి. ఎ. పరీక్షలు ఇచ్చిరేమో అనుకొనవలెను. ఇరువది, ఇరువదియైదు లోపల వయస్సుండును. ఇద్దఱికిని క్రాపింగులు. పట్టు లాల్చీలు తొడిగిరి. పైన సర్జికోట్లు. కట్టినవి మాసిన గ్లాస్కో మల్లులు. పైన అత్తా కోడలంచు జరీయుత్తరీయములు. దుస్తులన్నియు మాసినవే. కోట్లు మాత్ర మెప్పటికప్పుడే క్రొత్త. గడ్డములు మాయరాదు ధర్మారావును. రాఘవరావును లోనికి వచ్చుట చూచి వారు లేచి యిద్దరిని కూర్చుండుడనిరి. అందులో ఒకనిని రాఘవరావు "ఏమోయి నాగభూషణము! నేను చెప్పిన మాటలు నాకే వప్పజెప్పితివివ ఉన్నదే! నేను నిన్ను కూలిలోనికి పొమ్మంటినిగదా నీవు మఱల వచ్చి యీ గుడిసెలో ఏల చేరితివి? ఈ రెండవ అత డెవరు?" అని అడిగెను. రెండవవాడు రాఘవరావు వంక చుఱచుఱ చూచెను. వాని పేరు రంగ. రంగ అనియే పిలుతురు. పాశ్చాత్య నాగరికత వృద్ధి పొందిన తరువాత దేశములో చాల నామములు ప్రాతిపదికముల క్రిందనే చేరినవి. అది ఆంగ్లేయ సంప్రదాయము. ఒకనికి "కే. యస్. రామ" అని పేరు. మఱియొకనికి "కృష్ణ" అని పేరు. ప్రాతిపదికములను పేర్లుగా పెట్టుకొనుటలో చాల అర్థమున్నది. ప్రాతిపదికమునకు వచన విభక్తు లుండవు. వీరికినట్లే. వీరు వట్టి పూజ్యపాదులు. మరికొందరు ధనాఢ్యులు, ఉద్యోగస్థులు అది ఏమో గొప్ప అనియో, అంగిలేయ నామమునకు సన్నిహితముగా ఉండుననియో, తమ నామములు ప్రాతిపదికములుగా వదులుదురు. తఱచుగా వారి మనస్సులును పూర్వ పాశ్చాత్య భావముల అపరి సంస్కృతము, అపరిచ్ఛిన్నము, అవ్యక్తమునైన ఒక కలయికచేత "పంచకోళ కషాయము"వలె ఉండును. రంగయు, నాగభూషణమును ధర్మారావు నెరుగుదురు. ధర్మారావు లేకున్న రంగ రాఘవ రావును కొట్టెడివాడే. అతనిని కొట్టినచో అభియోగము కూడ లేదని వారందఱకు తెలియును. రాఘవరా విట్టి దెబ్బలు చాలా పడి ఉన్నాడు.

రాఘవరావు ధర్మారావుతో చెప్పెను. "ఇదిగో చూడుము. వీరందరు పాడై పోవుచున్నారు. వీరి నాదరించు జనుడు లేడు. వీరికి తినుటకు తిండి లేదు. వారిని గికురించియు, వీరిని గికురించియు వీరు భోజనము చేసి యేదో వచ్చినప్పుడు కాఫీ హోటలులో తినుచు పట్టణము వెంట తిరుగు దురు. ఏ విధముగానైన ధనము లభించినచో పోయి త్రాగుదురు.

ఇట్టివారే చాలమంది ఉన్నారు. వీరిలోవీరికి కక్షలు, కొట్టుకొనుచుందురు. పోలీసువారు తీసుకొని పోయి వీరిని శిక్షింతురు. వీరు డబ్బెక్కడో తెచ్చుకొని కల్లు త్రాగవలయును. మత్తెక్కి ఒడలు తెలియక కొట్టుకొనినచో దాని కొరకు జరిమానా తీయవలయును. ఇట్టి వీరి పరిస్థితి కాలనయు పాలనయు లేదు. ఈ నాగభూషణము తండ్రి ముసలివాడు. అతనికేబది ఏండ్లున్నవి. వీరు కలాసీలు. అతనికి పక్షవాతము వచ్చి పడిపోయి నాడు. పూర్వము తాళ్ళెక్కి గీసెడివాడు. ఇప్పుడితడేమైనను సంపాదించి తెచ్చి పెట్టునేమో యని వాని ఆశ. ఇతడు మంచి తెలివి కలవాడు. వడ్రంగము పని బాగుగా సేయగలవాడు. రెండు రోజులు బుద్ధి కుదిరి కూర్చుండి ఒక పీటయో, కుర్చీయో, యేదియో చేయును. అది తీసుకొని పోయి అమ్మును. వచ్చిన డబ్బుతో నలుగురు స్నేహితులను వెంట వేసుకుని కాఫీ హోటలుకో, దుకాణమునకో తయారు. ఏదైన నాటకమయినచో అచటికి పోవుట. అల్లరి చేయుట, దెబ్బలాటలు– ఇటులున్నది వీని జీవితము. అఱ కొఱలాడు రంగను చూడుము. అతడెవరో నేనెఱగను. కనుకొనుము. పాము బుట్టలో నుండి బయటికి వచ్చును".

ఇద్దరును బతిమాలి బామాలి రంగనిచేత అతని కథ చెప్పించిరి. అతనిది గుంటూరు వద్ద ఒక పల్లెటూరు. వాడు చిన్నప్పుడు కొద్దిగా రాగచ్ఛాయగా పద్యము చదివెడు వాడు. ఎవరో నాటక సమాజము వారు వానిని దగ్గఱకు తీసి, వాని చేత నంబరు 1 కృష్ణుడు, నంబరు 1 నుండి, నంబరు 1 ప్రహ్లాదుడు వేయించిరి. రెండవ నంబరు దాక వచ్చెను. వాని పేరు చెప్పినచో డబ్బు కురిసినది. వానికి బీడీలు, సిగరెట్లు మోపై పోయినవి. పదునైదేడులు వచ్చునప్పటికి గుఱ్ఱవానికి వారాంగనా కృహములు నివాసములయ్యెను. మోటారులు విహారయానములయ్యెను. వాని కీర్తి ంది బస్తీలు పట్టలేదు. అంతలో ఒక నెల తిరుగక ముందు రంగము మీదికి వాడవతరించినంతనే నలుగురు లేవిడీలు కొట్టిరి. ఇంక వానికి బ్రతుకు మార్గ మొకడేర్పడును. తన ప్రభ వెలిగినన్నాళ్ళలో తన్నెరిగిన జనము, సంఘమునందు తనతో సమాన ప్రతిపత్తి కలవారు– వారందరు మిత్రులైరి. వారితో కలసి జువ్వాయాడును. నాటకములకు పోవును. నాటకముల మీద అతడొక పెద్ద విమర్శకుడు. "ఛా!! వానికేమి సంగీతము వచ్చును! ఛీ, వీడేమి నటుడు" లోకమంతయు వాని ముందు పరాభూతమయి పోయెను. వాడు చెప్పినంత సేపు వాని అవివేమునకు, తద్హృదయ గతాహంకారమునకు, వాని బేలతనమునకు రాఘవరావు ధర్మారావులు నవ్వుకొనిరి. జాలిపడిరి. రాఘవరావు నాగభూషణముతో "నీవిట్లు కాదు. వీరి నెఱుగుదువా?" అనెను.


నాగ: ఎఱుగుదునండి. ధర్మారావుగారు.

రాఘవ: ఇంక నీవే పనిముట్లు చేసినను నాయన

జరిగిన కథ – 42 : రంగారావుగారు దొరసానిని వివాహం చేసుకుంటాడు. గవర్నరుగారు సుబ్బన్నపేటలో పురపాలక సంఘ భవనాన్ని ప్రారంభిస్తాడు. దేవదాసి గిరిక ప్రతిరోజూ ఆలయానికి పోయి స్వామిని సేవిస్తూ ఉంటుంది. కిరీటికి శశిరేఖకు వివాహం జరుగుతుంది. దొంగనోట్ల కేసులో చలపతికి రామేశ్వరానికి జైలుశిక్ష పడుతుంది. ధర్మారావుకు కొడుకు పుడతాడు. రాఘవరావు ధర్మారావు మిత్రుడు. స్వతంత్ర ఉద్యమంలో రాఘవరావు తిరుగుతూ ఉంటాడు. మద్యపాన నిషేధం గురించి రాఘవరావు ప్రచారం చేస్తూ ఉంటాడు. గూఢచారులు రాఘవరావు మీద ఒక కన్నేసి ఉంచుతారు.

నడిగి చేయవలెను. ఆ పనిముట్లు వీరు చూచుచుండగా అమ్మవలయును. వచ్చిన డబ్బాయన చేతకీయవలయును అట్లు కాక చేయరాదు. నేడు రాతిరికి మీ యింటికి మేమిద్దరము వత్తుము. అచ్చట సర్వము చెప్పెదను అని, రంగతో "నిన్ను మరల కలసి కొందును" అని చెప్పి యిరువురును వెడలిపోయిరి".

అంతలో ప్రొద్దు క్రుంకవచ్చెను. ఇరువురును "పట్టణములు ప్రబలి యిట్టి దౌర్భాగ్య జీవులు ఎంతమందిని తయారు చేసినవి!" అని దుఃఖించిరి. అంతలో చీకటులు కమ్మెను చీకటులకేమి? కడచిన పాతిక యేండ్లుగా ఒకనాడున్నట్లింకొక నాడుండవు. ఒక చోట నున్నట్లింకొక చోట ఉండవు. కాళ రాత్రికి తోబుట్టువులై, అంజన పర్వతములోని



పురుగు తొలిచి చిక్కగా రాలిన పొడియైన సర్వదిక్కుల నావరించెను.

మరునాడు రాఘవరావు మరల అరెస్టు చేయబడెను... ఈ రెండు నెలల్లో అప్పుడప్పుడత డుద్యమ ప్రచారము చేయుచు ఉపన్యాసము లిచ్చెను. ఈ ఉపన్యాసములు రాజద్రోహ కరములుగా ఉన్నవని, ఈ వార్త ధర్మారావు బాపట్లకు, నరసారావుపేటకును తెలియజేసెను. అరుంధతి తమ యింటనున్న అతని కిట్టి ఆపద కలిగినందుకు విచారించెను. మనస్సులో తనకు తానే యోదారెను. వారము రోజులైన తరువాత ఒక పెద్ద మనిసి ధర్మారావును చూచుటకు వారి యింటికి వచ్చెను. ధర్మారావతనిని గౌరవించి, "తమరే పని మీద దయచేసితి"రని అడుగగా, ఆయన కొన్ని కాగితములు చూపించి, "తమరు మంచి కవులట! నాకీ కాగితములు తెలుగులోనికి చేసి పెట్టించ వలయు"ననెను. ధర్మారావు కాగితములన్నియు చూచెను. ఆ కాగితములన్నియు మితపాన ప్రచారములకు సంబంధించినవి.

ధర్మా: మీ పేరేమండి?

ఆయన: రామకృష్ణయ్య.

ధర్మా: తమరిదేయూరు?

రా: గుడివాడ. మేము కమ్మవారము. నాకేబది ఎకరముల పొలమున్నది. పదివేల ఖాయిదా ఉన్నది.

ధర్మా: తమరీ పని యేల చేయుచున్నారు?

రామ: ఇది దొరతనమువారు మద్యపాన నిషేధ ప్రచారము చేయుటకు రెండు లక్షలు మంజూరు చేసిరి. అందులో మనకు. నలుబదివేల రూపాయలు వచ్చును. మన జిల్లాకు నన్నీ ప్రచారము కొరకు నియమించిరి.

ధర్మా: తమకు నెల జీతమెంత??

రామ: నూటయేబది రూపాయలు. ఎచటకు వెళ్ళినను మొదటి తరగతి రైలు చార్జి.

ధర్మా: మీరీ ప్రచార మెట్లు చేయగలుగు చుంటిరి?

రామ: నా క్రింద ఇంక ఇద్దరుద్యోగులున్నారు. వారికి చెరి ఏబదియు జీతము. వార్వూరికి పోయి ఉపన్యాసము లిచ్చుచుందురు. కల్లు పాకల వద్దకు పోయి కాదు, గ్రామములలోనే యిత్తురు. శాంతి భంగకరముగా కాకుండ ఉపన్యాసము లిప్పింతుము. ఈ పుస్తకము లన్నియు తెలుగు చేసి అవి పంచి పెట్టుదుము. అప్పుడుపన్యాసములే అక్కర లేదు. ఈ పుస్తకము లచ్చు వేయుటకు రెండు మూడు వేలు వ్యయమగును

ధర్మా: పుస్తకము లెన్ని వేలచ్చు వేయించెదరు?

రామ: నాలుగైదు వేలు వేయించెదము

ధర్మా: ఐదు వేలకు రెండు వేల రూపాయ లక్కరలేదు.

రామ: తమరు దీనిని తెలుగు చేయించి పెట్టుడు. మీరు చాల పండితులట, కవులట. తమ ప్రకాశ్తి విని తమ దర్శనమునకు వచ్చినాడను.

ధర్మా: అట్లే చేసెదము. మరి చేయుటకు కాలము పట్టును. గదా!

రామ: చిత్తము, ఒక వారము రోజులలో మరల వచ్చెదను.

ధర్మారావునకు రాఘవరావు రామకృష్ణయ్యల ప్రచారములలోని తారతమ్యము మనస్సునకు స్ఫురించెను. రాచరికమువారు చాల దయామయులు, ప్రచారమునకు నలుబది వేల రూకలిచ్చిరి. తనకు తెలుగు చేసి పెట్టినందుకు రామకృష్ణయ్య యేమి యిచ్చునో? రామకృష్ణయ్య "విగ్రహపుష్టి, వినాయకనష్టి" నెలకు నూట యేబది రూకలు జీతము. మొదటి తరగతి ప్రయాణపు ఖర్చులు, 'రామకృష్ణయ్య అబద్ధము చెప్పెనా? నిజమేనా? సగానికి సగమైన నిజమైయుండదా? దొంగలును దొంగలును కలసి ఊళ్ళు పంచుకొనిరట.

వారమైన తరువాత రామకృష్ణయ్య మరల వచ్చెను. ధర్మారావును "ఏమండి, చేసితిరా? దొరతనము వారి పని తొందరగా చేయవలయును." అనెను. ధర్మారావు వచ్చిన నవ్వు లోన నడంచుకొని "ఇంకను చేయలేదండి అనెను.

రామ : అట్లయినచో ఎట్లు? మరి యీ పని తొందరగా కావలయును. మీరీ పని చేసి పెట్టిరనినచో దొరతనము వారికి కూడ మీ మీద దయ కలుగును-

ధర్మా : మా బావమరది ఒకడున్నాడు. అతనినొక ప్రచారకునిగా తీసికొందురా?'

రామ : ఇది వరకున్న యిద్దరనే తీసి వేయ నెంచుచున్నాము. పుస్తకములచ్చైనచో ఇంక ప్రచారకులే అక్కరలేదు. నేనేపోయి పుస్తకములు పంచిపెట్టెదను.

ధర్మా : ఈ మాత్రము తెలుగు చేయుటకు నేనెందుకు? తమరే చేయవచ్చును. తెలుగు మాత్రము చేయుట ఎందులకు? ఈ పుస్తకములే పంచిపెట్టవచ్చును. ఇవి ఇదివరకే అచ్చయి ఉన్నవి కదా? ఈ మాటలు రామకృష్ణయ్య కర్థమయ్యెను. 'చిత్తము. చిత్తము. మీరు చెప్పిన మాట బాగున్నది. అట్లే చేయుదు"నని ఆ పుస్తకములు తీసికొని వెనుకకు మరలెను.

ఒకనాడు ధర్మారావు వాహ్యాళి పోవుచుండగా రాధాపతి కనిపించెను. రాధాపతి ధర్మారావును పలుకరించెను. ధర్మారా వతనిని చాల యేండ్లయినది చూచి ధర్మారావు స్మృతి తెచ్చుకొని, 'ఓహో! మీరా" అని "యీ ఊరెందుకు వచ్చితి"రనెను. రాధాపతి "ఇచ్చట మాకు బంధువులుండిరి. వారిని చూచిపోవుటకు వచ్చితి"ననెను. ధర్మారావు "ఎవరా బంధువులు" అనెను. రాధాపతి "ఉన్నారులెండి" అనెను. ధర్మారావునకు మరల అడుగవలె ననిపించలేదు. రాధాపతి ఏదో పని యున్నట్లు వెడలిపోయెను. మరల నాలుగు రోజులైన తరువాత రాధాపతి యింకొకసారి కనిపించెను.

ధర్మా : "మీ యిల్లెక్కడనండి?

రాధా : "సినిమా వెనుక"

ధర్మా : సినిమా వెనుకనా? అచ్చట బ్రాహ్మణు లెవరును లేరే"

రాధా : లేరు, నేనొక్కడినే నివసించుచున్నాను." ఆనాటి కిద్దరును విడిపోయిరి. మరల రెండు నాళ్ళకు కలిసికొనిరి. ధర్మారావు "మా యింటికి దయ చేతురా?" అనెను. రాధాపతి "నాకు గొంచెము పని ఉన్నది, రేపు వత్తు"నని వెడలిపోయెను. రాధాపతి గొప్ప కవియని దేశములో ప్రకాశ్యి పొందిన వాడు. అందుచేత కాలేజిలోని విద్యార్థులందరు అతనిని గౌరవించుచుండిరి. మిత్రబృందమని ఒక కవుల సభ పెట్టి ఆ సభ రాధాపతి నడుపుచుండెను. "మిత్ర" యను నొక పత్రికను వారు సాగించుచుండిరి. రాధాపతి తత్పత్రికా సంపాదకుడు. అందుచే అతని పేరు లోకములో అందరికి తెలియును. నాలుగేండ్ల క్రింద పేటలో ఒక చిన్న ముద్రాశాల, సేతుపతి అను ఒకాయని స్థాపించి ఊరిలోనున్న కాలేజి, జాతీయ కళాశాల, పురపాలక సంఘము కో-ఆపరేటివ్ బ్యాంకు పనులన్నియు తానే చేయుచు కొంత ధనము సంపాదించెను. రెండేండ్లు గడచిన తరువాత "తాలూకా పత్రిక" అని ఒక పత్రిక పెట్టెను. ముద్రాశాల మీద వచ్చిన లాభము పత్రికలో వెనుకకు తీసేను. రెండేండ్లకు వరకు చందాలిచ్చిన

వారెవరును కన్పించలేదు. ఊరిలో నున్నపని పూర్వము వలె తనకు వచ్చుట లేదు. అచ్చు వేయుట సరిగాలేదని కాలేజి వారును, పురపాలక సంఘమును తమపని బెజవాడలో చేయించు కొనుచుండిరి. సినిమా పడిపోయి యీ పని చెడిపోయెను. సేతుపతి అన్ని విధముల దివాలా తీసెను. ముద్రశాల అమ్మకమునకు చూపెను. రాధాపతి సహజముగా విద్యావ్యావృత్తి కలవాడ. ఆస్థి కలవాడు, ఆస్థియంతయు పోయెను. ఇప్పుడు బడుగుదాసరి వలె నున్నాడు. కాని ముద్రాశాల కొనవలెనని ఆశయున్నది. దాని కెత్తులు వేయుచుండెను- కొని పత్రిక పెట్టవలయునని, "మిత్ర" సుబ్బన్నపేట నుండి నడుపవలయునని.

ఒకనాడు ధర్మారావును రాధాపతి తన యింటికి రమ్మనెను. ధర్మారావు వెళ్ళను. తీరా పోయి చూచువఱకది పూర్వము మంగమ్మ ఉన్న యిల్లు. ధర్మారావు చకితు డై అంత దూరము వచ్చిన తరువాత బాగుండదని లోనికి బోయెను. ఇల్లంతయు పరిశుభ్రముగా ఉండెను. ఇంటిలో చినిగిన కాగితము ముక్కయు ఎచ్చటను పడలేదు. రెండు వాసములతో చేసిన అఱల మీద పుస్తకములు అమర్చబడి ఉండెను. సంస్కృతాంధ్రాంగ్లేయహిందీవంగ గ్రంథములు విడివిడిగా అమర్చబడి ఉండెను. రెండు మూడు పడకకుర్చీలు, నాలుగైదు రకముల పాదరక్షలు, రోజాచెక్కతో చేయబడిన ఒక బల్లయు, దాని మీద అద్దము, దువ్వెన, తలనూనె సీసా, మంచి గంధవు ఫ్రేములో అమర్చబడి ఉండిన ఒక స్త్రీ ఛాయా పటమును కలవు. ఇంటి పరిశుభ్రతకు, వస్తువులన్నియు ఒక క్రమముగా అమర్చబడి ఉండుటకు ధర్మారావు చాల సంతోషించెను. అతడొక కుర్చీలో కూర్చుండెను. "ఆ ఛాయాపట మెవరి"దని ధర్మారా వడుగగా రాధాపతి దాని నతని చేతికిచ్చెను. అది మహారాష్ట్ర గాయని బిజిలీది. ధర్మారావునకు జ్ఞాపకము వచ్చెను.

ధర్మా : "మీరీమెను పెండ్లి యాడుద మనుకుంటిరి పెండ్లి యాడిరా? రాధాపతి! అది యేమియు లేదు. ఒక యేడాది వారి వెంట తిరిగి వచ్చితిని. వారు మన మనుకున్నంత సంగీత విద్వాంసులు కారు. అదొక దశ. ఆ పిచ్చిలో వారి వెంట తిరిగితిని. అపుడు ధనము చాల వ్యయపఱచితిని సుమండి. మన భాష వేరు, వారి భాష వేరు, అట్టి దానిని పెండ్లి చేసుకొనిన మనమేమి సుఖపడుదుము? డబ్బు సుటుకు ఖర్చు పడ్డానులెండి? అది యొక వేళ "తేహినో దివసాగతాః"

కొంత సేపుండి ధర్మారావింటికి వచ్చెను. "తేహినో దివసా గతాః" యేమిటి? పరమ పవిత్రమైన మాట తెచ్చి అప్రశస్త సందర్భమున నతికినాడు. ఈ కథ వెనుక ఏదో రహస్యమున్నది రాధాపతి దాచినాడు. ఇతడు మంగమ్మ యింటిలో ఏల ఉండెను? మంగమ్మ యితని కేమైనను చుట్టమా? అయినచో సంబంధములో కొంతవర కౌచిత్యము లేకపోలేదు.

మరునాడు కుమారస్వామి ధర్మారావును "దమరుమాయింటి కొకసారి రావలయు"ననెను. కుమారస్వామి యిప్పుడు జాతీయ కళాశాల వదలి ఆలిఘర్ విశ్వవిద్యాలయములో ప్రవేశ పరీక్ష గడచి సుబ్బన్నపేట కాలేజీలో ఎఫ్. ఏ. చదువుచుండెను. శ్యామలయునట్లే! వారి యిద్దరి కింకను పెండ్లి కాలేదు. ధర్మారావు "పని ఏమైన ఉన్నదా?" అని అడిగెను. కుమారస్వామి "ఉన్నది, దయచేయు"దని తీసికొని పోయెను. పంకజమ్మయు, శ్యామలయు "ఏమండి! ఎప్పుడును మా యింటికే రారని ధర్మారావును సంభావించిరి. శ్యామల ధర్మారావు నొద్ద తెలుగులు చదువుకొనెను. తెలివి గల పిల్ల యగుట చేత ధర్మారావున కామె మీద సుంత అభిమానము కలదు. ఆమెకు అతని యందు చనవుకలదు. పంకజమ్మ యిట్లనెను. "చూచినారా! మీ శిష్యుడు పెండ్లి యిప్పుడే చేయమని పట్టు పట్టుచున్నాడు. నిరుడే కదా వీరిద్దరు ప్రవేశ పరీక్షయైనది. ఈ యేడే ఎఫ్. ఏ. లో చేరి బి. ఏ. పరీక్షయైన తరువాత వివాహము తమరే చేసికొన వచ్చును గదా! ఇంతలో మునిగిపోయినదేమి? ఇద్దరును కలసియే ఉండిరాయెను. కుమారస్వామి? అది కాదండీ! నాకెందుకో వివాహము చేసికొన వలయునని ఉన్నది. నేను చేసికొందును. పంక, దానికి కారణము నాకు తెలియును. ఇంటి వద్ద తల్లియు తమ్ములు నానా కష్టములు పడుచున్నారు. పెండ్లియైనది తనకు గొంత యధికారము కలుగును గదా? వారి కేదో కొంత పంపించుచుండవచ్చునని, నేను మాత్రమప్పు డప్పుడు సాహాయ్యము చేయుట లేదా? నెలనాళ్ళయినది, ఏబది రూకలు పంపించి, కుమా: ఆ ఏబది రూకలు వారికున్న అప్పులు తీర్చుటకే సరిపోయెను. మఱల ఇల్లు గడవవలదా?

పంక : నేను మాత్రము డబ్బు ప్రోగు చేసికొని కూర్చున్నానా?

కుమా : అదిగో చూడండి, తన కూతునకు జీతము కట్టవలయునన్నచో నిట్లనువా?

పంక: నీకు జీతము కట్టుటకు మాత్రమంటివా?

కుమా : అది అంతయు నెందుకు? మీరు శ్యామలను నాకిత్తు, నన్నారు గదా? ఆ మాట మీద వెనుకకు పోరు కదా! శ్యామల ఎట్లనయినను



న్యాయపీఠం



బి.బి.రావు. ఎమ్.ఎ.ఎల్ఎల్.బి.

ఇల్లు తగులబెట్టినందుకు శిక్ష

రాజస్థాన్‌లో సికారి అనే పట్టణం ఉంది. దానికి దగ్గర్లో ఒక పల్లె వుంది. 1975 సంవత్సరం 28వ తేదీన జోర్‌సింగ్ వెళ్ళి హరిదయాల్ భార్యను పశువులను కాయడానికి రాము ఎందుకు రాలేదని అడిగాడు. రెండు నెలల జీతం 20 రూపాయలు ఇవ్వలేదని అందుకే రాము రాలేదని హరిదయాల్ సింగ్ భార్య చంపా చెప్పింది. జోర్‌సింగ్ కోపంతో రెచ్చిపోయాడు. హరిదయాల్‌సింగ్ గడ్డి ఇంటికి నిప్పు పెట్టాడు. ఇల్లు కాలిపోతున్నది. హరిదయాల్ సింగ్, రాము మంటలు చూసి పరుగెత్తుకొని వచ్చారు. ప్రక్కవాళ్ళు కూడా వచ్చారు. జోర్‌సింగ్ తాను ఇల్లు కాల్చివేసినట్లు కేకలు వేశాడు.

పోలీసులు భారత శిక్షాస్మృతి సెక్షన్ 436 క్రింద కేసు పెట్టారు. జడ్జిగారు జోర్‌సింగ్ నేరం చేసినందుకు రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు జోర్‌సింగ్ హైకోర్టుకు అప్పీలు పెట్టుకున్నాడు. ప్రాథమిక సమాచార నివేదిక (ఎస్. ఐ. ఆర్.) ఆలస్యంగా పోలీసులు నమోదు చేశారని డిఫెన్స్ వాదనను హైకోర్టు త్రోసి పుచ్చారు. ఇంటిని తగులబెట్టినట్లు బలమయిన సాక్ష్యాలు ఉండటం వలన జోర్‌సింగ్ నేరం చేసినట్లు ఋజావు అయినది. కనీసం శిక్ష తగ్గించవలసిందని డిఫెన్స్ తరఫున విన్నవించుకున్నారు. హైకోర్టు ఈ అభ్యర్థనను మన్నించలేదు. పట్టపగలు జోర్‌సింగ్ దౌర్జన్యంగా హరిదయాల్‌సింగ్ ఇంటిని తగుల బెట్టాడు. రామును పశువులు కాయడానికి పంపవల సినదని బలవంతం చేయడానికి ఈ పని చేశాడు. ఎవ్వరూ ఏమీ చేయలేరనే ధీమాతో ఈ విధంగా చేశాడు. రామును ఓ బానిసగా చూశాడు. పేద ప్రజలపై ధనికులు ఈ విధంగా చేస్తున్న అత్యాచారాలకు కఠిన శిక్ష విధించటం న్యాయం అని హైకోర్టు తీర్పు చెప్తూ 1986లో అప్పీలు కొట్టి వేశారు. □

నా భార్యయె గదా! అది యిప్పుడైననేమి? ఇంక నాలుగేండ్లకయిన నేమి?

పంక : పెండ్లి అయినచో దాని నగలమ్ము దమనియా?

కుమా : దాని నగలమ్మదమని కాదు. హరిశ్చంద్రుని వలె దానినే అమ్ముదమని.

అందరును పక పక నవ్విరి. అంతటితో మాటలు నవ్వుల లోనికి దిగెను. అసలు పిలిచిన వ్యవహారమట్టులుంచి లోకాభిరామాయణము మొదలుపెట్టిరి.

పంక : రాధాపతిగారిని మీరెఱుగుదురా?

ధర్మా : కొంచెమెఱుగుదును.

శ్యామ : ఆయన ఇప్పుడీ ఊరనే ఉన్నాడు.

ధర్మా : నేను రెండుమూడు సారులు చూచితిని.

పంక : అయినచో వారి కథ అంతయు మీకు తెలియునన్న మాటయే

ధర్మా : నాకు తెలియదే.

పంక : చాల కథ యున్నది. మొదట మహారాష్ట్రపు పిల్ల. తరువాత ఒక లేవదీసికొని వచ్చిన ఆవిడ – ఇపుడు మన గ్రామదేవత.

ధర్మా – అనగా?

కుమా– (తెగనవ్వును) మంగమ్మండీ, మంగమ్మ! రామేశ్వరి ధర్మా– కొంచెము వినసొంపుగనే ఉన్నది చెప్పండీ.

శ్యామల అచటి నుండి లేచిపోయెను. కుమారస్వామియు కదలిపోయెను. ధర్మారావునకు పోవలె ననిపించినది కాని పంకజమ్మ కథ ఆరంభించుట చేత నతడవు ననక కాదనక కూర్చుండెను.

పంక : ఏడెనిమిదేండ్ల క్రింద మన దేశమునకు బొంబాయి నుండి ఎవరో సంగీత పాటకులు వచ్చిరి. వారిలో ఒక పిల్ల ఉన్నది. ఆమెను రాధాపతిగారు వరించిరి. ఈయన వారి వెంటపడెను. వారును చాల తెలివికలవారు. ఈ రీతిగా ఆ పిల్ల కొరకు వచ్చిన వారు వారి కడ అది వరకే ముప్పురు నలువురుండిరట. ఆమె తండ్రి లౌక్యముగా వీరినందరిని గౌరవించును. ఒకరితో నొకరు మాటాడకుండ చేయుచు, వీరందరి చేతను పనులు

వీరెవరు?

ఎవరు మనవాడు?
ఎవరు పగవాడు??
ఎవరు మానవుడు???
ఎవరు దానవుడు????

అసలు మనసు కలిస్తే మనవాడు!
మనసును విరిచేస్తే పగవాడు!!
అసలు మనసుంటే మానవుడు!!!
అది లేకుంటే దానవుడు!!!!

–శుద్ధపల్లి వెంకటకృష్ణమూర్తి

వేయిపడగలు

వెయించుకొనుచుండునట. ఆ అమ్మాయి పేరు బిజిలీ. వీరందరును భోజనము వారి యింటనే. అప్పుడప్పుడామె తండ్రి వీరి వద్ద డబ్బప్పు తీసికొనును. అది మరల మామగారిని వీరడుగుటకు నోరాడదు. ఆమెతో వీరెవ్వరును ప్రసంగించుటకే వీలులేదు. తండ్రి వీరితో కలసియే ఉండును. సంగీత సభలు జరిపినపుడామె సంగీతము పాడి లోనికవతరించినంతనే వీరందరామెను షేక్ హాండు లిచ్చెదరు. సంగీతమును ప్రశంసించి మెచ్చుకొనుచు ఉంగరములు కాని, వెలగల చీరలు కాని చదివింతురు. రాధాపతి యీ రీతిగా వారి వెంట ఏడాది తిరిగెనట. ఈ ఏడాదిలో అతడు వారికి లక్షాధికారి వలె కనిపించవలెనని ఎంతయైనను వ్యయము చేసినాడట. ఎనుబది యెకరముల నిక్షేపము వంటి మాగాని ఎక్కడిదక్కడికి తెగనమ్మి వేసెను. ఆ ఒక్క ఏడాదిలో పాతిక వేలు ఖర్చు పెట్టెనట. నాకీ సంగతి అంతయు తెలియదు. ఆయనకు నాకును పరిచయము కూడ లేదు. ఆయన స్నేహితుడొకడున్నాడు– రంగావధాని అని ఆయనది నెల్లూరు. నేను మొన్న మా పొలము మీది డబ్బు తెచ్చుకొనుటకు నెల్లూరు పోగా ఇది అంతయు రంగావధాని కథ వలె చెప్పెను. ఒకనాడు రాధాపతి ఆ పిల్ల తండ్రిని పిల్లనిమ్మని అడిగెనట. అతడు "మీ ఆస్తియప్పుల వైనమంతయు నాకు వ్రాసి యి"మ్మనగా ఈయన తానొక జమిందారుననియు, తనకు పది ఊళ్ళున్నవనియు చెప్పెనట. ఊళ్ళ వైనము వ్రాసిచ్చుచు నూజివీడు తనదేనని వ్రాసెనట. ఆమె తండ్రి వాకబు చేయగా నూజివీడు రాధాపతిదేనని తెలిసెను" అని పంకజమ్మ నవ్వనారంభించెను. ధర్మారావును నవ్వెను.

ధర్మా : తరువాతనేమయ్యెను?

పంక : ఏమైనది? వారి వద్దనొక వస్తాదున్నాడట. వాడొక రోజున కర్ర పుచ్చుకొని రాధాపతి వెంట పడినాడట. ఈయన "బ్రతుకు జీవుడా" అని బయటపడి హైదరాబాదు బండి యెక్కెను. అప్పటికి మూన్నాళ్ళ నుండి అతనికి తిండిలేదట. చేతిలో చిల్లిగవ్వలేదట. అంత జుట్టు, ముడి వేయుటకు వలులేనిది, మూన్నాళ్ళు దువ్వకపోయిన ఎట్లుండనో ఊహించుకొనుడు. "పంకజమ్మ పగలబడి నవ్వసాగెను. ధర్మారావు మొగము చిట్లించుకొనెను. మరల కథ ఆరంభింపబడెను. "ఆయన యదృష్టమా యని "వాడి స్టేషను"లో అతనికొక యువతి కనబడెను. ఆమె యాంధ్రస్త్రీ. కాశీ విశ్వవిద్యాలయములో ఆమె యఫ్. ఏ. చదువుచుండెనట. ఇప్పుడామె ఏలూరులో స్త్రీల ట్రియినింగు పాఠశాలలో ఉపాధ్యాయినిగా ఉన్నది. ఆమె యితనిని చూచి "మీరెవ"రని అడిగెను. అతడు తన పేరు చెప్పగానే ఆమె అతని పేరిదివరకే ఎరింగి ఉన్నది కాన చాల గౌరవించి, యిద్దరును బెజవాడకే వచ్చుచుండిరి గాన, కథా ప్రసంగములోనికి దిగిరి. రాధాపతి యెత్తులమారి. గంట సేపటిలో పద్మావతి యాయనను "టాగూరు" కన్న గొప్పవాడనుకొనెను. ఆమె కొని తెచ్చుకొన్న ఫలములన్నియు ప్రభువారగించెను. ఒక స్టేషనులో కాఫీ త్రాగెను, ప్రాణములు చేరుకొన్నవి. మరి రెండు స్టేషనులు గడచులోపల పద్మావతి ప్రాణములకు రాధాపతి కన్న రసికుడు గాని, ధనవంతుడు గాని, కవిగాని, పండితుడు గాని, పేరు మోసిన ఆంధ్రుడు కాని మరియొకడు లేదని అనిపించెను ఆమెకు చదువు



ఆ బెణుకుకు
స్ట్రాంగ్ చికిత్స
అత్యంతావశ్యం
అమృతాంజన్
మిక్కిలి బాధాకరమైన నొప్పులకు

మరి రెండేండ్లు మిగిలెను. ఆ మరి రెండేండ్లు రాధాపతి ఖర్చు మీదనే చదువు గడచెను. అతడు కాశీ నగరమునకు పోవుచు వచ్చుచుండెను. ఇద్దరును రెండవ తరగతిలో గాని ప్రయాణమే చేయలేదట. వారు వివాహము చేసుకొందురని లోకమునందు వ్యాపించెను. పద్మావతి చాల చాల చిత్రకత్తె, రెండేండ్లు రాధాపతి చెప్పినట్లెల్ల వినెను. తరువాత ఆమె ఎల్. టి. గూడ పరీక్ష యిచ్చెను" అని పంకజమ్మ సిగ్గు నభినయించ నారంభించెను.

ధర్మారావు "తరువాతనేమైన"దని అడిగెను– "ఆమె గర్భము ధరించెను. అప్పటి నుండి పద్మావతికి భయమైనదట. రాధాపతి "భయ మెందులకు మన మిద్దరము వివాహ మెట్లును చేసికొందుము గదా" అనెను. పద్మావతికి రాధాపతిని వివాహము చేసికొనవలెనని లేదు. కాల క్రమేణా రాధాపతి సర్వ వ్యవహారము ఆమెకు తెలిసెను. అతని కించుమించుగా అప్పటి కేబదివేల అప్పుయ్యెను. క్రొత్త అప్పులు పుట్టుట లేదు అందులో పదునేనువేలు మర్వాడీ యప్పు. అన్నిటికన్న అది ముందఱ న్యాయస్థానమున దాఖలగునట్లు తోచెను. యిది ఆస్తి విషయము. అతడు పట్టభద్రుడైనను ఉద్యోగము చేయుట కభిలషించడు. "మొక్కయై వంగనప్పుడు మ్రానై వంగునా?" అన్నట్లు వ్యవహారమింత దూరము వచ్చిన తరువాత ఉద్యోగమేమి చేయును? రాధాపతి



మచిలీపట్నంలో లయినెస్ క్లబ్ ప్రాంతీయ మహాసభలో బానర్ ప్రజెంటేషనులో బందర్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి చిత్తర్వు లీల, కార్యదర్శిని శ్రీమతి జి. సరస్వతి ట్రజరరు డి. ఆర్. ఆర్. దేవి, క్లబ్ సభ్యురాండ్రని చిత్రంలో చూడవచ్చు

వేయిపడగలు

సంస్కృతాంధ్రములు పెద్దయు చదివినవాడు కూడగాదని ఆమెకు తెలిసెను. పాండిత్యమునందు బహిరాడంబర మెక్కువ, లోతు తక్కువయు నట. అంతేనా? మీకు దెలియునుగదా?" అని ఆమె అనెను.

ధర్మారావు "నా కాయనతో పరిచయము చాల కొద్ది. నే నాయనను గలిసికొనుట కది రెండవసారి. పరిచయమన్నది యీ యూరు వచ్చిన తరువాతనే జరిగినది. లోకము పండితుడనియే చెప్పుకొందు" రనెను. ఇంతలో శ్యామల దీపము తెచ్చెను. ధర్మారావు "ఇంతకు నా సంబంధము చెడిపోయె నన్నమాట" అనెను. పంకజమ్మ "అంతియే కాదండి. ఆమె చిన్నపురి పోయి అచట ప్రసవించి పిల్ల నెవరికో అమ్మివచ్చెను; ఆ సంగతి ఎవరికిని తెలియదు. ఆమె తరువాత నితడు వివాహ ప్రస్తావన చేసినప్పుడు "నే నాజన్మ బ్రహ్మచారిణిగా ఉందును. వివాహమాడ"నని చెప్పినట! ఇతడును చాల విధముల ఆమెను బెదరించి లొంగదీయ జూచెను. కాని యీ కాలమున దక్కువదిన్న వారెవరు? చివర కిద్దఱకు బెడిసిపోయెను. ఈయన ఆస్తి అంతయు ఋణదాతలు వేసికొనిపోయిరి, ఈయనకు కొంచెమో గొప్పయో మిగిలినదో లేదో?" అనెను. కుమారస్వామి కూడ లోనుండివచ్చెను.

పంకజమ్మ; "మీకు ప్రొద్దు పోవుచున్నది. తరువాత మంగమ్మ కథలెండి; అబ్బాయీ! ధర్మారావుగారికి లాంతరు చూపించుము" అనెను. ముప్వురును ధర్మారావును సాగనంపిరి. ధర్మారావు దారి వెంట ఒంటరిగా పోవుచుండెను. రాత్రిజాము ప్రొద్దుపోయెను. రోడ్డుమీద జనము తిరుగు చున్నను సందులన్నియు నిర్జనములుగా ఉన్నవి. అతడు పోవుచు "మాకును ఎప్పుడో విద్యుద్దీపములు వచ్చును" అనుకొనెను.

(ఇంకా ఉంది)

సంక్రాంతి సందర్భంగా బొంబాయి ఆంధ్ర మహాసభ కళాకారులు రెండు హాస్య నాటికలు ప్రదర్శించారు. శంకరమంచి పార్థసారథి రచించిన "పూజకు వేళాయెరా", డి. ఫణీంద్ర రచించిన "ఛాన్స్" ఏ. టి. కుమార్ దర్శకత్వంలో ప్రదర్శింపబడ్డాయి. చిత్రంలో "పూజకు వేళాయెరా" నాటికలో ఏ. టి. కుమార్, దబ్బుర్తి, ఏ. కె. మూర్తి, కె. రామోజీరావు, శ్రీమతి సువర్ణ వాణి, ఎస్. కె. కుమార్, ఆర్. సతీష్‌లను చూడవచ్చు.



దూరదర్శనం

లత



జిందగీ

అమృతాప్రీతమ్ చౌదరిగారు ఒక ప్రియురాలి చేత పిలువబడి హోటలు గదికి వెడతాడు ఆమె అండర్‌వేర్ హాండ్‌బాగ్ ముట్టుకుని ఆనందించటమే కాక పీపింగ్ టామ్ లాగా కంతలోంచి చూస్తాడు.

ఆమె చనిపోయి ఉంటుంది. కొద్దిపాటి పశ్చాత్తాపంతో భార్యతో మాట్లాడుతుండగా పోలీసు వాను ఆగుతుంది.

మరో చోట చనిపోయిన పిల్ల కుటుంబంలో మరో పిల్లా తల్లీ పినతండ్రో ఎవరో ఉంటారు. ఇంతలో పోలీసులు చావు వార్త తెస్తారు. జర్నలిస్టు సూరజ్ దగ్గర ఒక పిల్ల పని చేస్తూ ఉంటుంది – నవల గదా చాలా పాత్రలు ఉన్నాయి. ఈ భాగం కొంచెం పరవాలేదు

కాంతిపథం అను శీర్షికన అప్పు – అనే నాటిక

గాసుదాకరరెడ్డి పటేలు తాన మల్లేశ తండ్రి మూడు ఎయ్యిలు అప్పు తీస్కున్నడు ఇప్పుడు గాసుధాకరరెడ్డి అప్పు అన్నా కక్కు మల్లేశని బాయి మీద జీతం కుంచుకున్నాడు దీనికి పరిష్కారం ఆ వూర్తి బడిపంతులు తాన పంచాయితీ చేసినారు బహానతు ఇవ్వాలని మల్లేశ అన్నాడు పిచ్చ- ్ మిగతాది ఈ లాటి నాటకాలు- అంటే భూస్వామి పాలేళ్ళ గోల చాలా వచ్చాయి. భూస్వామి బహుదుర్మార్గుడు పాలేరు మంచివాడు

తమస్

గోవింద్ నిహలానీ ఒకే హుక్కా పీల్చే హిందువులూ ముస్లిములూ విడిపోవటానికి కారణం ఇంగ్లీషు వాళ్ళ పుణ్యం. పందిని చంపి ముస్లింలకి కోపం- ఆవుని చంపి హిందువులకి కోపం యజ్ఞ గుండంలో కోడిని పడేయటం చేశారు ఒక విధంగా కాంగ్రెస్ ముస్లింలీగు పార్టీలు కూడా

ముసల్మాను ఫకీరుకీ హిందూ సాధువుకీ కూడా ఇరు మతాల వారూ నమస్కరించే వారు మసీదుల్నీ మందిరాల్నీ గౌరవించే వారు మరో తరం వచ్చేసరికి మార్పు వచ్చింది. ఇదీ బునియాద్ లాటిదే కాని ఈ చరిత్ర మరిచిపోవాలి జ్ఞాపకం చేసుకోరాదు



'తమస్'లో ఒక దృశ్యం

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రూపకం

ఈ ఇంగ్లీషు రూపకంలో బెంగాలీ పాటలు ఉన్నాయి – రామకృష్ణుడికి వార్ధక్యం లేదు. వివేకానందుడికి పరిణతి లేదు. మాట్లాడిన ఇంగ్లీషు నా మొహంలా ఉంది.

భగవంతుడిని చూపమని రామకృష్ణుడిని వివేకానందుడు అడిగినప్పుడు కొన్ని వెలుగు చక్రాలూ అణువులూ చూపించారు. ఆ తరువాత డివైన్ మదర్ మీద నాకు నమ్మకం లేదంటాడు వివేకానందుడు.

నాకు వివేకానందుడి ఫోటో అంటే అభిమానం తలపాగా చారెడు కళ్ళూ చేతులు కట్టుకు నుంచోడం వగైరాలు- ఇందులో వివేకానందుడు రాజబాబుకి తలపాగా చుట్టినట్టుగా ఉన్నాడు.

అవినీతిని అరికడదాం

ఒక రిటైరయిన కరెక్ట్ ఆఫీసరు పింఛను కోసం బయలుదేరతాడు వాటర్ వర్క్సు వారి మాన్‌హోల్ మీద మూత ఉండదు అది చెపితే ఆఫీసరు కసురుతాడు

బస్సులో ఎనభై పైసలకి టికెట్ అయితే పది పైసలు తక్కువయినయి- కండక్టరు నలభై పైసలు తీసుకుని టికెట్టు ఇవ్వడు

స్క్వాడ్ వచ్చి ఆయనకి పదిహేను రూపాయలు ఫైను వేస్తాడు కొడుక్కి ఫోను చేసుకుందామంటే అవతల వాళ్ళు తిడతారు.

ఫోనువాడు రెండు రూపాయలు అన్యాయంగా తీసుకుంటాడు. పాపం నడుస్తూ కారు కింద పడతాడు. అవినీతిని అరికడదాం అనుకోటం కూడా ప్రమాదమే □

1987 లో క్రీడారంగం : ఒక సమీక్ష

1987 సంవత్సరము గడిచి పోయింది. ఇతర రంగముల వలే క్రీడా రంగములో సాధించిన అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర స్థాయిలలో ప్రగతి




సునీల్ గవాస్కర్

సమీక్షించుట అలవాటు. గడిచిన సంవత్సరము అంతర్జాతీయ క్రీడారంగములో వివిధ క్రీడల యందు ప్రమాణము పెరుగుట, నూతన రికార్డులు నెలకొల్పటం జరగగా, జాతీయ, మన రాష్ట్ర స్థాయిలో అభివృద్ధి కనిపించలేదు. ఈ నాటి అంతర్జాతీయ క్రీడారంగములో సాధించ బడుచున్న ప్రగతి, నెలకొల్ప బడుతున్న రికార్డులు పరిశీలిస్తే మనదేశం ఎప్పటికైనా అంతర్జాతీయ ప్రమాణములకు ఏ ఒక్క క్రీడలో నైన చేరగలదన్న ఆశ కనిపించడం లేదు. ఇక మన రాష్ట్ర పరిస్థితి మరింత విచార కరంగా ఉంది. ఉదాహరణకు ఎథలిటిక్స్‌లో అంతర్జాతీయ రంగంలో పదవస్థానములో యున్న మహిళల రికార్డు కన్నా మన పురుషులు ఎంతో దూరములో ఉన్నారనటం అతిశయోక్తి కాదు.

అంతర్జాతీయ క్రీడారంగము


రోమ్‌లో జరిగిన ప్రపంచ ఎథలిటిక్స్ పోటీలలో అనుకోని సంఘటనలు జరిగాయి. విశ్వ ఎథలిటిక్ రంగంలో అగ్రగాములుగా భావించబడిన అమెరికా

గీత్‌సేథి



సంయుక్త రాష్ట్రాలు, సోవియట్ రష్యా ద్వితీయ, తృతీయ స్థానములు పొందగా మ్యూనిచ్ ఒలింపిక్స్‌లో సంచలనం సృష్టించిన తూర్పు జర్మనీ పది స్వర్ణ, 11 రజిత, 10 కాంస్య పతకములు సాధించి ప్రథమ స్థానము పొంది క్రీడారంగ మేధావుల అంచనాలు తారుమారు చేసినది. తొమ్మిది బంగారు, అయిదు రజిత, అయిదు కాంస్య పతకములతో యు. ఎస్. ఏ. ద్వితీయస్థానం, ఏడు బంగారు, 12 రజిత, 6 కాంస్య పతకములతో సోవియట్ రష్యా తృతీయ స్థానము పొందాయి. తూర్పు జర్మనీ జట్టు మహిళల విభాగములో అఖండ విజయాలు పొందినది.

పురుషుల 100మీ. పరుగులో కెనడాకు చెందిన బెన్‌జాన్సన్ 9.83 సెకండ్లలో పరుగెత్తి స్వర్ణ పతకము గెల్చి, క్రొత్త రికార్డు నెలకొల్పాడు. అమెరికా వాసి, సంచలనాత్మక ఎథలెట్ కారల్ లూయీస్ 9.93 సె. లలో పరుగెత్తి రజత పతకము పొందాడు. 400 మీ. హర్డిల్సులో ఎడ్విన్ మోసెస్



విశ్వనాధన్ ఆనంద్

47.46 సె. లలో పూర్తి చేసి నూతన రికార్డు నెలకొల్పాడు. అదే దేశానికి చెందిన డానీహరీస్ (47.48 సె.) రజత పతకము పొందాడు. మహిళల హై జంప్‌లో బల్గేరియాకు చెందిన కొసాడి నోవా 2.09 మీటర్లు ఎత్తుదూకినూతన ప్రపంచ రికార్డు సృష్టించినది.

అతి చిన్న దేశం అయిన కెన్యా మూడు స్వర్ణ పతకాలు గెల్చి ఆశ్చర్య పరిచినది. 800 మీ: పరుగులో కొంఛెల్లా, (1.43.06) 10,000 మీ. లలో కిప్‌కోయిబ్ (27.38.63) మారథాన్ పరుగులో డగ్లస్ వక్కిహరూ (2.11.48) లు గెల్చారు. అలాగే సోమాలియా క్రీడాకారుడు అబ్ది బిల్ 1500 మీ. (3.36.80) బంగారు పతకం గెల్చాడు. మొరాకోకు చెందిన సయద్ అవోటా 5,000మీ (13. 26. 44) స్వర్ణ పతకము గెల్చాడు. గత సంవత్సరపు ఉత్తమ

ఎథలెట్‌గా అవోటా గుర్తింపు పొందాడు. 2000 మీ., 5000 మీ. లలో ప్రపంచ రికార్డులు నెలకొల్పుటయే గాక 2 మైళ్ళ పరుగుల్ 8 ని. 13.45 సె. లలో పూర్తి



పి. టి. ఉష

చేసి సంచలనం సృష్టించాడు. అంతర్జాతీయ అమెచ్యూర్ ఎథ్లిటిక్ ఫెడరేషన్ ఇండోర్ ఎథలిటిక్ పోటీల రికార్డులను ప్రథమ సారిగా గుర్తించినది. మహిళల విభాగములో యు. ఎస్. ఏకు చెందిన జాకీ జాయనర్ – కెర్సీ ఉత్తమ క్రీడాకారిణిగా ఎంపిక అయినది. లాంగ్ జంప్ (7.36 మీ.), హెప్తలోతన్ (7128 పా.) లతో బంగారు పతకములు సాధించినది.

టెన్నిసు రంగములో ఇవాన్ లెండిల్ నెం 1 స్థానము నిలబెట్టుకొనగా, మహిళల విభాగములో 18 ఏళ్ళ పశ్చిమ జర్మనీ కన్య స్టెఫీగ్రాఫ్ ప్రథమ స్థానము నవ్రతిలోవా నుండి కైవసం చేసుకున్నది. గత అయిదేళ్ళుగా ప్రథమ స్థానములో యున్న నవ్రతిలోవా (31 ఏళ్ళు) ఓటమి పొందింది. మైక్‌టైసన్ అంతర్జాతీయ బాక్సింగ్ ఫెడరేషన్ ఛాంపియన్ టానీటక్కర్‌ను ఓడించాడు. టైసన్ మూడు మేజర్ హెవీ వెయిట్ విజయాలు సాధించాడు. థామస్ హెరన్స్ మిడిల్ వెయిట్ టైటిల్ కైవసం చేసుకున్నాడు.

మైక్‌టైసన్





రమేష్ కృష్ణన్

జిమ్నాస్టిక్స్‌లో నూతన తార వెలసింది. రుమేనియా వాసి, 14 ఏళ్ళ అరోలియా దోబ్రే ప్రపంచ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్ షిప్ (రోటర్‌డాం) ఆల్ రౌండ్ టైటిల్ గెల్చినది. పురుషుల విభాగములో యిదివరకటి విజేత, రష్యాకు చెందిన దిమిత్రీ బిలోజెర్చ్కోవ్ తిరిగి ప్రథమ స్థానము నిలబెట్టుకున్నాడు. ప్రపంచ మోటారు పోటీలలో నెల్సన్ పిక్వట్ మూడవ సారి ప్రథమ స్థానము సాధించాడు. ఐర్లండుకు చెందిన స్టీఫన్‌రోచి గిరో–డి– ఇటాలియా, టూర్–డి–ఫ్రాన్స్, వరల్డ్ ఛాంపియన్ షిప్ రోడ్ రేసుల సైకిలింగ్ పోటీలతో విజయం పొంది ప్రథమ స్థానము పొందాడు.

ప్రపంచ రగ్బీ కపను న్యూజిలాండ్ సాధించగా, ఒకరోజు ప్రపంచ క్రికెట్ ఛాంపియన్‌షిప్ (రిలయన్స్ కప్) ఆస్ట్రేలియా మొదటిసారి గెల్చింది. గత అయిదేళ్ళుగా స్క్వాష్ సర్క్యూట్‌లో నెం. 1 గా



ఉన్న జహంగీర్‌ఖాన్ 18 ఏళ్ళ జన్షర్‌ఖాన్ చేతిలో ఓటమి పొందాడు


డెన్నిస్ కాన్నర్స్ స్టార్స్ అండ్ స్ట్రైప్స్ అమెరికన్ కప్ పడవల పోటీలో గెలిచాడు గోల్ఫ్‌లో రైడర్ కప్ టీమ్ గెల్చింది

తొమ్మిది ఏళ్ళుగా (1978 నుండి) ప్రపంచ డికేత్లాన్ ఛాంపియన్‌గా ఉన్న గ్రేట్ బ్రిటన్‌కు చెందిన డాలీ థామ్సన్ ప్రపంచ పోటీలో ఓటమి పొందింది మన పి టి ఉష ఏదో సాదించుతుందని ఆశించిన వారికి నిరాశ కలిగించింది

మన దేశంలో

రిలయన్స్ కప వరల్డ్ కప్ క్రికెట్ ఛాంపియన్‌షిప్ సెమి ఫైనల్సులో మనదేశం ఓటమి నిరాశ కలిగించినది. క్రికెట్ లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ 10,000 పరుగులు టెస్టు పోటీలలో సాధించి ప్రపంచ రికార్డు నెళకొల్పాడు. 34 టెస్టు పోటీ లలో సెంచరీ రికార్డు నెలకొల్పిన గవాస్కర్ ఒకరోజు పోటీలో గత ఏడాది సెంచరీ చేసాడు. వరల్డ్ కప్ బొంబాయి సెమీ ఫైనల్సు తర్వాత ప్రథమశ్రేణి పోటీలనుంచి గవాస్కర్ 'రిటైర్' అయాడు.

మన బంగారు లేడి పి. టి. ఉష సింగపూర్‌లో జరిగిన ఆసియా ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీ లలో మూడు స్వర్ణ, ఒక రజిత పతకం సాధించినది. మన దేశ అగ్రగామి శ్రీ డాకారిణి అయిన పి. టి. ఉష రోమ్ ప్రపంచ ఎథలిటిక్ పోటీలలో నిరాశ కలిగించినది.



బెన్‌జాన్సన్

రాబోవు సియోల్ ఒలింపిక్స్‌లో పతకము సాధించాలనే పట్టుదల ఆమెలో కనిపిస్తున్నది. కేరళలో జరిగిన జాతీయ క్రీడోత్సవాలలో కాలు బెణుకుటవలన పాల్గొనకపోవుట క్రీడాభిమానులకు కేరళ వాసులకు నిరాశ కలిగించినది.

18 ఏళ్ళ మద్రాసు విద్యార్థి విశ్వనాథన్ ఆనంద్ ఫిలిప్పైన్స్‌లో గల బగియోసిటీలో ప్రపంచ జూనియర్ చదరంగ ఛాంపియన్‌షిప్ గెల్చాడు. ఇటీవల గ్రాండ్ మాస్టర్ టైటిల్ పొందాడు. అనుపమ అభయంకర్ హైదరాబాద్‌లో జరిగిన ఆసియా మహిళల చదరంగం ఛాంపియన్‌షిప్‌లో విజయం పొందినది.

గీత్‌శేఠీ బెల్‌ఫాస్ట్‌లో జరిగిన ప్రపంచ అమెచ్యూర్ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్‌లో ఢిల్లీలో సాధించిన విజయాన్ని (1985) నిలబెట్టుకున్నాడు

టెన్నిస్‌లో సిడ్నీలో ఆస్ట్రేలియాపై విజయం పొంది మన జట్టు డేవిస్‌కప్ ఫైనల్సు చేరినది కాని స్వీడన్‌చే ఫైనల్సులో పరాజయం పొందుట నిరాశ కలిగించినది మన రమేష్ కృష్ణన్ ఆసక్తి కలిగించగల టెన్నిస్ ఆటగాడుగా గుర్తింపు పొందాడు

కేరళ రాష్ట్రములో ద్వితీయ జాతీయ క్రీడోత్సవాలు డిసెంబరు 20 నుండి 28 వరకు జరిగాయి కేరళ వివిధ క్రీడలలో విజయం సాదించి



స్టెఫీగ్రాఫ్

ప్రథమ స్థానము పొందినది ఆంధ్రప్రదేశ్ పురుషుల వాలీబాల్, సైకిలింగ్‌లలో స్వర్ణ పతకములు సాదించినది

కలకత్తాలో జరిగిన 'శాఫ్ గేమ్స్'లో మన విజయాలు అంతర్జాతీయ క్రీడా రంగములో మన స్థాయిని పెంచవు

మన రాష్ట్రములో

క్రీడా రంగములో సాధించిన ప్రగతి ఏమి లేదని చెప్పవచ్చును ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్‌ను రద్దు చేసి 'స్పోర్ట్స్ అదారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' నెలకొల్పబడినది మనము జాతీయ స్థాయిలో గుర్తింపు పొందగల క్రీడాకారులను రూపొందించలేకపోయాము ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ నిర్వహణలో ఎట్టి మార్పు లేదు ఒకే



వ్యక్తి పరిపాలన వలన వివిద క్రీడా సమాఖ్యల మధ్య అవగాహన లేకుండా ఉండి అభివృద్ధి కుంటుపడుతున్నది విశాఖపట్నంలో తొమ్మిదేళ్ళ తర్వాత క్రీడాంగణము నిర్మాణము పూర్తి చేసుకొని (నిజముగా నిర్మాణము పూర్తి అవలేదు) వెస్టిండీస్‌తో క్రికెట్ పోటీ నిర్వహించుకున్నాము. ఆంధ్రులు అంతర్జాతీయ క్రీడా రంగములో పతకములు సాదించు అవకాశము యిప్పటి పరిస్థితులు ఇలాగే కొనసాగితే కష్టమేనని చెప్పవచ్చు

-ముకరమ్

వారఫలం

4-3-1988 శుక్రవారం నుండి 10-3-1988 గురువారం వరకు

మేషం: మీయింట శుభం జరుగనున్నది గురుడు అనుకూలుడు. మాటకు విలువపెరుగుతుంది. సభాగౌరవమున్నది. వృత్తి గౌరవాస్కారవారం. ముద్రణా యంత్రాంగాన పనిచేసేవారికి అనుకూలం. స్త్రీలకు: సుఖసంపత్తులు, ఆదాయవృద్ధి.

వృషభం: సభా గౌరవం కొందరకు, ఉద్యోగావకాశం కొందరకు. 'శని'గ్రహానుకూలత కొందరకు, అనుకోకుండా ధన లబ్ధి కొందరకు, నూతనావకాశాలు కొందరకు లభించుట నిశ్చయం. స్త్రీలకు: ధాన్యవసతి, కొందరకు చలనచిత్ర రంగానుకూలం.

మిధునం: నాలుగు విధాల మేలైనదినం. కళారంగానుకూలం. సభా మర్యాద చేకూరుతుంది కొందరకు పత్రికాదరణకు అనుకూలం. వ్యాపార లోపంలేదు. స్త్రీలకు: వృత్తి అనుకూలం, సభాగౌరవం, పత్రికా గౌరవం చేకూరుటకు అస్కారం గ్రహించండి.

కర్కాటకం: రాజకీయవాదులకు మేలైనవారం. వారమంతా శ్రేయోదాయకం. వృత్తిరీత్యా వికాసం. సుఖశాంతులు. రాజకీయంగా పైవారి ఆదరణ లభిస్తుంది. ప్రయాణించండి, యత్నించండి స్త్రీలకు: ధనలబ్ధి, వృత్తి వికాసం, ముఖ్యుల ఆదరణ.

సింహం: వివిధ రంగాలవారికి అనుకూలం. వస్త్ర వ్యాపారులకు అనుకూలం. రాజకీయవాదులకు మేలైనవారం ప్రభుత్వపరంగా రావలసిన డబ్బు అందక తికమకపడుతారు. వృత్తి వికాసానికి దోవదొరుకదు. స్త్రీలకు: ఆదాయం, కార్యానుకూలం, శుభప్రస్తావనలు.

కన్య: ఒకానొక వ్యవహారంలో మీకే అనుకూలం అది చిత్రరంగవిషయం కావచ్చు, వ్యాపార విషయం కావచ్చు. ప్రభుత్వపరంగా జరుగవలసిన పనులు సానుకూలమయ్యే వారం. స్త్రీలకు: వ్యవహార విజయం, వ్యాపారానుకూలం గ్రహించండి. వస్తుసేకరణకు దిగండి.

తుల: మీయింట శుభం జరుగనున్నది మీ మాటలు నలుగురులో పేరు ప్రతిష్ఠలు ఏర్పడుతాయి. కృషియందు లోపం లేకుంటే అన్ని రంగాల వారికి అనుకూలం. స్త్రీలకు: విద్యా విషయంగా అనుకూలం. నూతనోద్యోగం సంభవం.

వృశ్చికం: రాజకీయంగా సర్వానుకూలత వారమని చెప్పరాదు. ఉద్యోగరీత్యా సదవకాశాలున్నాయని చెప్పరాదు. కొందరకు ఉద్యోగ పతనానికి దారితీసే సమయం. స్త్రీలకు: రాజకీయంగా అనుకూలవారం. ఉద్యోగమందు జాగరూకత అవసరం.

ధనుస్సు: సుఖ శాంతులున్నాయి. ఆదాయమున్నది. నూతన వస్తుసేకరణకై ప్రయత్నించినా అభిప్రాయభేదాలు రావచ్చు. గమనించండి. వివిధ రంగాలలో యత్నకార్యసిద్ధి. స్త్రీలకు నూతనావకాశాలు, విద్యావిధానంగా, ఉద్యోగవిధంగా లాభదాయికం.

మకరం: ధన కనక వస్తువాహనానుకూలమున్నది. నూతన వస్తుసేకరణకు అనుకూలం. ధనాదాయిమున్నది. నూతన వ్యక్తుల సహవాసం లభ్యమయ్యే వారం. స్త్రీలకు: ఉద్యోగ వృత్తుల యందు అనుకూలం. రాజకీయంగా మేలున్నది.

కుంభం: మాటకు అధిక గౌరవం ఏర్పడుతుంది. సత్యసంధుడను పేరు సాధించుకొంటారు. ఏవైన కోర్టు వ్యవహారాలుంటే సానుకూల వారం. వృత్తియందు అనుకూలం. మాట నెగ్గించుకొన్నారనుకొంటారు స్త్రీలకు: శుభకార్యాలో చనలు.


మీనం: అధికారమందు వృద్ధి చేకూరుతుంది 'గురుని' అనుగ్రహాన చేయదలుచుకున్న పనులు చక్కగా నెరవేరుతాయి. మీ యింట శుభం జరుగవచ్చు. ధన వసతి గలదినం. స్త్రీలకు: కళారంగానుభవం గలవారికి అనుకూలం వాహనసేకరణకు అనుకూల వారం

– విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

హైదరాబాద్ నోట్‌బుక్

కవిభూషణ శ్రీ కల్లూరు అహోబలరావుగారి ఘనసన్మానంలో మంత్రి శ్రీ నర్సేగౌడగారి వాగ్దానం :

పూజ్యులు కల్లూరు అహోబలరావుగారు ప్రాచీన కులపతులను తలపిస్తారు. (వీరిని హైదరాబాద్ నోట్‌బుక్ 1987 సెప్టెంబర్ 4–10 ,సంచికలో పరిచయం చేసింది.) విద్యాదానమే తప్ప మరొక వ్యాసమే లేని జీవితం, విద్యార్థులు బాగుపడి వృద్ధికి వస్తే చూచి ఆనందించే ఔదార్యం. విద్యార్థులను తీర్చిదిద్దాలనే తపన. విద్యార్థుల బోధనం కోసం నిరంతరం పుస్తక పరిశీలనం చేసే పరిశ్రమ. బతకలేక బడిపంతులు అన్న సామెత అక్షరాల నిజంగా ఉన్న కాలంలో ఇతర వృత్తితో బతికే అవకాశం వున్నా, బడిపంతులు వృత్తిలో వున్న తృప్తి మరొక వృత్తిలో లేదన్న విశ్వాసంతో వరించిన వృత్తి పట్ల గౌరవం, సత్యాగ్రహ సమరంలో దూకడం వంటిదే విద్యాదానమని ఉపదేశించిన మేనమామ కల్లూరు సుబ్బరావు మాటల యెడల మన్నన – శ్రీ అహోబలరావు గారిని ఇంత వానిని చేశాయి. ఈ ఉపాధ్యాయ సత్తముని, కవిభూషణాది బిరుదాంచితుని శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం జనవరి 17 న ఘనంగా సన్మానించింది. హైదరాబాదు నగరంలోని అత్యంత ప్రాచీన సాంస్కృతిక సంస్థ అయిన శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం శ్రీకృష్ణదేవరాయ గ్రంథమాలా సంస్థాపకులైన శ్రీ అహోబలరావు గారిని సన్మానించడం ఎంతో శోభాదాయకమూ సముచితమూ నని సభలో ప్రసంగించిన వారు కొనియాడారు. సభకు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆర్. ప్రభాకరరావు, సన్మానితుల మిత్రులు, ప్రముఖ న్యాయవాదులు, నటులు కీర్తిశేషులు శ్రీ రొద్దం హనుమంతరావు గారి కుమారులు. సన్మానితులకు పెనుకొండ తాలూకా బోర్డులో తొలి ఉపాధ్యాయోద్యోగం ఇచ్చిన శ్రీ రొద్దం వెంకోబరావు గారి మనుమలు కావడం విశేషం. శ్రీ ప్రభాకరరావు తమ అధ్యక్షోపన్యాసంలో విద్యారంగానికి శ్రీ అహోబలరావు గారు చేసిన కృషిని వివరించి, పెద్దలను గౌరవించడం, వారి కృషిని ప్రశంసించడం చాల అవసరమని, శ్రీకృష్ణదేవరాయ గ్రంథమాలికను స్థాపించిన అహోబలరావు గారిని శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో సత్కరించడం తమకు చాల సంతోషంగా ఉందని అన్నారు. న్యాయశాఖామాత్యులు శ్రీ నర్సేగౌడ ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ శ్రీ అహోబలరావు గారి శైలి సర్వజన సులభమైనదని, కవిగారి గ్రంథం గృహలక్ష్మి త్రిశతిని తాము చదివామని, నేటి సమాజానికి కావలసిన ఎన్నో మంచి విషయాలు, నీతి బోధలు, కర్తవ్యాలు దానిలో వున్నాయని, తేట మాటలతో సూటిగా హృదయానికి హత్తుకునేట్టు కవిగారు రచించిన విధానం ఎంతో ఆనందదాయకంగా వుందని, శ్రీ అహోబలరావుగారు రాయలసీమ పల్లెలలో అయ్యవారుగా విద్య బోధించి ఎనలేని సేవ చేశారని స్తుతించారు. పిదప సన్మాన కార్యక్రమం జరిగింది. మంత్రి మాన్యశ్రీ నర్సేగౌడ భాషా నిలయం పక్షాన శ్రీ అహోబలరావు గారిని కాశ్మీర శాలువతో చందన పుష్ప నారికేళాది ఫలతాంబూలాలతో, సన్మాన పత్ర, సన్మాన ఫలకాల నూట పదార్థాలతో సన్మానించారు. సన్మానపత్రాన్ని ప్రాకృత అకాడెమీ కార్యదర్శి, నిజాం కళాశాలలో సంస్కృత రీడరు డాక్టర్ కె. కమలగారు చదివారు. ప్రాకృత అకాడెమీ పక్షాన కవిగారికి పుష్పమాల సమర్పించారు. విజ్ఞాన దీపిక పక్షాన ప్రముఖ నటులు శ్రీ అయ్యదేవర పురుషోత్తమరావు పుష్పమాల సమర్పించారు. మరికొన్ని సంస్థలు కవిగారిని పుష్పమాలలతో అలంకరించాయి. పిదప శ్రీ తిరుమల రామచంద్ర కవిగారి జీవిత విశేషాలను సంగ్రహంగా తెలిపి వేద ఋక్కులద్వారా కవిగారిని అభినందించారు. తర్వాత రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ మాజీ ప్రత్యేకాధికారి డాక్టర్ అంతటి నరసింహం కవిగారిని ప్రశంసిస్తూ, కవిగారి సంస్థానిర్మాణ, నిర్వహణ దీక్షాదక్షతలను కొనియాడారు. కవిగారు శ్రీకృష్ణదేవరాయ గ్రంథమాల ప్రచురణల ద్వారా రాయలసీమ యువ సాహితీ పరులలో నూతనోత్తేజాన్ని కల్పించారని, వారి పట్టుదల, సౌమనస్యం, కలివిడితనం ప్రశంసా పాత్రమని సంస్తుతించారు. అనంతరం డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు కవిగారి సాహిత్య కృషిని వివరంగా తెలుపుతూ ప్రసంగించారు. ఈ శతాబ్దం తొలిదశ కాలంలో విద్యావంతులు దేశ హితైక పరాయణులుగా ఉండేవారు. స్వార్థచింత, స్వప్రయోజన పరత వారిలో ఏకోశాన వుండేదికాదు. వారు ఒక ఆదర్శంకోసం ఒక లక్ష్యసిద్ధికోసం పూనిక వహించేవారు. ఈ ఉన్నత సంప్రదాయాలనుసారుల కోవకు చెందిన శ్రీ అహోబలరావు గారు ఆరు దశాబ్దాల కాలం ఉపాధ్యాయ వృత్తిలో సదాశయ సంస్కార ప్రబోధం కావించారు. ఒక గ్రంథమాలను స్థాపించి దాని స్వర్ణోత్సవం కనులార గాంచడం సామాన్య విషయం కాదు. వారు దాదాపు 40 గ్రంథాలు ప్రచురించి గ్రంథమాల స్వర్ణోత్సవాన్ని జయప్రదంగా నిర్వహించారు. రాయలసీమ రచయితల పరిచయాన్ని, నాలుగు సంపుటాలుగా ప్రచురించారు. మరి కొన్ని సంపుటాలు ప్రచురించ నున్నారు. ఇది చాల శ్లాఘనీయం. అహోబలరావు గారి కృష్ణకర్ణామృతానువాదం విశిష్టమైంది. సీస పద్యాలు, గీతాలు, మంజరులు, సర్వలఘు కందాలుగా శ్రీకృష్ణ కర్ణామృతాన్ని లలిత మధురంగా, శైలీ సౌలభ్య సుందరంగా అనువదించి, అష్టపదులైన సీస పద్యాలను ఎక్కువగా విరచించి శ్రీకృష్ణ కర్ణామృతాన్ని తెలుగు అష్టపదులు చేశారు.



శ్రీ కల్లూరు అహోబలరావు గారికి జరిగిన సన్మానం చిత్రంలో శ్రీయుతులు ఆర్. ప్రభాకరరావు, కల్లూరు రాఘవేంద్రరావు, అహోబలరావు, డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు, డాక్టర్ అంతటి నరసింహం, హెచ్. బి. నర్సేగౌడ. ఎం. ఎల్. నరసింహారావు, తిరుమల రామచంద్ర.

అటీ - ఇటీ - అన్నీ

నూతలపాటి సాహితీ సత్కారం :- 1988

ప్రసిద్ధ కవి, విమర్శకుడు నూతలపాటి గంగాధరం పేరుతో స్థాపించబడిన గంగాధరం సాహితీ కుటుంబం (రిజి) ప్రతి సంవత్సరం మే 29 తేదీ రు. 1500/- అవార్డు "నూతలపాటి సాహితీ సత్కారం" పేరుతో యిస్తున్నది. ఈ సంవత్సరం ఆధునిక సామాజిక జీవనం ప్రతిబింబించే ఉత్తమ వచన కవితా సంకలనానికి లేదా కావ్యానికి ఈ అవార్డు యిస్తుంది.

– . సంకలనాలు లేదా కావ్యాలు 1985 జనవరినుండి 1987 డిశంబరులోగా ప్రథమ ముద్రణ జరిగి వుండాలి.

– సంకలనం లేదా కావ్య రచయిత ఒకరేఅయి వుండాలి.

– ప్రథమ ముద్రణ ప్రతులే పంపాలి.

– అనువాదాలు, వ్రాత ప్రతులు స్వీకరించబడవు.

– అవార్డు పొందినవారు సన్మాన సభకు తప్పక రావాలి.

– పరిశీలనార్థం నాలుగు పుస్తకాలు "కార్యదర్శి; గంగాధరం సాహితీ కుటుంబం (రిజి), 10-3-190-ఎ-2; కోట కొమ్మలవీథి, తిరుపతి 517501 చిరునామాకు 15-3-1988 తేదీలోగా పంపవచ్చు.

కాటగడ్డ సాహిత్య అవార్డులు

ఏలూరులో 1987 వ సంవత్సరమునకు శ్రీ "కాటగడ్డ" సాహిత్య అవార్డుల ప్రదాన నిమిత్తమై ఇదివరకు ప్రచురించబడని నలభై పేజీలకు మించని లిఖిత ప్రతుల కావ్యాలను ఆహ్వానిస్తున్నారు. అవార్డుకై ఎంపిక కాబడిన కావ్యాలు శ్రీ 'కాటగడ్డ' అభిమాన ప్రచురణగా అందజేయబడతాయని. అవార్డుల ప్రదానోత్సవ సభ, కవి సత్కారం 1988 డిసెంబరులో జరుపబడుతుందని తెలియచేస్తున్నారు. ఎంట్రీలు రిజిష్టరు పోస్టులో శ్రీ "కాటగడ్డ" అశోక్‌నగర్, ఏలూరు- 534002 చిరునామాకి 1988 మార్చి 31 వ తేదీ లోపల పంపగోరుతున్నారు.

నెఫ్జా నాటకోత్సవాలు

నెల్లూరు ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్‌వారు తమ 24వ వార్షికోత్సవాన్ని అతి వైభవంగా ఏప్రెల్ నెలలో జరప నిశ్చయించారు. ఈ సందర్భముగా ఏప్రెల్ 2వ వారంలో అఖిల భారత స్థాయిలో నాటక, నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహించ దలచారు. సినీ నిర్మాతల, దర్శకుల, నటీ నటుల సహాయ సహకారాలతో పై పోటీలు జరుగుతాయని, వివరాలకు నెఫ్జా నాటక కళా పరిషత్, నియర్ అనితాహాల్, నెల్లూరు-524003 కు రాయవచ్చునని ఆ సంస్థ అధ్యక్షుడు తెలియచేస్తున్నారు. □

హైదరాబాద్ నోట్‌బుక్

వారి శైలి ఎంతో శ్రావ్యంగా వుంటుంది- అని సోదాహరణంగా వివరించారు. తర్వాత కవిగారి కనిష్ఠ పుత్రుడు శ్రీ రాఘవేంద్రరావు కవిగారి పక్షాన తమ గ్రంథమాల కృషిని వివరిస్తూ, తమ తండ్రిగారు గొప్ప గ్రంథాలయాన్ని సేకరించారని, దానిని తమకు బదిలీ అయిన చోట్లకంతా తిప్పుతూ గడిపారని, దానికొక భవనం నిర్మించడానికి ప్రయత్నిస్తున్నామని, ప్రభుత్వం వారు హిందూపురంలో వున్న ప్రభుత్వ భూమిలో కొంత నివేశనస్థలం, గ్రంథాలయ నిర్మాణానికి ధనం విరాళమివ్వాలని కోరారు. తమ గ్రంథమాల స్వర్ణోత్సవానికి రాష్ట్రప్రభుత్వం కొన్ని వేలు మంజూరు చేసి దానిలో కొంత మొత్తం ఇచ్చిందని, మిగిలిన మొత్తం రావాలని, సాంస్కృతిక శాఖలో కొంత మార్పు వచ్చి, దానిలోని కొన్ని విభాగాలు తెలుగు విశ్వవిద్యాలయానికి బదిలీ కావడం వల్ల కొన్ని సమస్యలు ఉత్పతిల్లాయని అన్నారు. ఈ విషయంలోను సహాయపడాలని మంత్రిగారిని కోరారు. మంత్రి మాన్య శ్రీ నర్సేగౌడ ఆ అభ్యర్థనకు జవాబు చెబుతూ, గ్రంథాలయ భవన నిర్మాణానికి నివేశనస్థలం, ధనసాహాయ్యం చేయడానికి ఏ మాత్రం అవకాశమున్నా ప్రయత్నిస్తానని హామీ యిచ్చారు. కవుల, కళాకారుల కృషికి తమ ప్రభుత్వం ఎప్పుడూ బాసటగా వుంటుందని ఆయన అన్నారు.

తొలుత శ్రీమతి గాలిప్రభావతి "మా తెలుగు తల్లికి మల్లెపూదండ" ప్రార్థనా గీతాన్ని శ్రావ్యంగా ఆలపించిన పిదప శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం కార్యదర్శి శ్రీ ఎం. ఎల్. నరసింహారావు స్వాగతం చెబుతూ, భాషా నిలయం ఔన్నత్యాన్ని వివరించి, తెలంగాణంలో సామాజిక, సాంస్కృతిక, రాజకీయ వికాసానికి ఈ సంస్థ అపార సేవ చేసిందని, ఇటువంటి సంస్థలో శ్రీ అహోబలరావు గారికి సన్మానం జరుపడం తమ పవిత్ర, కర్తవ్యంగా భావించామని అన్నారు. ఈ సంస్థ ఇది వరకు ఆంధ్రప్రదేశ్ అవతరణకు ముందు, అవతరణ తర్వాత అన్ని ప్రాంతాల తెలుగు ప్రముఖులను గౌరవించిందని అన్నారు. సన్మానానికి శ్రీ అహోబలరావుగారు కృతజ్ఞత తెలుపుతూ, తమ ఏడు దశాబ్దాల అనుభవం వివరించారు. రాయలసీమలో ఎందరో కవులున్నారని, వారందరి వివరాలు సేకరించి ప్రచురిస్తామని అన్నారు. నా చిన్ననాడు హైస్కూలు విద్యార్థిగా వున్నప్పుడు హెడ్‌మాస్టర్ శ్రీ కూరత్తాళ్వార్ అయ్యంగార్ స్వయంగా తెలుగులో కవిత చెబుతూ, నన్ను ప్రోత్సహించారు. ఆయన 1914- 15 ఆనంద నామ సంవత్సరంలో ఉగాది పద్యాలు వ్రాసి అందరికీ పంచిపెట్టేవారు. నేను ఆ ప్రోత్సాహంతో ఉగాది పద్యాలు, అప్పటి దేశపరిస్థితి ప్రతిబింబించేట్లు వ్రాసి, ప్రచురిస్తూ వచ్చాను. 1922 నుంచి 72 వరకు వ్రాసిన వాటిని పుస్తకంగా ప్రచురించాను. ఇంకా ఎన్నో గ్రంథాలు ప్రచురించాలి. గ్రంథాలయ భవనం నిర్మించాలి. నాకిప్పుడు 87 సంవత్సరాలు. భగవంతునిపై భారం వేసి నా కర్తవ్యం నేను కొనసాగిస్తాను అన్నారు. చివరన భాషా నిలయం సంయుక్త కార్యదర్శి శ్రీ అక్కిరాజు జనార్దనరావు వందన సమర్పణ చేశారు.

ఉపశ్రుతి :—

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో జనవరి 17న శ్రీ కల్లూరు అహోబలరావు గారి సన్మానం జరుగుతుండగా లైట్లు ఆరిపోయాయి. ప్రార్థనాగీతం ఆలపించిన శ్రీమతి గాలి ప్రభావతి గారు వెంటనే తమ వ్యానిటీ బాగునుంచి క్రొవ్వు వత్తులు అరడజను తీసి వెలిగించి పెట్టారు.-ఇవి ఎక్కడి నుంచి తెచ్చారు? మా తెలుగు తల్లికి మల్లెపూ దండతో పాటు, దీప హారతులా?- అని ప్రశ్నించాను. నేను సాయంకాలం సభలకు వెళ్లేప్పుడు నాలుగు క్యాండిల్సు సంచిలో వేసుకొని వస్తాను మామూలుగా- అని అన్నారు ఆమె. ఆమె పేరు ప్రభావతి కదండీ! వెలుగులు వెంట వుండక ఏమవుతాయి!- అన్నాడు డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు.

—తిరుమల రామచంద్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada . 520 003. Acting Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667



ఇతర్లు గుర్తించేలాంటి తెల్లని వంటి చాయను రాధకి సహజంగా, మృదువుగా సమకూర్చింది ఫెయిర్ అండ్ లవ్లీ... అదెలాగో చదవండి.


దీపం వెలిగించి ప్రార్థించింది రాధ .. తన మీద బంగారు జల్లు కురిపించినందుకు కృతజ్ఞతతో మెరిసిందామె మేను. ఫెయిర్ అండ్ లవ్లీ మహాత్మ్యంతో ఆమెకి వచ్చింది తెల్లని, నునుపైన వంటి చాయ. ప్రతీ అమ్మాయీ కనే కలే అది. రాధ ఫెయిర్ అండ్ లవ్లీని వాడటం ప్రారంభించి కేవలం రెండు నెలలే అయింది. "ఎంత పసిడి వన్నెతో వికసించింది నీ సొగసు" అంటూ గుసగుసలాడిన రమేష్ మాటలే ఇప్పుడామె చెవుల్లో ఇంకా మారుమోగుతున్నాయి.

రాధ లాగే మీరు కూడా 'తెల్లని వంటి చాయ' అనే కలని నిజం చేసుకోవచ్చు—ఫెయిర్ అండ్ లవ్లీతో.


ఓ ముఖ్యమైన వైజ్ఞానిక విజయం

ఫెయిర్ అండ్ లవ్లీ... మీ వంటిని సహజమైన రీతిలో తెల్లబరచటానికి దీనిలో వుంది ఓ సాటిలేని ఫార్ములా—ఇది ముఖ్యంగా రెండు విధాల పనిచేస్తుంది. ఒకటి, ఇది చర్మం అడుగున పనిచేసి శరీరం స్వతహాగా లోలోనే నల్లబడటాన్ని అరికడుతుంది—ఇంకే క్రీమూ చెయ్యలేని తీరులో.





ఫెయిర్ అండ్ లవ్లీ వాడక ముందు



ఫెయిర్ అండ్ లవ్లీ వాడిన తర్వాత

రెండు, దీని డబల్ సన్‌స్క్రీన్ చర్య. నల్లబరిచే సూర్య కిరణాల నుంచి చర్మాన్ని కాపాడుతుంది. అంచేత 6 నుంచి 8 వారాల్లో పైకొచ్చే కొత్త చర్మ పొరలు మరింత మెరుగైన చాయ కలిగి వుంటాయి. మీరు ఫెయిర్ అండ్ లవ్లీని నియమానుసారంగా రోజుకు రెండుసార్లు ఉపయోగిస్తూంటే, మీ వంటి చాయ ఎంతో అందంగా, మృదువుగా, తెల్లగా అలాగే నిలిచి వుండటం ఖాయం.

ఉపయోగించే పద్ధతి

ముఖం, మెడ, చేతులు కడుక్కున్నాక, వాటి మీద ఫెయిర్ అండ్ లవ్లీ క్రీము చుక్కచుక్కలుగా రాయండి. ఇప్పుడు క్రీము ఎగువకు రుద్దుతూ నెమ్మదిగా పాలిష్ చేయండి. ఫెయిర్ అండ్ లవ్లీ పనిచేయటం ప్రారంభించగానే మీకు కొద్దిగా జిమజిమలాడవచ్చు. భయపడకండి, అది తొందరగా తగ్గిపోతుంది.

సులభంగా లోనికి ఇంకుతుంది

ఫెయిర్ అండ్ లవ్లీ ఇంతకు ముందుకన్న ఇప్పుడు మృదువుగా, నేవళంగా ఉంటుంది. అది చర్మం అంతటా మరింత సమానంగా పరుచుకొని, మరింత సులభంగా లోనికి ఇంకుతుంది. త్వరలోనే ఆ తేడాని మీరు అనుభూతి చెందుతారు... కంటితో చూస్తారు కూడా!

మీరు ఫెయిర్ అండ్ లవ్లీ గురించి ఇంకా ఏమైనా అడిగి తెలుసుకోవాలనుకుంటే, ఈ చిరునామాకు వ్రాయండి: శ్రీమతి కవితా కుమార్, ఫెయిర్ అండ్ లవ్లీ అడ్వయిజర్, పో.బా. బాక్స్ 758, బొంబాయి-400 021.


ఫెయిర్ అండ్ లవ్లీ
వంటి చాయని తెల్లబరిచే క్రీమ్



వంటి చాయను తెల్లబరుస్తుంది సహజంగా, మృదువుగా... ఇతర్లు గుర్తించేలాగ!

రివర్స్ గేర్

కె.బి.కృష్ణ



"అసలే కరువు రోజులు. నలుగురు మగపిల్లలకు పెళ్ళిళ్ళు చేయాలి. మాటలా? ఏం రోజులో ఏమిటో పెద్దాడికి ఎంతో మంది అమ్మాయిలు వచ్చి చూసి వెళ్తున్నారు. ఎవరికీ వాడు నచ్చడం లేదు. ఆ కాస్సేపు వినయంగా వుండి చావరా అంటే వాడు వినడు. ఆ సమయంలోనే పురుషాహంకారం చూపిస్తాడు. అవి వెనుకటి రోజులు రావెధవాయ్ ఈ రోజుల్లో మిమ్మల్ని నలుగుర్ని గుండెల మీద కుంపట్లులా, ఎలా ఒక అమ్మాయి చేతిలో పెట్టి కళ్ళు మూసుకోవాలా అని మధన పడుతున్నానని చెప్పినా వినరు. వెధవాయిలు. "పాపం నలుగురు అబ్బాయిల తండ్రి కుటుంబరావుగారి ఆవేదన ఏం చెప్పమంటారు? అబ్బాయిలయితే హాయిగా కట్నం గుంజొచ్చు అనుకుని నలుగుర్ని కన్నారు. కాని పరిస్థితి ఇలా వస్తుందని ఆయన అనుకోలేదు.

అమ్మాయిలు తన అబ్బాయిలను చూడటానికి వస్తూనే, వినయంగా వుంటాడా? సిగరెట్లు కాల్చడు కదా, బార్‌కి వెళ్ళనని బాండ్ వ్రాసి ఇస్తాడా? జడ వెయ్యగలడా? వంట చెయ్యగలడా? ఇత్యాది ప్రశ్నలు. అక్కడికీ తల్లి చేత అన్ని పనులు నేర్పించాడు. మగ ముండాకొడుకుల్లాగ గెడ్డాలూ మీసాలు పెంచకండిరా. ఎవరైనా అమ్మాయిలు

చూస్తే వీళ్ళకి పొగరు అని పెళ్ళి చేసుకోరు అని చెప్పాడు. అయినా వినరు ఏం చేయాలో ఏమో

రేపు విశాఖపట్నం నుంచి పెద్దాడిని చూడటాన్కి ఒక అమ్మాయి వస్తోంది ఆ అమ్మాయికైనా వీడు నచ్చితే, వీణ్ని ఒక అమ్మాయి చేతిలో పెడితే ఇంకా ముగ్గురు శుంఠలకు పెళ్ళి చేయాలి ఉన్న ఆస్తి సరిపోతుందో లేదో

వెనకటికి అమ్మాయిలు పుడితే ఏడిచేవారుట. అలాంటిది ఇప్పుడు అబ్బాయిలు పుడితే ఏడవాల్సి వస్తోంది ఇదెక్కడి ప్రారబ్ధమో

రేపటి కోసమని. పెద్దాడిని గెడ్డాలూ మీసాలు తీసేసి, మధ్యపాపిడ తీసుకుని, గళ్ళ చొక్కా వేసుకోకుండా, తెల్లని చొక్కా వేసుకోమని, వినయంగా అమ్మాయి ఎదురుగా కూర్చోమని పెద్దాడికి తగిన జాగ్రత్తలు చెప్పాడు.

ఆ క్షణం రానే వచ్చింది ఇంటి ముందు కారాగింది. కుటుంబరావు ఎదురు వెళ్ళి, అమ్మాయిని, ఆమెగారి తల్లి తండ్రులను లోపలకు తీసుకొచ్చాడు. కుటుంబరావుగారి నలుగురబ్బాయిలు సిగ్గుతో లోపలకు వెళ్ళి పోయారు. అమ్మాయి తండ్రి లోపలకు వస్తూనే "మీ అబ్బాయిలకు సిగ్గు ఎక్కువనుకుంటాను అయినా ఇల్లు చాలా శుభ్రంగా ఉంది. మీ అబ్బాయిలకు చక్కగా ఇంటి పనులు నేర్పారనుకుంటాను. ఈ ముగ్గులు ఎంత బాగున్నాయో ఏ అబ్బాయి పెట్టాడో"

"ఇప్పుడు తమరు చూడబోయే అబ్బాయే ఇల్లు అంతా తీర్చి దిద్దాడండి" కుటుంబరావు వినయంగా అన్నాడు

"హాయ్ లవ్లీ డాడ్ మన ఇంట్లో ఇంతకన్నా చక్కని ముగ్గులు పెట్టించాలి. అది సరే ముగ్గులతో సరి పెట్టాడా మిగతా ఇంటి పనులు వచ్చునా?" అడిగింది అమ్మాయి

"వ- వచ్చునమ్మా- ఇప్పుడు మీరు తినబోయే ఫలహారాలన్నీ అబ్బాయే చేశాడు" అంటూ గడగడ వణుకుతూ చెప్పాడు కుటుంబరావు.

"అదీ చూస్తాం కదా" అందా అమ్మాయి.

ఈలోగా ఫలహారాలు తీసుకుని పెళ్ళి కొడుకు కళ వచ్చాడు. అతను సిగ్గుతో చితికి పోతున్నాడు. ఆమె అతన్ని తదేకంగా చూస్తోంది నఖ శిఖ పర్యంతం చూస్తోంది.

ఫలహారాలు అందించేక-

"ఇక కూర్చోవచ్చు. మరీ అంత సిగ్గయితే ఎలాగ. నేను పది మందిలో కూర్చున్నప్పుడు కాఫీ టిఫిన్స్ సర్వ్ చేయాల్సి వస్తుంది.

"సరే-" అంటూ ఆమెకు ఎదురుగా సోఫాలో వొదిగి వొదిగి కూర్చున్నాడు కళ. (కళాధర్)

"షైది ఇ. అంకుల్ మీ అబ్బాయి నచ్చాడు మీ అబ్బాయిని చేసుకోడానికి షరతులు. కట్నం ఏభైవేలు అది కూడా ముగ్గులు చూసి సగం రిబేట్ ఇచ్చాను. మా తల్లితండ్రులకు చెరి పదివేలు లాంఛనాలు. శోభనం రోజున నాకు కట్నం ఐదువేలు ఇక మీకు తెలియని వేముంది నాకు తగ్గట్టు మర్యాదలు

"అమ్మా- నేను అంత ఇచ్చుకోలే-

"డాడీ లేవండి ఇంతకన్న గొప్ప సంబంధాలు నాకు వస్తున్నాయి లెటజ్ సీ ఎనదర్ బోయ్" అంటూ లేవబోయింది.

"అమ్మాయి వెళ్ళకమ్మా- మా అబ్బాయిని ఇంతవరకూ ఇరవై మంది అమ్మాయిలు చూశారు నచ్చలేదని అన్నారు నువ్వు వెళ్ళి పోయావంటే వాడి జీవితం బుగ్గి అయి పోతుంది వాడితమ్ముళ్ళకి పెళ్ళి ఎలా అవుతుంది?"

"నో-" అని కుటుంబరావుగార్ని నెట్టుకొని వెళ్ళింది.

అక్కడే నిలబడి. కళ. అతని తమ్ముళ్ళు ఏడుస్తున్నారు

★ ★ ★ ★ ★

"నో-" అంటూ గట్టిగా అరుస్తూ మంచం మీద నుంచి లేచారు కుటుంబరావుగారు

"నాన్నగారూ" అంటూ కళాధర్ తండ్రి పడకగదిలోకి వచ్చాడు

"రాజమండ్రికి ఫోన్ చేసి ఆ అమ్మాయిని కట్నం లేకుండా పెళ్ళి చేసుకుంటామని చెప్పు"

"సరే"

అంత వరకు లక్షకు ఒక పైసా కట్నం తగ్గినా ఆ అమ్మాయిని చేసుకోమని చెప్పిన తండ్రిలో, ఇంతటి మార్పు ఎలా వచ్చిందో అర్థంకాక, తనకు నచ్చిన ఆ అమ్మాయితో జీవితం రంగుల కలగా ఊహించుకుంటున్నాడు కళాధర్ □



సంక్రాంతినాడు విజయా డీలక్స్ థియేటర్‌లో రికార్డింగ్ జరిగిన "విక్రమార్క భేతాళ కథ" చిత్రం కోసం పాట పాడిన శ్రీమతి సుశీల,శ్రీమతి స్వర్ణలక్ష్మి.

సినిమా





'స్టేషన్ మాస్టర్'లో అశ్విని, రాజేంద్రప్రసాద్

"దొరగారింట్లో దొంగోడు"లో దిగి వచ్చిన దొరబాబు

కృష్ణయ్య బస్సు దిగగానే పాలోమని అతని మిత్రులంతా చుట్టు ముట్టారు. "ఒరి కిష్టప్పా! ఏమైపోయావురా ఇన్నాళ్ళూ?" అని ఓ మిత్రుడు ఆశ్చర్యంగా అడిగాడు.

కృష్ణయ్య ఠీవిగా "పట్నమెల్నా... సెప్పె యెల్లనీయరని సెప్పకుండా యెల్నానంతే. రెండు సేతులా అప్పణంగా డబ్బు సంపాదించాలంటే, పట్నమే గతి కదరా?... ఆర్నెల్లు తిరిగే లోగా మనబోడి కొండెనక మూడు మిద్దెలు కట్టిం చేత్తాను. హీరో వేషం కడుతున్నారా!" అన్నాడు.

మిత్రులంతా మరింత నిర్ఘాంతపోయారు. వాళ్ళల్లో ఒకడు "డబుల్ రోలా, సింగిల్ రోలా,

(46 వ పేజీ తరువాయి)

గురూ?" అన్నాడు.

"అదేం కాదు, రుబ్బు రోలు. రుబ్బేసి దంచేసి సితగ్గొట్టడమే మన పని."

"కొట్టు గురూ, నీ కొట్టుడు ఈ మధ్య లేక ఊరంతా సినబోయింది."

"యేంటీ? నేను లేనప్పుడు యెవడెవడు యెలాగెలా తోకలాడిస్తున్నారో సెప్పండెహె- తొక్క సీరేద్దాం," అన్నాడు కృష్ణయ్య.

"పెసిడెంటు రోజకో దగుల్బాజీ పని చేస్తూనే ఉన్నాడు," అన్నాడొకడు.

"అదు అసలు విలను. ఆడి సంగతి నేను విడిగా సూసుకుంటాను. మిగిల్న యెదవలంతా యేం సేసారో సెప్పండి"

"బుల్లబ్బాయిగాడు మన సుబ్బారావు కొబ్బరి కాయలు కొట్టించేసుకున్నాడు. అడిగితే అవి ఆడి తోటలో కాసేయి అంటున్నాడు", అన్నాడు మరొకడు.

"బుల్లబ్బాయిక్కూడా బలిసిందిరా సాగరు? పాముల్లేని సోట ఏలిక పాముకూడా పామై పోద్దిరా! పదండి- ఆడ్నొక తొక్కు తొక్కేద్దాం. నడవండి" అంటూ ఎకాయెకీన మిత్రులను కూడగట్టుకొని బయలుదేరాడు కృష్ణయ్య.

శోభన్‌బాబు, రాధ జంటతో రాఘవేంద్ర సినీ క్రియేషన్స్ అధినేత కందేపి సత్యనారాయణ నిర్మించిన "దొరగారింట్లో దొంగోడు" చిత్రం ఫిబ్రవరి విడుదల. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: కోడి రామకృష్ణ. □